సమావేశము - V
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 85-00
12 మార్చి, 2020
గురువారం,
(శక సం. 1941,
ఫాల్గుణ బ. - 3)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 1
2. జీరో అవర్ ... 23
3. 2020-2021 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్): ... 33

   (a) 2020 - 2021 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై రెండవ మరియు చివరి రోజు సాధారణ చర్చ.

   (b) 2020-2021 సంవత్సరానికి బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం.

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఐదవ సమావేశము - నాలుగవ రోజు)

గురువారము, మార్చి 12, 2020

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- అందరికీ నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

ప్రశ్న నెం.194(11) సర్వశ్రీ / శ్రీమతి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, అజ్మీరా రేఖ, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతను నిర్వహించడానికి పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు కార్యక్రమం రెండు దశలలో సాధించిన ఫలితాలు ఏమిటి;

(ఇ) సాగునీటి కాలువలు / ఇతర కాలువలకు రెండు వైపులా అవెన్యూ ప్లాంటేషన్, నారు మొక్కల పెంపకం కోసం పల్లె ప్రగతి (గ్రామీణాభివృద్ధి) నిధులను వినియోగించవచ్చా;

(ఈ) అయితే, రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ప్రతి నెల సమకూరుస్తున్న నిధుల పరిమాణం ఎంత?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు) :- (అ) అవునండీ.

(ఆ) గ్రామీణ ప్రాంతాలలో జీవన నాణ్యతను పెంపొందించడానికి మరియు గ్రామ పంచాయతీల పరిపాలనను మెరుగుపరచాలని రెండు ఉద్దేశాలతో పల్లె ప్రగతిని నిర్వహించడమువుతున్నది. పల్లె ప్రగతి కార్యక్రమంలో పారిశుద్ధ్యం, హరితహారమనే ప్రధాన కార్యక్రమాలను చేపట్టడమయింది.

చెత్తను తొలగించడం, రోడ్లు, మురుగు కాలువలను శుభ్రపరచడం, చెత్త, పిచ్చిమొక్కల తొలగింపును చేపట్టడమయింది. వైకుంఠధామాలు, డంప్‌యార్డులను నిర్మించడమువుతున్నది.

వ్యర్థాలను వేరుపరచడాన్ని ఆచరించడమువుతున్నది. వ్యర్థాలను తీసుకువెళ్లడానికి, మొక్కలకు నీళ్లు పెట్టడానికి ప్రతీ ఒక గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను కొనుగోలు చేశాయి. ప్రతి గ్రామ పంచాయతీలో పెద్దఎత్తున ఇంకుడు గుంటలను చేపట్టడమయింది. ప్రతి నెల ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఇజిఏ గ్రాంట్లతోపాటు రూ.339 కోట్లను విడుదల చేస్తున్నది.

తెలంగాణకు హరితహారం క్రింద 2019-2020 సంవత్సరంలో 1,47,261 ప్రదేశాలలో 10.90 కోట్ల మొక్కలను నాటి, గృహాలలో మొక్కల పెంపకం కోసం 3.16 కోట్ల మొక్కలను పంపిణీ చేయడమయింది.

ప్రతి గ్రామ పంచాయతీలో 23.54 కోట్ల నర్సరీ మొక్కల లక్ష్యంతో 2019-20 సంవత్సరంలో ఒక కార్యనిర్వహక

నర్సరీని ఏర్పాటు చేయడమయింది. 2020 మొక్కల పెంపక కాలంలో కొత్తగా మొక్కలు నాటడం, పెద్ద చెట్లుగా పెంచడం, మొక్కల పెంపకం కోసం మిగిలిన స్టాకు నిర్వహణను చేపట్టడమవుతుంది.

(ఇ) అవునండీ.

(ఈ) ప్రతి నెల ప్రభుత్వం అన్ని పంచాయతీలకు ఎన్ఆర్ఇజిఏ గ్రాంట్లతోపాటుగా 2019, సెప్టెంబరు నుండి రూ.339.00 కోట్లను విడుదల చేస్తున్నది.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కాదు, మొత్తం తెలంగాణ ప్రగతి జరుగుతోంది. ఈ అంశంపై చర్చించడానికి క్వశ్చన్ అవర్ సరిపోదు. దీన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేసి విస్తృతంగా చర్చిస్తే బాగుంటుంది. కాబట్టి ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేస్తే సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్:- ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయడానికి అనుమతిస్తున్నాను.

ప్రశ్న నెం. 214(12) సర్వశ్రీ బాల్క సుమన్, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఎం.ఎల్.ఏలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆయిల్‌పామ్ సాగుని అభివృద్ధి చేసి, ఆయిల్‌పామ్ సాగు నిమిత్తం రైతులకు అవగాహన కల్పించి చైతన్యపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఇ) సదరు ఉద్దేశానికై ఏవేని సముచిత ప్రదేశాలను గుర్తించడమయింది;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖామంత్రి(శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి):- (అ) అవునండీ

(ఆ) సవివరమైన వివరణను సభాసమక్షంలో ఉంచడమైంది.

(ఇ) అవునండీ

తెలంగాణ రాష్ట్రంలోని కొత్త జిల్లాలలో ఆయిల్‌పామ్ సాగు కోసం 23 జిల్లాలలోని 249 మండలాలలో 2.78 లక్షల హెక్టార్ల ప్రాంతాన్ని సామర్థ్యం గల ప్రాంతంగా గుర్తించడమయింది. ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రతిపాదించిన జిల్లావారీ సామర్థ్య మండలాలపై సవివరమైన పట్టికను సభాసమక్షంలో ఉంచడమయింది.

సభా సమక్షంలో ఉంచడానికి ఆయిల్ పామ్ సాగు నిమిత్తం ఆయిల్‌పామ్ సాగును అభివృద్ధి చేసి రైతులకు అవగాహన కల్పించి, చైతన్య పరచడానికి తీసుకుంటున్న చర్యలను చూపే పట్టిక-I

(శాసన సభ ప్రశ్న నెం. 214(బి)కిజత చేయడమయింది).

-oOo-

* ఆయిల్ పామ్ సాగు కోసం 23 జిల్లాలోని 249 మండలాలలో 2.78 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సామర్థ్య ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలో గుర్తించడమయింది.

* కేంద్ర ప్రభుత్వం నుండి కొత్త విస్తీర్ణం కోసం ప్రకటనను ముందుగా ఊహించి శాఖ 2019, నవంబరు, డిసెంబరు నెలల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహనను కల్పించడానికి కొత్త జిల్లాల రైతులకు కొత్తగూడెం జిల్లాలో ఈ శాఖ అవగాహన కార్యక్రమాలను, ప్రదర్శన సందర్శనలను నిర్వహించింది.

* పైలట్ ప్రాజెక్టుగా మునుపటి మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆదిలాబాదు జిల్లాలలో ఆయిల్ పామ్ కార్యక్రమాల ప్రవర్ధనను చేపట్టాలని ప్రతిపాదించడమయింది. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నది. పైలట్ ప్రాజెక్టును అమలు చేయడానికి జిల్లాలకు కాల పరిమితిని నిర్దిష్ట పరిచి, తెలపడమయింది.

* 2020-21 మరియు 2021-22 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం యొక్క కొత్త జిల్లాలలో 18,100 హెక్టార్ల ఆయిల్ పాం ప్రాంత విస్తరణను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది.

కొత్త జిల్లాల రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు

1. 27-11-2019 తేదీన ఆయిల్ పామ్ సాగుపై అవగాహనను కల్పించడానికి మునుపటి మహబూబ్‌నగర్, మహబూబాబాద్ & నిజామాబాద్ జిల్లాల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు 845 మంది రైతులకు ప్రదర్శన సందర్శనలను నిర్వహించడమయింది.

వరుస సంఖ్య	జిల్లా	రైతుల సంఖ్య
1	వనపర్తి	280
2	గద్వాల్	72
3	నాగర్‌కర్నూల్	159
4	నారాయణ్‌పేట్	105
5	మహబూబాబాద్	139
6	నిజామాబాద్	40
7	మహబూబ్‌నగర్	50
	మొత్తం	845

2. 05-12-2019 తేదీన మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహనను కల్పించడానికి ఒక వర్క్‌షాపును నిర్వహించగా, 2000 మంది రైతులు హాజరయ్యారు.

3. ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగు పై అవగాహనను కల్పించడానికి 17-12-2019 తేదీన చెన్నూరు నియోజక వర్గం, మంచిర్యాల నుండి కొత్తగూడెం జిల్లా వరకు 1268 మంది రైతులకు ప్రదర్శన సందర్శనను నిర్వహించడమయింది. మంచిర్యాల, కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వరుస సంఖ్య	మండలం	రైతుల సంఖ్య
1	కోటపల్లి	288
2	చెన్నూర్	324
3	భీమారం	180
4	జైపూర్	360
5	మందమర్రి	116
	మొత్తం	1268

4. హైదరాబాదులో 28-12-2019 తేదీన ఆయిల్‌పామ్ అభివృద్ధి, ఆయిల్‌పామ్ మొక్కల పెంపకం, నర్సరీలను పెంచడంపై అవగాహనను కల్పించడానికి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడమయింది.

సభా సమక్షంలో ఉంచడానికి తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు కోసం ప్రతిపాదించిన జిల్లా వారీ మండలాలను చూపే పట్టిక-II

(శాసనసభ ప్రశ్న నెం. 214 (డి)కి జత పరచడమయింది)

వరుస సంఖ్య	జిల్లా	మండలాలు	మండలాల సంఖ్య	విస్తీర్ణం (హెక్టారు)
1.	ఆదిలాబాదు	తంసి, భీంపూర్, బోథ్	3	5903
2.	నిర్మల్	నిర్మల్, లక్ష్మణ్ చంద, లోకేశ్వరం, సారంగపూర్, ముధోల్, భానాపూర్, కడ్డం పెద్దూర్, బైంసా, దిల్వార్‌పూర్, కుభీర్, కుంతల, ముధోల్, తనూర్	13	33.520
3.	మంచిర్యాల	జన్నారం, దండెపల్లి, లక్సెట్టిపేట్, హాజీపూర్, భీమిని, కన్నెపల్లి, చెమనపల్లి, బెల్లంపల్లి, మందమర్రి, జైపూర్, భీమారం, చెన్నూర్, కోత్తపల్లి	15	12800
4.	ఆసిఫాబాదు	ఆసిఫాబాదు, రెబ్బన, తిర్యాని, వాంకి, కెరామరి, జైనూర్, కాగజ్‌నగర్, పీర్యూర్-టి, కౌతల, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, దాహెగాన్	13	5100
5.	కరీంనగర్	గంగాధర, చొప్పదండి, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మనకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, హుజూరాబాద్, జమ్మికుంట, ఎల్లందకుంట, వేములవాడ, ఎల్లారెడ్డిపేట.	12	17811
6.	జగిత్యాల	ఇబ్రహీంపట్నం, రాయికల్, వీర్‌పూర్, సారంగపూర్, ధర్మపురి, బుగ్గారం, జగిత్యాల-గ్రామీణ, కోరుట్ల, మెట్‌పల్లి, కొడిమ్యాల్, పెగడపల్లె, గొల్లపల్లె, వెల్గటూర్	13	13035
7	పెద్దపల్లి	ధర్మారం, పాలకుర్తి, అంతర్‌గాన్, రామగుండం, రామగిరి, కమాన్‌పూర్, పెద్దపల్లి, జూలపల్లె, ఇల్లాయిడ్, ఓదేలా, శ్రీరాంపూర్, ముత్తారం-మంథని, మంథని	13	18069
8	రాజన్న సిరిసిల్ల	చందుర్తి, వేములవాడ-గ్రామణ, సిరిసిల్ల, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్	7	3400
9	వరంగల్ (పట్టణ)	వేలేర్, ఎల్కతుర్తి, కమలాపూర్, హసన్‌పర్తి, ధర్మసాగర్, భాజీపేట్, ఐనవోలు.	7	5600

10	వరంగల్ (గ్రామీణ)	పరకాల, శాయంపేట, దామెర, గీసుకొండ, ఆత్మకూర్, దుగ్గొండి, వల్లబెల్లి, నర్సంపేట, చెన్నారావుపేట, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నెక్కొండ, నల్లబెల్లి.	15	23118
11	భూపాలపల్లి	మహదేవపూర్, పలిమెల, ముత్తారం-మహదేవపూర్, కాటారం, మల్హర్‌రావ్, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ ఘన్‌పూర్-ముల్కుగు, భూపాలపల్లి, వెంకటాపూర్, ములుగు, గోవిందారావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడ్, వెంకటాపురం, మంగపేట	20	29903
12	జనగామ	జాఫర్‌గడ్, చిల్పూర్, జనగామ, ఋచ్చన్నపేట, గుండాల, దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్	7	7400
13	మహబూబాబాద్	గంగవరం, బయ్యారం, గార్ల, దోర్నకల్, కురవి, మహబూబాబాద్, గూడూర్, కేసముద్రం, వెల్లికుడూర్, నర్సింహులపేట, చిన్నగూడూర్, మరిపేడ, దంతాలపల్లి, పెద్దవంగర	14	28164
14	కొత్తగూడెం	దుమ్ముగూడెం, అశ్వాపురం, ఆళ్లపల్లి, గుండాల, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం.	7	1800
15	నల్గొండ	అడవిదేవులపల్లి, చండూర్, చిట్యాల, దామరచెర్ల, గుర్రంపోడ్, కంగాల్, కేతేపల్లి, మాడుగులపల్లి, మర్రిగూడ, మునుగోడ్, నకిరేకల్, పెద్దవూర, తిరుమలగిరి	13	2400
16	సూర్యాపేట	అనంతగిరి, చిల్కూరు, చివ్వెంల, నేరేడుచెర్ల, మోతెకల్, పాలకీడు, సూర్యాపేట, తిరుమలగిరి, తుంగతుర్తి	9	2300
17	నిజామాబాద్	బాల్కొండ, బోధన్, ధర్పల్లి, డిచ్‌పల్లి, కోటగిరి, కమ్మపేట్, నిజామాబాద్, వర్ని, ఎడపల్లి	9	22218
18	కామారెడ్డి	బాన్సువాడ, బిచ్కుర్, బిచ్‌కుంద, జుక్కల్, కామారెడ్డి, లింగంపేట, మద్నూర్, వాగరెడ్డిపేట, నిజాంసాగర్, నదాశివనగర్, రాద్వాయి, ఎల్లారెడ్డి	13	26337
19	గద్వాల్	గద్వాల్, ధరూర్, మల్కాకల్, చల్లేపల్లి, ఐజా, అలంపూర్, ఇటిక్యాల, ఉండవల్లి, రాజోలి	10	3000
20	వనపర్తి	వనపర్తి, పెబ్బేర్, ఆత్మకూర్, అమరచింత, పెద్దమందడి, ఘన్‌పూర్, గోపాల్‌పేట, చిన్నంబావి, పాన్‌గల్, వీపనగండ్ల, కొత్తకోట, మదనపూర్	12	5000
21	నాగర్‌కర్నూల్	కొల్లాపూర్, కోడేర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కల్వకుర్తి, తాడూర్, తిమ్మాజిపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్	9	5000
22	మహబూబ్‌నగర్	దేవరకద్ర, జడ్చర్ల, నవాబ్‌పేట, అడ్డంకల్, భూత్‌పూర్, మూసాపేట, సిసి కుంట	7	2000
23	నారాయణపేట	ముఖ్‌ల్, కృష్ణ, మాగనూర్	3	5000
		మొత్తం	249	2,78,878

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, రాష్ట్రంలో ఆయిల్‌పామ్ పంట సాగు కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఒకవేళ రైతులు ఆ పంట వేసుకోవడానికి ముందుకొస్తే రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది? రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? దీని వల్ల రైతులకు కలిగే ఉపయోగాలేమిటో గౌరవ మంత్రిగారు ఈ సభ ద్వారా రాష్ట్ర రైతాంగానికి సవివరమైన సమాధానం ఇస్తే రైతులందరూ దీని పట్ల కొంత అవగాహన పెంచుకొని ఇంకా ఆయిల్‌పామ్ పంటను వేయడానికి ముందుకొచ్చే ఆస్కారం ఉంటుంది. ఆ దిశగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. రైతును రాజు చేయాలన్న గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు రైతులకు రైతుబంధు స్కీము అమలు చేయడం, 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడం, సాగునీటిని ఇవ్వడం, ముఖ్యమంత్రిగారు కలలు కన్న తెలంగాణాను కోటి ఎకరాల మాగాణిగా చేయాలనే దిశగా పయనిస్తున్న తరుణంలో లక్షల ఎకరాలకు సాగునీటిని ఇచ్చిన మాట వాస్తవం. పాలమూరు జిల్లాలో పెండింగు ప్రాజెక్టులతో దాదాపు 8 లక్షల ఎకరాలకు సాగు నీరు వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే దాదాపు అది 20 లక్షల ఎకరాలకు పోయే అవకాశం ఉంది. కోటి ఎకరాలకు నిజంగా నీళ్లు వచ్చి, రాబోయే ఒకటి, రెండు సంవత్సరాలలో అందరూ వరి పంట వైపు పోతే వేరే ధాన్యం, నూనె గింజలకు కొరత ఏర్పడే అవకాశం ఉంది. మార్కెట్లో ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. అలాగే కూలీల కొరత ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. దానికి ప్రత్యామ్నాయంగా వంటనూనెకి సంబంధించి పామాయిల్‌ను ఉత్పత్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం నిజంగా అభినందనీయం. ఈ పామాయిల్ పంటకు సంబంధించి జిల్లాల వారీగా రైతులకు అవగాహన సదస్సులు పెట్టిన మాట వాస్తవం, దాంతో కొంత చర్చ జరిగింది. రాబోయే కాలంలో రైతులకు లాభం కలిగే విధంగా నియోజకవర్గాల వారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిని మోటివేట్ చేయవలసిన అవసరం ఉంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ

లాభం వచ్చే పామాయిల్ పంట గురించి రైతులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది. అందరూ వరి పంట వైపు పోతే రాబోయే కాలంలో ఇబ్బంది ఏర్పడే మాట వాస్తవం. మాకు ఇచ్చిన నోటులో కానీ, ఇంతకు ముందు అధికారులు చెప్పిన విషయం కానీ, ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడిన సందర్భంగా కానీ దాదాపు 248 మండలాలలో 2,78,000 హెక్టార్లలలో ఈ పామాయిల్ పంటను సాగు చేసుకోవచ్చనే మాట చెబుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం 18,100 హెక్టార్లకు మాత్రమే పర్మిషన్ ఇచ్చిందనే విషయం తెలుస్తోంది. ఈ 249 మండలాలలో మండలం మొత్తం పామాయిల్ పంట వేసుకోవచ్చా? లేకపోతే మండలాల వారీగా ఏయే గ్రామాలలో, ఏయే సర్వే నెంబర్లలో ఈ పంటను వేసుకోవచ్చో మాకు సమాచారం ఇస్తే దాని ఆధారంగా మేము కూడా రైతులతో ఇంటరాక్ట్ అయి వాళ్లను మోటివేట్ చేయడానికి, రాబోవు కాలంలో ఈ పంట వైపు డైవర్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది.

మంత్రిగారు అవగాహన సదస్సులు పెట్టిన సందర్భంగా మేము చాలా మంది రైతులతో మాట్లాడినపుడు పెద్ద రైతులు మాత్రమే ముందుకొస్తున్నారు. తోటలు పెట్టుకునే వాళ్లు, పది, ఇరవై, ముప్పై ఎకరాలు గల రైతులు మాత్రమే ఈ పామాయిల్ పంటను సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు. చిన్న చిన్న రైతులు మాత్రం ధైర్యం చేయడం లేదు. ఎందుకంటే నాలుగు సంవత్సరాల తర్వాత ఈ పామాయిల్ పంట చేతికి వస్తుంది కాబట్టి వాళ్లు ధైర్యం చూపించడం లేదు. పామాయిల్ పంటను సాగు చేసే రైతులకు ఎంత ఎక్కువ వీలైతే అంత సబ్సిడీ ఇస్తే బాగుంటుంది. ఒక హెక్టారుకు ఇప్పుడు ఇస్తున్న రూ.20 వేల సబ్సిడీని రూ.30 వేలకు పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. పామాయిల్‌కి సంబంధించి డ్రిప్ ఇరిగేషన్‌ను సబ్సిడీ మీద ఇస్తున్నారు. అయితే అంతర్గత పంటలు వేసినపుడు మాత్రం డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇవ్వడం లేదు. ఇప్పుడిస్తున్న 50 శాతం సబ్సిడీని 75 శాతం చేయడానికి మంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

10.10 ఉ. అదే విధంగా పామాయిల్‌కు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా గుంతలు తీయడం వంటివన్నీ మనకున్నంతవరకు మనం చేసుకోగలిగితే ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసుకుంటూ ఇంకా ఎక్కువగా రైతులకు గానీ ప్రజాప్రతినిధులకు గానీ అవగాహనా సదస్సులు, విజ్ఞాన యాత్రలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతూ ఈ సమావేశాలు ముగిసిన తరువాత మా నియోజకవర్గంలో కూడా అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 38వేల ఎకరాలలో పామాయిల్ పంటను సాగుచేసుకుంటున్న మేం ఏ పంటను డిస్‌కరేజ్ చేయడం లేదు కానీ రైతుల డిమాండ్‌ను బట్టి దానిని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకునే దాంట్లో భాగంగా రైతుల ఉత్సాహానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మనం ఎన్ని వేల హెక్టార్లు నిర్ణయించామో దానికి తగినట్లుగా మొక్కలు ఇవ్వడం లేదు. ఈ సంవత్సరం మా దగ్గర పెద్దఎత్తున మొక్కల కొరత వచ్చింది. రైతులు సీరియల్‌గా వారి పేర్లను నమోదు చేసుకుంటే తప్ప మొక్కలు అందే పరిస్థితి లేదు. అందువల్ల వాటిని ప్రోత్సహిస్తున్న ఈ తరుణంలో మొక్కల కొరతను ఏ రకంగా నిర్మూలిస్తారు? అంతే కాకుండా డ్రిప్ ఇరిగేషన్‌కు కూడా సహకారం అందించాలి. సీజన్‌లో కాకుండా వేరే సమయంలో ఇస్తే ఇబ్బంది అవుతుంది. మూడవది ఇంటర్నేషనల్ మార్కెట్‌ను బట్టి ధర నిర్ణయిస్తారు. కాబట్టి రాష్ట్రప్రభుత్వమే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నది? దీంతోబాటుగా రికవరీ శాతంపైన కూడా రైతులకు అపోహలున్నాయి. 19 శాతం మాదగ్గర అప్పారావుపేట నుంచి గానీ అశ్వరావుపేట నుంచి గాని రైతులు వస్తున్నారని చెబుతున్నారు. కానీ ఇది 14, 15 శాతానికి మించి చూపించడం లేదు. నిపుణులతో రైతుల సమక్షంలో రికవరీ శాతాన్ని నిర్ణయించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా మా నియోజకవర్గంలో తెల్లదోమ సమస్య వచ్చింది. తెల్లదోమ ఎక్కువగా ఉధృతి కావడం వలన పంట నష్టపోయే పరిస్థితి ఉన్నది. పామాయిల్ సాగు చేయడం చాలా ఖర్చుతో కూడుకున్నది. కాబట్టి ప్రభుత్వం ఈ సమస్యను నివారించేందుకు రైతులకు ఇస్తున్న ప్రోత్సాహమేంటో చెప్పాలని కోరుతూ ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థపదార్థాలకు సంబంధించి కూడా ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. అంతే కాకుండా ఖమ్మం, భద్రాచలం హార్టీకల్చర్ జోన్‌గా ఉన్నప్పటికీ అక్కడ రీసర్చ్ సెంటర్ లేనందున ఒక రీసర్చ్ సెంటర్‌ను ఏర్పాటుచేసి తెల్లదోమ నివారణ మరియు ఇతరత్రా వస్తున్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రయత్నం చేయాలి. గతంలో కొబ్బరికి సంబంధించి ఒక పరిశోధనా కేంద్రం ఉండేది. కానీ రాష్ట్ర విభజనలో అది తూర్పు గోదావరి జిల్లా అంబాజీపేటకు వెళ్లింది. ఆ తరువాత మన జిల్లాలో మనం సదరు పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పలేకపోయాము. హార్టీకల్చర్ హబ్‌గా అశ్వరావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాలున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం పామాయిల్ సాగవుతున్న దాంట్లో 95 శాతం మా దగ్గరే సాగవుతున్నందున ఈ ప్రభుత్వం ఒక రీసర్చ్ సెంటర్‌ను కూడా నెలకొల్పి దీనిని హార్టీకల్చర్ హబ్‌గా మార్చే విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటారని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.బాస్కర్ రావు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు పామాయిల్ సాగు చేసుకోవడానికి 2 లక్షలా 73వేల ఎకరాల సేద్యానికి అనువైన అవకాశాలున్నాయని చెబుతున్నారు. గత పాలకులు చెరుకు పంటను ఉమ్మడి రాష్ట్రంలో విరివిగా సాగు చేయిస్తే మొదట ట్రాన్స్‌పోర్టు సబ్సిడీనిచ్చేవారు. కానీ కాలక్రమేణా సబ్సిడీని తొలగిస్తే రైతులు దివాలా తీయడం జరిగింది. కాబట్టి మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే పామాయిల్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేసే చోట అశ్వరావుపేట ఏరియాలో ఫ్యాక్టరీని పెట్టారు. ఈ పంట సాగుచేస్తున్న రైతులకు భారం పడకుండా ఫ్యాక్టరీ వారు ఉచిత ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యం కల్పించడమా లేదంటే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడమా అనేది నిర్ణయిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, చాలా విలువైనటువంటి, ఉపయోగకరమైన సమాచారాన్ని గౌరవ సభ్యులు ఈ సభ ద్వారా రాబడుతున్నందుకు నేను ముందుగా వారందరికీ హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా యువ మిత్రులు బాల్క సుమన్ గారు, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, భాస్కర్‌రావు గార్లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వ్యవసాయం మీద ఆధారపడి బ్రతికే మన రాష్ట్రంలో ప్రత్యేకంగా వ్యవసాయమన్నా, వ్యవసాయదారులన్నా, ఈరోజు తెలంగాణ రాష్ట్రం ప్రతీక. ఆకాశమంత ఎత్తుకు ఎదగడానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్నటువంటి వ్యవసాయ సానుకూల విధానాల వల్ల ప్రతి అంశాన్ని మనందరం కూలంకషంగా, సంపూర్ణమైన అవగాహనతో అర్థం చేసుకొని ముందుకు పురోగమిస్తే తెలంగాణ భవిష్యత్తు ఇకపై సాగవలసిన పునర్‌నిర్మాణంలో కూడా చాలా పటిష్టమైన పునాదులు వేసినవారుగా, అద్భుతమైన ఫలితాలు సాధించినవారుగా చరిత్ర పుటల్లో నిలిచిపోయే సువర్ణావకాశం తెలంగాణ ప్రజాప్రతినిధులకు గౌరవ ముఖ్యమంత్రి గారు కల్పించినందున దానిని సద్వినియోగం చేసుకుందామని విజ్ఞప్తి చేస్తున్నాను. సాగు విస్తీర్ణం పెరుగుతున్నకొద్ది సాగుకు సానుకూలమైన ప్రభుత్వ విధానాలు అమలవుతున్నకొద్ది రైతాంగం సంతోషంగా ఉండటంతోబాటు వారు మరింత ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే దృఢ సంకల్పం మన ముఖ్యమంత్రి గారికి, మా ప్రభుత్వానికి ఉన్నది. ఈ సందర్భంలోనే సాగుకు సానుకూలమైన విషయాలన్నీ మనకు తెలిసినవే, మనం ప్రతిరోజూ చర్చించుకుంటున్నాము. ఇందులో భాగంగా అనువైన పంటలు, ఆయా ప్రాంతాల యొక్క భూ వాతావరణ పరిస్థితులు, ఎకో సిస్టం వంటి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఏయే ప్రాంతాలు ఏ రకమైన పంటలకు అనువైనవనేది రైతాంగానికి తెలియజెప్పాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖకు ఉంటుంది, ప్రధానంగా తీసుకోవలసిన దిన చర్యనే అది ఉంటుంది. సాగు వచ్చేకొద్ది, నీళ్లు వచ్చేకొద్ది రైతులు వారికి ఇష్టమైన పంటలు వేసుకుంటారు. వారికి ఇష్టం లేనిది మనం బలవంతంగా

వారిచేత ఏమీ చేయించలేము. కానీ వారికి సరైన సమాచారాన్ని అందుబాటులో ఉంచడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత. ఈ పంట పెడితే ఈ లాభం వస్తుంది, ఈ వాతావరణంలో ఈ పంట సాగుచేస్తే ఈ రకంగా మేలు జరుగుతుంది, దీని వల్ల భవిష్యత్తు ఇలా ఉంటుందనే విషయాలను రైతాంగానికి తెలియజెప్పాల్సిన అవసరముంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఒక బలమైన అపోహ రైతులలో ఉండేది. పశ్చిమ గోదావరి జిల్లాకు, తూర్పు గోదావరి జిల్లాకు అనుసరించి ఉన్న ఖమ్మం జిల్లాలోని కొంత ప్రాంతాన్ని మినహాయిస్తే ఆయిల్‌పామ్ సాగుకు అనువైనది కాదనే దురభిప్రాయాన్ని చాలా విస్తృతంగా ప్రబలింపజేశారు. కానీ ఇది వాస్తవం కాదు. పశ్చిమ గోదావరి జిల్లాకంటే ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం ప్రాంతంలో వచ్చే ఆయిల్‌పామ్ సాగు బాగుండటమే కాకుండా ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్‌లో కూడా అక్కడ 15 శాతం ఎక్స్‌ట్రాక్షన్ వస్తే ఇక్కడ 18, 19 శాతం ఎక్స్‌ట్రాక్షన్ వస్తుందని మనవాళ్లు రూడీ చేశారు, అది నిదర్శనమైంది.

దాని తరువాత ఒక్క ఖమ్మం జిల్లానే ఎందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఆయిల్‌పామ్ సాగుకు ఎందుకు అనువైంది కాదని ఆలోచించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి మనం విజ్ఞప్తి చేశాము. తెలంగాణ రాష్ట్రంలోని ఇంకా ఏయే ఇతర ప్రాంతాలు సాగుకు అనువు, ఏ పారామీటర్స్ చేత ఇది సాగుకు అనుకూలమని శాస్త్రవేత్తల బృందం ద్వారా నిర్ధారణ చేస్తే మా రైతాంగానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే మేము ఒక బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకున్నాము. మరో పాలమూరు, సీతారామ ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసి కోటి ఎకరాలకు సాగునీరు అందించే స్థితికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకెళుతున్నాం, ఈ దశలో మాకు ఉపయోగపడే ఇతర పంటలు గానీ వాటి లబ్ధి గాని ఎలా జరుగుతుందనేది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఈ విషయాన్ని తేటతెల్లం చేయాలని కోరితే కేంద్ర ప్రభుత్వం శాస్త్రవేత్తలతో కూడిన ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటుచేయగా ఆ కమిటీ రెండు సార్లు తెలంగాణ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. వారు సందర్శించే క్రమంలో ముందుగా ప్రయోగాత్మకంగా పూర్వపు ఆదిలాబాద్ జిల్లా, పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలలో వారు సందర్శనలు చేపట్టి దానిని బట్టి ఇతర జిల్లాలను కూడా సందర్శించి వారు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. మేము ఊహించలేదు. గతంలో నిపుణుల కమిటీ ఈ ప్రాంతాలను సందర్శించింది. అప్పుడుండేటటువంటి కరువు, క్షామపీడిత పరిస్థితులు, భూ వాతావరణం ఎక్కువగా ఉండటం, వెజిటేషన్ ఎక్కువగా లేకపోవడం వంటివన్నీ చూసిన తరువాత పామాయిల్ సాగుకు అనువు కాదని ఆనాడు నిర్ధారించడం జరిగింది.

10.20 ఉ. కానీ, ఈ రోజు authoritative గా చాలా అనుకూలమని మేము చెబుతున్నాము. మళ్లీ ఢిల్లీకి వెళ్లిన తరువాత చిన్న, చిన్న మైన్యూట్స్ అన్నీ కూడా కూలంకషంగా విశ్లేషణ చేసి మీకు సమాచారం ఇస్తామని చెప్పి, వారు ఫైనల్‌గా తేల్చింది ఏమిటంటే, తెలంగాణ ప్రాంతంలోని 32 గ్రామీణ జిల్లాల్లో 23 గ్రామీణ జిల్లాలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమని నిర్ధారించడం జరిగింది. దాదాపు 2,78,000 హెక్టార్లు అంటే, ఏడున్నర, ఎనిమిది లక్షల పైచిలుకు ఎకరాలల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలముందని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. దానిని ఆధారం చేసుకొని మన రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. గౌరవ సభ్యులు మననంలో పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే, దీని సౌలభ్యత ఏమిటంటే, ఏ ఇతర పంటలకు కూడా చట్టబద్ధమైన గ్యారంటీ లేదు. అన్ని పంటలకు కొన్ని ప్రామాణికాల మీద మాత్రమే ఆధారపడి మాత్రమే కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయిస్తుంది. కానీ, ఈ పంటకు సంబంధించినంత వరకు ఆయిల్‌పాం చట్టం ఉంది. ఈ చట్ట ప్రకారం ప్రభుత్వం గానీ, ప్రభుత్వం ఆమోదించినటువంటి ప్రైవేటు సంస్థలు గానీ, oil extraction కొరకు ఎక్కడైనా మొక్కలు పెడితే మొక్కలు ఇవ్వడం గానీ, పంట పండిన తరువాత ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయడం గానీ, రేటు ఇవ్వడం గానీ ఇదంతా కూడా చట్టబద్ధంగా రెగ్యులేట్ అవుతుంది. రైతుకు గ్యారంటీ ఉంది. ఈరోజు పండించి పంటకు ఫీల్డ్ నుండి ఫ్యాక్టరీ వరకు

తీసుకుపోయే బాధ్యత కూడా ఫ్యాక్టరీదే. ఒకవేళ రైతు తీసుకొని పోతే రైతుకు ట్రాన్స్‌పోర్టేషన్ చార్జెస్ కట్టించే బాధ్యత కూడా ఫ్యాక్టరీదే. అందుకని అంత నికరంగా, అంత గ్యారంటీగా లాభం ఉంది. అందుకనే, గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 35 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగవుతుందన్నారు. కానీ, అది 35 కాదు, 40 ఎకరాల పైచిలుకు ఉంది. మొత్తంగా తెలంగాణలో 50,000 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగవుతుంది.

ఈ మొత్తం సానుకూల పరిస్థితులన్నీ బేరీజు వేసుకున్నాకే వ్యవసాయ శాఖ ద్వారా ఒక నిర్ణయం తీసుకొని దానిని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టి ఇతర పంటలు వేస్తున్న రైతంగాన్ని ప్రోత్సహిస్తూనే ఈ పంటకు అనువైన పరిస్థితుల్ని రైతంగానికి తెలియజెప్పడం ద్వారా ముందుకు వచ్చిన రైతులకు నాలుగేళ్లకు ఈ పంట వస్తుంది. మొక్కలు పెట్టుకోవడానికి, గుంతలు తీయడానికి EGS (Employment Guarantee Scheme)కు అనుసంధానం చేయవచ్చు. మొక్కలకు, డ్రిప్‌కు వచ్చేటువంటి సబ్సిడీ, మెయింటనెన్స్‌కు ఇచ్చేటువంటి సబ్సిడీ కలిపి ఒక్క ఎకరామీద నాలుగు సంవత్సరాలల్లో రూ.20,800/-లు రైతుకు నేరుగా సబ్సిడీ అందుతుంది. మూడేళ్లపాటు అందులో అంతర్ పంటలుగా ఏవైనా వేసుకోవచ్చు. అంతర్ పంటల డ్రిప్ కోసం కూడా అవరోధం ఏమీ లేదు. ఉద్యాన శాఖ ద్వారా అంతర్‌పంటల డ్రిప్ కోసం కూడా రాష్ట్రప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి అప్రూవల్ తీసుకొని దానిని కూడా ఆమోదించడానికి ప్రయత్నం చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

ఈ కోణంలో ముందు పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో రైతాంగానికి పలు అవగాహన కార్యక్రమాలు పెట్టడం జరిగింది. అదేవిధంగా ఆయా ప్రాంతాలకు సంబంధించిన గౌరవ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనపరిషత్ సభ్యులు, శాసనసభ సభ్యులు ఇతర స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరితో కూడిన అవగాహన సదస్సులు పెట్టడం జరిగింది. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ ఆయిల్‌ఫెడ్ సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి దానికి సంబంధించిన లిటరేచర్ అంతా కూడా ప్రింట్ చేసి దీనిలో ఉండే సౌలభ్యత, రాయితీలు ఈ అన్ని విషయాల మీద రైతాంగానికి సమాచారం చేరవేసే పని మేము ముమ్మరంగా చేస్తున్నాం. ఈ క్రమంలో మనం కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా మనం తినేటటువంటి ఆయిల్స్ ఏవైతే ఉన్నాయో, వాటిలో పలు రకాల ఆయిల్స్ ఉన్నాయి. వేరు శనగ, నువ్వుల, కుసుమల, ఆవాల ద్వారా, ఆయిల్‌పామ్ ద్వారా ఉన్నాయి. ఇట్లా పలు రకాలుగా ఆయిల్ ఉత్పత్తి అవుతుందన్న విషయం మనందరికీ తెలుసు. ప్రపంచంలో ఈరోజు ఆయిల్ ఉత్పత్తి చేసి, అత్యధికంగా ఆయిల్‌మీద ఆధారపడే దేశాలు అమెరికా, బ్రెజిల్, చైనా ఆ తరువాత నాలుగవ స్థానంలో మన భారతదేశం ఉంది. భారతదేశంలో ఉండే 130 కోట్ల ప్రజలు సరాసరి నూనెలను వాడే వాటిని లెక్కేస్తే, ఒక్క సంవత్సరానికి ఈ దేశ ప్రజలకు అవసరమయ్యే నూనె 21 మిలియన్ టన్నులు. 21 Million Tons of edible oil is required for Indian population. కానీ, ఈరోజు భారతదేశం మొత్తంలో అన్ని రకాల నూనెలు కలిపి ఉత్పత్తి అవుతున్నది కేవలం ఏడు మిలియన్ టన్నులు మాత్రమే. మిగిలిన 14 మిలియన్ టన్నుల నూనెల్ని విదేశాల నుండి భారతదేశం దిగుమతి చేసుకుంటుంది. విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న ఆయిల్స్‌లో కూడా ఒక్క పామ్ ఆయిల్‌కు మాత్రమే రూ.40,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యం భారతదేశం చెల్లిస్తుంది. మొత్తం నూనెలకు కలిపి రూ.75,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యం చెల్లిస్తున్నాం. అందుకని, తెలంగాణ ప్రభుత్వం నుండి మన ఆశక్తి, మన పరిశోధన, ఇక్కడి విశ్వవిద్యాలయం, ఇక్కడి హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్, మనం చేసిన మొత్తం ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన తరువాత అక్కడ కూడా చలనం వచ్చి దేశంలోనే నూనెగింజల ఉత్పత్తిని పెంచాలనే నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం రావడం కూడా దానికి శ్రీకారం తెలంగాణ నేల నుండి జరిగిందని నేను గర్వంగా ప్రకటిస్తున్నాను. ఈరోజు అందుకే కేంద్రం మన విజ్ఞప్తిని మన్నించి పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందు మీకు

ఇప్పుడు 2,500 ఎకరాలకు ఏదైతే ఇచ్చామో అది కాక, 18,100 హెక్టార్లకు తొలి రెండు ఆర్థిక సంవత్సరాలైన 2020-21 మరియు 2021-22 కొరకు ప్రాజెక్ట్ అప్రూవ్ చేస్తున్నాం. మీరు అమలు చేసుకోండి. దీనికి కావాల్సిన సహాయ సహకారాలు మేము అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆంక్షలు లేవు, గౌరవ సభ్యులు అపోహపడాల్సిన అవసరం లేదు. దీనిని మనం కొనసాగిస్తూనే 18,100 హెక్టార్లు మాత్రమే వచ్చింది కదా, మిగతాది ఎట్లా అని అనుకోవాల్సిన అవసరం లేదు. ఒకసారి ప్రాజెక్టు మనం ప్రారంభిస్తే నిరంతరంగా తెలంగాణలో రైతాంగం ముందుకు వచ్చి సన్నకారు రైతులను కూడా ప్రోత్సహిస్తూ ఈ మూడేళ్ల లోపు వరి తప్ప, మిగతా ఏ పంటనైనా దీనిలో అంతర్ సాగుకొరకు వేసుకోవచ్చు అని చెప్పాలి. ఎలాగో, నాలుగో ఏడు పంట రానే వస్తుంది. ఈరోజు ఉన్న రేటు చూస్తే టన్నుకు దాదాపు రూ.16,000/-లకు చేరింది. సగటున తెలంగాణలో వచ్చే ఒక హెక్టారు మీద 25 నుండి 30 టన్నుల దిగుబడి వస్తుంది. ఇది చాలా అద్భుతమైన వార్షిక పంట. ఇతర ఏ పంటలకు కూడా దరిదాపుల్లో ఆదాయం వచ్చే అవకాశం లేదు. భవిష్యత్తులో కూడా దీనికి గ్యారంటీ ఉంది. కాబట్టి, రైతులు ఈ దిశగా ప్రయాణం చేస్తే మంచిది.

అదేవిధంగా దీనికిఉండేటువంటి ప్రత్యేకతలు చూస్తే, ఈ పంటకు చీడ పురుగులు ఉండవు. మొట్టమొదటిసారి 33 దశాబ్దాల తరువాత ఏ కారణాల చేతనో మొన్న తెల్లదోమ అనే అంశం వచ్చింది. ఆ విషయాన్ని మాజీ మంత్రివర్యులు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు, గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకువస్తే, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను పంపించి దానిని అరెస్ట్ చేయడానికి అవసరమైతే డ్రోన్ స్ప్రే ద్వారా స్ప్రే చేయించైనా సరే అరికడదామని పురమాయించడం జరిగింది. జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. కానీ, by and large దీనికి చీడ, పీడలు లేవు. దీనికి రాళ్లవాన యొక్క ప్రమాదం లేదు. కోతులు, అడవి పందుల బెడద గానీ లేదు. ఒకే ఒక్క జాగ్రత్త ఏమిటంటే, ఎండాకాలంలో ఇచ్చిన నీళ్లను రైతులు వాడుకుంటేనే శ్రేయస్కరం. ప్రాజెక్టుల నుండి, కాలువల నుండి నీళ్లు వచ్చే ప్రాంతాల్లో పంటలు వేయాలి. సంవత్సరంలో 8, 9 నెలలు నీళ్లు వచ్చే పరిస్థితులు ఇప్పుడున్నాయి. దేవుడు మన్నిస్తే భవిష్యత్తులో సంవత్సరం పొడవునా నీళ్లిచ్చుకునే పరిస్థితి ఉంటుంది. అయినా సరే, ఎండాకాలంలో ఎద్దడి రాకుండా ఒక రెండు, మూడు మాసాలు బోర్లు సపోర్టు చేసే రైతాంగం గనుక ఆ నీటని వాడుకోగలిగితే ఇదొక మహా అద్భుతమైన పంట.

రాబోయే రోజుల్లో భారతదేశం మొత్తంగా 28 లక్షల హెక్టార్లలో ఈ పంట సాగైతే, భారతదేశం ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.75,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యం భారం నుండి బయటపడే అవకాశం ఉంది. మొత్తం దేశ సంపదను కాపాడే పరిస్థితి దీనికి ఉంది. అదేవిధంగా మరీ ముఖ్యమైనవిషయం ఏమిటంటే, గౌరవ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులకు నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనం హరితహారంలో భాగంగా కోట్లాది మొక్కలు నాటుతున్నాం. తెలంగాణకు అదొక అద్భుతమైన కార్యక్రమం. దానికి సమాంతరంగా, సమానంగా హరితహారంలో భాగంగా ఈ ఆయిల్‌పామ్ చెట్లను గనుక పెంచుకుంటూ పోతే ఒక ఎకరాలో పెట్టిన ఆయిల్‌పామ్ చెట్ల మూలంగా, సగటున ఒక ఎకరాలో 60 మొక్కలను వేయవచ్చు. పెరిగిన 60 చెట్లు 20 టన్నుల కార్బన్‌డైయాక్సైడ్‌ను స్వీకరించి 22 టన్నుల ఆక్సీజన్‌ను విడుదల చేసే వృక్షజాతిలో ఏకైక మొక్క ఆయిల్ పామ్ ఒకటే. కాబట్టి, ఎకలాజికల్‌గా తీసుకున్నా ఇంతకు మించిన సెఫ్టీ పంట మరొకటి ఉండే అవకాశం లేదు. అందువల్ల ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గతంలో అశ్వరావుపేటలో, అప్పారావుపేటలో ఉండే ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని పెంచుకోవడం జరిగింది.

తమరి హయాంలోనే, తమరి చేతుల మీదుగానే దానికి ఆనాడు శ్రీకారం చుట్టడం జరిగింది. అద్భుతంగా నడుస్తున్న ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫెడ్‌కు సంబంధించిన నూనెగింజల కర్మాగారం బీచుపల్లి దగ్గర ఒకటి ఉండేది. సమైక్య రాష్ట్ర పాలకుల పుణ్యాన అది మూతపడి ఉండేది. నేను బాధ్యత తీసుకున్న తరువాత Onetime settlement

చేసి దానిని రిస్టోర్ చేసుకోవడం జరిగింది. అక్కడ దాదాపు 96 ఎకరాల భూమి ఉంది. బ్రహ్మాండమైన మౌలిక వసతులు ఉన్నాయి, కేవలం మిషనరీ పెట్టుకుంటే చాలు. రేపు రాబోయే రోజుల్లో మొత్తం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగు అయ్యే ఆయిల్‌పామ్‌కి అదొక కేంద్రంగా క్రష్షింగ్ ప్లాంట్‌గా వనికి వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి చలవతో దానిని ఈరోజు మనం రిస్టోర్ చేసుకోగలిగాం. దానిని మనం అద్భుతంగా ముందుకు తీసుకొని పోతున్నాం. ఈ పంటకి వరికంటే తక్కువ నీరు, మక్కలకంటే ఎక్కువ నీరు అవసరం. వరి పండించే రైతులు వరిని, ఉద్యాన పంటలు పండించే రైతులు ఉద్యాన పంటలను, ఇతర వాణిజ్య పంటలను పండించే రైతులు ఇతర వాణిజ్య పంటలను పండించుకోవచ్చు. ఈ రాష్ట్రంలో పత్తి విస్తారంగా పెరుగుతుంది. ఈసారి గణనీయమైనటువంటి రీతిలో పత్తి పెరిగింది. కానీ, ఒక సమస్య వచ్చింది.

10.30 ఉ. ఈ విషయాన్ని అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన వాళ్లు పార్లమెంటులో గత అనేక సంవత్సరాలుగా గొంతు వినిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా అనేక విజ్ఞాపనలు పంపడం జరిగింది. కాని కేంద్రం చట్టానికి ఇప్పటి వరకు సవరణలు చేయలేదు. కాని ఈ రోజు ప్రాక్టికల్ ప్రాబ్లమ్ ఏమిటంటే అదృష్టవశాత్తు పత్తికి రేటు ఉంది. కాని రైతు విషయంలో అత్యధిక శాతం కూలి చెల్లింపుల పేరు మీద విపరీతంగా రైతు నష్టపోయే పరిస్థితి వచ్చింది. అందుకోసమే తక్కువ యాజమాన్య పద్ధతి, తక్కువ కూలీలు, తక్కువ పని గంటలు ఉండే సురక్షితమైన పంట, రైతుకి ఆదాయం మిగలడానికి అవకాశం ఉన్న పంట ఈ పామాయిల్. కూలీలు దొరక్క, అవస్థ పడే పత్తి రైతాంగం, నీళ్లుండి, వాడుకోగలిగితే చాలా అత్యద్భుతమైన పరిస్థితి ఉంటుంది. దాన్ని గమనంలో పెట్టుకోవలసిందిగా కోరుతూ, గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకటవీరయ్యగారు చెప్పినట్లు దీనికి ఎంఎస్‌పిని నిర్ణయించవలసిన అవసరం లేదు, చట్టబద్ధంగానే దానికి ధర నిర్ణయమయ్యే పరిస్థితి ఉంటుంది. తక్కువ ధర వచ్చే అవకాశం లేదు. పంట వేశాక ధర తగ్గిందని సభ్యులు శ్రీ భాస్కర్‌రావుగారు కూడా చెప్పారు. తెలంగాణ భవిష్యత్తులో ఆ పరిస్థితి ఉండదు. గౌరవ సభ్యులు దీనిని మననంలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు అద్భుతమైన ధర ఉంది, ఇంకా పెరుగుతుంది తప్ప, తరగదు. కారణం ఏమిటంటే ఈ రోజు మనం దిగుమతి చేసుకుంటున్న ఈ పామాయిల్‌లో అత్యధిక శాతం ఇండోనేసియా, మలేషియా నుండి వస్తున్నది. ఈ రెండు దేశాలు ఇటీవల తీసుకున్న నిర్ణయం ఏమిటంటే వాళ్లయొక్క పామాయిల్‌లో 30–40 శాతం క్రూడ్‌ను డీజిల్‌కొరకు మార్చుకునే ప్రయత్నంలో వాళ్లు ఉన్నారు. ఆ మేరకు వాళ్లయొక్క ఎగుమతులు తగ్గితే, అనివార్యంగా మనం వారినుండి దిగుమతుల మీద ఆధారపడితే, సుంకం పెరగడంతో పాటు, ధర కూడా పెరిగే ప్రమాదం ఉంటుంది.

అందువల్ల స్థానికంగా మనం ఉత్పత్తిని పెంచుకుంటే ఈ పంటకు అంత గొప్ప భవిష్యత్తు ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకోవలసిందిగా సభ్యులకు నేను మనవి చేస్తూ, రికవరీ పర్సెంటు 18, 19 శాతం ఉంది. అంతకు తక్కువ లేదు. ఫ్యాక్టరీ స్థాయిలోగాని, అధికారుల స్థాయిలోగాని ఎక్కడైనా సవ్యంగా లేకపోతే, దానికి విచారణకు ఆదేశిస్తాము, దానిని సరిచేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. సభ్యులు ఒక రిసెర్చ్ స్టేషన్ ఉంటే బాగుంటుందన్నారు. భవిష్యత్తులో ఆయిల్‌పామ్ కల్టివేషన్, ఆయిల్‌పామ్ ఉత్పత్తి, మార్కెటింగ్‌కు సంబంధించి, అన్నిటి మీద ఒక వ్యూహం వన్నుకోవడం కోసం అవసరమైతే ఆ దిశగా ఆలోచించమన వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని, హార్టికల్చర్ విభాగాన్ని, హార్టికల్చర్ యూనివర్శిటీని సమన్వయం చేసి, రిసెర్చ్ విషయంలో అవసరమా, కాదా, ఒకవేళ అవసరమైతే ఏ మోతాదులో రిసెర్చ్ ఉండాలో సూచించవలసిందిగా వారిని కోరతాము.

అదే విధంగా ఈ రోజు ఒక విషయాన్ని నేను సంతోషంగా ప్రకటిస్తున్నాను. ఈ పంటకు సంబంధించిన సానుకూలతలు తెలిసిన వెనువెంటనే, అప్పటికి స్వయంగా మక్కువ లేనటువంటి సోదరుడు శ్రీ బాల్కసుమన్‌గారు దీనిపైన ఇన్‌స్పైర్ అయి, నేను నా నియోజకవర్గంలో అత్యధికంగా సాగు

చేస్తాను, నేనే మొట్టమొదటి రైతుని అవుతానని భూనుకొని, 12 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట వేశాడు. కాకపోతే వ్యవసాయంలో నేను ఆయన కంటే ఒక అడుగు ముందు ఉన్నాను కాబట్టి మొదలు నేను ఒక 8 ఎకరాల్లో పెట్టాను. తెలంగాణలో మలి దశ ఆయిల్‌పామ్ కల్టివేషన్‌లో మొదటి రైతుగా నేను నిలబడ్డా. నాకు ఆ సంతృప్తి ఉంది. నేను రాష్ట్ర రైతాంగానికి చేతులెత్తి తమరిద్వారా మనవి చేస్తున్నాను. అందరూ కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. సోదరుడు జగదీశ్వర్‌రెడ్డిగారు కూడా హైదరాబాద్ పరిసరాల్లో ఆయిల్‌పామ్ పెడితే మార్కెటింగ్ ఇంకా బాగుంటుంది. ఈ విషయం రైతాంగానికి ఒక స్ఫూర్తినిచ్చేటటువంటిది. దయచేసి ఎక్కడివాళ్లక్కడ ఎవరికి నచ్చిన పంటను వారిని పెట్టుకోనివ్వండి. ఈ రోజు ముఖ్యమంత్రిగారి కల ఒకటే. తెలంగాణ కోటి ఎకరాల మాగాణిగా కళ్లారా చూడాలి. తెలంగాణ పంటలతో పచ్చగా ఉండాలి. ఆ కల క్రమంగా నెరవేరుతున్నది. కచ్చితంగా ఒకటి, రెండు సంవత్సరాల కాలంలో దీనిని మనం కళ్లారా చూడగలం. దీనిని ఆస్వాదిస్తాము. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతాంగాన్ని మళ్లించే విషయంలో మన వంతు బాధ్యతను మనం పోషిస్తే, రైతులకు వార్షిక పంటలలో అత్యధిక లాభం వచ్చే ఈ పంటను ప్రోత్సహించడం మూలంగా మనం రైతులకు మేలు చేసిన వాళ్లమవుతాము. ప్రస్తుతం కూలీలు దొరకని పరిస్థితులలో ఈ పంట రైతులకు గొప్ప ఊరటను ఇచ్చే విధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. దీనిపైన దృష్టి పెడితే బాగుంటుంది. గౌరవ సభ్యులు ఈ సమాచారాన్ని ఈ సభ ద్వారా రాబట్టినందుకు, నా సూచనలు వారి ముందు పెట్టడానికి అవకాశం కల్పించినందుకు తమరికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత:– అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా సమాచారం ఇచ్చారు. అయితే మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. వారు ఈ పంటని తప్పకుండా ప్రోత్సహించాలని చెబుతూ, మంచి దిగుబడిని ఇస్తుందన్నారు. మన తెలంగాణ ప్రాంతంలో ఎర్ర నేలలు, నల్ల నేలలు ఉంటాయి కాబట్టి, ఎలాంటి నేల ఈ పంటకు అనుకూలంగా ఉంటుందనేది చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా ఉష్ణోగ్రతలు ఉంటాయి. మరి ఎలాంటి ఉష్ణోగ్రతలు ఈ పంటకు అనుకూలంగా ఉంటాయో చెప్పాలని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలకు నీటి వసతి ఉండదు. అలాంటి డ్రై ఏరియాల్లో ఈ పంట పండుతుందా అని కూడా చెప్పాలని కోరుతున్నాను.

రెండవది ఈత మరియు తాటి చెట్లకు తక్కువ నీటివసతి ఉన్నా, అవి పెరుగుతాయి. కానీ కొబ్బరి చెట్లకు నీళ్లు ఎక్కువగా ఉండాలి. మరి ఆయిల్‌పామ్ పంటకు నీటి వసతి ఏ విధంగా ఉండాలనేది కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఏ సీజన్‌లో ప్లాంటేషన్ చేసుకోవాలి? ఇందులో అంతర్‌పంటలు వేసుకోవడానికి ఆస్కారం ఉంటుందా అనేది కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బాల్క సుమన్:– అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు చాలా విశేషమైన అనుభవం ఉన్న వ్యక్తిగా చాలా అద్భుతంగా సమాధానం చెప్పారు. రాష్ట్ర రైతాంగం అంతా కూడా సభ ద్వారా ఈ అంశాన్ని చూసి మరింత ప్రేరణ పొందుతారని నేను భావిస్తున్నాను. మేము ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, చెన్నూరులో పైలట్ ప్రాజెక్టు క్రింద దీనిని ప్రారంభించాము. నేను స్వయంగా 12 ఎకరాల్లో ఈ పంటను వేశాను. మా రైతు సోదరులు 185 మంది వరకు 305 ఎకరాల్లో ఈ పంటను ఈ నెలలోనే వేయబోతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో దీన్ని మరికొంత పెంచాలనుకుంటున్నాము.

నేను ఎమ్మెల్యే అయిన కొత్తలో, వ్యవసాయానికి సంబంధించి సమగ్రంగా మా దగ్గర ఉండే నేలలు, వేసే పంటల గురించి స్టడీ చేస్తే, చెన్నూరు నియోజకవర్గంలో పత్తి 52,354 ఎకరాల్లో పండిస్తున్నారు. అదే విధంగా మామిడి 7268 ఎకరాల్లో ఈ పంట పండిస్తున్నారు. అకాల వర్షాల వల్ల విపరీతంగా నష్టం జరుగుతున్నది. పత్తికి కూలీలు దొరకడం లేదు. కాబట్టి రైతులను మేము చైతన్యపరస్తున్నాము. కాబట్టి తమరి ద్వారా నేను వ్యవసాయ శాఖ మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ప్రభుత్వపరంగా ఈ ఆయిల్‌పామ్ పంటకు ఇచ్చే సబ్సిడీలు ఏమిటి, ప్రోత్సాహకాలు ఏమి కల్పిస్తున్నారు?

ఇప్పటికే మేము మా చెన్నూరు నియోజకవర్గంలో ఒక నర్సరీని ఏర్పాటుచేయాలని మంత్రిగారికి నేనే స్వయంగా ఒక లేఖ ఇచ్చాను. దానికి సంబంధించి ముందుకు అడుగులు పడలేదు. ఐటిడిఎ నర్సరీ స్థలం కూడా అందుబాటులో ఉంది. ఈ అంశం మంత్రిగారి దృష్టిలో ఉంది. కాబట్టి మేము ఉత్సాహంగా ముందుకు వచ్చి, మా రైతాంగాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం సహకారాన్ని అందించవలసిన అవసరం ఉంది.

రెండవది మొన్న ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. వరికి సంబంధించి ఎక్కడ, ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, పంటను కొనుగోలు చేస్తుందని చెప్పారు. మేము కూడా మా నియోజకవర్గంలో వరి పండించే రైతులను పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నాము. మేము కోరుతున్నదల్లా పత్తి మరియు మామిడి పంటల విషయంలో రైతులకు కూలీలు దొరకక, అకాల వర్షాలు, గాలిదుమారాల వల్ల, వారు నష్టపోతున్నారు. కాబట్టి ఆ రైతాంగాన్ని వరి వైపుకు మళ్లించే ప్రయత్నం మేము చేస్తున్నాము కాబట్టి మాకు పూర్తి స్థాయిలో సహకారాన్ని వ్యవసాయ శాఖ ద్వారా అందించాలని కోరుతున్నాను. తమరి ద్వారా సమాధానాన్ని నేను మంత్రిగారి నుండి ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ పంట మూడు సంవత్సరాల క్రితం అగ్రికల్చర్ రిసెర్చ్ సీడ్ ఫామ్ అని ఒకటుంది. అందులో ఒక రెండు ఎకరాల్లో నేను ఈ పంట వేయించాను. మన వాతావరణానికి అనుకూలంగా ఉంటుందా, లేదా అని సందేహంగా ఉండేది. కాని పంట బ్రహ్మాండంగా వస్తున్నది. వచ్చే సంవత్సరం పంట రాబోతున్నది.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:- అధ్యక్షా, రైతుల్లో విశ్వాసం నింపాలన్న ఆలోచనతో గౌరవ మంత్రిగారు ఒక రైతు కాబట్టి ఆయన పొలంలో ఈ పంట వేయడం సంతోషం. అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ బాల్క సుమన్‌గారు కూడా ముందుకు రావడం సంతోషం. అందుకే వచ్చే వానాకాలంలో తప్పనిసరిగా నా పొలంలో ఒక ఇరవై ఎకరాల్లో ఈ పంట వేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి: అధ్యక్షా, నేలల గురించి గౌరవ సభ్యురాలు శ్రీమతి సునీతగారు అడిగారు. చౌడు నేలలు, ఎక్కువగా బంకమట్టి ఉండే నేలలు దీనికి అనువు కావు. మిగతా అన్ని నేలలు కూడా అనువే. ప్లాంటేషన్ ఎప్పుడు మొదలుపెట్టాలంటే జూలై నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు కూడా ప్లాంటేషన్ చేసుకోవచ్చు. ఇబ్బంది లేదు. ఎండలు ముదిరిన తరువాత ప్లాంటేషన్ చేస్తే, భూమిలో ఉన్న వేర్లు ఉడికిపోయే ప్రమాదం ఉంటుంది. అదే విధంగా నీళ్లు డ్రిప్ ద్వారా ఇవ్వడమే సేఫ్. ఫ్లడ్ ఇరిగేషన్ కంటే డ్రిప్ ద్వారా ఇస్తేనే ఇంటెన్సివ్‌గా వస్తుంది, బాగా వస్తుంది. ఫ్లడ్ ఉంటే ఫ్లడ్ ద్వారా కూడా ఇచ్చుకోవచ్చు. కాని డ్రిప్ ద్వారా ఇస్తే మంచిది. అంతర్‌పంటల గురించి అడిగారు. వరి తప్ప, అన్ని రకాల పంటలు వేసుకోవచ్చు.

10.40 ఉ. గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు సూచించినట్టుగా దీనికి మరో ప్రత్యేకత ఉంది. పెరిగిన కొమ్మల్ని, అవసరం లేని కొమ్మల్ని, అరటి గెలలు తీసినప్పుడు అడ్డుగా ఉన్న కొమ్మల్ని తీసినవాటన్నింటినీ మల్చింగ్ చేస్తే పాలానికి ఎరువుగా పని చేస్తుంది. పరిశ్రమల్లో నూనె తీసిన తరువాత వచ్చే అవశేషాలన్నింటినీ సబ్బుల తయారీకి మరియు ఎరువులుగా కూడా పనికివస్తుంది. ఆయా వొక్కలకు ప్రతి అణువు రైతులకు ఉపయోగపడుతుంది. ఏదీ వృధా కాదు. దాని అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే, వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ పంట వేస్తే ఏ రాయితి ఇస్తారని గౌరవ సభ్యులు అడిగారు. ఒక ఎకరాకు ప్లాంటు మెటీరియల్ ఖర్చు రూ.6,340 ఉంటే, రూ.4,800 సబ్సిడీని ప్రభుత్వం చెల్లిస్తుంది. సంవత్సరానికి మెయింటెనెన్స్ రూ.4వేలు వస్తే, రూ.2వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఫెర్టిలైజర్స్‌కి రూ.4వేలు అంచనా వస్తే, రూ.2,010 ప్రభుత్వం చెల్లిస్తుంది. ఎకరాకు డ్రిప్‌కి రూ.1200 అయితే, రూ.1040 సగటున ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఈ విధంగా అంచనా వేసి ఒక ఎకరం భూమి మీద నాలుగు సంవత్సరాలకు రూ.20,800లు రైతుకు వస్తాయి.

గుంటలు తీయడానికి ఖర్చు పెట్టిన మొత్తాన్ని కూడా ఇ.జి.ఎస్. కింద రైతు తీసుకోవచ్చు. రైతు కేవలం నీళ్లు, ఎరువులు సక్రమంగా వినియోగించి అంతర్‌పంటలు వేసుకుంటే నాలుగు సంవత్సరాల్లో అద్భుతమైన పంటను చూసే అవకాశం ఉంటుంది.

ప్రశ్న నెం . 226(13)

సర్వశ్రీ / శ్రీమతి మర్రి జనార్థన్ రెడ్డి, డాక్టర్ ఎం.సంజయ్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్,

ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)మెరుగైన వైద్య సదుపాయాలను అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులలో ప్రభుత్వ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను (ఐసియు) ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ఐసియుల సంఖ్య ఎంత?

ఇ) సదరు ఉద్దేశం నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

ఈ) ఆ వివరాలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :

అ) అవునండీ.

ఆ)22

ఇ) రూ.41.12కోట్లు.

ఈ) ఖర్చు చేసిన నిధుల వివరాలు :

రూ.14.40కోట్లతో తృతీయ శ్రేణి సంరక్షణ ఆసుపత్రులలో 6 ఐసియులు.

రూ.26.72కోట్లతో ద్వితీయ శ్రేణి సంరక్షణ ఆసుపత్రులలో 16 ఐసియులు.

22 ఐసియులన్నింటిలో సౌకర్యాలు నిర్వహణలో ఉన్నాయి.

శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచనతో కొత్తగా ఐసియులు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని ఐసియు కేంద్రాలు ఉండేవి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్ని ఐసియు కేంద్రాలను ఏర్పాటు చేశారు? కొత్తగా ఏమైనా ఐసియు కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఉంటే వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అనే అంశాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా, ఐసియు కేంద్రాలకు నూతనంగా డాక్టర్లను నియమించారా? లేక ఉన్న డాక్టర్లతోనే నిర్వహణ కొనసాగుతోందా? ఒకవేళ డాక్టర్ల నియామక ప్రక్రియ ఏమైనా ఉంటే ఎప్పటి వరకు నియమిస్తారు? ఐసియు నిర్వహణకు ప్రతి నెల ప్రత్యేకంగా డబ్బులు ఇస్తున్నారా? ఐసియుల నిర్వహణకు ఎంత ఖర్చు చేస్తున్నారు? ఒక ఐసియు కేంద్రంలో ఎన్ని వెంటిలేటర్లను అమర్చడానికి సదుపాయం ఉంది? ఆసుపత్రికి వచ్చే బెడ్ పేషెంట్లను బట్టి, ఐసియు కేంద్రాల నిర్మాణం జరిగిందా? లేక అన్ని ఐసియు కేంద్రాల నిర్మాణం ఒకే రకమైన నమూనాను ఏర్పాటు చేశారా అనే విషయాలను చెప్పాల్సి ఉంది. ఐసియు కేంద్రాలను గాని, ఏరియా ఆసుపత్రులను గాని సూపరింటెండెంటులే డాక్టర్లను నియమిస్తున్నారు. దానివలన అక్కడ విధులు నిర్వహించే స్పెషల్ డాక్టర్లకు సదుపాయం జరగడంలేదు. కాబట్టి, ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన మేరకు ఆసుపత్రి మేనేజ్‌మెంటును నియమించడం ద్వారా డాక్టర్లకు సదుపాయాలు అందే అవకాశం ఉంటుంది.

మా జిల్లా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రం బ్రహ్మాండంగా నడుస్తోంది. కానీ, అక్కడ మిషన్లు సరిపోకపోవడం వలన అక్కడి పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. మరొక రెండు మూడు మిషన్లు కావాలని

మంత్రిగారికి ప్రతిపాదన ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోని డయాలసిస్ కేంద్రాలను పెంచే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వానికి ఉందా, ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాలకు సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. సంజయ్:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందుతున్నాయి. నేను డాక్టరుగా పని చేయడమే కాకుండా, ఐదు సంవత్సరాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పని చేశాను. రాష్ట్ర స్థాయి అసోసియేషన్‌లో కూడా పని చేయడం జరిగింది. అప్పటికీ, ఇప్పటికీ వైద్య సేవల్లో చాలా తేడా ఉంది. కొత్తగా ఐసియుల ఏర్పాటు కూడా చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా చాలా పెద్ద ప్రాంతం. కొత్తగా జిల్లా ఏర్పడింది. జగిత్యాల ప్రాంతం 7 జిల్లాలకు మధ్యలో ఉంటుంది. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 10 నుండి 12 మంది డాక్టర్లు ఉండేవారు. కానీ, ఇప్పుడు 35 మంది డాక్టర్లు ఉన్నారు. అంత పెద్ద ఎత్తున డాక్టర్ల నియామకం జరిపినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆరోగ్య శాఖ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో జగిత్యాల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో ఒక డాక్టరు ఉండేవారు. కానీ, ఇప్పుడు తొమ్మిది మంది డాక్టర్లు ఉన్నారు. ఈ విధంగా డాక్టర్ల నియామకం చాలా పెద్ద ఎత్తున జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 12వేల మందికి వైద్య వృత్తిలో అవకాశం కల్పించింది. పెద్ద ఎత్తున ఐసియుల ఏర్పాటు జరిగినప్పటికీ ఇంకా చాలా చోట్ల ఐసియుల అవసరం ఉంది. యాక్సిడెంట్, పాయిజన్ కేసులు, పాము కరిచిన కేసులు, సెప్టిసిమియా ఈ విధంగా చాలా కేసుల్లో ఐసియుల అవసరం ఉంది. హైదరాబాదు వంటి నగరంలో వైద్యానికి ఉన్న డిమాండ్ చెప్పరాదు. జగిత్యాల వంటి జిల్లాలో నాలుగు ప్రైవేటు ఐసియు ఆసుపత్రులు పని చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంకా పెద్ద ఎత్తున ఐసియులు ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా జగిత్యాల జిల్లాలో కూడా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

2006 సంవత్సరంలో పి.హెచ్.సి.ల నుండి కమ్యూనిటి హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. కానీ, మా వద్ద రాయికల్ కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కు ఇంతవరకు నిధులు రావడంలేదు. 13వ ఆర్థిక మొత్తంతో ఏర్పాటు చేసిన ప్రైమరి హెల్త్ సెంటర్‌లో కూడా ఇంతవరకు డాక్టరు మరియు ఇతర సిబ్బంది నియామకాలు కాలేదు. కాబట్టి, నియామకాలు జరపాల్సిందిగా గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ల సదుపాయం, మందుల సదుపాయం ఉండడం, వంద పడకల ఆసుపత్రి కావడం వలన చాలా ఎక్కువ మంది పేషెంట్లు అక్కడ చికిత్సను పొందుతుండడం వలన స్థలం సరిపోవడంలేదు. మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిని త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, నేను గత 15 సంవత్సరాలుగా ఒక డాక్టరుగా, ఒక సర్జన్‌గా వికారాబాదులో సేవలు అందిస్తున్నాను. పేదవాళ్లకు ఏదైనా జబ్బు చేస్తే, వాళ్లు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడతారు. మరీ ముఖ్యంగా వారి పేషెంట్లను ఐసియులో పెట్టాల్సి వస్తే, ఆర్థికంగా వారు ఎంత ఇబ్బంది పడతారో గౌరవ ముఖ్యమంత్రిగారు గుర్తించి ఐసియు కేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లు ప్రైవేటు ఆసుపత్రిలో ఒక్క రోజు ఐసియులో పెడితే 5 నుండి 10వేల రూపాయలు ఖర్చు అవుతుంది. రోజుకు 300 నుండి 400 రూపాయలు సంపాదించే కూలీలు అంత ఖర్చు పెట్టే పరిస్థితులో లేరు. మరీ ముఖ్యంగా మా వికారాబాదు ప్రాంతంలో ఐసియు లేదు. కాబట్టి, వికారాబాదులో కూడా ఒక ఐసియు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి పుణ్యమా అని మా వికారాబాదు జిల్లా కావడంతోబాటు జిల్లా కేంద్రం కూడా అయ్యింది. కానీ, గత పాలకుల పుణ్యమా అని వికారాబాదులో ఉండాల్సిన జిల్లా ఆసుపత్రి కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లోకి తరలిపోయింది.

కాబట్టి, ప్రస్తుతం ఉన్న కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ని అప్‌గ్రేడ్ చేసి ఏరియా ఆసుపత్రిగా గాని, జిల్లా స్థాయి ఆసుపత్రిగా గాని ఏర్పాటు చేసి ఐసియు సేవలను అందించినట్లైతే మా ప్రాంతం వారందరికీ అనుకూలంగా ఉంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

10.50
ఉ.

(JANAB SHAKIL AAMIR MOHAMMED, BODHAN CONSTITUENCY) :جناب شکیل عامر محمد

شکریہ اسپیکر صاحب! آئی ایم اوور ویز اسکالرشپ اسکیم کی آج ہمارے ہندوستان میں صرف ریاست تلنگانہ میں عمل آوری ہو رہی ہے۔ ہمارے سی ایم صاحب اقلیتوں کو بھی ایس سیز اور ایس ٹیز کے برابر معیاری تعلیم دینے کے لئے اور ان کی ہمت افزائی کے لئے جو پیسے خرچ کر رہے ہیں، یہ واقعی قابل ستائش ہے۔ اسپیکر صاحب! میں آپ کو بتانا چاہتا ہوں کہ آج سارے ہندوستان میں مسلمان ایس سیز اور ایس ٹیز سے بھی زیادہ پسماندہ حالت میں ہیں۔ اپنی قوم کی پسماندگی اگر ہٹانا ہی طور پر دور کرنا ہے تو ان کو اچھی تعلیم دلوانے کی ضرورت ہے۔ کئی ایسے غریب ماں باپ ہیں جن کے بچے بہت ہی ہونہار ہیں۔ ان کو امریکہ، یوکے، آسٹریلیا، نیوزیلینڈ وغیرہ کی یونیورسٹیز میں اچھی تعلیم دلوانا ہے تو اس کے لئے بہت پیسے چاہئیں۔ ان حالات میں اگر ان طلبہ کو کسی ایم صاحب کی جانب سے کچھ مدد مل جاتی ہے تو وہ پڑھ لکھ کر نہ صرف قابل بن سکتے ہیں بلکہ اپنی ریاست اور اپنے خاندان و قوم کی خدمت کرنے کے لئے ایک بہت بڑا رول ادا کر سکتے ہیں۔ اسی لئے میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں جو اقلیتی طلبہ کو اوورسیز اسکالرشپ مہیا کروا رہے ہیں۔ میں یہ بھی کہنا چاہتا ہوں کہ جیسا کہ ابھی منسٹر صاحب نے بھی بتایا کہ 1683 طلبہ جو اسکالرشپ دی جا چکی ہے۔ کچھ چیزیں میری نظر میں ہیں اور کافی لوگوں نے مجھ سے نمائندگی بھی کی کہ اس اسکالرشپ کی ادائی میں نہ صرف کوتاہیاں ہو رہی ہیں بلکہ اس میں تاخیر بھی ہو رہی ہے اور طلبہ کو یونیورسٹیز میں مشکلات کا سامنا کرنا پڑ رہا ہے۔ میری منسٹر صاحب سے دبا گزارش ہے کہ ان فنڈس کو گورنمنٹ ٹیچنگ میں رکھیں کیونکہ یہ طلبہ کی تعلیم کا مسئلہ ہے اور سی ایم کے سی آر صاحب کی صاف دل سے کوشش ہے۔ تو میں آپ سے گزارش کرتا ہوں کہ آپ اس بات کو یقینی بنائیں کہ ان تمام طلبہ کو فیس وقت پر پہنچ جائے۔

శ్రీ పోడెం వీరయ్య:- అధ్యక్షా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ఏరియా ఆసుపత్రులు ఉన్నాయి. భద్రాచలంలో దాదాపు రెండు వందల పడకలతో ఉన్న ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉన్నది. దాదాపు 65 మంది డాక్టర్లు ఉండాల్సిన చోట 17మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారు. నర్సులు దాదాపు 40 మంది ఉండాల్సి ఉండగా 12 మంది మాత్రమే ఉన్నారు. ఆ ప్రాంతం అంతా గిరిజన ప్రాంతం. ఛత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్దఎత్తున రోగులు అక్కడకు రావడం వల్ల ఆ ఆసుపత్రి రద్దీగా ఉంటున్నది. గౌరవ మంత్రిగారు కూడా ఏరియా ఆసుపత్రిని సందర్శించినందున వారికి కూడా ఈ విషయం తెలుసు. స్టాఫ్‌ను ఎప్పటివరకు భర్తీ చేస్తారో చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏరియా ఆసుపత్రిలో ఐసియూ యూనిట్ ఉన్నప్పటికి ఇంకా ఎక్కువ మొత్తంలో పెంచాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, మెడికల్ డిపార్ట్‌మెంట్ అనేది ప్రతి నిత్యం ప్రజలకు అవసరమయ్యే డిపార్ట్‌మెంట్ కాబట్టి పిహెచ్‌సిలలో, సిహెచ్‌సిలలో సమస్యలు ఉన్నాయని చెప్పడం సహజం. సభ్యులు శ్రీ జనార్ధన్ రెడ్డి గారు, డా.మెతుకు ఆనంద్ గారు, శ్రీ పోడెం వీరయ్య గారు, శ్రీ కౌసర్ మోహినుద్దీన్‌గారు, డా.సంజయ్ గార్లు అనేక విషయాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు కేవలం territory care hospitals అంటే మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉండే దవాఖానాలలో మాత్రమే ఐసియూ సౌకర్యం ఉండేది. జిల్లా కేంద్రాలలో కానీ, ఏరియా ఆసుపత్రుల్లో ఈ సౌకర్యం లేకుండెను. సభ్యులు డా.ఆనంద్ గారు చెప్పినట్లుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఐసియూలో ఉండేవారికి రూ.5వేలు, రూ.10వేలు మాత్రమే కాదు, దాదాపు రూ.30వేల నుంచి లక్ష రూపాయలు వరకు చార్జ్ చేసే ఆసుపత్రులు ఉన్నాయి. పేదలకు దీని నుంచి విముక్తి కలగాలని ప్రతి దానికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి, ఉస్మానియా ఆసుపత్రికి రావాలంటే కష్టమవుతుందని డీసెంట్రలైజ్డ్ చేయాలని, వాళ్లకు అయ్యే ఖర్చులను తగ్గించాలని వాళ్లకు ఒక్కరూపాయి ఖర్చు లేకుండా ఐసియూ సౌకర్యం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరు territory care ఆసుపత్రులలో, టివివిపి క్రింద ఉన్న అసుపత్రులలో ఈ సౌకర్యాలన్నింటిని ఏర్పాటు చేశారు. వీటిలో కొన్ని ఆసుపత్రులు 20పడకల ఐసియూ ఆసపత్రులుగా, మరికొన్ని అవసరాన్ని బట్టి ఏరియాను బట్టి పాపులేషన్ మరియు డిమాండ్‌ను బట్టి

10పడకల ఐసియూ ఆసుపత్రిగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజలకు సౌకర్యాలు మంచిగా ఉండాలనే ఉద్దేశంతో నలభై ఒక్కకోట్ల రూపాయల పైచిలుకు one time expenditureను ఖర్చు పెట్టి ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సెంటర్‌కు ఒక Anaesthetist డాక్టర్‌ను ఏర్పాటు చేసి వారికి లక్ష రూపాయలు, జనరల్ మెడిసన్ ఉన్నటువంటి ఇద్దరు ఎమ్‌డి డాక్టర్లను ఒక్కొక్క డాక్టర్‌కు రూ.80వేలు చొప్పున లక్షా అరవై వేలు రూపాయలు, pulmonologist డాక్టర్లను ఇద్దరిని ఒక్కొక్క డాక్టర్‌కు రూ.80వేలు చొప్పున లక్షా అరవై వేలు రూపాయలు, దాదాపుగా ఆరు మంది స్టాఫ్ నర్సులను, ఒక ల్యాబ్ టెక్నిషియన్‌ను, ఒకరేడియాలజీ టెక్నిషీయన్, ఒకవెంటిలేటర్ టెక్నిషీయన్‌ను, 8మంది ఎమ్ఎన్ఓ అండ్ ఎఫ్ఎన్ఓలు, ముగ్గురు సెక్యూరిటీ గార్డ్‌లను ఒక్కొక్క సెంటర్‌కు నియమించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు విపరీతమైన నమ్మకం పెరగడం వల్ల ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్లలో, ఎమ్‌సిహెచ్ కేంద్రాలలో డెలివరీలు పెరిగిన తర్వాత పని ఒత్తిడి పెరిగిన మాట వాస్తవం. దీన్ని మీట్ కావడానికి ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు డాక్టర్ల రెక్రూట్‌మెంట్ కొంత వరకు చేసినప్పటికీ నర్సింగ్ స్టాఫ్ మరియు ఇతర టెక్నికల్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కోసం పర్మిషన్‌ను ఇవ్వడం జరిగింది. వీరి రెక్రూట్‌మెంట్ జరిగితే మరింత గొప్పగా ఆసుపత్రులు నడిచే ఆస్కారం ఉంటుంది. చాలా మంది సభ్యులు వారి నియోజకవర్గంలోని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయమని కోరుతున్నారు. ఇప్పటికిప్పుడు అప్‌గ్రేడ్ చేసే ప్రసక్తి లేదు. ఉన్న ఆసుపత్రులను గొప్పగా నిర్వహించడం మా బాధ్యత. అప్‌గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో డాక్టర్లు, ఇతర స్టాఫ్ కొరత ఉన్నది వారందరిని పూర్తి స్థాయిలో నియామకం చేస్తాము. సబ్ సెంటర్ నుంచి టెరిటరి కేర్ ఆసుపత్రి వరకు సక్రమంగా నడిపేదాని కోసం రేషనలైజేషన్ ప్రక్రియ కానీ ఉన్న స్టాఫ్‌తో డిస్ట్రిబ్యూషన్ గొప్పగా చేయడం వంటివి చేస్తున్నాము. వైద్యం విషయంలో ప్రతి నిత్యం హెచ్ఓడీలు మేము కలిసి పరిశీలన చేస్తున్నాము. రాబోయే కాలంలో మరింత మెరుగైన సేవలను అందించాలని ముఖ్యమంత్రిగారు మాకు ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాము. మొతుకు ఆనంద్‌గారు, గౌరవ మంత్రి శ్రీమతి పి.సబితగారు, గౌరవ ఎం.పిగారు కొన్ని డిమాండ్లు ఇచ్చారు. కనీస సౌకర్యాలు, కనీస ఆసుపత్రులు లేని ప్రాంతాల ఆసుపత్రులు ఏవైతే ఉన్నాయో అలాంటి వాటి విషయంలో ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాలు అయిన తర్వాత నిర్ణయం తీసుకుని కనీస అవసరాలను ఫుల్‌ఫిల్ చేస్తాము. ఇప్పుడే అదనపు సెంటర్లను ఏర్పాటు చేయడం కాకుండా అవి భలోపేతం అయిన తర్వాత పెంచుతామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Now it is already 11 'o' clock, from now onwards I will allow single Member supplemtary only.

ప్రశ్న నెం.177(14) సర్వశ్రీ / శ్రీమతి దన్సారీ అనసూయ, పోడెం వీరయ్య, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తూర్పు జయప్రకాశ్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎం .ఎల్ .ఏ.లు.

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయితికి ట్రాక్టర్లను సమకూర్చే విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తున్నదా ?

ఇ) సదరు ట్రాక్టర్ల నిర్వహణకు డీజిల్ మరియు డ్రైవర్ల కోసం అట్టి పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తుందా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

పంచాయతీ రాజ్ శాఖ & గ్రామీణాభివృద్ధి మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు) :- అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) రాష్ట్ర, కేంద్ర నిధులు, ఎన్ఆర్ఇజిఏ నిధులతోపాటు గ్రామ పంచాయతీల నిధుల నుండి గ్రామ పంచాయతీలు ఖర్చులను భరించాల్సి ఉంటుంది.

ఈ)14వ ఆర్థిక సంఘం మరియు రాష్ట్ర ఆర్థిక సంఘం నుండి ప్రతి నెల రూ.339 కోట్ల నిధులను రాష్ట్రం సమకూరుస్తున్నది.

10.00 ఉ. **శ్రీమతి డి. అనసూయ:-** నమస్కారం అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో ట్రాక్టరు, ట్రాలీ, ట్యాంకరు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన మాట వాస్తవం. చిన్న చిన్న గ్రామాలు, గూడాలు, తండాలు గ్రామ పంచాయితీలుగా 500 జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అలాంటి గ్రామ పంచాయతీలకు ఎలాంటి ఆదాయం లేకుండా ట్రాక్టర్ నిర్వహణ అనేది చాలా కష్టంగా ఉంటుంది. అందుకోసం ప్రభుత్వం ట్రాక్టర్ల నిర్వహణ కోసం గాని, వాటిని నడిపే డ్రైవర్లకు జీతాలు ఎవరు ఇవ్వాలనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. దాని నిర్వహణకు మరియు డీజిల్ ఖర్చులకు వారు ఎక్కడి నుంచి సమకూర్చుకోగలుగతారు? దానికోసం ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అని నేను అడుగుతున్నాను.

14 ఫైనాన్స్ నుంచి వచ్చే నిధులలో గాని, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వాల నుంచి వచ్చే నిధులలో గాని చూసినట్లయితే మన రాష్ట్రప్రభుత్వం రూ.339 కోట్లు సమకూరుస్తుందని చెప్పారు. ఇందులో 14 ఫైనాన్స్ నుంచి ఎంత వస్తుంది? మన రాష్ట్రప్రభుత్వం ఎంత ఇస్తుంది? చిన్న చిన్న గ్రామ పంచాయితీలలో వీటి నిర్వహణకు ఆదాయం లేనటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి అది కూడా ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను. మొదటిసారి టిఆర్ఎస్ ప్రభుత్వం గెలుపొందిన సమయంలో ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయవలసిన ట్రాక్టర్లు చాలా వరకు కార్యకర్తలకే వెళ్లినట్లు ఒక ఆరోపణ ఉంది. కాబట్టి సబ్సిడీల మీద ట్రాక్టర్ల బకాయిలు కూడా ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఆ బకాయిలు ఇంకా ఎన్ని ఉన్నాయి? ఈనాడు వందశాతం గ్రామ పంచాయతీలు సమకూర్చుకోవాలంటే 10వేల జనాభా ఉన్నది, 500 జనాభా కూడా ఉన్నది. వారు సమానంగా ట్రాలీ, ట్రాక్టరు, ట్యాంకరు కొనుక్కొని మెయిన్‌టెయిన్ చేయాలంటే చాలా కష్టంగా ఉంటుంది. అందువల్ల ప్రభుత్వం వీటి విధి విధానాల మీద ఏమైనా ఆలోచన చేసే ఉద్దేశం ఉందా? ఈ ట్రాక్టర్ల నిర్వహణను ఇంకా కొత్తగా రూపొందిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొన్ని ఏజెన్సీ ప్రాంతాలలో సర్పంచ్‌లు వాటిని కొనలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వీటికోసం స్పెషల్ గ్రాంటు క్రింద నిధులు విడుదల చేస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: గౌరవ మంత్రి గారు ఇంతకుముందే సమాధానం చెప్పారు. పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి రెండూ కంబైన్డ్‌గా షార్ట్ డిస్కషన్స్‌లో టేకప్ చేస్తున్నాం. కావలసిన సమాధానమంతా ఆ డిస్కషన్స్‌లో వస్తుంది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యురాలు శ్రీమతి అనసూయ గారు అడిగిన వాటికి నేను క్లుప్తంగా వివరిస్తాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఒక ఛాలెంజ్‌గా గ్రామాలు పల్లె ప్రగతి మీద పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం గత ఐదేళ్లలో అనేక కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది. పల్లె ప్రగతి కార్యక్రమం వల్ల గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా తయారయ్యాయి. గ్రామ సర్పంచ్‌లే ట్రాక్టర్లు కావాలని కోరుతున్నారు. గ్రామాలలో 79 ట్రాక్టర్లు ఉండేవి. ప్రభుత్వం గ్రామ పంచాయతీలు మొత్తం 12751 ఉంటే దాదాపు 12215 ట్రాక్టర్లను కొత్తగా మంజూరు చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అధ్యయనం చేసి మొత్తం కలుపుకొని ట్రాక్టర్లను కొనుక్కోమని చెప్పాం. గ్రామ పంచాయతీలు వీటికోసం పెద్దగా ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. 150 మంది జనాభా ఉన్న చిన్న గ్రామ పంచాయతీలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం వీటికోసం సంవత్సరానికి రూ.8లక్షలు ఇస్తున్నది. చిన్న గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దుకోవచ్చు. ఎంత కష్టం ఉన్నా ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి నిధులు అందజేయడం జరుగుతోంది.

రెండవది - ప్రభుత్వం ప్రతి గ్రామంలో మొక్కలను పెంచాలని అనుకుంటోంది. ప్రతి రోజు ఆ మొక్కలకు నీరు

పోయాలి. గతంలో ట్రాక్టరు కిరాయి రూ.400 ఉండేది, ప్రభుత్వం ఇప్పుడు దానిని రూ.600కు చేయడం జరిగింది. ఎన్ఆర్జీఏ క్రింద వారు కిరాయికి తీసుకుని, దాంట్లో కూడా బుక్ చేసుకోవచ్చు. ఒక్కరూపాయి కూడా గ్రామ పంచాయతీ మీద భారం పడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఆర్ఈజియస్ క్రిందనే ట్రాక్టర్లను మెయిన్‌టెనెన్స్ చేసుకోవచ్చు. డ్రైవరు జీతం కూడా అందులోనే ఇవ్వొచ్చు. వీటన్నింటిలో వారికి శిక్షణ ఇచ్చాం. కొంత అవగాహన లేని సర్పంచులు మీ దృష్టికి తీసుకురావడం వలన మీరు ఇబ్బంది పడుతున్నారు. నేను వారికి రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, గ్రామాల్లో రూపురేఖలు మారినందుకు అభినందించాలి. నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను వీటిని ప్రోత్సహించే ప్రయత్నం చేయండి. ఆ సమాచారం కావాలంటే రేపుగాని, మరుసటి రోజు గాని సభాపతి గారు అనుమతిస్తే పూర్తి వివరాలతో అందజేస్తాం. అవసరమనుకుంటే దీని గురించి గంటా, రెండు గంటలు చర్చించుకుందాం.

గ్రామాలలోని చెత్త చెదారాలు లేకుండా చేసుకునేందుకు, ఊరు క్లీన్ చేసుకునేందుకు ప్రభుత్వం ట్రాక్టర్లను ఇవ్వడం జరిగింది. అలాగే చిన్న గ్రామ పంచాయతీలలో చిన్న ట్రాక్టర్లు తీసుకుంటే బాగుంటుంది. అవి కూడా బాగున్నాయి, చాలా తక్కువ ఖర్చులో వస్తున్నాయి. దీనిమీద ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. నేను కొత్తగూడెంలో వైకుంఠధామాల నిర్మాణాన్ని ఎంత బాగా కట్టారో చూశాను. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనే విధంగా అవకాశం కల్పించాలి. వీటి గురించి అందరికి తెలియాలని, ఒక అవగాహన రావాలనేది నా కోరిక.

ప్రశ్న నెం.228(15) సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, డా. మెతుకు ఆనంద్, కోనేరు కోనప్ప, ఎం.ఎల్ఏలు. గౌరవనీయులైన వైద్య & ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులలో ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన సదరు డయాలసిస్ కేంద్రాల సంఖ్య ఎంత?

ఇ) సదరు ప్రయోజనం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

ఈ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- అ) అవునండీ.

ఆ) తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 45 డయాలసిస్ కేంద్రాలు పని చేస్తున్నాయి. 20 డయాలసిస్ కేంద్రాలను తెలంగాణ వైద్య విధాన పరిషత్ నియంత్రణ క్రింద జిల్లా ఆసుపత్రులలో ఏర్పాటు చేయడమయింది.

ఇ) & ఈ) పిపిపి విధానం క్రింద డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. ఆరోగ్యశ్రీ క్రింద ప్యాకేజిలో నిధులను సమకూర్చడమయింది.

శ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం ఆసుపత్రులలో చాలా మెరుగైన సేవలు అందుతున్నాయి. ఆర్మూరులో వంద పడకల ఆసుపత్రి అందుకు నిదర్శనం. గతంలో 30 పడకల ఆసుపత్రిగా ఉండేది. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందజేసిన నిధులతో అది వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం పూర్తయిన తరువాత దాదాపు అందులో దాదాపు 15 వేలకు పైగా ఉచిత డెలివరీలు జరిగాయి. అటువంటి సందర్భంలో ఇంకా మెరుగైన సేవలు అందజేయవలసిన అవసరముంది. ఎందుకంటే ఆ 30 పడకల ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా సేవలన్నీ జరుగుతున్నాయి కాని ఇంకా కన్వర్షన్ కాలేదు. అలాగే ఆ ఆసుపత్రిలో తగిన సిబ్బంది కూడా లేదు. డయాలసిస్ కేంద్రాలను జిల్లా ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తామని, పిపిపి విధానం క్రింద డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ రోగులు చాలా మంది ఉన్నారు. మంత్రిగారు మా ఆర్మూరు నియోజకవర్గంలోని వంద పడకల ఆసుపత్రికి ఆకస్మిక పర్యటనకు వచ్చినప్పుడు

అక్కడ దాదాపు 60 నుంచి 70 మంది ఉచిత డెలివరి అయిన బాలింతలను చూసి చాలా ఆశ్చర్యపోయారు.

మిస్టర్ స్పీకర్:- మీరు క్వశ్చన్ అడగండీ.

శ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి:- క్వశ్చనే అడుగుతున్నాను అధ్యక్షా. అటువంటి వంద పడకల ఆసుపత్రులలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే డయాలసిస్ రోగులు అక్కడ గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి వస్తోంది. కాబట్టి ఒక్కొక్క డయాలసిస్ కేంద్రాలలో మూడు షిఫ్టులుగా రోగులను చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పిపిఇ విధానం క్రింద డయాలసిస్ కేంద్రాలను అన్ని ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. డయాలసిస్ కేంద్రాలతోపాటు ఇతర అనేక సౌకర్యాలు కావలసి ఉన్నాయి. సిబ్బంది కొరత కూడా ఉంది కాబట్టి ఆ ఆసుపత్రులలో తగిన సిబ్బంది ఏర్పాటు చేయాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

11.10 ఉ. **శ్రీ ఈటల రాజేందర్:** అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారి ఆత్రుత అంతా ఆర్మూర్ చుట్టే తిరిగింది. ఆర్మూర్ హాస్పిటల్ తమరు ఉన్న కాలంలోనే చాలా గొప్పగా అభివృద్ధి చెందింది. హాస్పిటల్ కెపాసిటి కంటే కూడా గొప్పగా సేవలు అందిస్తున్నారు. నేను ఆర్మూర్ హాస్పిటల్‌కు ఆకస్మిక తనిఖీకి వెళ్లినప్పుడు తగినట్లుగా ఐసీయు కానీ, మిగతా ఏర్పాట్లు కానీ తప్పకుండా ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజుల్లో డేటు డే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పెరుగుతున్నాయి. అందులో కిడ్నీ ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే పదివేల పైచిలుకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లుగా లెక్కల్లో తేలుతున్నాయి. ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబంలో ఎవరికైనా కిడ్నీ వ్యాధులు వస్తే తట్టుకుంటారేమో కానీ, పేద కుటుంబాల వారికి వస్తే అంధకారంలో పడిపోతారు. ఒక సంవత్సరానికి ఒక లక్షా ఎనభై వేల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ఆ వ్యాధి వచ్చిన వ్యక్తి బతికే పరిస్థితి ఉత్పన్నం కాదు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయాలంటే జీవనాధార కింద దరఖాస్తు చేసుకుని రెండు మూడు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న పరిస్థితి తప్ప, మరొక గత్యంతరం లేదు. అందుకని డయాలసిస్‌లో భాగంగా పీపీటీ మోడల్ తీసుకువచ్చాము. ఎక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంటే అక్కడ డయాలసిస్ మిషన్‌లను పెంచుకునే విధంగా, అవసరమైన చోట మరికొన్ని డయాలసిస్ కేంద్రాలను పెంచడానికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని గతంలో చెప్పడం జరిగింది. గౌరవ సభ్యురాలు గొంగిడి సునీతగారు తన తండ్రిగారు ఆ సమస్యను ఎదుర్కొని ఏ విధంగా నరకాన్ని అనుభవించారో, వారి కుటుంబం ఏ విధంగా క్రుంగిపోయిందో వారు చెప్పి కన్నీరు పెట్టుకున్న సందర్భం ఉంది. ప్రభుత్వ పరమైన కేంద్రాలే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీలో పూర్తిగా ప్రభుత్వమే సంవత్సరానికి ఒక లక్షా ఎనభై వేల రూపాయలు ఖర్చు పెట్టి, కన్స్యూమర్స్ గానీ, డ్రగ్స్ గానీ ఇతరత్రా సదుపాయలు కల్పిస్తోంది కాబట్టి, వందకు వంద శాతం అన్ని జిల్లాల్లో పేషెంట్ల సంఖ్యను బట్టి, అక్కడున్న అవసరాలను బట్టి, ఆ కేంద్రాలను మరిన్ని పెంచుకోవడం గానీ, మరికొన్ని మిషన్లను పెంచుకోవడం లాంటివి తప్పకుండా చేస్తామని ఈ సభకు హామీ ఇస్తున్నాను.

ప్రశ్న నెం . 211(16) సర్వ శ్రీ మనోహర్‌రెడ్డి దాసరి, బాలకృష్ణరసమయి, యెల్గనమోని అంజయ్య, ఎమ్మెల్యేలు, గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) తెలంగాణలో భూవులు విత్తన సాగుకు అనుకూలమైనవనే విషయం వాస్తవమేనా?

బి) అయితే, విత్తన సాగు కోసం రైతులను ప్రోత్సహించేందుకు తీసుకున్న చర్యలేమిటి?

సి) భారతదేశ విత్తన భాండాగారంగా తెలంగాణాను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

డి) ఆ వివరాలేమిటి?

వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ యస్.నిరంజన్ రెడ్డి) :- ఎ) అవునండీ,

బి) విత్తన గ్రామ కార్యక్రమం ద్వారా రైతులకు విత్తన సబ్సిడీ మరియు శిక్షణలు ఇవ్వడం ద్వారా ప్రోత్సహించడం

జరుగుతున్నది. విత్తన ఉత్పత్తికి సబ్సిడీని ఇచ్చి, అట్టి విత్తనాలను తిరిగి కొనుగోలు చేయుచున్నాము.

సి) కొత్త వంగడాల కొరకు నాణ్యమైన మూల విత్తనాలను సరఫరా చేయుచున్నాము. సుస్థిరమైన వనరుల సదుపాయాలతో విత్తన ఉత్పత్తిని ప్రభుత్వం నిరంతరం కొనసాగించడం జరుగుచున్నది.

డి) 51,40,458(యాభై ఒక్క లక్షల నలభై వేల నాలుగు వందల యాభై ఎనిమిది) క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలను 2014-15 నుంచి తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేయడమైనది. ప్రతి సంవత్సరం రూ.140 కోట్ల రూపాయల విలువైన నాణ్యమైన విత్తనాలను రైతులకు సబ్సిడీ క్రింద సమకూర్చుకున్నాము.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు రైతును రాజు చేయాలి, వ్యవసాయం పండగలాగా జరగాలనే ఆలోచనతో రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఎన్నో కార్యక్రమాలు తీసుకుని రైతులకు మేలు చేయడం జరుగుతుంది. రైతులు పండిస్తున్న పంటలకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందించినట్లైతే మరింత ఎక్కువగా లాభసాటిగా వ్యవసాయం ఉంటుంది. తెలంగాణ ప్రాంతం నాణ్యమైన విత్తనాలను పండించడానికి అనువైనదిగా భావిస్తుంటాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతులకే కాకుండా దేశానికి అవసరమైన విత్తనాలను పండించడానికి తీసుకున్న చర్యలేవి? ముఖ్యంగా నాణ్యమైన విత్తనాలు పండించడానికి రైతులకు అవసరమైన అవగాహన గానీ, శిక్షణను గాని ప్రభుత్వం ఏవైనా ఇవ్వబడుచున్నదా? దానితోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ పరిశోధన కేంద్రాల ద్వారా వాటిని బలోపేతం చేస్తూ, ఆయా ప్రాంత రైతులకు అక్కడ పండించే విత్తనాలకు వీలుగా రైతులను ఏమైనా సమాయత్తం చేస్తున్నారా? అనే వివరాలను తెలియజేస్తూ, రైతులు నాణ్యమైన విత్తనాలు పండించే విధానంలో ఇస్తున్న శిక్షణ గురించి తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే అనువైన భూములను గాని, విత్తనాలను గాని, ఎటువంటి పంటలు పండించవచ్చనే విషయాలన్నింటిని గౌరవ మంత్రిగారు తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ! దయచేసి సహకరించండి. Minister garu please. Yesterday I have announced that after 11 AM I will allow only single member supplementary. దయచేసి సభ్యులందరు సహకరించాలి.

శ్రీ యస్.నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, నాణ్యమైన విత్తనోత్పత్తికి, నాణ్యమైన విత్తనాలకు వాతావరణ పరిస్థితులు మౌలిక సదుపాయాలు కలిగి ఉండడం అనేది ఒక ప్రత్యేకమైన పరిస్థితి. అవి ఉన్నచోటనే విత్తనాభివృద్ధికి సానుకూలంగా ఉన్నట్లు మనం భావించాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలో దాదాపు నాలుగు వందల జాతీయ, అంతర్జాతీయ విత్తన కంపెనీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. అదేవిధంగా వేర్‌హౌజ్‌లు గోదాం సౌకర్యం కోసం కేంద్రీకరింపబడి ఉన్నాయి. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో పండిన మూల విత్తనాల యొక్క ప్రాసెసింగ్ మరియు నిల్వ కోసం తెలంగాణ ప్రాంతాన్ని ఆయా కంపెనీలు ఎంపిక చేసుకుని ఇక్కడే పెట్టుకోవడం ఒక ప్రత్యేక పరిస్థితి. ప్యాకింగ్ ఇక్కడే జరిగి ఇతర దేశాలకు కూడా మన దగ్గర నుంచే ఎగుమతి చేయడం జరుగుతుంది. దీనితో పాటు ప్రైవేట్ కంపెనీలు కూడా వారి యొక్క కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం, ప్రైవేటు వారు చేసే మొత్తం కార్యక్రమాల్లో విత్తన పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. తెలంగాణ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన సంస్థ, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ వీరందరి భాగస్వామ్యంతో విత్తనాభివృద్ధికోసం విశేషంగా కృషి చేస్తూ వస్తున్నారు. అన్ని సంస్థలు కలిసి 3 నుంచి 8 లక్షల క్వింటాళ్ల మూల విత్తనాలను ఉత్పత్తి చేసే విధంగా, ఇతరులు ఉత్పత్తి చేసే మూల విత్తనాలను విత్తన ధృవీకరణ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ధృవీకరిస్తుంది. దాదాపు 18-20 లక్షల క్వింటాళ్ల మూల విత్తనాలను విత్తన ధృవీకరణ సంస్థ ధృవీకరిస్తుంది.

11.20 ఉ. ఇది కాకుండా మన దేశంలోనే పది, పన్నెండు రాష్ట్రాలతోబాటు ఇతర దేశాలకు ఈవిధంగా తయారైన మూల విత్తనం ఎగుమతి అవుతోంది. 400 జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మన రాష్ట్ర విత్తన సంస్థకు సంబంధించిన మొత్తం ఉత్పత్తి కలిపి దేశంలోనే తెలంగాణ భారత విత్తన భాండాగారమనే పేరును సార్థకం చేసుకున్నాం. మన తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది రైతులు ఈ మూల విత్తనాలను తయారు చేసే ప్రక్రియలో భాగస్వాములై ఉన్నారు. ఏడు లక్షల ఎకరాలలో వివిధ రకాల విత్తనాల ఉత్పత్తి జరుగుతోంది. ఇందులో నైపుణ్యం గల స్కిల్డ్ వర్కర్స్ 50వేల మంది ఉన్నారు. అదే విధంగా రెండు లక్షల మంది అన్‌స్కిల్డ్ వర్కర్స్ పని చేస్తున్నారు. వీళ్లు కాకుండా ట్రాన్స్‌పోర్టేషన్, లాజిస్టిక్స్, లిఫ్టింగ్, allied activitiesలో మరొక 50 వేల మంది వర్కర్స్ పని చేస్తున్నారు. ఇది కాకుండా మళ్లీ ప్రాసెసింగ్ ఉంటుంది. నిల్వ వాతావరణ పరిస్థితులతోబాటు నిల్వ ఉంచుకోవడానికి స్పేసింగ్ అవసరం. తెలంగాణాలో ఉండే వాతావరణ పరిస్థితులు విత్తన నిల్వకు చాలా అనుకూలమైనవి. ఆ కారణంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఆరు మిలియన్ల చదరపు అడుగుల స్టోరేజీ కెపాసిటీ ఉంది. ఇది కాకుండా విత్తనాల కోల్డ్ స్టోరేజీకి సంబంధించి దాదాపు 20 మిలియన్ల స్క్వేర్ ఫీట్ సామర్థ్యం మన దగ్గర ఉంది. అన్ని కంపెనీలు కలిపి 1000 MTs. per hour ప్రాసెసింగ్ కెపాసిటీ కలిగి ఉన్నాయి. ఇవి కాక ఒక్క మొక్కజొన్న కోసం క్యాబ్ డ్రైవింగ్ సామర్థ్యం 0.15 మిలియన్ టన్నులుంది. 35 లక్షల టన్నుల విత్తనాలు ఈ దేశ వ్యవసాయానికి అవసరం. భారతదేశంలో ఉన్న రైతులందరూ విత్తడం కోసం అవసరమైన విత్తనాల పరిమాణం 35 లక్షల టన్నులు. అందులో 22 లక్షల టన్నుల నుంచి 24 లక్షల టన్నుల విత్తనాలను తెలంగాణ రాష్ట్రం దేశానికి అందిస్తోంది. అంటే 60 శాతానికి పైబడి ఈ దేశానికి అవసరమైన విత్తనాలను మన తెలంగాణ నేల నుంచే సరఫరా చేస్తున్నాం. ఇది మనమంతా గర్వపడవలసిన విషయం.

వరికి సంబంధించి ప్రత్యేకంగా ఏడు లక్షల టన్నుల సీడును మన రాష్ట్రం నుంచి పంపిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న శాసనసభలో ప్రకటించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, శాస్త్రవేత్తలను పరిగణనలోకి తీసుకొని, షుగర్ ఫ్రీగా పేరున్న తెలంగాణ సోన వరి విత్తనాన్ని మరింతగా పెంచాలని కోరారు. ఆఫ్రికా లాంటి ఇతర దేశాలలో దీనికి డిమాండు ఉంది. కాబట్టి ఈ మూల విత్తన ఉత్పత్తిని పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారు సూచించడం జరిగింది. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చర్యలు తక్షణమే ప్రారంభించింది. వరికి సంబంధించిన హైబ్రిడ్ వెరైటీలలో 70 శాతం తెలంగాణ రాష్ట్రం నుంచే అందిస్తున్నాం.

వేరుశనగ తీసుకుంటే, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దీనికి అనుకూలమైన వాతావరణం ఉంది. దేశంలో నాలుగో వంతు వేరుశనగ అవసరాలను ఈరోజు తెలంగాణ నుంచే తీరుస్తున్నాం. దాదాపు రూ.200 కోట్ల విలువ గల వేరుశనగ విత్తనాలను తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల అవసరాల కోసం ఈరోజు మనం అందిస్తున్న పరిస్థితి ఉంది.

మన ప్రాంతంలో కానీ, దేశంలో కానీ పత్తి ప్రధాన పంటగా ఉంది. ఈ పత్తి మూల విత్తనానికి సంబంధించి నేను ఈరోజు గర్వంగా ప్రకటిస్తున్నాను. పూర్వ మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రస్తుత జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఉండే గద్వాల్, అలంపూర్, అయిజ ప్రాంతాలలో పండే పత్తి విత్తనం ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచినటువంటిది. ఏవైతే కంపెనీలు విత్తనాలను అక్కడ ఉత్పత్తి చేస్తున్నాయో అవి రీప్రొడక్షన్‌కి, జన్యు క్యారెక్టర్స్‌కి, వాతావరణ క్యారెక్టర్స్, మాయిశ్చర్ కంటెంటును రీటెయిన్ చేసుకునే కెపాసిటీ గల విత్తనంగా దానికి అత్యధిక డిమాండు ఉంది. 30 వేల ఎకరాలలో పండిస్తూ 12వేల టన్నుల మూల విత్తనాలను అక్కడి నుంచి మనం సప్లై చేస్తున్నాము. ఈ దేశ అవసరాలలో అత్యధిక శాతం తెలంగాణ ప్రాంతం నుంచి ప్రత్యేకంగా ఈ దక్షిణ తెలంగాణ నుంచి ఈ పత్తి విత్తనాన్ని అందించగలిగే పరిస్థితుల్లో మనం ఉన్నాం. ఈ విధంగా రూ.700 కోట్ల విలువ గల, ఈ దేశ అవసరాలలో మూడో వంతు పత్తి విత్తనాల అవసరాలను పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మనం తీర్చగలుగుతున్నాం. ఇది కాకపశుగ్రాసం కోసం ఉపయోగించే

విత్తనం కానీ, ఎరజొన్నలు, సజ్జలు కానీ వీటికి సంబంధించిన విత్తనోత్పత్తి కూడా అత్యధిక శాతం మనమే చేస్తున్నాం. పంజాబు, హర్యాన, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు కూడా మనం పంపించగలుగుతున్నాం. రూ.200 కోట్ల విలువైన విత్తనాలను మనం అందించగలుగుతున్నాం.

ఇక్కడ ప్రధానంగా దృష్టి పెట్టవలసిందేమంటే, అంతర్జాతీయ విత్తనాల ధృవీకరణ సంస్థ ఒకటి ఉంటుంది. ఆ సంస్థ ధృవీకరిస్తేనే మన విత్తనాలను అంతర్జాతీయ విపణిలో ఇతర దేశాలకు తీసుకుపోవడానికి అవకాశం ఉంటుంది. దాన్ని ఓ.ఇ.సి.డి ధృవీకరణ అంటాము. ఈ ధృవీకరణలో తెలంగాణ ప్రాంత విత్తనాలన్నీ క్వాలిఫై కావడం జరిగింది. అంతర్జాతీయ విపణిలో తెలంగాణ విత్తనానికి ఉండే డిమాండును, గౌరవాన్ని పెంచడానికి ఇది తోడ్పడింది. అంతేగాక ఈరోజు ఆసియాలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాదు నగరం అంతర్జాతీయ వేదికగా గత జూన్ మాసంలో ఒక కాన్ఫరెన్స్ జరిగింది. International Seed Testing Association (ISTA) కి సంబంధించిన కాన్ఫరెన్స్ జరిగింది. తద్వారా సీడు రంగంలో తెలంగాణ రాష్ట్రానికి మరింత ప్రతిష్ట పెరిగింది. ISTA కి సంబంధించిన ఒక ప్రతిష్టాత్మకమైన ల్యాబును మన దగ్గర దాదాపు రూ.7 కోట్లతో వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్నాం. అన్ని హంగులతో తయారై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. మూల విత్తనాలు పండించే రైతాంగానికి నైపుణ్యం, శిక్షణ పెంచడం ద్వారా, మూల విత్తనాల ఉత్పత్తి పెంచడం ద్వారా, ప్రపంచ దేశాల విత్తన అవసరాలను తీర్చడం ద్వారా, విత్తన రంగంలో ఉండే వ్యవసాయదారులకు, రైతాంగానికి ఎక్కువ లాభం వచ్చే విధంగా, నాణ్యమైన విత్తనాలు వచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రైతాంగం సంప్రదాయ పంటలే కాదు, కమర్షియల్ పంటలే కాదు, మూల విత్తనాల పంట వేయడం వల్ల ఇంకా ఎక్కువ లాభాలు పొందుతున్న విషయాన్ని తెలియజేస్తూ, ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోతున్నాం . ఈ విషయంలో దేశంలో తెలంగాణాకు దరిదాపుల్లో మరి ఏ రాష్ట్రం కూడా లేదని ఈ సందర్భంగా తెలియజేయడానికి సంతోషపడుతున్నాను.

ప్రశ్న నెం. 186(17) శ్రీ సోలిపేట రామలింగారెడ్డి, ఎమ్మెల్యే గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో కరోనా వైరస్ బాధిత వ్యక్తుల సంఖ్య ఎంత?

ఆ) సదరు వ్యాధిని నియంత్రించడానికి తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల వివరాలు ఏమిటి?

వైద్య మరియు ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ ఈటల రాజేందర్) అ) ఒకటి

ఆ) ఈ క్రింది చర్యలు చేపట్టడమయింది.

1. ఒక రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించడమయింది.

2. హైదరాబాదులో స్టేట్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడమైనది. కరోనా హెల్ప్‌లైన్‌గా 104 కాల్ సెంటర్ పని చేస్తున్నది.

3. విదేశాల నుండి వస్తున్న ప్రయాణీకులకు హైదరాబాదు, శంషాబాదులోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద థర్మల్ స్క్రీనింగ్‌ను నిర్వహించడమవుతున్నది.

4. రాష్ట్రంలోని 13 ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేయడమయింది.

5. సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రిలో ఐసిఎంఆర్ గుర్తింపు పొందిన కొవిడ్ – 19 టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడమైంది.

6. సాధారణ ప్రజానీకానికి అవగాహన కల్పించడానికి ఐఇసి కార్యకలాపాలను నిర్వహించడమైంది.

7. పర్యవేక్షణ, నివారణ మున్నగు వాటిపై అన్ని జిల్లాలకు సవివరమైన సూచనలను జారీ చేయడమైంది.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి : అధ్యక్షా, ఇది ప్రపంచాన్ని వణికిస్తున్న చాలా భయంకరమైన వ్యాధి. కొన్ని వేల మంది మృత్యువాత పడ్డారు. అసలు కుటుంబ సభ్యులు ఒకచోట కూర్చొని మాట్లాడుకుంటే, ఎవరి నుంచి ఎవరికి ఏమి వస్తుందో

అని డౌటు పడుతున్న పరిస్థితుల్లో దీని మీద విస్తృతంగా చర్చించవలసిన అవసరం ఉంది. తక్కువ సమయంలో పూర్తిగా దీని మీద చర్చించలేము. ఇప్పటికే సమయం 11.30 అవుతోంది, తక్కువ సమయంలో ఈ ప్రశ్నకు సరైన సమాధానం రాదు. ఎక్కువ మంది సభ్యులు దీని మీద మాట్లాడితే బాగుంటుంది. కాబట్టి ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, మొన్న మీ అధ్యక్షతన జరిగిన బీఏసి మీటింగులో గౌరవ ముఖ్యమంత్రి గారే దీని మీద చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభ ద్వారా ప్రజలకు ఒక మంచి మెస్సేజ్ వెళ్లవలసిన అవసరం ఉందని వారే ప్రతిపాదించారు. రేపు దీన్ని షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

MR.SPEAKER:- I will take up Short Discussion on Coronavirus. It will be posted shortly. It is already 11.30 a.m. All the remaining Questions are postponed. Now, the Question Hour is over.

ఈరోజు బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బాపూరావు రాథోడ్ గారి జన్మదినం. వారికి మనందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు రాష్ట్రంలో మద్యం విక్రయాలు, బెల్టు షాపులు మరియు రూము పర్మిట్ల అనుమతుల గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

11.30 ఉ. **MR.SPEAKER:-** Now, we will take up Zero Hour.

(ఈ దశలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్లు బెల్టు షాపుల నిర్మూలన గురించి లఘు చర్చ చేపట్టాలని కోరసాగారు)

MR.SPEAKER:- Please co-operate. Please take your seats.

(ఈ దశలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గార్లు బెల్టు షాపుల నిర్మూలన గురించి లఘు చర్చ చేపట్టాలని కొనసాగించారు)

MR.SPEAKER:- After adjournment of the House, please come to my Chambers.

జీరో అవర్

శ్రీ చల్లా ధర్మారెడ్డి:- అధ్యక్షా, మా గ్రామం పేరు దొంగల సింగారం. గత టర్మ్‌లో సభాపతిగా ఉన్నటువంటి మదుసూధనాచారి గారి నియోజకవర్గంలో ఈ గ్రామం ఉండేది. ఇప్పుడు గండ్ర వెంకట రమణారెడ్డి గారి నియోజకవర్గంలో ఉన్నది. ఇదే విషయాన్ని గతంలో రెండు సార్లు ప్రస్తావించాను. 1996 సంవత్సరంలోనే మా గ్రామం పేరు ప్రగతి సింగారంగా పేరు మార్చడం జరిగింది. కానీ ఇప్పటివరకు గెజిట్‌లో మారలేదు. కాబట్టి దయచేసి సభాపతి గారూ మీ పీరియడ్‌లోనైనా మా గ్రామం పేరు దొంగల సింగారం అని ఉన్న దానిని ప్రగతి సింగారం అని గెజిట్‌లో పేరు మార్చాలని కోరుతున్నాను. నేను మా గ్రామానికి వెళ్లినప్పుడల్లా మా గ్రామస్థులు అపహాస్యంగా మాట్లాడుతున్నారు. కాబట్టి దయచేసి ఈ సమావేశాలు పూర్తయ్యేలోపల గెజిట్‌లో మా గ్రామం పేరు మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ధర్మారెడ్డి గారు చెప్పిన అంశాన్ని, వారి ఆవేదను నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. ఏడు మండలాలలో కేవలం ఒక్క మండలానికే జూనియర్ కళాశాల ఉన్నది. మా దగ్గర చాలా మారుమూల ప్రాంతాలున్నాయి. నేను గతంలో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించినప్పటికీ చర్యలు చేపట్టలేదు. సంబంధిత మంత్రిగారు కూడా సభలో ఉన్నందున మేమనపల్లి, కన్నెపల్లి, వెన్నెల, తాండూరు, భీమిలి వంటి అయిదు

మండలాలు పూర్తిగా ఇంటీరియర్ మండలాలు. ఈ మండలాలలో కేవలం పదవ తరగతి వరకే పాఠశాలలు ఉన్నందున ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు చెందిన వారి ఆడపిల్లలు పదవ తరగతి వరకే చదువును అభ్యసిస్తున్నారు. ఆ తరువాత ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడానికి ఇతర ప్రదేశాలకు వెళ్లాలంటే ఆ గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు రావడానికి రహదారులు, బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నందున సదరు మండల హెడ్‌క్వార్టర్లలో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసినట్లైతే ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు చెందిన ఆడపిల్లలకు విద్యను అందించినవారవుతారు కాబట్టి వీలైంత త్వరగా జూనియర్ కళాశాలలకు మంజూరు ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గోదావరి పరీవాహక ప్రాంతం మా ములుగు నియోజకవర్గంలో ప్రవహిస్తున్నది. అక్కడే దేవాదుల, తుపాకులగూడెం బ్యారేజీ వంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్కడ ఏటూరునాగారం, మంగపేట రెండు మండల హెడ్‌క్వార్టర్ల మధ్యలో నుంచి ప్రవహిస్తున్నందున ప్రతి సంవత్సరం భూములు వరద కోతకు గురవుతున్నాయి. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏమిటంటే మళ్లీ వరద వస్తే ఆ రెండు మండలాలు మునిగిపోయే పరిస్థితి ఉన్నది. 2019వ సంవత్సరంలోనే రూ.137 కోట్లతో కరకట్ట నిర్మాణం చేయాలని ప్రభుత్వం ఒక జి.ఓ ఇచ్చింది. సదరు ఫైలు ముఖ్యమంత్రి గారి దగ్గర పెండింగులో ఉన్నది. సదరు ఫైలు నెంబరుతో సహా మీద్వారా ముఖ్యమంత్రి గారికి లేఖ ఇస్తున్నాను. ఎందుకంటే మళ్లీ వరదలు వస్తే ఆ రెండు మండలాలలోని గ్రామాల ప్రజలు ఉండలేని పరిస్థితి ఉన్నది. కాబట్టి వెంటనే పాత వర్కులను రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాల్సిందిగా కోరుతూ, వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టి మా ప్రాంత ప్రజలను కాపాడవలసిందిగా ఈ సందర్భంగా మీద్వారా ముఖ్యమంత్రి గారికి లేఖను కూడా అందజేస్తున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ ములుగు శాసనసభ్యురాలైన అనసూయ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ انگلینڈ میں ایک کمیونٹی جین کمیونٹی ہے۔ ہر سال 6/اپریل کو مہاویر جینتی منائی جاتی ہے۔ حکومت ہند کی جانب سے سارے ہندوستان میں مہاویر جینتی کے دن تعطیل دی جاتی ہے جبکہ ہماری ریاست میں مہاویر جینتی کے دن اختیاری تعطیل ہے۔ میری پارٹی کی جانب سے میں حکومت تلنگانہ سے یہ گزارش کرنا چاہتا ہوں کہ مہاویر جینتی کے دن ہر سال اختیاری تعطیل کے بجائے عام تعطیل دیجئے کیونکہ جین کمیونٹی ایک اچھی کمیونٹی ہے۔ ہندوستان کی تقریباً ساری ہی ریاستوں جیسے بہار، چھتیس گڑھ، دہلی، گجرات، ہریانہ، راجستھان، مہاراشٹر، اندھیا پردیش وغیرہ میں مہاویر جینتی کے دن مرکزی اور ریاستی حکومت کی جانب سے تعطیل ہے جبکہ ہماری ریاست میں اس دن اختیاری تعطیل ہے۔ تو میں آپ کے ذریعہ تلنگانہ حکومت سے گزارش کرنا چاہتا ہوں کہ ہر سال 6/اپریل کو مہاویر جینتی کے دن عام تعطیل کا اعلان کیا جائے۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHD.MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی معظم خاں صاحب نے جو کہا، اسے نوٹ کرلیا گیا ہے۔ اس پر غور کیا جائے گا۔

11.40 ఉ. **శ్రీ నోముల నర్సింహయ్య:-** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల సభలో హాలియా మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని చెప్పారు. ఆరు మండలాలకు సంబంధించిన దాదాపు రెండువేల ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ, బిసి విద్యార్థులు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌మీడియట్ పూర్తి చేసి డిగ్రీ చదువుకోడానికి బయటకు పోతున్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఒక కళాశాల ఆంధ్ర ప్రాంతానికి పోయింది.

అలాగే ఈ మధ్య కాలంలో ప్రభుత్వం వారు కొన్ని కళాశాలలను రద్దు చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ ప్రాంతంలో జూనియర్ కళాశాల భవనం చాలా పెద్దగా ఉంది. అకామడేషన్‌కి కూడా మనం పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. వీలైతే ప్రభుత్వం రద్దు చేస్తున్న కళాశాలల్లో ఒక కళాశాలను హాలియాకు కేటాయించి ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ, అణగారిన విద్యార్థుల చదువుకు దోహదపడాలని మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, రామగుండం నియోజకవర్గం పరిధిలో రాజీవ్ రహదారి దాదాపు 7 కిలోమీటర్లు ఉంటుంది. ఆ ప్రాంతంలో రోడ్డు ఎక్కాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఎన్టిపిసి ప్రాంతం నుండి గోదావరి బ్రిడ్జి వరకు గల రోడ్డు మధ్యలో ఫ్లైఓవర్స్ నిర్మించాలని ప్రతిపాదన గతంలో ఉండేది. కానీ ఆ ప్రతిపాదనలు రద్దు చేశారు. ఈ మధ్య కాలంలోనే ఒకే మాసంలో నలభై రోడ్డు ప్రమాదాలు జరుగగా, దాదాపు ముప్పై మంది మరణించడం జరిగింది. బసంత్‌నగర్ దాటిన తరువాత ఒక రైల్వే బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జి వద్ద రోడ్డు చాలా ఇరుకుగా ఉంది. దాంతో ఆ రైల్వే బ్రిడ్జి వద్ద ఒక ఫ్లైఓవర్ నిర్మించాలనే ఒక ప్రతిపాదన ఉండింది. కానీ హెచ్‌కెఆర్ గాయత్రీ కన్‌స్ట్రక్షన్ వారు ఆ రోడ్డుపై పది సంవత్సరాలు పూర్తయినా ఇంతవరకు అక్కడా ఫ్లైఓవర్ నిర్మించలేదు. అదే ప్రాంతంలో చాలావరకు సర్వీస్ రోడ్లు కూడా పూర్తి చేయలేదు. సర్వీస్ రోడ్లు పూర్తి కాకపోవడం మూలానా గ్రామాల నుండి వచ్చేవారికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. హెచ్‌కెఆర్ గాయత్రీ కన్‌స్ట్రక్షన్ వారు టోల్‌గేట్ బిల్స్ మాత్రం యధేచ్ఛగా వసూలు చేస్తున్నారు. టోల్‌గేట్స్ బిల్స్ వసూలు చేసే పనిలో ఉన్న శ్రద్ధ సర్వీసు రోడ్లు వేయడంలో, ప్రజల భద్రత విషయంలో మాత్రం ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. కాబట్టి వెంటనే సర్వీసు రోడ్లు వేయాలని మరియు రైల్వే బ్రిడ్జిని కూడా నిర్మించేందుకు తగిన చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ కె. చందర్ గారు ప్రస్తావించిన అంశాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. త్వరలోనే పూర్తిచేసే ప్రయత్నం చేస్తాం.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు పాకాల సరస్సు ప్రాజెక్టుకు మంజూరు ఇవ్వడం జరిగింది. దానిని త్వరలోనే ప్రారంభించుకునే అవకాశం ఉంది. ఈ సందర్భంగా తూముల లీకేజ్ మరియు కాలువల మరమ్మత్తులు చేయకపోవడం వల్ల దాదాపు 30వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన రైతులు ఆందోళనగా ఉన్నారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి సంబంధిత పనులు తక్షణమే చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ టి. రాజాసింగ్ :- అధ్యక్షా, ఈ ఆర్థిక సంవత్సరానికి విద్యా శాఖకు తక్కువ బడ్జెట్ కేటాయించినందుకు నిరసనగా విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఎబివిపి కార్యకర్తలు ప్రొటెస్ట్ చేస్తే వారిపై లాఠీచార్జీ చేసి వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో వేయడం జరిగింది. ఏ విద్యార్థుల వల్ల మనకు తెలంగాణ వచ్చిందో ఆ విద్యార్థుల పైన తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు అంత పగ, కోపం అని అడుగుతున్నాను. ఇలా విద్యార్థులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్స్‌లో వేయడం న్యాయమా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోబడతాయి.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:- నారాయణ పేట జిల్లాగా ఏర్పడిన తరువాత మా ప్రాంతంలో ఉన్నటువంటి డిగ్రీ కళాశాలను పిజి సెంటర్‌గా ఏర్పాటు చేయాలని కోరగా - అప్పుడు ఉన్నటువంటి విద్యా శాఖామాత్యులు శ్రీ కడియం శ్రీహరి గారు పిజి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఇదే అంశాన్ని ఇప్పుడున్నటువంటి గౌరవ విద్యాశాఖ మాత్యుల దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఒకవేళ రెగ్యులర్ పిజి సెంటర్ సాధ్యం కాకున్నా కనీసం ఓపెన్ యూనివర్సిటీ పిజి సెంటర్‌నైనా ఏర్పాటు చేస్తే మా ప్రాంతంలో ఉన్నటువంటి అనేక విద్యార్థుల సమస్యలు తీరుతాయి. ప్రస్తుతం ఆ డిగ్రీ కళాశాలలో 11 మండలాల

నుండి దాదాపు 1500 మంది విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. కాబట్టి, దయచేసి కనీసం ఈ విద్యా సంవత్సరంలోనైనా ఓపెన్ యూనివర్సిటీ పిజి సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విద్యా శాఖా మాత్యులను కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాం.

డా. ఎమ్. సంజయ్:- అధ్యక్షా, పల్లెప్రగతిలో భాగంగా గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదే విధంగా ట్రెయిలర్స్ మరియు ట్యాంకర్స్ కొనడానికి గ్రామ పంచాయతీల నుండి నిధులు కూడా ఇవ్వడం జరిగింది. అయినా గానీ District Procurement Agency నుండి ఇస్తామని అన్నారు. ఇంతవరకు జగిత్యాల నియోజకవర్గం కింద ఎక్కడా కూడా ట్రెయిలర్స్ మరియు ట్యాంకర్స్ సప్లై కాలేదు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన చెట్లన్నీ ఇప్పటికే ఎండిపోతున్నాయి. దీనిపైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): اسپیکر صاحب! آج ہماری ریاست تلنگانہ میں حکومت کی جانب سے نظم ونسق پر خصوصی توجہ دی جارہی ہے جس کے نتائج اچھے سے اچھے برآمد ہورہے ہیں۔ بعض طاقتیں تلنگانہ کی ترقی کو برداشت نہیں کرتیں، پی آر ایس سے ذاتی و شخصی اختلاف کی وجہ سے یہاں کے حالات کو بگاڑنے کے درپے ہیں۔ بہت کوششیں کی گئیں، عرصہ دراز سے کی جارہی ہیں، مگر ناکام رہے، لیکن چند مہینے پہلے انہوں نے بھینسہ میں حالات کو بگاڑنے میں کامیابی حاصل کرلی۔ اس سلسلہ میں حکومت کو چاہئے کہ تحقیقات کرکے ان لوگوں کے خلاف سخت کارروائی کرے۔ چند پولیس ملازمین کی لاپرواہی اور ان کی غلطیوں کی وجہ سے بھینسہ کے امن پسند ہندو اور مسلم شہریوں کو مصیبتوں کا سامنا کرنا پڑا۔ یکطرفہ گرفتاریوں کے ذریعہ مسلم نوجوانوں کو ہراساں کیا گیا۔ اندازہ کیجئے کہ پولیس کے ظلم وزیادتی کا ثبوت ہے کہ ایک معذور شخص کو گرفتار کرکے جیل میں ڈالا گیا۔ جس پولیس والے نے اسے گرفتار کیا، اس کے کسی اعلیٰ عہدیدار نے اس پر توجہ نہیں دی۔ بہرحال میرا کہنے کا مطلب یہ ہے کہ عرصہ دراز سے ہماری حکومت کی نیک نامی اور امن کی برقراری کے لئے اقدامات کئے جارہے ہیں جو لائق ستائش ہیں۔ میرا حکومت سے یہ مطالبہ ہے کہ بھینسہ کے ان واقعات پر جامع تحقیقات ہونی چاہئیں۔ جو بھی سازشی ان میں ملوث ہیں، ان کو سخت سے سخت سزا دی جانی چاہئے تاکہ ان کے حوصلے پست ہوں اور آئندہ وہ اس قسم کی سازش نہ کرپائیں۔ ہماری ریاست تلنگانہ میں امن برقرار رہے اور پیار، محبت، اتحاد و بھائی چارے کے ساتھ عوام یہاں پر زندگی بسر کریں، اس کے لئے حکومت سے درخواست ہے کہ وہ تمام ضروری اقدامات کرے اور فرقہ پرست عناصر کے خلاف سخت کارروائی کرے۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHD.MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی جناب احمد پاشاہ قادری صاحب نے جو کہا، اسے نوٹ کرلیا گیا ہے۔ اس پر غور کیا جائے گا۔

శ్రీ ఎన్. దివాకర్ రావు:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఉన్నటువంటి 20 టిఎంసిల సామర్థ్యం గల ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద 9 గ్రామాల ప్రజలు దాదాపు 7 వేల ఎకరాలను కోల్పోవడం జరిగింది. అనేక తెలంగాణ ప్రాంతాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే కాళేశ్వరం నీటిని అందిస్తున్నారు. కడెం ప్రాజెక్టు నుండి గానీ, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ద్వారా గానీ గతంలో గూడెంలో లిఫ్టు పెట్టినప్పటికీ ఒక ఎకరానికి కూడా నీరు రావడం లేదు. గూడెం లిఫ్టు నుండి ఎలాగూ నీరు రావడం లేదు కాబట్టి, అదే ప్రాంతంలో కనీసం ఒక టిఎంసి సామర్థ్యం గల లిఫ్టును, మరియు నీరు అందనటువంటి గూడెం ప్రాంతంలో కూడా మరొక లిఫ్టు మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్:- అధ్యక్షా, పూర్వపు వరంగల్ జిల్లాలో గత ఐదు సంవత్సరాల నుండి సబ్ స్టేషన్ ఆపరేషన్ పోస్టులు నియామకం జరగలేదు. ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రావలసి ఉంది. నియమాకాలు జరగనందున స్థానికంగా పదవీ విరమణ చేసినటువంటి అధికారులతో నడిపిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పదవీ విరమణ చేసినటువంటి అధికారులు కొరతతో ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నా నియోజకవర్గంలో

కూడా పదవీ విరమణ చేసిన అధికారులు కూడా లేక అసలు ఆపరేషనే జరగకపోవడం వల్ల అక్కడున్నటువంటి ప్రజలకు 24 గంటల విద్యుత్ సరఫరాలో ఇబ్బంది ఎదురవుతున్నది.

అధికారుల వద్ద సబ్ స్టేషన్ ఆపరేషన్ పోస్టులు నియామకాన్ని ప్రస్తావించగా, ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వస్తే జిల్లాలో ఉన్నటువంటి 70 సబ్ స్టేషన్స్‌లో నియామకం చేయడానికి అవకాశం ఉందని అంటున్నారు. మా దగ్గర ఉన్నటువంటి పడమటి గూడెంలో గానీ, వేమర్లపల్లిలో గానీ, ముంగెమడుగులో గానీ సబ్ స్టేషన్స్ నిర్మించి మూడు సంవత్సరాలు అయింది. కానీ అవి ఇంతవరకు ఉపయోగంలోకి రాలేదు.

దయచేసి వెంటనే ఆపరేటర్లనియామకానికి ఉత్తర్వులు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

11.50 ఉ. **శ్రీ చెన్నమనేని రమేష్:-** విద్యా ప్రమాణాలు పెరగవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి రాజన్న-సిరిసిల్ల జిల్లాలో ఇటు వేములవాడ కేంద్రం, అటు సిరిసిల్ల కేంద్రం మధ్యలో అగ్రహారంలో ఒక డిగ్రీ కాలేజీ ఉంది. గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థిని, విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది. ఈ డిగ్రీ కాలేజిని పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలగా మార్చవలసిన ఆవశ్యకత గురించి గతంలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ ప్రాంతంలో ఉన్న 13 మండలాలు వెనుకబడిన మరియు మారుమూల ప్రాంతాలు కాబట్టి, పేదలకు ఉపయోగపడే విధంగా ఈ చర్య తీసుకోవాలి. గతంలో పిల్లలు కాలేజీ చదువుకు కరీంనగర్‌కు వెళ్లేవారు.

కాబట్టి అగ్రహారంలో ఒక డిగ్రీ కళాశాలను పెట్టినట్లయితే అక్కడ ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు చదువుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది. అక్కడే పాలిటెక్నిక్ కళాశాల కూడా ఉంది. కాబట్టి అక్కడ పి.జి. సెంటర్‌ను కూడా త్వరలోనే ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- వేములవాడ గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బి. శంకర్ నాయక్:- ఇది విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం. మానుకోట జిల్లాలో మేము విద్యావరంగా చాలా వెనుకబడి ఉన్నాము. పాలిటెక్నిక్ కాలేజి గురించి గతంలో కూడా అడిగాము. అలాగే గవర్నమెంటు ఇంజనీరింగ్ కాలేజి, గవర్నమెంటు పి.జి. కాలేజిలను కూడా ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి మరియు సబ్బండ వర్ణాలకు చెందిన పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ అంశాన్ని పరిశీలించి, వెంటనే మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ మరియు పి.జి. కాలేజీలను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే 100 బెడెడ్ హాస్పిటల్‌ను 300 బెడెడ్ హాస్పిటల్‌గా మార్చడానికి గతంలోనే మంజూరు లభించింది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్యన కూడా ఒక సంఘటన జరిగింది. తమకు కూడా తెలుసు. కాబట్టి దయచేసి ఏరియా హాస్పిటల్ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబిత:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గువ్వల బాలరాజు:- ప్రాంతాలుగా విడిపోయినా, ప్రజలుగా కలిసి ఉందామని ప్రజాకవి గోరేటి వెంకన్నగారు చెప్పినట్లుగా, తెలంగాణ- ఆంధ్ర ప్రాంతాలను కలుపుతూ, కృష్ణా నదిపై వంతెన నిర్మాణం గురించి పలు సందర్భాలలో అడగడం జరిగింది. దురదృష్టం కొద్ది గతంలో ఆంధ్రాలో ఉన్న ప్రభుత్వం, ఈ రాష్ట్రప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనల పైన దృష్టి కేంద్రీకరించలేదు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో నదులను అనుసంధానం చేసే విషయంలోగాని, లేదా పలు సందర్భాలలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలమైన వాతావరణంలో పరిపాలన కొనసాగిస్తున్నారు. ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ కొరకు రెండు రాష్ట్రాలు చొరవ తీసుకున్నట్లయితే మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉన్న

కృష్ణానదిపైన, ఆమ్రాబాద్ ప్రాంతంలో ఉన్న మండలాలను కలుపుతూ, తద్వారా పుణ్యక్షేత్రం శ్రీశైలానికి వెళ్లే భక్తులు రాకపోకలు జరపడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, మా ప్రాంతంలో వ్యవసాయంతో పాటు వ్యాపారాలు పెరగడానికి, అక్కడ ఉండే ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది కాబట్టి, అక్కడ వంతెన నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, ఇంటర్ స్టేట్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి:– కరోనా అంశం గురించి ప్రస్తావించదలచుకున్నాను. గౌరవ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. హోం మినిస్టర్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. ప్రస్తుతం ఇది చాలా తీవ్రమైన అంశంగా మనం గుర్తించాము కాబట్టి, ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌గాని, మిగతా విషయాల్లో బ్రీతింగ్ ఎనలైజింగ్ మిషన్లను వాడుతున్నారు. ఒకటే పైప్ ద్వారా ఎక్కువ మందిని పరీక్షిస్తున్నారు. ప్రస్తుతం కరోనా సమస్య ఉన్నది కాబట్టి, తాత్కాలికంగా ఈ పద్ధతిని నిలిపివేయాలని కోరుతున్నాను. ట్రాఫిక్ పోలీసులు 30, 35 పాయింట్లు, వచ్చేవరకు వాహనదారులతో పదేపదే బ్రీతింగ్ చేయిస్తూ, కొంత ఇబ్బంది పెడుతున్న సందర్భం కాబట్టి, కరోనా వ్యాప్తి చెందకుండా ఈ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను. సంబంధిత మంత్రులు ఇద్దరూ ఇక్కడే ఉన్నారు కాబట్టి, ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:– గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:– ఇది చాలా ముఖ్యమైన అంశము. నా నియోజకవర్గం నిజామాబాద్ రూరల్‌లో వేలాది మంది నిరుద్యోగ యువత ఉన్నది. వారు ఉద్యోగాలు దొరకక, గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. ఆ విధంగా వారు అక్కడికి వెళ్లినప్పుడు, వారికి ఎలాంటి స్కిల్ డెవలప్‌మెంటు ట్రైనింగ్ లేకపోవడం వలన, చాలామంది మధ్యలో వెనక్కు రావడం జరుగుతున్నది. నా విజ్ఞప్తి ఏమిటంటే సిరికొండ మరియు దర్పల్లి ఈ రెండు మండల కేంద్రాల్లో ఐటిఐలను ప్రభుత్వం మంజూరు చేస్తే, అక్కడున్న నిరుద్యోగ యువకులు శిక్షణ పొందడానికి అవకాశం ఉంటుంది.

రెండవది గల్ఫ్ నుండి ఆరోగ్యం బాగలేకపోవడం వల్లనో, లేక జైలుకి వెళ్లి,రావడం వల్లనో వారి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. వారి కొరకు ఎన్ఆర్ఐ పాలసీ కూడా పెడితే బాగుంటుందని నా విజ్ఞప్తి.

శ్రీమతి పి. సబిత:– గౌరవ శాసన సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఎస్. రవిశంకర్:– ఇది విద్యా వ్యవస్థకు చెందిన అంశము. ప్రస్తుతం ఈ రంగాన్ని బలోపేతం చేస్తున్న సందర్భంలో మా కొడిమెల మండలంలో ఒక డిగ్రీ కళాశాల అవసరం ఉంది. గంగాధరం మండలంలో కూడా ఒక డిగ్రీ కాలేజీ అవసరం ఉంది. అలాగే ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సులు కూడా ప్రవేశపెడితే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయి. గంగాధరం మండల డిగ్రీ కాలేజీ గురించి ఇప్పటికే ఒక ఫైలు మంత్రిగారి దగ్గర ఉంది కనుక, అక్కడ ఈ ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టడం గురించి కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా రామడుగు మండలంలో ఒక జూనియర్ కాలేజీ కావాలని అక్కడి ప్రజలందరి కోరిక. దానిని కూడా ఈ సంవత్సరానికి మంజూరు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:– గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ آنے والے اپریل میں سخت گرمی میں رمضان کا مہینہ شروع ہو رہا ہے۔ تلنگانہ میں اگر کہیں سب سے زیادہ گرمی ہوتی ہے تو وہ جگہیں ہوتی ہیں جہاں پر کوئلہ کی کانیں ہوتی ہیں۔ دیگر علاقوں میں رمضان میں مسلم ملازمین کو ایک گھنٹہ پہلے چھوڑ دیا جاتا ہے، مگر سنگریني کالریز میں جو مسلم لیبر کام کرتا ہے، اس کے لئے رمضان میں کوئی چھوٹ نہیں دی جاتی۔ تو میری آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش ہے کہ سنگریني کالریز کے مسلم ملازمین کو بھی رمضان میں ایک گھنٹہ پہلے چھوڑ دیا جائے کیونکہ وہ ایسی جگہ اتنی زیادہ محنت کرتے ہیں جہاں پر درجہ حرارت کم سے کم 50-55 ڈگری ہوتا ہے۔ یہی میری آپ کے ذریعہ گزارش ہے۔ بہت بہت شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHD.MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی جعفر حسین صاحب نے جو کہا، اسے نوٹ کر لیا گیا ہے۔ اس پر غور کیا جائے گا۔

12.00 మ. **శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి :-** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న న్యాయశాఖకు సంబంధించినది. నా నియోజకవర్గమైన భూపాలపల్లి జిల్లా కేంద్రం అయ్యింది. మా జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయస్థానాన్ని మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన జిల్లా న్యాయస్థానాన్ని ప్రారంభించమని చాలా సందర్భాల్లో నేను మంత్రిగారిని కోరడం జరిగింది. కానీ, ఇప్పటివరకు ప్రారంభించలేదు. కోర్టు కేసుల విషయంలో పరకాల, ములుగు మరియు వరంగల్ ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి, వీలైనంత త్వరగా జిల్లా న్యాయస్థానాన్ని ప్రారంభించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డిగారు ప్రస్థావించిన అంశం వాస్తవమే. త్వరలోనే తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలించి, భూపాలపల్లి జిల్లాలో జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి:- అధ్యక్షా, ఇది రెవెన్యూ మంత్రిగారికి మరియు ముఖ్యమంత్రిగారికి సంబంధించిన విషయం. గతంలో మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఏర్పాటు చేసినప్పుడు గట్టుపల్లి మండలాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. పోలీసు స్టేషన్, అధికారులకు భవనాలు, కావాల్సిన సిబ్బందిని అన్నింటిని గుర్తించడం కూడా జరిగింది. కానీ, రాత్రికి రాత్రి వాటిని రద్దు చేయడం జరిగింది. రద్దు చేయడానికి గల కారణమేమిటని అడిగితే, ఒకరు కావాలని అంటున్నారని, ఒకరు వద్దంటున్నారని, వేర్వేరు పార్టీల వారు వేర్వేరుగా మాట్లాడుతున్నారని దానిని రద్దు చేశారు. తరువాత రెండు సంవత్సరాలపాటు స్థానిక ప్రజలు నిరాహార దీక్షలు కూడా చేయడం జరిగింది. 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో, కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత వారం రోజుల్లో గట్టుపల్లి మండలాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు స్వయంగా చండూరులో ప్రసంగిస్తూ చెప్పారు. మా జిల్లాలోనే గట్టుపల్లి కన్నా చిన్న వాటిని మండలాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కూడా ఎన్నో ప్రాంతాలను మండలాలుగా ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో స్వయాన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ కాబట్టి, వెంటనే ప్రభుత్వం స్పందించి గట్టుపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ చిట్టెం రామ్మోహన్ రెడ్డి:- అధ్యక్షా, మక్తల్ ప్రాంతంలో దాదాపు 3 సంవత్సరాల నుండి వంచి పంటలు పండుతున్నాయి. మా జిల్లాలో అన్ని రకాల భూములు ఉండడం వలన వరి, పత్తి వంటి పంటలు ఎక్కువగా పండుతూ మా ప్రాంతమంతా సశ్యశ్యామలంగా ఉంది. పండిన పంటలను భద్రపరచుకోడానికి గిడ్డంగులు ఉన్నాయి. కానీ, గిడ్డంగుల్లో ఉన్న సరుకును కాపాడుకోడానికి ఫైర్ స్టేషన్ మాత్రం లేదు. మా ప్రాంతానికి ఫైర్ ఇంజన్ రావాలంటే దాదాపు 50 నుండి 60 కిలోమీటర్ల దూరం నుండి రావాల్సి వస్తోంది. కాబట్టి, మక్తల్ తాలూక హెడ్‌క్వార్టర్లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రామ్మోహన్‌రెడ్డిగారు ప్రస్థావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, గత వందేళ్లనుండి జనగామను జిల్లా చేయాలనే డిమాండ్ ఉండేది. ఆ ప్రాంత ప్రజల కోరికను మన ప్రభుత్వం తీర్చింది. మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని మొన్నీమధ్య జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అక్కడ ఏరియా ఆసుపత్రి మరియు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి కూడా ఉంది. దాదాపు 150 గ్రామాల నుండి అక్కడికి ప్రజలు వైద్య

చికిత్సకు వస్తారు. కాబట్టి, ఈసారి బడ్జెట్‌లో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను. జనగామ జిల్లా హెడ్‌క్వార్టరు అయినందున మహారాష్ట్ర-కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్-కర్ణాటక రాష్ట్రాలకు జంక్షన్ పాయింట్ అయినందున అక్కడి నుండి ట్రాన్స్‌పోర్టేషన్ జరుగుతోంది. ఈస్టన్ పార్ట్ రింగురోడ్డు పూర్తి అయిపోయింది. వెస్టన్ పార్ట్ రింగురోడ్డుకు డిపిఆర్ పూర్తి అయి సర్వే కూడా జరిగింది. దీనికి సంబంధించి సగభాగం నేషనల్ హైవే వారు మరో సగ భాగం మన రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి ఉంది. వెస్టన్ పార్ట్ రింగు రోడ్డుకు తక్షణమే బడ్జెట్ కేటాయించి పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. మంత్రిగారికి తెలియపరుస్తాము.

శ్రీమతి బానోతు హరిప్రియ:- అధ్యక్షా, బయ్యారం, పెద్దచెరువు ప్రాంతాలు మీడియం ఇరిగేషన్‌లో ఉన్నాయి. బయ్యారానికి దాదాపు 6 కిలోమీటర్ల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టు 7200 ఎకరాల భూమి ఉన్నప్పటికీ ఆయకట్టు నిర్మాణం లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులే పూడిక తీసుకోవడం వలన వాటికి పడిన రంధ్రాల ద్వారా చాలా నీరు వృధాగా పోతూ చివరి ఆయకట్టుకు చేరేసరికి నీళ్లు సరిపోవడం లేదు. బయ్యారం ఆయకట్టు నిర్మాణం విషయంలో తగిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖకు పంపిస్తాము.

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి జి.ఒ.నెం.3 అమలులో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. జి.ఒ.నెం.3 ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసి గిరిజనులకు సంబంధించిన ఉపాధ్యాయ నియామకాలు జరుగుతున్నాయి. ఈ ఉద్యోగాలు వందశాతం గిరిజనులకు, ఆదివాసీలకు రావడం గిట్టని వారు జి.ఒ.నెం.3ని రద్దు చేయాలనే కుట్ర జరుగుతోంది. కాబట్టి, ఈ జీఓను సంరక్షించి యధావిధిగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టి, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉపాధ్యాయ ఉద్యోగాలు ఆదివాసీలందరికీ వచ్చే విధంగా కృషిచేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆత్రం సక్కు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ రాథోడ్ బాబూరావు:- అధ్యక్షా, బోథ్ నియోజకవర్గంలో మొత్తం 9 మండలాలు ఉన్నాయి. కానీ, అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాత్రం లేదు. కాబట్టి, బోథ్ లేక యిచ్చోడ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, సభ్యులు రాథోడ్ బాబూరావు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీ రాథోడ్ బాబూరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సందర్భంలో వారు సభలో లేరు. మరొక్కసారి మా అందరి తరపున మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కర్ రావు :- అధ్యక్షా, నార్కెట్‌పల్లి, అద్దంకి హైవే రోడ్డులో జరుగుతున్న ప్రమాదాల వల్ల ప్రతిరోజు 10 మంది వరకు చనిపోతున్నారు. అక్కడి వారు టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కానీ, సర్వీసు రోడ్లు మాత్రం వేయడంలేదు. కాబట్టి, సర్వీసు రోడ్డు పూర్తి అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని కోరుతున్నాను. జీరో అవర్‌కి సంబంధించి శాసనసభ్యుల మరియు తమరి గౌరవం కాపాడే విధంగా ఉండాలి. కాబట్టి, జీరో అవర్‌లో శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాలు ఎన్ని అమలు జరుగుతున్నాయనే విషయాన్ని తమరి (సభాపతిని ఉద్దేశించి) అధ్యక్షతన పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎన్. భాస్కర్‌రావు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ బేతి సుభాష్ రెడ్డి:- అధ్యక్షా, ఉప్పల్ నియోజకవర్గంలోని జూనియర్ కళాశాల హైవేకి దగ్గరలో ఉండడం వలన నాలుగువేల పైచిలుకు విద్యార్థులు ఆ కళాశాలలో చదువుకుంటున్నారు. కాబట్టి, ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డిగారు ప్రస్థావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

12.10 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా, రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. ఏ నియోజకవర్గంలో చూసినా మోకాళ్ల లోతు గుంటలతో రోడ్లు ఉండడం వల్ల అక్కడ తిరగలేని పరిస్థితి ఉన్నది. గత నాలుగైదు సంవత్సరాల నుంచి వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మధిర నియోజకవర్గంలో ఏరుపాలెం మండలంలోని బనిగెళ్లపాడు నుంచి తక్కెళ్లపాడుకు వెళ్లే రోడ్డులో గత నాలుగు సంవత్సరాల క్రితం తుఫాను వచ్చిన సందర్భంగా వాగుపైన రోడ్డు మొత్తం కొట్టుకొని పోయింది. అక్కడ నాలుగు సంవత్సరాల నుంచి రోడ్డు వేయమంటే ఇప్పటి వరకు వేయలేదు. ఇటీవల మార్చి 4,5 తారీఖులలో బనిగెళ్లపాడు గ్రామానికి సంబంధించిన పది, పన్నెండు సంవత్సరాల వయస్సు ఉన్న మాధవరెడ్డిగారి అబ్బాయి ఆ రోడ్డు మీదకు వెళ్లి కాలు జారీపడి చనిపోయాడు. ఈ విషయం చాలా కలచివేసిన సంఘటన. ఎక్కడైతే ఇటువంటి రోడ్లు, బ్రిడ్జ్‌లు ఉన్నాయో వాటిని వెంటనే నిర్మాణం చేయమని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనుషుల ప్రాణాలతో చలగాటం ఆడకుండా ఈ రోడ్లను వెంటనే మరమత్తులు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది కాబట్టి, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు భట్టి విక్రమార్కగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖకు పంపడం జరుగుతుంది.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి దార్శనికతతో నూతనంగా పెద్దపల్లి పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడింది. ఇటీవల చాలా మంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్కడ అనధికార లేఅవుట్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అటువంటి వాటిని నిరోధించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అనధికార లేఅవుట్‌ల ప్లాట్లు అమ్ముతున్నందున రిజిస్ట్రేషన్ శాఖ వారు కూడా వాటిని రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండే విధంగా గౌరవ మంత్రివర్యులు చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ టి.ప్రకాష్ గౌడ్ :- అధ్యక్షా, మా నియోజకవర్గంలో ట్రాఫిక్‌కు సంబంధించి సమస్య ఉన్నది. పాల్‌మగ్గ గ్రామంలో రింగ్ రోడ్డు ఉన్నది. అక్కడ బిసి హాస్టల్, కాలేజీ, స్కూళ్లు ఉన్నందున అక్కడ ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. తొండుపల్లి గ్రామంలో కూడా దాదాపు రెండు వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు కాబట్టి అక్కడ కూడా ఒక ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మహిళార్థపల్లిలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు అక్కడ వాహన కాలుష్యం కూడా ఎక్కువగా ఉన్నందున వెంటనే అక్కడ కూడా ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ:- అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రకాష్‌గౌడ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

డా. వి.ఎమ్. అబ్రహం :- అధ్యక్షా, ఆలంపూర్ నియోజకవర్గం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు బార్డర్‌లో ఉన్నది. దాదాపు 60 సంవత్సరాల నుంచి ఆలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల ప్రజలు ట్రీట్‌మెంట్ కొరకు కర్నూలు

జనరల్ ఆసుపత్రికి వెళ్లేవారు. ప్రస్తుతం అక్కడకు మన రాష్ట్ర ప్రజలను వైద్యం కోసం రానివ్వడం లేదు. మీ రాష్ట్రంలోని ఆసుపత్రులకు వెళ్లండి. మీకు ఆరోగ్యశ్రీ కూడా వర్తించదు అని అంటున్నారు. ఆలంపూర్ నియోజకవర్గం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి అక్కడ ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లకు, నర్సులకు ఆలంపూర్‌లో అద్దెకు ఇండ్లు దొరకడం లేదు. వారికి క్వార్టర్లు కట్టించినట్లయితే డాక్టర్లు, నర్సులు అక్కడే ఉంటారు కాబట్టి ప్రజలకు బెటర్ సర్వీసులు అందే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు డా.ఆబ్రహాం గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి :- అధ్యక్షా, మైనారిటీ గురుకులాల్లో కొన్ని సందర్భాలల్లో అడ్మిషన్లు వంద శాతం భర్తీ కాకుండా నాలుగైదు సీట్లు మిగిలిపోతున్నాయి. మిగిలిన సీట్ల స్థానంలో వేరే వారిని భర్తీ చేయడానికి ఆస్కారం లేదు. మిగిలిపోయిన సీట్ల స్థానంలో నాన్‌మైనారిటీలకు అడ్మిషన్లు ఇస్తే బాగుంటుంది. అటువంటి సూచనలు వారికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ప్రతి నియోజకవర్గంలో రెండు మైనారిటీ గురుకులాలు, రెండు బిసి గురుకులాలు, రెండు ఎస్‌సి గురుకులాలు ఉంటున్నాయి. మెరిట్ ప్రకారమే సీట్లను కేటాయించినప్పటికి లోకల్ వారికి 50 శాతం రిజర్వేషన్‌ను కేటాయించి, మిగతా 50 శాతం ఇతర నియోజకవర్గాల వారికి కేటాయిస్తే బాగుంటుంది. ఉదాహరణకు ఆలంపూర్ నియోజకవర్గ పిల్లలు నా నియోజకవర్గంలో చదువుతున్నారు, నా నియోజకవర్గ పిల్లలు కల్వకుర్తిలో చదువుతున్నారు, కల్వకుర్తి పిల్లలు కొడంగల్‌లో చదువుతున్నారు.

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ :- అధ్యక్షా, సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎస్. సైది రెడ్డి :- హుజూర్‌నగర్ నియోజకవర్గంలో దాదాపు 12 సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వాళ్లకు adequate పొల్యూషన్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్ ఉన్నదా? ఉంటే వాళ్లు వాడుతున్నారా లేదా? ఎందుకంటే ఇటీవల కిడ్నీ ఫెయిల్యూర్ సమస్య మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. దయచేసి దాని మీద వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు సైదిరెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(JANAB AHMED BIN ABDULLAH BALALA) :اسپیکر جناب احمد بن عبداللہ بلعلہ

صاحب! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ فی الحال کرشنا ندی سے ہمارے لئے جو پانی آرہا ہے، اس کا inlet کم ہو چکا ہے اور ٹرانسمشن والے پانی برابر سربراہ نہیں کررہے ہیں جس کی وجہ سے نہ صرف میرے حلقہ ملک پیٹ بلکہ پورے راؤتھرزون میں پانی کی قلت پیدا ہوتی جارہی ہے۔ آنے والے دنوں میں شدید گرما آرہا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ گزارش کروں گا کہ وہ واٹر ورکس ڈپارٹمنٹ کے ٹرانسمشن کے عہدیداروں کی ایک میٹنگ طلب کرے تاکہ پانی کی موثر سربراہی کو یقینی بنایا جاسکے۔ پانی کی بہت تکلیف ہورہی ہے۔ خاص طور سے سعید آباد وغیرہ کے علاقوں میں ٹرانسمشن والے پہلے جتنا پانی دیتے تھے، اتنا نہیں دے رہے ہیں، بلکہ کم کردئے ہیں۔ پانی کی مقدار کو بڑھایا جائے اور جن لوگوں کو پانی کی تکلیف ہے، ان کی اس تکلیف کو دور کیا جائے۔ شکریہ۔

(JANAB MOHD.MAHMOOD ALI) :معزز رکن اسمبلی جناب احمد بن عبداللہ

بلعلہ صاحب نے جو کہا، اسے نوٹ کرلیا گیا ہے۔ اس پر غور کرکے ضروری ایکشن لیا جائے گا۔

MR. SPEAKER Zero Hour is over. గౌరవ సభ్యులు జీరో అవర్‌లో ప్రస్తావించిన ప్రతి అంశాలపైన లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యే రెండు రోజుల ముందు చీఫ్ సెక్రటరీ గారితో, జీఏడి ప్రిన్సిపల్ సెక్రటరీగారితో, ఆర్థిక శాఖ సెక్రటరీ గారితో సమావేశాన్ని ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. ప్రభుత్వం తరపున లిఖిత పూర్వక సమాధానాలు గౌరవ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది.

(Claps from the Treasury Benches)

MR. SPEAKER:- Presentation of Petitions.

(None of the Hon'ble Members came forward to present the Petitions)

Now, Tea Break for 15 Minutes.

(The House then adjourned at 12.18 PM for Tea Break.)

12.40 మ.

(The House re-assembled at 12.45 P.M)

(Hon'ble Speaker in the Chair.)

MR. SPEAKER:– Please take your seats. Today is the second and last day of General Discussion on Annual Financial Statement (Budget) for 2020-2021. Now, I request Sri Sridhar Babu to speak.

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (మంథని):– అధ్యక్షా, మొదటగా తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బడ్జెట్‌కు సంబంధించి ప్రధాన అంశాలపై రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించి, రాబోయే సంవత్సరంలో వివిధ వర్గాల ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి విషయంలో మొన్న గౌరవ ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు గారు దాదాపు గంటన్నర సేపు పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను చదివి, ప్రవేశపెట్టడం జరిగింది. It has been said "Budget conceals more than it reveals". ఈ బడ్జెట్ కూడా అదే విధంగా ఉన్నది. రాబోయే కాలంలో ద్రవ్యలోటును ఒక స్పష్టత లేకుండా ఏ విధంగా పూరించబోతున్నారో గౌరవ మంత్రిగారు మొదటి, రెండు పేజీల్లోనే ప్రధానంగా చెప్పడం జరిగింది. పన్నుల రూపేణ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులు తక్కువగా ఉంటాయని, రాష్ట్రానికి సంబంధించి ఆదాయం కూడా తక్కువగా ఉంటుందని మొదటి, రెండవ పేజీల్లోనే వారు స్పష్టంగా చెప్పడం జరిగింది.

12.50 మ. దానికి తోడు వారు స్పష్టతతో State's own revenue ఫిబ్రవరి నెలాఖరు వరకు 6.3శాతం వరకే పరిమితం అయ్యింది. 2018-19వ సంవత్సరంలో 16శాతం సాధించామని వారు చెప్పడం జరిగింది. దాని తదుపరి వారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు సంబంధించి వివిధ పథకాల ద్వారా గానీ, వివిధ అంశాలపై గానీ ఒక స్పష్టత లేనట్లుగా మనకు కనబడుతుంది. ఒక రాష్ట్రపౌరుడిగా మన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు సంబంధించి గానీ, Grant-in-aidకు సంబంధించి గానీ, రాబోయే కాలంలో పదిహేనవ ఆర్థిక సంఘం ఫైనాన్స్‌కు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌కు సంబంధించి మనమందరం చూస్తున్నాం. ఏ విధంగా నిధులు తక్కువగా రాబోతున్నాయని కనబడుతున్న తరుణంలో, మన గౌరవ ముఖ్యమంత్రిగారితోపాటు మంత్రిగారు చెప్పారు. జీయస్‌టీకి సంబంధించిన బకాయిల విషయంలో గానీ, ఇతర నిధులకు సంబంధించిన విషయాలను గానీ, GST, Tax Devolutions విషయంలో వాటా ఎంత ఉందనదే స్పష్టతతో వివిధ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చే Recommendation చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సెస్ కలెక్షన్ చేస్తుంది. కానీ రాష్ట్రప్రభుత్వాలకి రావాల్సిన పన్ను పంపిణీని ఇవ్వడం లేదు, because it is out of the purview of our constitutional obligations. అందుకోసమే 85శాతానికి సంబంధించి పన్నుల పంపిణీ వివిధ రాష్ట్రాలకు జరుగుతుంది. అందులో మన రాష్ట్రం ఒకటి. మరో పదిహేను శాతం కేంద్రానికి వివిధ సెస్ కలెక్షన్ ద్వారా కుడా నిధులను డెవల్యూషన్ చేయకపోవడం వల్ల కేంద్రానికే పూర్తి స్థాయిలో సెస్ కలెక్షన్ వెళ్లడం వల్ల, మన రాష్ట్రానికి రాకపోవడం వల్ల దాదాపు రెండు మూడు శాతం నిధులు రాకుండా పోతున్నాయి. ఈ విషయంలో గౌరవ ఆర్థిక మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు చోరవ తీసుకుని రాజ్యాంగ ఆబ్లిగేషన్ లేని సెస్ కలెక్షన్ గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించి రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన నిధులను కోరాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న రెండు ఆర్థికపరమైన సమస్యల్లో GST, Demonetization అంశాలు. మన రాష్ట్రం ఆరోజు GST, Demonetization విషయాల్లో చాలా ప్రప్రథమంగా అడుగు వేశారు. రాష్ట్రానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో అడుగు వేసి ఉంటారు. భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ప్రభుత్వం అందర్నీ మోస పుచ్చినట్లుగా అచ్చేదిన్ ఆనేవాలే హై అనే ఒక నినాదాన్ని

తీసుకుని దేశవ్యాప్తంగా ప్రజలకు సంబంధించిన విషయాలను ఏ విధంగా మోసపుచ్చడం జరిగిందో, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన GST, Demonetization విషయాలను ఆ రోజు నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో తీర్మానం చేసి ఒక కార్యాచరణతో తొందరపాటుగా ముందుకు పోయారనేది మా అభిప్రాయం. అది ఎందుకు అంటున్నామంటే మరొక నినాదం 'సబ్‌కే సాథ్ సబ్‌కా వికాస్'తో కేంద్రం ముందుకు వచ్చింది. సబ్‌కే సాథ్ అని అందరి సహకారాన్ని తీసుకుని పోతున్నారు కానీ, వికాసం అయితే ఎక్కడా కనబడటం లేదు. తెలంగాణ ప్రాంత ప్రజలకు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులతో పాటు కొత్త ప్రణాళికలు ఇవ్వకుండా, కేంద్ర ప్రభుత్వం మనకు చేస్తున్న అన్యాయాన్ని తప్పకుండా వేవుందరం ఖండించే కార్యక్రమాన్ని చేస్తామని మనవి చేస్తున్నాను.

ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే, వాటిని ఒప్పుకునేందుకు నిరాకరిస్తుంది. మేము ఏదైన విషయాలను సహృదయంతో, పాజిటివ్ దృక్పథంతో చెబుతున్నప్పటికి అలా జరగడంలేదనే denial paradigmలో ఉన్నారు. ఒక్క పక్కన ఆర్థిక వృద్ధి రేటు ముందుకు వెళ్లడం లేదంటూ, మేము చెబుతున్నది ఆవాస్తవమని చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

మీరు లక్షా ఎనభై మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలను ప్రవేశ పెట్టారు. నిన్ననే మా సీఎల్పీ నాయకులు చెప్పారు. 25శాతం నుంచి 27శాతం వరకు అదనంగా గత సంవత్సరం కంటే ఈరోజు బడ్జెట్ అంచనాలు అమలు పెట్టడం జరిగింది. ఒక ప్రక్క ఆర్థిక మాంద్యం ఉందని మీరే చెబుతున్నారు. ఆదాయం తక్కువ అవుతుందని మీరే చెబుతున్నారు. అదేవిధంగా పన్నులు, రెవెన్యూ ఆదాయం 6.3శాతం వరకు తక్కువ అవుతుందని మీరు చెబుతున్నారు. డెవల్యూషన్‌కు సబంధించి కేంద్రం నుంచి వచ్చే నిధులు తక్కువ అవుతుందని చెబుతున్నారు. పదిహేనవ ఆర్థిక సంఘానికి సంబంధించి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ కింద రాబోయే కాలంలో 2011 సెన్సెస్ తీసుకున్నారు కనుక మనకు నష్టం అవుతుందని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉందని చెబుతున్నారు. ఏ విధంగా లక్షా ఎనభైమూడు వేల కోట్ల రూపాయలకు సంబంధించిన బడ్జెట్‌ను దాని రాబడిని ఏ విధంగా ఉపయోగించే కార్యక్రమం చేస్తారో తెలియదు. Rationality లేకుండా బడ్జెట్‌ను పెట్టారని చెబుతున్నాను. గత సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి యాక్యువల్స్ ఏవిధంగా ఉన్నాయో తమరి అనుమతితో 2014-15వ సంవత్సరంలో బడ్జెట్ అంచనాలు లక్షా 63వేల కోట్ల రూపాయలైతే ఖర్చు అయింది 62వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మనం పెట్టిన ఎస్టిమేట్స్‌కి వారి యాక్యువల్స్‌కు వచ్చే వరకు (-38.1%). 2015-16వ సంవత్సరంలో బడ్జెట్ అంచనాలు లక్షా పదిహేనువేల ఆరువందల ఎనభై తొమ్మిది కోట్ల రూపాయలైతే ఖర్చు అయింది 97వేల తొమ్మిదివందల ఇరవై మూడు కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మనం పెట్టిన ఎస్టిమేట్స్‌కి వారి యాక్యువల్స్‌కు వచ్చే వరకు -15.4%. 2016-17 వ సంవత్సరంలో బడ్జెట్ అంచనాలు లక్షా ముప్పై వేల నాలుగువందల పదహారు కోట్ల రూపాయలైతే ఖర్చు అయింది మాత్రం లక్షా ముప్పై మూడు కోట్ల రూపాయలు. అంటే మనం పెట్టిన ఎస్టిమేట్స్‌కి వారి యాక్యువల్స్‌కు వచ్చే వరకు 2.6శాతం అదనంగా అయ్యింది.

1.00 మ. 2017-18లో బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ .1,49,646 కోట్లు కాగా యాక్యువల్స్‌కు వచ్చేసరికి అది రూ.1,43,000 కోట్లు అయింది, అంటే 4.4 శాతం తక్కువ ఖర్చయింది. 2018-19లో రూ. 1,74,000 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉండగా, రూ.1,57,000 కోట్ల వరకు ఖర్చయింది, అంటే ఇక్కడ -10 శాతం తక్కువ ఖర్చయింది. 2019-20 లో రూ. 1,46,000 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రవేశపెడితే, ఇంకా యాక్యువల్స్ రావలసివుంది, అది కూడా చాలా తక్కువగా ఉంటుందని స్పష్టంగా కనబడుతోంది. కేపిటల్ అవుట్‌లే మరియు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌కి సంబంధించిన విషయాలు చెబుతున్నాం. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ 2014-15లో - 37 శాతం, 2015-16 లో – 18.3 శాతం, 2016-17లో -9.3 శాతం, 2017-18లో -21.6శాతం, 2018-19లో -24.6 శాతం ఉంది. 2019-20లో ఇప్పటి

వరకు దాదాపు -4 శాతం కనబడుతోంది. రెవెన్యూ రిసీట్స్ విషయంలో కానీ, share of Central taxes లో కానీ, State own taxes, non-tax revenues విషయంలో కానీ స్పష్టత లేదు. ఫిస్కల్ డెఫిసిట్‌కి సంబంధించిన విషయంలో ఇవన్నీ చేస్తూ వస్తున్నప్పటికీ, ఏవిధంగా నిధులు వస్తాయో చెప్పకుండా, ఒకవైపు రూ.31 వేల కోట్ల అప్పులు తెస్తాం, మరొక రూ.31 కోట్లు నాన్ ట్యాక్సెస్ రూపంలో తీసుకొస్తామని చెబుతున్న తరుణంలో గౌరవ మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఏవిధంగా వివిధ డిపార్టుమెంట్స్‌కి సంబంధించిన కేటాయింపులు, వాటికి సంబంధించిన ఎక్స్‌పెండిచర్ మీట్ అవుతారో ఒక స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

నిజానికి ప్రభుత్వం కేటాయింపులు చేస్తోంది కానీ ఖర్చు చేయలేని పరిస్థితిని మనం చూశాం. తెచ్చిన అప్పులకు సంబంధించి డెట్ సర్వీసింగ్ ఏవిధంగా జరుగుతోందో చూడాలి. వడ్డీ చెల్లింపుతోబాటు ప్రిన్సిపల్ పేమెంటుకు బడ్జెట్లో ఏవిధంగా కేటాయింపులు చేశారో పరిశీలించవలసిన అవసరం ఉంది. సోదరులు భట్టిగారు చెప్పినట్లు రూ. 20 వేల కోట్ల నుంచి రూ. 22వేల కోట్లు డెట్ సర్వీసింగుకే పోతుంది. ఈరోజు ఆస్తుల అమ్మకానికి పెట్టారు. గతంలో మీరు కూడా చూశారు. Realisation of this sale of assets విషయంలో కేంద్ర ప్రభుత్వం 2019-20 లో డిస్‌ఇన్వెస్టుమెంటు క్రింద రూ. 1.05 లక్షల కోట్లు వస్తాయని వాళ్లు బడ్జెట్లో అంచనా వేశారు. కానీ వాళ్లకు డిసెంబరు చివరి వరకు వచ్చింది కేవలం రూ.16వేల కోట్లు మాత్రమే. ఈ మార్చి వరకు రూ.60 వేల కోట్లు వస్తాయని ఆశిస్తున్నారు. అదే కేంద్ర ప్రభుత్వం 2020-21 లో రూ. 2.10కోట్లు డిస్‌ఇన్వెస్టుమెంటు క్రింద వస్తాయని బడ్జెట్లో పెట్టారు. అదే రకమైన ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేస్తున్నట్లు కనబడుతోంది. వాస్తవాలకు దూరంగా బడ్జెట్లు పెడుతూ, ప్రజల అవసరాలకు సంబంధించిన విషయంలో వాస్తవాలు ఎందుకు దాచిపెడుతున్నారో అర్థం కావడం లేదు. మొత్తానికి ఆ గ్యాప్ ఏవిధంగా భర్తీ చేసున్నారో స్పష్టత లేదు. That is the real reason Sir. I have alredy told that budget reveals less than what it speaks. ఈరోజు ఆస్తుల అమ్మకం, లేకుంటే దిల్ ప్రాపర్టీస్‌కి సంబంధించిన డిస్‌ఇన్వెస్టుమెంటు కానీ, లేకుంటే రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల అమ్మకం విషయంలో వీళ్లు ఒక స్పష్టతతో చెబుతున్నట్లు కనబడుతోంది. మంత్రిగారు ప్రెస్‌మీట్లో చెప్పారు. ఇప్పటి వరకు అన్ని ఎలక్షన్స్ అయిపోయాయి, మేము ఇక అడ్మినిస్ట్రేషన్ మీద దృష్టి సారిస్తాం, రెవెన్యూస్ మీద కాన్‌సంట్రేట్ చేస్తామన్నారు. చాలా సంతోషం. ఎన్నికలు అయిపోయాయి, ఇక ప్రజల మీద పన్నుల భారం మోపబోతున్నామని మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు సూచాయగా చెప్పారు. విద్యుత్తు ఛార్జీలు పెంచుతున్నట్లుగా పేపర్లలో చూడడం జరిగింది. ఆర్టీసి ఛార్జీలు ఇప్పటికే పెంచారు, ఆస్తి పన్ను పెంచే ఆలోచనలో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఏవిధంగా పన్నులు పెంచబోతున్నారు, ఏవిధంగా రాష్ట్ర ప్రజల మీద భారం మోపబోతున్నారో ఈ బడ్జెట్ అంశాలలో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పటి నుంచి మాత్రం అడ్మినిస్ట్రేషన్ మీద కాన్‌సంట్రేషన్ చేస్తామని వాళ్లు చెబుతున్నారంటే గత ఆరు సంవత్సరాల నుంచి అడ్మినిస్ట్రేషన్ మీద కాన్‌సంట్రేట్ చేయని విషయం స్పష్టమైందని మేము భావిస్తున్నాం.

ఇరిగేషన్‌కి సంబంధించి నిధుల కేటాయింపు తగ్గించడం జరిగింది. అంటే వివిధ రూపాలలో లోన్ల ద్వారా నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వీళ్లు ఒక స్పష్టత ఇచ్చారు. అంటే మనకు సంబంధించినంత వరకు బడ్జెట్లో పెట్టి మిగతా మొత్తాలను కార్పోరేషన్ ద్వారా రుణాల రూపంలో మరొకసారి తీసుకురావాలని వారు ముందుకు పోతున్నట్లు కనబడుతోంది.

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకి ఈ సంవత్సరం కేవలం రూ.2.29 కోట్లు మాత్రమే కేటాయించారు. గత సంవత్సరం ఓటాన్ అకౌంటు బడ్జెట్లో రూ.5.5 కోట్లు కేటాయించారు. అయితే రూ. 4 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన బిల్లులు కూడా ఇంకా పెండింగులో ఉన్నాయి. బీమాకు రూ.3.69 కోట్లు, కోయిల్‌సాగర్‌కి రూ.17.40 కోట్లు, పాలమూరు ప్రాజెక్టుల నిర్వహణ కోసం రూ.63 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఒకసందర్భంలో మేము

పరిశీలించడం జరిగింది, ఈ బిల్లులకు సంబంధించి రూ.2 వేల కోట్ల వరకు చెల్లింపులు చేయవలసి ఉండగా, మీరు చేసిన కేటాయింపులు ఏ మాత్రం సరిపోవు. అప్రాప్రియేషన్‌కు వచ్చేసరికి వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించి రూ. 103 కోట్లు మాత్రమే కేటాయించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ పనులకు సంబంధించిన విషయంలో నిర్లక్ష్యం జరిగింది.

మా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల గురించి మేము అనేక సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు, అదే విధంగా అనాడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు గారి దృష్టికి తీసుకొచ్చాం. మేడిగడ్డ ప్రాంతంలో గోదావరి మీద మీరు అంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు కడుతున్నారు. అయితే మా ప్రాంతంలో గోదావరి నీళ్లతో సాగు చేసుకుందామని ఎంతో కాలంగా రైతులు వెయిట్ చేస్తున్నారు. ప్రత్యేకించి మా నియోజకవర్గంలో మారుమూల మండలంలో మేము మొదలుపెట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట/ కాళేశ్వరం-ముక్తేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఆగిపోయాయి. నత్త నడకన పనులు జరుగుతున్నాయి. మెనుమెంటనే దీనిని చేపట్టి అక్కడ 45వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. నీళ్లు ఆ ప్రాంతం నుంచే వస్తాయి. కానీ అక్కడి రైతులకు సాగునీరు ఇవ్వడం లేదు. మా సోదరులు గండ్ర వెంకటరమణారెడ్డిగారు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి వస్తే బాగుంటుందన్నారు. నా ప్రాంతానికి సంబంధించిన గ్రామాలు అందులో సబ్‌మెర్జ్ అయ్యాయి. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న వ్యవసాయదారులతోబాటు అనేక మంది తమ వృత్తులను కోల్పోయారు. కనీసం వాళ్లకు ఇప్పటి వరకు ఆర్ అండ్ ఆర్ అమలు చేయలేదు. దీని విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులు ఎంత వరకు పూర్తి చేశారు, మిగతా పనులు ఇంకా ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది. మొత్తం రాష్ట్రానికి సాగునీటి వ్యవస్థను సృష్టిస్తున్నామని మీరు చెబుతున్న సందర్భంలో, సాగునీరు, తాగునీరు పొందడం ఆ ప్రాంత ప్రజల కనీస హక్కు.

1.10 మ. | ఈరోజు అక్కడ ఉన్న వారికి సాగునీటితోబాటు కిందకు వస్తే మా దగ్గరే సుందిళ్ల బ్యారేజీ ఉంటుంది. మంథని, కమాన్‌పూర్‌కు సంబంధించి మంథని-ముత్తారం వంటి పదహారు మండలాలలో లిఫ్టులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సాగునీరు అందించడానికి లిఫ్టులు ఏర్పాటు చేయాలని వారిని కోరుతున్నాను. అదే విధంగా మా గండ్ర వెంకట రమణారెడ్డి గారు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నందున కొద్దిగా ఆలోచన చేశారేమో. వారి నియోజకవర్గమైన భూపాలపల్లికి సంబంధించి అక్కడ ఉన్న రైతు సోదరులకు కూడా గోదావరి నది దగ్గర్లోనే ఉంటుంది గనుక అదే కాళేశ్వరం నుంచి లిఫ్టులు ఏర్పాటు చేసుకునే కార్యక్రమం గురించి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

విద్యుత్తు రంగానికి సంబంధించి విద్యుత్తు పంపిణీ సంస్థలకు దాదాపు రూ.20వేల కోట్ల బకాయిలున్నాయన్నారు. ఈ బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు వారికి కేటాయించారు. రూ.20వేల కోట్లు కూడా ప్రధానంగా డిస్కంలకు సంబంధించి ఈ బడ్జెట్‌లో పూర్తి కేటాయింపులు చేస్తే రేపు రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు సంబంధించి విద్యుత్తు టారిఫ్ పెరగకుండా ఉంటుంది. రూ.10వేలు ఈ ప్రభుత్వం కేటాయించడం, మరో రూ.10వేలు బకాయిలు ఏ విధంగా ఉన్నాయో మరలా రాష్ట్ర ప్రజలపై టారిఫ్ పెంచి తీసుకోవాలనే ఆలోచన చేయకుండా పూర్తి స్థాయిలో డిస్కంలకు సంబంధించి వారికివ్వాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తే రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయానికొస్తే విద్యుత్తు పంపిణీ మరియు ట్రాన్స్‌మిషన్‌కు సంబంధించి బకాయిలున్నాయని ఈ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి కాలనీలను కూడా వదిలిపెట్టడం లేదు. ఉదాహరణకు మంథని-ముత్తారం మండలం హెడ్‌క్వార్టర్స్‌లోని ఎస్.సి కాలనీలో నలభై రోజుల నుంచి కరెంటు డిస్‌కనెక్ట్ చేయడం జరిగింది. ఎందుకు డిస్‌కనెక్ట్ చేశారని మేము అధికారులను అడిగితే ఇరవై, ముప్పై సంవత్సరాల నుంచి విద్యుత్తు బిల్లులు చెల్లించలేదు, ప్రతి

ఒక్కరూ సుమారు యాభై నుంచి అరవై వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్నందున డిస్‌కనెక్ట్ చేయడం జరిగిందని చెప్పారు. ఇంతకంటే ఘోరం ఎవరు కూడా చూడరు. ఎందుకంటే ఇప్పటి నుంచి ఎలాంటి బకాయిలున్నా ఈ ఎస్సీలు చెల్లించుకుంటారు, ఇది దళితులకు సంబంధించిన అంశం కాబట్టి ఒక ప్రాదిపదిక పెట్టమని చెబితే చూసీ చూడకుండా ఉంటున్న విద్యుత్తు అధికారులు కేవలం బకాయిలున్నాయని, ఆ బకాయిలు తిరిగి మరలా ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బును ఆ విధంగా తీసుకోవాలన్న ఒక ఉదాహరణను మీ ముందుకు తీసుకొస్తున్నాను.

(బెల్)

విద్యుత్తు పంపిణీ సంస్థలకు బకాయిలు చెల్లిస్తే రాబోయే కాలంలో ఈ ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచబోతున్నామనే ఆలోచనను పక్కన పెట్టవచ్చు. మీరు ఆల్‌రెడీ బెల్లు కొట్టారు కాబట్టి I am trying to bring to the notice of the Chief Minister, so that during appropriation he can correct few things and get back to us, sir. మేము పాజిటివ్ దృక్పథంతో చెబుతున్నాము. రెండు, మూడు ప్రధానమైన అంశాల మీద మాట్లాడి ముగిస్తాను.

విద్యా రంగానికి సంబంధించి పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని చెబుతున్నారు. నిన్ననే మా సోదరులు కూడా సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉన్నత విద్యకు సంబంధించి అనేక యూనివర్సిటీలు ఉన్నాయి. విశ్వ విద్యాలయాలకు సంబంధించి మీ నిజామాబాద్ జిల్లాలో కూడా ఒక యూనివర్సిటీ ఉన్నది. మీరు విద్య పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది మీ నియోజకవర్గంలో మేం ప్రత్యక్షంగా చూశాము. మరి మీ నిజామాబాద్ జిల్లాలోని యూనివర్సిటీకి వైస్ చాన్స్‌లర్ ఉన్నారా? రాష్ట్రంలోని ఏ ఒక్క యూనివర్సిటీకి కూడా వైస్ చాన్స్‌లర్ లేరు.

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సంబంధించి ఎలాంటి పరిస్థితులలో ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్నారనేది మా గౌరవ సోదరులు మీ దృష్టికి తీసుకొచ్చారు. నేను గౌరవ విప్ గారికి తెలియజేసేదేమంటే ఒక ఉద్యమకారుడిగా ఆ యూనివర్సిటీలో చదువుకొని వారు ఈరోజు చట్టసభల్లోకి వచ్చారు. Definitely, we really appreciate him. But, at the same time విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థులు అనేక ఇబ్బందులలో ఉన్నారు. వారికి హాస్టళ్లు సరిపోవడం లేదు, మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయానికి రూ.343 కోట్లు కేటాయించారు, రూ.700 కోట్లు పైచిలుకు మినిమం రిక్వైర్‌మెంటు ఉన్నది. కాకతీయ విశ్వ విద్యాలయానిక రూ.88 కోట్లు, అంబేద్కర్ యూనివర్సిటీకి రూ.11 కోట్లు, తెలుగు యూనివర్సిటీకి రూ.24 కోట్లు, తెలంగాణ వర్సిటీ రూ.26 కోట్లు, మహాత్మాగాంధీ వర్సిటీకి 21 కోట్లు, శాతవాహన వర్సిటీకి రూ.9 కోట్లా 66 లక్షలు, పాలమూరు వర్సిటీకి రూ.7 కోట్లా 34 లక్షలు. మొత్తం హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రూ.533 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ విధంగా అక్కడున్న ఫ్యాకల్టీకి సంబంధించి గానీ మాలిక సదుపాయాల గురించి గానీ ఈ కేటాయించిన నిధులు సరిపోతాయా? సరిపోని సందర్భంలో విద్యార్థులు గానీ అక్కడున్న టీచింగ్ ఫ్యాకల్టీ గానీ ఏ విధంగా వారి వారి వృత్తులకు న్యాయం చేస్తారనేది ఆలోచన చేయాలి. ఈ విషయాలన్నింటిని పద్దులకు సంబంధించిన చర్చలో చర్చిద్దాము. ఇప్పుడు మనం తీసుకుంటున్న అనేక నిర్ణయాల వల్ల ఏ విధంగా ముందుకు నడుస్తున్నామనేది విద్యా శాఖకు సంబంధించి మా సోదరులు చెప్పినట్లుగా అనేక రోజులుగా చాలా పెద్ద డిమాండ్ ఉన్నది. ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల రెగ్యులరైజేషన్ విషయంలో గడచిన 20 సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యను తప్పకుండా పరిష్కారం చేస్తారని ఆశించినట్లుగా ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. వాయిదా తీర్మానాలలో కూడా ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఒక ప్రధానమైన సమస్యను వదిలేసి రాష్ట్ర ఆదాయ వనరుల గురించి ఆలోచిస్తున్నాం కానీ ఓవరాల్ హెల్త్ ఆఫ్ ద స్టేట్ గురించి ఆలోచన చేయని తరుణంలో.....

(సభ్యులు శ్రీ బాల్క సుమన్ గారిచే అంతరాయం)

Sir, this comes under budget. I would like to tell the same thing to my young friend.

1.20 మ. అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన బాండ్ల అమ్మకాల ద్వారా దాదాపు రూ. 21,000కోట్లు వస్తున్నాయని అంచనా వేస్తూ, ఇప్పుడు ఇన్ని వేల కోట్ల ఆదాయం పెరిగిందని గొప్పగా చెబుతుండవచ్చు. ఒక ప్రక్క రూ.3,016/- పింఛన్ ఇస్తూనే, ప్రతి కుటుంబం సగటున మద్యంపైన సంవత్సరానికి రూ.70వేలు ఖర్చు చేస్తున్నారు. నెలకు ఒకింటికి రూ3,016/- X 12 నెలలు = రూ.36,192/- సంవత్సరానికి ఇస్తూనే మరోప్రక్క దాదాపు రూ.70వేలు ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఈ తరుణంలో ఆరోగ్యం చెడిపోవడంతోపాటు కుటుంబాలు చిన్నాభిన్నమై సమాజానికి మేలు జరగడంలేదు అనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. SPEAKER :- Please conclude.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మానవ వనరుల అభివృద్ధికి సంబంధించి ఈరోజు overall well-being of the State depends upon our citizens' health. అధ్యక్షా, ఈ human development index విషయం పరిశీలిస్తే, మన రాష్ట్రప్రభుత్వం Education, Health and Sanitation ఈ మూడు అంశాలకి గత ఆరు సంవత్సరాల నుండి మన ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తున్నది 16 శాతమే. ఇదే ఢిల్లీలో అయితే 43శాతం ఖర్చు పెడుతున్నారు.

(ట్రెజరీ బెంచీల సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, what is this running commentary? అధ్యక్షా, మేము ఇచ్చే ప్రతి అంశాన్ని ఒక సూచనగా తీసుకోమని చెబుతున్నాము. అప్పుడే ప్రతి విమర్శ ఎందుకు? మేము ఏ విధంగా జరుగుతుందనే విషయాన్ని చెబుతున్నాము. జరుగుతుందా? జరుగడంలేదా చెప్పమనండిసార్. చాలామంది జీవితాల సమస్యలతో కూడిన అంశాలను కూడా వినకుంటే ఎట్లా అధ్యక్షా. నేను ఆరోపణ చేయడం లేదు. Sir, I would like to bring to the notice of the House that this is the state of affairs in the State of Delhi.

MR. SPEAKER : You are the second speaker. కాంగ్రెస్ పార్టీ తరపున మొదటి స్పీకర్ మాట్లాడిన తరువాత రెండవ స్పీకర్‌కి కూడా అవకాశం ఇచ్చాం. Again I have given you sufficient time. Please conclude. మీ మీద గౌరవంతో మీకు మాట్లాడే అవకాశం ఇచ్చాం. Please conclude.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మాట్లాడడానికి సబ్జెక్ట్ చాలా ఉంది. I just thought of bringing it to the notice of the House Sir. ఇంకా నాలుగు సంవత్సరాలు ఇదే ప్రభుత్వం ఉంటుంది కదా. Why don't they take it in a positive spirit? Let the positive spirit be inculcated by the Government. విద్యకు సంబంధించి మన రాష్ట్రం బడ్జెట్‌లో 7.5శాతం కేటాయిస్తే, ఢిల్లీ ప్రభుత్వం 26శాతం కేటాయించింది. కేటాయింపులు పెంచమని అడుగుతున్నాం. We are demanding it. Is it wrong Sir? విద్యకు సంబంధించిన అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ఉంటే, మేమేదో చెబుతున్నామని ఎందుకు వారు ఉలిక్కిపడి మధ్యలో వస్తున్నారు?

ఆర్‌టిసికి సంబంధించి రూ.1,000కోట్లు లోన్ రూపంలో ఇస్తున్నామని చెబుతున్నారు. దానిని గ్రాంట్‌గా పరిగణించమనండి, ఆర్‌టిసి నిలదొక్కుకుంటుంది. లేదంటే మొన్న జరిగిన సంఘటనలే మళ్లీ తిరిగి జరిగే అవకాశం ఉంటుంది. అనేక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో ప్రత్యేకించి ముందుకు తీసుకువెళ్లాలి.

ఉద్యోగస్తులకు సంబంధించిన పిఆర్‌సి పెండింగ్ ఉంది, డి.ఏ. పెండింగ్ ఉంది, ఐఆర్ పెండింగ్ ఉంది. ఉద్యోగులకు ఫిట్‌మెంట్ ఎంతవరకు ఇవ్వాలనుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. యువతకు సంబంధించిన ఉపాధి విషయంలో ప్రభుత్వం ఇస్తామన్న నిరుద్యోగ భృతి గురించి ఈ బడ్జెట్‌లో ఏమీ చెప్పలేదు. ఇప్పటి వరకు గ్రూప్-1, డిఎస్‌సి నోటిఫికేషన్లు వేయడం లేదు. చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

రైతుబంధు అంశంలో కూడా ప్రభుత్వం ఒకస్పష్టతతో ముందుకు పోవాలని కోరుతున్నాను. 2018 ఖరీఫ్ వరకే రైతుబంధుకు సంబంధించిన అమౌంట్ వారి అంకౌంట్స్‌లో

ఐదువేలు, పదివేలు పడ్డాయి. దాని తదుపరి రైతుబంధు రావడం లేదు. అలాగే కొత్త పాస్ పుస్తకాలు వచ్చాయి, వారు కూడా నిధుల గురించి ఎదురు చూస్తున్నారు.

ఉపాధ్యాయులకు సంబంధించిన సిపిఎస్ విధానాన్ని అబాలిష్ చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. అలాగే ఎస్సీ, బీసీలకు సంబంధించిన లోన్స్ విషయం చూసుకుంటే, వారి, వారి కార్పొరేషన్లలో గత నాలుగు సంవత్సరాల నుండి లోన్స్ ఇవ్వడం లేదు. దరఖాస్తుల మీద దరఖాస్తులు రావడంతో కార్పొరేషన్స్‌లలో లక్షలాది దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. కాబట్టి, ఈ కార్పొరేషన్స్‌కి తగినన్ని నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

బడ్జెట్‌కు సంబంధించి రేపు అప్రాప్రియేషన్ బిల్లు వచ్చే వరకు డిమాండ్స్ విషయంలో కూడా గౌరవ సభ్యులందరూ అనేక విషయాలు సభ దృష్టికి తీసుకువస్తారు. వాటన్నింటిని కూడా మరొక్కసారి ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. Sir, Appropriation Bill should be such that it should fit to our State requirements. రెవెన్యూ రిసీట్స్‌కి మరియు ఎక్స్‌పెండిచర్స్‌కి సరిసమానంగా ఉండే విధంగా ముందుకు తీసుకువెళ్లాలని, ఆశ కల్పించి భంగం కల్పించే విధంగా ఈ రాష్ట్ర ప్రజలను ప్రక్కదోవ పట్టించవద్దని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

1.30 మ. **శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (భూపాలపల్లి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ నా పేరు లేవనెత్తారు. నిన్న నేను కూడా వారి పేరు ఎత్తాను. నేను ఒక పాజిటివ్ విధానంలో చెప్పాను. వారి నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉంది. ఈ రోజు శాసనసభలో ఉండే సభ్యులందరూ కూడా ఒకసారి ఆ ప్రాజెక్టుని చూస్తే బాగుంటుందన్నాను. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం యొక్క ముఖచిత్రం మార్చే అవకాశం ఉన్న పెద్ద ప్రాజెక్టు అది. ఆ విధంగా నిన్న నేను చెప్పడం జరిగింది. మళ్లీ ఒకసారి తమరి ద్వారా నేను కోరుతున్నాను. ప్రాజెక్టును విజిట్ చేయడానికి అఫీషియల్‌గా ఒక కార్యక్రమం ఏర్పాటు చేయండి. దానికి గౌరవ సభ్యులందరూ కూడా రావాలి. అదే విధంగా వారి నియోజకవర్గానికి సంబంధించిన అంశం గురించి మాట్లాడుతూ, నా నియోజకవర్గం పేరు కూడా వారు లేవనెత్తారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు దేవాదుల ఎత్తిపోతల మరియు కాళేశ్వరం ఏకకాలంలో పనులు జరిపిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకి సంబంధించి నా నియోజకవర్గంలో రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లు ఉన్నాయి. అదే విధంగా రేపు రామప్ప నుండి ఘన్‌పూర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లు వస్తున్నాయి. కాబట్టి నా నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు చెందిన సమస్యల గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు కాబట్టి, భూపాలపల్లి గురించి వారు మాట్లాడినందున, నేను చెప్పాలి కాబట్టి చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- ఇద్దరూ కలిసి ఒకసారి వెళ్లి రండి.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, ఇద్దరం కలిసి వెళతాము. సభ్యులందరినీ కూడా తీసుకుపోవాలని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజాసింగ్‌గారూ...

(శ్రీ మల్లు భట్టివిక్రమార్క మరియు శ్రీ శ్రీధర్‌బాబుల గార్లచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. ప్లీజ్ కో ఆపరేట్.

(JANAB T.RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY) جناب ٹی راجا سنگھ

اسپیکر صاحب! 2020-21 کے بجٹ پر بات کرنے کا آپ نے مجھے موقع دیا، اس کے لئے میں دل سے آپ کا شکریہ ادا کرتا ہوں۔ 2020-21 کے اس بجٹ میں 1,32,814 کروڑ روپے پیش کئے گئے، لیکن 33,191 کروڑ روپے کی جو کمی ہو رہی ہے، اس کی کو کس طریقے سے حکومت تلنگانہ پورا کرے گی، یہ نہیں بتایا گیا۔ اسی طرح سے جب 2014ء میں ریاست تلنگانہ کی تشکیل ہوئی اور نئی حکومت بنی تو سابقہ حکومت ہمارے تلنگانہ پر کتنا قرضہ چھوڑ کر گئی، یہ بھی ہمارے سامنے لائے جانے کی ضرورت ہے۔ اسی طرح سے آج ہمارے تلنگانہ پر آخر کتنا قرض ہو چکا ہے، اور اس قرض کو حکومت کس طرح سے ادا کرنے کا منصوبہ بنا رہی ہے، یہ قرض کیوں لیا گیا، کن کن جگہوں اور بینکوں سے ہم نے یہ قرضہ لیا، یہ بھی بتائے جانے کی ضرورت ہے۔ بی ایم صاحب چاہے وہ ایوان میں ہوں، یا میڈیا کے سامنے ہوں، ایک بہت ہی اچھا پیغام دیتے ہیں کہ الیکشن کا منشور صرف الیکشن کی حد تک محدود نہیں ہوتا ہے بلکہ عوام کے فائدہ کے لئے اس کی عمل آوری ہونی

تھا۔اب تک کتنے گاؤوں کو پینے کا پانی سربراہ کیا گیا؟ یہ بھی بتائے جانے کی ضرورت ہے۔ پردھان منتری پینچائی یوجنا کے تحت تلنگانہ میں 11 پراجیکٹس کو مرکزی حکومت کی جانب سے فنڈ مل رہا ہے۔اس سلسلہ میں حکومت کی جانب سے کیوں نہیں بتایا جارہا ہے؟ اس بارے میں بھی بات کئے جانے کی ضرورت ہے۔

اسی طرح ایم ایم ٹی ایس فیز ۔II کے لئے حکومت تلنگانہ کی جانب سے اپنا حصہ نہ دئے جانے کی وجہ سے وہ کام مکمل طور پر رک گیا ہے۔اس بجٹ میں اگر اس پر بھی غور کیا گیا ہوتا تو اچھا ہوتا۔

اسی طرح کلیانہ لکشمی اور شادی مبارک کے بارے میں میں نے کئی بار بات کی ہے۔ حکومت تلنگانہ کی جانب سے یہ

1.40 మ. **శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట) :-** అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో చట్టసభలు దేవాలయాలతో సమానం. అటువంటి సభలో 2020-21 సంవత్సర సాధారణ బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి, సభానాయకుడైన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిరోజూ ప్రతి పత్రికా ప్రసార సాధనాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక మాంద్యం గురించి వార్తలు కలవరపెడుతూ ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ బడ్జెట్ ఏ విధంగా ఉండబోతుందని అందరిలో ఆసక్తిని లేపింది. ఆచరణలో ఉన్న పథకాలకు కోత విధిస్తారా, కేటాయింపులను తగ్గిస్తారా అనే ఉత్కంఠ అంతటా కనిపించింది. అయితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తప్ప వేరే అజెండా లేని లెజెండ్ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో మంత్రి హరీష్‌రావుగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్, కోతల వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టి, బంగారు తెలంగాణ సాధన దిశగా మరిన్ని పథకాలకు ముఖ్యమంత్రిగారు పెద్ద పీట వేయండం అనేది అందరికీ సంతృప్తిని ఇచ్చింది. ముఖ్యంగా పన్నుల భారం పెరగలేదు. వెల్ఫేర్ పథకాల్లో కోత విధించలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆశించిన సహకారం లేకపోయినా, రాష్ట్రంలో ప్రతిపక్షాలు అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకునే చర్యలు ఆపకపోయినా, కేసీఆర్ గారు మొక్కవోని దీక్ష, పట్టుదలతో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టారు. కేంద్ర ప్రభుత్వం గణాంకాలతో సహా వెల్లడించిన నివేదికలు

چاہئے۔اس طرح کا سی ایم صاحب کا پیغام ہوتا ہے۔اسپیکر صاحب! اسی ایم صاحب اس وقت ایوان میں موجود نہیں ہیں، لیکن میں آپ کے ذریعہ سی ایم صاحب سے پوچھنا چاہتا ہوں کہ کتنے اسمبلی حلقوں میں کے جی ٹا پی جی تک مفت تعلیم کا انتظام کیا گیا؟ میں آپ کے ذریعہ سی ایم صاحب تک یہ بات پہنچانا چاہوں گا کہ سی ایم صاحب صرف گجویل کے سی ایم نہیں بلکہ ساری ریاست کے سی ایم ہیں۔تو میں سی ایم صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ وہ صرف اپنے حلقہ اسمبلی پر توجہ نہ دیتے ہوئے، دیگر اسمبلی حلقوں میں بھی کے جی ٹا پی جی مفت تعلیم کے لئے جتنی درخواستیں موصول ہوئی ہیں، ان پر بھی عمل آوری کریں۔ یہ میں گزارش کرنا چاہتا ہوں اور اس کا مطالبہ کرنا چاہتا ہوں۔

(అంతరాయం)

మేము అప్లికేషన్సు పెట్టి, పెట్టి, తకాయించి పోయాము. వాటిని ఏ చెత్త బుట్టలో పడేశారో తెలియదు.

اس بجٹ میں اسکولی تعلیم کے لئے 10,421 کروڑ روپئے رکھے گئے ہیں، لیکن میں سمجھتا ہوں کہ یہ اسکولی تعلیم کے لئے بہت ہی کم بجٹ ہے۔ ہم سرکاری اسکولس کی حالت دیکھیں تو کئی اسمبلی حلقوں میں آج کئی اسکولس میں فرنیچرس، بورڈس، عمارتیں، پانی کی سربراہی وغیرہ بہت سارے مسائل ہیں۔ میں گزارش کرنا چاہتا ہوں کہ ہر اسمبلی حلقہ میں کم سے کم سو کروڑ روپئے سرکاری اسکولوں کی ترقی کے لئے اور انہیں ماڈل اسکولس بنانے کے لئے منظور کئے جائیں۔ اسی طرح ڈبل بیڈروم ہاؤزنگ کے لئے اس بجٹ میں 2,72,763 کروڑ روپئے مختص کئے گئے ہیں، لیکن اب تک کتنے مکانات کی تعمیر ہوچکی ہے، کتنے لوگوں کو ان میں رہنے کا انتظام کیا گیا ہے، اور کن کن مقامات پر تعمیر کئے جانے کا منصوبہ ہے، یہ نہیں بتایا گیا ہے۔ میں آپ سے گزارش کرنا چاہتا ہوں ہر اسمبلی حلقہ میں خاص طور پر ڈبل بیڈروم ہاؤزنگ کے لئے فنڈ جاری کیا جائے، زمین الاٹ کی جائے اور جلد سے جلد کام شروع کیا جائے۔ اسی طرح سے جن غریب لوگوں کے پاس پرانا مکان ہے، ایسے ایک لاکھ گھروں کو قرض دے کر ان پرانے گھروں کی مرمت کے لئے امداد دی جائے گی، ایسا اس بجٹ میں بتایا گیا ہے، لیکن کیا ڈبل بیڈروم ہاؤزنگ اسکیم کو روک کر اس اسکیم پر عمل کیا جائے گا یا دونوں اسکیموں کو ایک ساتھ چلایا جائے گا، یہ میں پوچھنا چاہتا ہوں۔

اسپیکر صاحب! تلنگانہ میں چوبیس گھنٹے برقی سربراہی، ریلویز، نیشنل ہائی ویز، گاؤوں اور شہروں کی ترقی، ہاؤزنگ، آبپاشی پراجیکٹس، ایس سیز، ایس ٹیز، بی سیز، مائناریٹیز، خواتین، کسان، ملازمین وغیرہ، ان سب کے لئے مرکزی حکومت سے کتنا بجٹ مل رہا ہے؟ تلنگانہ کی عوام کو یہ معلوم ہونا چاہئے کہ مرکزی حکومت سے کتنا بجٹ آرہا ہے اور اس کا کس طرح سے استعمال کیا جارہا ہے۔ یہ بتانا حکومت کی ذمہ داری ہے۔

اسی طرح مشن بھاگیرتا کے تحت دسمبر 2017 تک ریاست تلنگانہ میں 24,248 دیہی علاقوں، 65 میونسپالیٹیز اور او آر آر کے اندرون میں آنے والے گاؤوں کو پینے کا پانی سربراہ کرنے کے سلسلہ میں 2017-18ء کے بجٹ میں کہا گیا

పార్లమెంటు వేదికగా కేంద్ర మంత్రులు చెప్పిన సమాధానాలు తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని సాధికారికంగా ఆవిష్కరించాయి. ప్రతి రంగంలో దేశానికి మన రాష్ట్రం సమూనా అయ్యింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, కంటి వెలుగు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి.

ఉద్యమ సమయంలో కేసీఆర్‌గారు చాకచక్యంగా అసాధ్యమనుకున్న ప్రత్యేక రాష్ట్ర కలను సుసాధ్యం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్‌గారు రాత్రింబవళ్లు ప్రదర్శించిన పాలనా దక్షత తెలంగాణ పేరును దశదిశల వ్యాపింపచేయడానికి కారణం అయ్యింది. తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడించే సమస్యలను ఉద్యమ నాయకుడిగా లోతుగా ఆకళింపు చేసుకున్న ముఖ్యమంత్రిగారు, వాటి పరిష్కారానికి కూడా ముందే బ్లూ ప్రింట్ తయారు చేసుకోవడం అద్భుతమైన ఆర్థిక ప్రగతి దిశగా రాష్ట్రం పురోగమించడానికి కారణమయ్యింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఎక్కడికి వెళ్లినా నాది తెలంగాణ రాష్ట్రమని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది. ఇదే క్రమంలో ఈ బడ్జెట్ కూడా దేశానికి నమూనా అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మన రాష్ట్రానికి కేంద్రం పన్నుల వాటాలో గ్రాంట్లలో కోత విధించినా, మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి సకాలంలో రాకపోయినా, కేంద్రం అరకొర నిధులు కేటాయించిన పరిస్థితుల్లో కూడా మన రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమంలోగాని, అభివృద్ధి పనుల విషయంలో గాని ఎటువంటి కోతలు విధించకపోవడం నిజంగా గర్వించదగ్గ విషయం. విద్యుత్తు మరియు నీటికి సంబంధించిన సమస్యలు తెలంగాణ రాష్ట్రానికి శాపాలుగా ఉండేవి. ఈ రెండు మూల కారణాలతోనే తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు తప్ప మరో గత్యంతరం లేదని భావించి బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత ఆరేళ్లలో విద్యుత్తు సాగునీటి రంగాలపై గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఫలితంగా రాష్ట్రంలోని రైతు రాజు అవుతున్నాడు. వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుండి వ్యవసాయం పండగ అనే స్థితికి మారింది. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా పథకాలు గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేశాయి.

గౌరవ సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి గారు చెప్పినట్లుగా రైతుబంధు పథకానికి కేసీఆర్ రైతుబంధు అని నామకరణం చేస్తే బాగుంటుందని నేను కూడా ప్రతిపాదిస్తున్నాను. పల్లెలు మొలిచిన నేలల్లో పారే కాల్వల పల్లెల ఆర్థిక పరిపుష్టికి అద్దం పడుతున్నాయి. పాలమూరు నుండి వలసలు కాకుండా పాలమూరుకే వలసలు వస్తున్న పరిస్థితిని మనం కళ్లారా చూస్తున్నాం. బీహార్, మధ్యప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వలసలు వస్తున్నారని ప్రముఖ పత్రికల్లో వార్తలు వెలువడడం జరిగింది. ఇది రైతు కేంద్రంగా ఏర్పాటు చేయబడిన బడ్జెట్‌గా చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజిగారు చెప్పిన కవిత ఒకటి గుర్తు వస్తోంది.

నర్తకుని నాట్యాలు, గాయకుని గానాలు
వాదితుని వాద్యాలు, శిల్పకుని శిల్పాలు
చిత్రకుని చిత్రాలు, అంగనల అందాలు
కందుర్పు కయ్యాలు, కవిరాజు కావ్యాలు
కర్షకా నీ కర్రు కదిలిన్నాళ్లే
ఢాంబికుని ధ్యానాలు, ఛాందకుని జాప్యాలు,
తాత్వికుని తత్వాలు, మాంత్రికుని మంత్రాలు
గురువుల గోప్యాలు, గుడుగుడు గుంచాలు
దేవుళ్ల తిరణాళ్లు, దివ్యదిన తీర్థాలు
కర్షకా నీ కర్రు కదిలిన్నాళ్లే
ధార్మికుని ధాన్యాలు, పండితుని భాష్యాలు
వర్తకుని వ్యాజ్యాలు వకీళ్ల వాదాలు
సైనికుని శౌర్యాలు, యాంత్రికుని యంత్రాలు
యోధుల యుద్ధాలు, రాజుల రాజ్యాలు
కర్షకా నీ కర్రు కదిలిన్నాళ్లే

అధ్యక్షా, చరిత్రకారుల చరిత్ర చదివినటువంటి చరిత్రకారుడు మా కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు

ముఖ్యమంత్రి అయిన కారణంగా రైతును కేంద్రంగా చేసుకుని పాలన కొనసాగిస్తున్నారు. అందుకే ఇటువంటి అద్భుతమైన పథకాలను అమలులోకి తీసుకుని వచ్చి రైతును రాజుగా చేయడమే సంకల్పంగా రాష్ట్రప్రభుత్వం ముందుకు పోవడం అనేది మేమంతా గర్వపడే అశం. ఇది నిజమని చెప్పడానికి రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్తును రైతులకు అందించడం వంటి పద్ధతుల్లో పాలన కొనసాగుతుంది. కాబట్టే కేసీఆర్‌గారిని ప్రజలు ఒక దక్షుడుగా వర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా మరో పద్యాన్ని వినిపించడానికి కూడా సమయం కేటాయించాల్సిందిగా సభాపతిగారిని కోరుతున్నాను.

ఇంత అద్భుతంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టుకున్న సందర్భంలో బడ్జెట్‌పై ప్రతిపక్షాలు చేయరాని విమర్శలు చేస్తున్నారు. అందుకే మా పార్టీ అధ్యక్షుడు గౌరవ ముఖ్యమంత్రిగారు దక్షుడు అని మేము చెప్తున్నాము. ఈ సందర్భంగా భాస్కర శతకంలోని ఒక పద్యాన్ని కూడా వినిపిస్తాను.

దక్షుడు లేనియింటికి బదార్ధము వేరొక చోటనుండి వే
లక్షలు వచ్చుచుండిన బలాయనమై చను గల్ల కాదు
ప్రత్యక్షము వాగులున్ వరదలన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయ మైనగండి తెగినట్టి తటాకములోన భాస్కరా.

ఈ పద్యము యొక్క తాత్పర్యమేమంటే, నిర్వహణ సామర్థ్యం లేని యజమాని గాని, పార్టీ నాయకుడు గాని ఉన్నట్లైతే, వచ్చిన ద్రవ్యం ఏ విధంగా వ్యర్థం అవుతుందో అటువంటి పద్ధతుల్లోనే రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు పరిజ్ఞానం లేక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఆలోచన లేని కారణంగా ఆరేళ్ల క్రితం వరకు తెలంగాణ రాష్ట్రం ఎడారిగా కనిపించింది.

1.50 మ. ఒక గొప్ప సామర్థ్యం కలిగిన ప్రజానాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న కారణంగా ఎఫ్‌ఆర్‌బిఎమ్‌కు లోబడి అప్పులు చేయడం జరిగింది. అప్పుల విషయంలో పదేపదే రాష్ట్రప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. బిజేపి పార్టీ సభ్యుడు కూడా ఇంతకు ముందు మాట్లాడుతూ అప్పుల గురించి ప్రస్తావించారు. గత పాలకులు ఇపిసి విధానం ద్వారా వారి నాయకులను వారి కాంట్రాక్టులను పెంచి పోషించారు. రాష్ట్రం తెచ్చినటువంటి అప్పులను తెలంగాణ భావితరాలకు ఆస్తిగా రూపకల్పన చేసిన గొప్పనాయకుడు కేసీఆర్ అని చెప్పడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిలువెత్తు సాక్ష్యంగా నేను చెబుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికగా మూడు సంవత్సరాలలో పూర్తి చేశారు కాబట్టే, ఎన్నో లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తి చేయాలనే సంకల్పంతో టిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే పునాది రాయి వేసిన తర్వాత కాంగ్రెస్ నాయకులు కోర్టులలో కేసులు వేయడం, గ్రీన్ ట్రిబ్యునల్‌ను సంప్రదించడం వంటివి చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే ఆ నీళ్లు కేవలం రైతుల పొలాల్లోకి పోవడమే కాకుండా ప్రతిపక్ష పార్టీల కాళ్ల క్రిందకు వస్తాయనే ఆందోళనతో ప్రాజెక్టులను ఆపిన చరిత్ర ప్రతిపక్షాలది అని చెప్పడానికి నేను వెనుకడుగు వేయను. ఇకనైనా వారి వైఖరిలో, మాటలలో మార్పు రావల్సిన అవసరం ఉన్నది. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న నాయకులందరూ ప్రజలకు అవసరమైన పద్ధతిలో ప్రాజెక్టులను రూపకల్పన చేసినా, పథకాలను అమలు చేస్తున్నా అప్రిషియేట్ చేయకుండా ఉండడమనేది దుర్మార్గం, శోచనీయం. ఎప్పటికప్పుడు ఈ రాష్ట్ర ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం మా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు చేస్తుంటే ఈ ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని అదోగతి పట్టించే విధంగా వారు మాట్లాడిన మాటలు మమల్ని బాధిస్తున్నాయి. వారికి ఏలాగో నాయకుడు లేడు, మా నాయకుడు ఈ రాష్ట్రానికి చేసే సేవలు గురించి మాట్లాడకుండా, నిరాధారమైన ఆరోపణలు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవడం సమంజసం కాదు. 135 సంవత్సరాల గణచరిత్ర అని ఒకరు చెప్పుకుంటున్నారు. మాకు కావల్సింది ఆ చరిత్ర కాదు, ఈ ప్రాంత ప్రజలు, రైతాంగం ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్న ముఖ్యమంత్రిగారికి మద్దతుగా నిలబడాలి, లేదంటే నోరు మెదపకుండా ఉంటే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మేము ఎన్నో సార్లు మా ప్రభుత్వం తరపున, మా పార్టీ తరపున జాతీయ ప్రాజెక్టుగా గుర్తించమంటే గుర్తించకుండా అంబేద్కర్ ఇజాన్ని, భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా విభేదం చూపిస్తున్న బి.జె.పి ప్రభుత్వం ప్రభుత్వం కేంద్రంలో ఉండడం కూడా బాధాకరంగా నేను భావిస్తున్నాను. మిషన్ కాకతీయ గురించి ప్రతి ఒక్కరూ వచ్చి పొగిడి ఆ పథకాన్ని మేము కూడా అడాప్ట్ చేసుకుంటామని అంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ మాత్రం ఇవ్వదు. అటువంటి పరిస్థితిలో కూడా ముఖ్యమంత్రిగారు గత పర్యాయం మొత్తం మిషన్ భగీరథపైన దృష్టి కేంద్రీకరించి, ముఖ్యంగా ప్రధానమంత్రిగారితో ఆ పథకాన్ని ఆవిష్కరింపచేసినా కూడా కేంద్రం నుంచి రావలసిన వాటా రాలేదు. అయినా ముఖ్యమంత్రిగారి దక్షత వలన ఇంటిఇంటికి తాగునీరు అందించడం జరిగింది. చాలా మంది అనేక విమర్శలు చేస్తున్నారు. మల్లు భట్టి విక్రమార్కగారు మొన్న ప్రభుత్వం తరపున ఇచ్చిన పెన్‌డ్రైవ్‌ను చూడాల్సిన అవసరం ఉన్నది. పార్షియాలిటీ, ఈక్వాలిటీ గురించి వారు మాట్లాడుతున్నారు. వాళ్ల నియోజకవర్గాలలో కూడా ఎస్‌సి, ఎస్‌టి ప్రగతి నిధి క్రింద నేను తీసిన లెక్కల ప్రకారం సుమారు 14కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. అన్ని నియోజకవర్గాలలో కూడా ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. అయినప్పటికీ కపట ప్రేమను వలకపోస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టి ప్రగతి నిధిని అద్భుతంగా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని నేను గర్వంగా చెబుతున్నాను.

గతంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ని తీసుకుని వచ్చారు. తెలంగాణకు రావాల్సిన నిధులను ట్యాంక్‌బండ్‌కు రంగులు వేయడానికి ఖర్చు చేశారు. ముఖ్యమంత్రిగారు మా రాష్ట్ర ప్రభుత్వం మా పార్టీ ఎన్నికలకు వెళ్లేటప్పుడు ఒక నినాదంతో ముందుకు వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ప్రజలకు ఇచ్చిన చిన్న పిలుపు ఏమంటే, కేసీఆర్‌గారు కావాలా, కాళేశ్వరం కావాలా, శనేశ్వరం కావాలా తేల్చుకోండి అంటే ప్రజలు అద్భుతమైన పద్ధతిలో నిర్ణయించుకుని మా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. అదేకాకుండా, రైతుబంధు కావాలా, కరెంటు బంద్ కావాలా తేల్చుకోండి అంటే మాకు కేసీఆర్‌గారు కావాలని నిండు మనస్సుతో ప్రజలు ఆశీర్వదించారు కాబట్టి రెండవసారి అధికారంలోకి వచ్చాము. ప్రభుత్వం తరపున ప్రాజెక్టులపై దృష్టికేంద్రీకరించి ముందుకు పోతున్నాము. ప్రాజెక్టులకు నిధులు కేటాయించే విషయంలో ఇరిగేషన్‌కు ఇంతేనా అని ప్రతిపక్షాల వారు మాట్లాడుతున్నారు. ఒక పక్క అప్పులు తేవద్దని అంటారు, మరో ప్రక్క వచ్చే ఆదాయాన్ని ఉన్నంతలో డిజైన్ చేస్తున్న సందర్భంలో ఇరిగేషన్‌కు ఇంతేనా కేటాయించేది అనే విమర్శలు చేస్తున్నారు. ఎంత నిధులు కేటాయించామన్నది కాదు ఎంత ప్రొపర్‌గా నిధులను ఖర్చు అవుతున్నాయి, ఎంత చిత్తశుద్ధితో ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతున్నాయో అనే విషయంపై వాళ్లు దృష్టికేంద్రీకరించాల్సిన అవసరం ఉన్నది.

అచ్చంపేట నియోజకవర్గానికి సాగునీరు రావాలంటే మాకున్నటువంటి మార్గం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. ఆ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే పద్ధతిలో ముఖ్యమంత్రిగారు ముందుకు వెళితే అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రతిపక్షం ఉండడం దుర్మార్గమని మా ఊరి ప్రజలు మాట్లాడుతున్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకుపోతే కోర్టులలో కేసులు వేస్తారు, పులుల పేరిట, పిల్లుల పేరిట ప్రసంగాలు ఇస్తూ ప్రజలను తప్పుదోవలు పట్టించే విధంగా ప్రయత్నం చేసినా ముఖ్యమంత్రిగారిపైన విశ్వాసాన్ని ప్రకటించింది ఈ రాష్ట్రప్రజానికమని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిపై మాకు నమ్మకం ఉన్నది. ముఖ్యమంత్రిగారి మానసపుత్రిక అయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఈ పర్యాయం పూర్తి అవుతుందనే విశ్వాసం నాకు ఉన్నది. బడ్జెట్‌లో ఇరిగేషన్ కోసం కేటాయించిన రూ.12వేల కోట్లలో సింహభాగం మా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయిస్తారన్న సమాచారాన్ని విని చాలా సంతోషపడ్డాము.

సంక్షేమం విషయంలో నలభై వేల కోట్ల రూపాయలు కేటాయించడమనేది ఒక దళిత ప్రజాప్రతినిధిగా నేను

గర్వపడుతున్నాను. మా వర్గాలకు ప్రభుత్వం తరపున అందాల్సిన సహకారం పూర్తిగా అందుతున్నది. 2014 సంవత్సరంలో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకోవాలనే ఆలోచనతో ఒకరోజు సర్వే నిర్వహిస్తే దానిపైన కూడా విమర్శ చేశారు. ప్రత్యేకంగా రైతు బంధు, రైతు బీమా గురించి ప్రభుత్వం ఆలోచన చేసినప్పుడు రైతు బీమా అమలవుతున్న సందర్భంలో దాని గురించి కూడా విమర్శిస్తారు. ఒక రైతు చనిపోతే పది రోజుల వ్యవధిలోపే రూ.5లక్షలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఆ పథకం మీద కూడా విమర్శ చేస్తున్నారు కాబట్టే రాష్ట్ర స్థాయిలో దేశ స్థాయిలో కూడా వాళ్లకు నూకలు చెల్లినట్లుగా నేను భావిస్తున్నాను. ఒక పథకం ప్రవేశపెట్టినప్పుడు నిజంగా అది ప్రజలకు ఉపయోగకరం కాకుంటే బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా విమర్శ చేస్తే బాగుంటుంది. ఆర్థిక మాంద్యం ఏర్పడిన స్థితిలో కూడా ఎక్కడా కోత లేకుండా పథకాలను కొనసాగిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పత్రికలు అనేక విషయాలను రాస్తున్నారు. ఒక ప్రధానమైన పత్రికలో తలసరిలో మనం ఘనం అనే వార్తను రాసింది. అదే విధంగా అప్పులు తక్కువే అనే వార్త ప్రచురితమైనది. ఎఫ్ఆర్బిఎమ్‌కు లోబడి 25శాతం అప్పులు తీసుకోవడానికి ఆస్కారం ఉన్నప్పటికి 20.70 మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తీసుకున్నదని దేశ వ్యాప్తంగా సర్వేలు జరుగుతున్నాయి. ఒక ఎన్‌జిఓ ప్రధానంగా మన రాష్ట్ర ప్రభుత్వాన్ని పొగిడిన వార్తలను మేము విన్నాము. వాళ్లు స్టాటిస్టిక్స్‌తో రావడం జరిగింది. ఆ స్టాటిస్టిక్స్‌లో ప్రధానంగా ఏ ప్రభుత్వం కూడా వ్యవసాయంపైన, ప్రాజెక్టులపైన, సంక్షేమం పైన ఇంత ఎక్కువగా నిధులు కేటాయించలేదు. దేశవ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన రెసిషన్‌ను ఎదుర్కొనే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా మనుగడ కొనసాగిస్తున్నదని దేశవ్యాప్తంగా ఒక చర్చ మొదలైనది.

2.00 మ. అందుకే దేశ ప్రజలందరూ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ దేశానికి నాయకత్వం వహించాలని కోరుకుంటున్నారు. ఇటువంటి నైపుణ్యం కలిగిన ప్రజానాయకుడు కాబట్టే ముఖ్యమంత్రి గారు రూపకల్పన చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైనాయి. ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా ఆ పథకాలను ప్రవేశపెడతామని అంటున్నారు. నిజానికి ఈ ఇనీషియేటివ్ కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన అవసరముంది. బాధ్యత కలిగిన ప్రధానమంత్రిగారు దేశాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఈ పథకాలను ప్రవేశపెట్టినట్లయితే కచ్చితంగా ప్రజల నుంచి ప్రశంసలు పొందే ఆస్కారం ఉంటుంది.

అధ్యక్షా, నేను సాగదీస్తూ మాట్లాడటం లేదు. ముఖ్యమంత్రి గారు చేస్తున్న గొప్ప పథకాల గురించి నేను మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నాను. వారిలాగా కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లుగా ప్రిపేరై నేను రాలేదు. ప్రభుత్వాన్ని విమర్శించే పద్ధతిలో నేను మాట్లాడటం లేదు. నా గుండె లోతుల్లో నుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల నుంచి నేను ప్రస్తావిస్తున్నాను. దయచేసి సమయం ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సభ్యులందరూ మాట్లాడటానికి సమయం ఇవ్వాలి కదా!

శ్రీ గువ్వల బాలరాజు:-అధ్యక్షా, వారు ఐదుగురు ఉంటే, అందులో ఇద్దరికి 3 గంటల సమయం ఇచ్చారు. మేము వంద మంది వరకు ఉన్నాం. మాలో ఒకరు మాట్లాడిన అనంతరం తదుపరి నేనే మాట్లాడుతున్నాను. ఈ సందర్భంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మాట్లాడిన కొటేషన్ ఒకటి గుర్తుకు వస్తోంది. సమానత్వం అనేది ఒక కల్పన కావచ్చు, కానీ ప్రతి ప్రభుత్వం ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాల్సిన పాలక సూత్రమని అంబేద్కర్ గారు చెప్పారు. ఆ పాలక సూత్రాన్ని పాటిస్తే మన రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని చెప్పడానికి ఈ రాష్ట్ర పౌరుడిగా నేను గర్వపడుతున్నాను. అందుకే ఏ పథకాలు ప్రవేశపెట్టినా, ఏ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహించినా, ముఖ్యమంత్రి గారు ఆ నియోజకవర్గాలను సమానంగా చూస్తూ, రైతుబంధు గాని, పెన్షన్లు గాని, కళ్యాణలక్ష్మి గాని ఏ ఇతర ప్రతిపాదనలు ప్రభుత్వ

దృష్టికి వచ్చినా పార్టీల మొఖం చూడకుండా, మొహం చూసి బొట్టు పెట్టే చందంగా కాకుండా అందరినీ సమానంగా రాష్ట్రాన్ని యూనిట్‌గా చూస్తూ పాలన కొనసాగిస్తున్నారు. అందుకనే భట్టి విక్రమార్క గారు పెన్‌డ్రైవ్‌లు చూసి చదువుకోవాలి. వారు ఏదైనా సమాచారం ఇస్తే వారు చూడరు. కాని మా మీద అధైర్యం నింపే మాటలు మాట్లాడతారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల గురించి సరిగా వినియోగమవ్వడం లేదని వారు మాట్లాడుతున్నారు. ఒక బాధ్యత కలిగిన ఒక దళిత ప్రతినిధిగా నేను వారి గురించి మాట్లాడిన తరువాత వారు పెన్‌డ్రైవ్‌లు చూడటం జరిగింది. ప్రభుత్వ సమాచారాన్ని పూర్తి స్థాయిలో చదివి, విచారించి మాట్లాడితే సభకు వన్నె తెచ్చే విధంగా ఉంటుంది. బీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ గురించి ఇంతకుముందు సభ్యులు శ్రీధర్‌బాబు గారు ప్రస్తావించారు. 16, 17 సంవత్సరాల క్రితం వాళ్లు ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఇపిసి విధానంతో మా జిల్లాను కొల్లగొట్టారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి నిబద్ధత ఉంది కాబట్టి వాళ్లు నామకరణం చేసిన పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా చేశారు కాబట్టే మా జిల్లాలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. అందుకు నేను గర్వపడుతున్నాను.

అదే విధంగా ఈ రోజు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో వాళ్ల వైఖరి ఏమిటో చెప్పవలసిన అవసరముంది. ప్రత్యేకంగా నా అచ్చంపేట నియోజకవర్గానికి ప్రతి సెంటు, గుంటకు పాలమూరు కోయిల్ నుండి సాగునీరు అందడానికి ఆస్కారమున్నది. అప్పుడు వారు మొద్దు నిద్ర పోయేరో ఏమో మాకేమి తెలియదు అధ్యక్షా. ఇప్పటికి నా నియోజకవర్గంలో ఒక ఉప్పునుంతల గ్రామానికి 60శాతం, లింగాల మండలానికి 40 శాతం నీళ్లు వస్తున్నాయి. మిగతా మండలాలకు సాగునీరు అందకపోయినా ప్రజలు ముఖ్యమంత్రి గారి పైన విశ్వాసం వెలిబుచ్చారు. ఈరోజు కాకపోయినా రేపైనా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తారనే విశ్వాసంతో నా అచ్చంపేట ప్రజలు నన్ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రి గారికి గుర్తు చేస్తున్నాను. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మా జిల్లా నుండి ఏదుల రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ఏర్పాటు చేసి సముద్ర మట్టం నుండి 680 మీటర్ల ఎత్తైనా నా అమ్రాబాద్, బాల్మూర్ మండలాలకు అప్పర్ ప్లాటుగా పిలువబడే ప్రాంతానికి సాగునీరు అందించవలసిన అవసరముంది. సింహభాగం ఈ ఇరిగేషన్‌కు కేటాయించిన నిధులలో పాలమూరు-రంగారెడ్డికి కేటాయిస్తారనే విశ్వాసం నాకు ఉంది. తద్వారా వలసలు లేని పాలమూరు జిల్లా ఏర్పడబోతుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అది నిజమవుతుందనే విశ్వాసంతో మేము కూడా ఉన్నాం. ఆ ప్రాజెక్టులు పూర్తి చేసుకుని, వలసలు వాపసు రావాలనే ముఖ్యమంత్రి గారి నినాదం ఏదైతే ఉందో, తప్పకుండా అమలు జరుగుతుందని ఈ సందర్భంగా విశ్వసిస్తున్నాను.

సభ్యులు రాజాసింగ్ గారు ఇంతకుముందు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మెనుక భాగంలో కూర్చుంది కాబట్టి ఆ ఇంఫ్యాక్ట్ కొంత ఉన్నట్లుంది. వివక్షత చూపిస్తున్నారని వారు మాట్లాడటం చాలా బాధకరం. ఈరోజు సభ్యులు సభలో ఉన్నారు. ఒకవేళ సభలో లేకపోయినా నేను అన్‌పార్లమెంటరీగా ఏమి మాట్లాడటం లేదు. వాళ్లు ఉద్యమాలు చేయవలసిన అవసరం లేదు. మీకు ఉన్నటువంటి అప్రోచ్ మీ మంత్రుల ద్వారానో, మీ ద్వారానో కేంద్ర ప్రభుత్వం నుండి అందవలసిన సహకారం అందే విధంగా చొరవ తీసుకోవాలి తప్ప, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, ఇంత అద్భుతమైన పద్ధతిలో పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం మీద విమర్శలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఒక మానవీయకోణం గలిగిన ముఖ్యమంత్రిగారు కాబట్టే, ఎన్నికల సమయంలో బహిరంగసభల్లో రాష్ట్రప్రజలకు ఇష్టమైన పాటను మేము వినిపించడం జరిగింది. 'మానవీయతకు మారు పేరు కేసీఆర్ సారు, మళ్లీ గెలిచి రావాలి ఈ సర్కారు' అనే ఒక పద్ధతిలో ఒక పాటను విన్నాం. మా నాయకుడు కేసీఆర్ గారి పేరుతో, వారి బొమ్మతోనే మేము శాసన సభ్యులుగా గెలిచాం.

ఈనాడు కాంగ్రెస్ పార్టీ దిక్కుమొక్కు లేని పార్టీ అయిపోయింది. వాళ్ల నాయకుడు కేంద్ర ప్రభుత్వంలో ఏఐసిసి అధ్యక్షుడి విషయంలో చేతగాని పరిస్థితి ఉంది. ఇక్కడ ఉన్న నలుగురిలో నేను అధ్యక్షుడిని అవుతానంటే, నేను అధ్యక్షుడిని అవుతానని పోటీపడి, ఆ పోటీలో వాళ్లు ఎలివేట్

కావడానికి ఈ సభను వినియోగించుకుంటున్నారు తప్ప, ఒకసమగ్రమైన చర్చ జరిగేవిధంగా, సహకరించే ధోరణి ఎక్కడా కూడా కనిపించడం లేదు.

ఈ సందర్భంగా నేను తెలియజేసేది ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు అన్ని పథకాలకు రూపకల్పన చేసి, నీళ్ల విషయంలోగాని, ప్రాజెక్టుల విషయంలోగాని, వ్యవసాయ రంగాన్ని కేంద్రంగా చేసుకుని ముందుకు పోతున్నారు. మా ఊరు పొలికె పహాడ్ అనే కుగ్రామం. మా ఊరు పొలికెపహాడ్ గ్రామం గురించి వార్తా పత్రికల్లో వచ్చింది. అది ఎలా సాధ్యమైందంటే, కేవలం వేరుశనగ పంట ద్వారా వచ్చిన దిగుబడి వల్ల ఒక గ్రామంలో రూ.20కోట్లు ఆదాయం వచ్చింది. అది కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయిన కారణం వల్లనే రైతులు ఆ పంటను పండించుకోగలిగారు. రాష్ట్రవ్యాప్తంగా రైతును రాజు చేయాలనే ముఖ్యమంత్రి గారి సంకల్పం నెరవేరబోతుందనే పద్ధతిలో పాలన కొనసాగుతున్నందుకు నేను గర్వపడుతున్నాను.

అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు కోతలు లేకుండా ఒక గొప్ప పద్ధతిలో ఈరోజు సంక్షేమంపైన ప్రత్యేక దృష్టి సారించి, సంక్షేమ ముఖ్యమంత్రిగా, రైతు బాంధవుడుగా పేరు తెచ్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి జాతీయ స్థాయిలో గొప్ప ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ ప్రశంసలు నాలుగు కాలాల పాటు కొనసాగాలంటే ఈ రాష్ట్రానికి కేసీఆర్ గారి పాలన అవసరం. ఈరోజు అసెంబ్లీలో ప్రతిష్టాత్మకమైన పద్ధతిలో చర్చ మొదలైంది. సిఎఎ, ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సికి వ్యతిరేకంగా ఈ సభ, ఈ రాష్ట్రం నిలుస్తుందనే పద్ధతిలో ఒక సెక్యులర్ నిజాన్ని చాటిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. డా.బి.ఆర్. అంబేద్కర్ గారు కలలు కన్న ఈక్వాలిటీని ముందుకు తీసుకువెళుతూ, పాలన కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి అంశాల పైన యుద్ధం చేయాలంటే, ఒక కేసీఆర్ గారికే సాధ్యమవుతుంది. అందుకే దేశం ఇస్తున్నటువంటి నినాదం 'కేసీఆర్ జి సందేశ్ కరో, హమ్ ఆప్‌కే సాథ్ హై'. ఈ నినాదం కచ్చితంగా అమలు కావలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండేది ఇంకా నాలుగు సంవత్సరాలే కదా అని వారు మాట్లాడుతున్నారు. ఘంటాపథంగా చెబుతున్నాను. 20,25 సంవత్సరాలు టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుంది. ఈ రాష్ట్రం చేసిన అప్పులను 25 సంవత్సరాల లోపు తీర్చుకునే వెసులుబాటు చట్టంలో ఉంది కాబట్టి అప్పులు చేసే బాధ్యత మాదే, భావితరాలకు ఆస్తులను క్రియేట్ చేసే బాధ్యత మాదే. భవిష్యత్తులో అప్పులు లేని, అంధాకారం లేని రాష్ట్రంగా, ఈ రాష్ట్రం తీర్చిదిద్దబడుతుందనే విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ, ఈ అవకాశమిచ్చిన మీకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక గొప్ప బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

2.10 మ. **MR.SPEAKER:** General Discussion is over. Now, Reply by the Finance Minister to the Annual Financial Statement (Budget) for the year 2020-2021.

I request the Finance Minister Sri.T.Harish Rao to give Reply to the General Discussion on the Budget held yesterday and today.

శ్రీ టి. హరీష్ రావు(సిద్ధిపేట్):- అధక్షా, గౌరవ శాసన సభ్యులు బడ్జెట్‌పై ప్రసంగిస్తూ, గౌరవనీయులు అక్బరుద్దీన్ గారు గంటా నాలుగు నిమిషాలు, గండ్ర వెంకట రమణా రెడ్డిగారు 25 నిమిషాలు, మల్లు భట్టి విక్రమార్కగారు 57 నిమిషాలు, శ్రీధర్‌బాబుగారు 42 నిమిషాలు, రాజాసింగ్ గారు 11 నిమిషాలు, బాలరాజు దాదాపు 45 నిమిషాలు మాట్లాడారు. మాట్లాడినవారు కొంత మంది సలహాలు, సూచనలు ఇచ్చారు. అర్థరహితమైన విమర్శలు, నిరాధారమైన ఆరోపణలు చేశారు. వాటన్నింటిపై సవివరమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత నాపైన ఉంది. తగిన సమయం ఇవ్వాలని, మధ్యలో అటంకం లేకుండా మీరు నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడారు కనీసం సమాధానం వినడానికైనా సభలో లేరు. అంటే వారికి బడ్జెట్‌పై ఎంత శ్రద్ధ ఉందనేది దీని బట్టి అర్థమవుతోంది. సాధారణంగా బడ్జెట్ అనగానే గౌరవనీయులు

ముఖ్యమంత్రిగారు మొన్న చెప్పినట్టుగా ప్రతిపక్షం వారు బడ్జెట్ మాకు నిరాశపరిచిందనో, కొత్త సీసాలో పాత సారా లాగా ఉందని మాట్లాడడం అత్యంత సహజమైనవే. ఇలాంటి పడికట్టు పదాలు ప్రతిపక్షాల వారు మాట్లాడుతూనే ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే మాదిరిగా చెప్పారు. గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు అదే విషయాన్ని కొంచెం తలక్రిందులుగా చెప్పినట్టుగా అనిపించింది. దేశంలో ఆర్థిక మాంద్యం ఉంది. ఎన్నికల హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేదేమో, ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదేమో, బడ్జెట్‌లో ఏమైనా కోతలు విధిస్తారేమో, తద్వారా ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం దొరుకుతుంది. దాని ద్వారా వారి పై ప్రజలకు కొంత సానుభూతి కలుగుతుందని ఆశపడినారు. కానీ, బడ్జెట్ చూసిన తరువాత ప్రజలందరు అనందం వ్యక్తపరుస్తున్నారు. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ బడ్జెట్ ప్రజలందరిని సంతోష పెట్టింది. ఎవరైనా నిరాశ చెందారంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాత్రమే కానీ ప్రజలు కాదు. వారు ప్రజలను భ్రమలో పెట్టారని అంటున్నారు. మేము ప్రజలను భ్రమలో పెట్టలేదు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా బడ్జెను ప్రవేశపెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల భ్రమల్ని మాత్రం ఈ బడ్జెట్ బద్ధలు కొట్టింది.

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండింటిని ముందుకు తీసుకుపోతుంది. ఈ బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి కేటాయింపులు మరింత పెంచాము. సంక్షేమ రంగంలో లబ్ధిదారుల సంఖ్య బాగా పెరిగింది. దానితో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది. ఒక్కొక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కో విధంగా మాట్లాడుతారు. మొన్న ఇదే సభలో గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరెంటు, జిల్లాలు వద్దు అంటున్నారు. ఇంకో నాయకుడు ప్రాజెక్టులు వద్దని అంటాడు. ఇంకో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిషన్ భగీరథ వద్దని అంటాడు. ఈ కాంగ్రెస్ పార్టీయే 'వద్దుల పార్టీగా' మారిపోయింది. అందుకే తెలంగాణ ప్రజలు 'వద్దుల పార్' మాకొద్దని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రద్దు చేశారు. వరుసగా అంసెబ్లీ ఎన్నికలు, పంచాయతీరాజ్, మున్సిపల్, కో-ఆపరేటివ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయిందంటే అర్థం చేసుకోవచ్చు. వరుస ఓటమి తరువాతనైనా కొంత జ్ఞానోదయం కలుగుతదేమో, వాస్తవాలు మాట్లాడుతారేమే, మంచిని మంచి అంటారేమో, సద్విమర్శలు చేస్తారేమోనని ఆశించాము. కానీ వారిలో మార్పు రాలేదు. పాడిందే పాట పాసుపండ్లదాసు అన్నట్లుగా ఉన్నది. ఎన్నికల్లో ఓటమి గురించి ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కూడా ఎక్కడ తప్పు చేస్తున్నామనే ఆత్మవిమర్శనైనా వారికి ఉండాలి. దీన్ని బట్టి చూస్తుంటే వారిని భగవంతుడే కాపాడాలి.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

గౌరవ ముఖ్యమంత్రిగారి సూచనలతో మానవీయ కోణంలో బడ్జెట్‌ను రూపొందించాము. ఇంత ఆర్థిక మాంద్యం ఉన్నా కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా తగ్గించడానికి వీలు లేదని మాకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆసరా పింఛన్లకు గత ఆర్థికసంవత్సరం 2019-20వ సంవత్సరంలో 9,402కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టుకుంటే ఈ సంవత్సరం 2,356 కోట్ల రుపాయలు పెంచి 11,758 కోట్ల రూపాయలు ఆసరా పింఛన్ల కోసం ప్రతిపాదించుకోవడం జరిగింది. ఇప్పటికే దాదాపు నలభై లక్షల మంది లబ్ధిదారులు ఉంటే ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యాభై ఏడు సంవత్సరాలు నిండిన వారికి ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందిస్తే కనీసం దాని గురించైనా మంచి మాట చెబుతారేమోనని ఆశించాము. కళ్యాణ లక్ష్మీ గౌరవ ముఖ్యమంత్రిగారికి బాగా నచ్చిన పథకం. మా ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. మీలాగా ఎన్నికల ముందు చివరి సంవత్సరం ఓట్ల కోసం ప్రవేశ పెట్టిన పథకం కాదు. తెలంగాణ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా, కళ్యాణలక్ష్మీ పథకాన్ని తీసుకువచ్చి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆసరగా తెలంగాణ ప్రభుత్వం నిలబడింది. గత సంవత్సరం బడ్జెట్‌లో

1,540కోట్ల రూపాయలు ఈ పథకానికి పెట్టుకున్నాం. లబ్ధిదారుల సంఖ్య పెరిగింది బడ్జెట్ సరిపోకపోవడం లేదు. అందుకోసమే ఈసారి బడ్జెట్‌లో ప్రతి లబ్ధిదారునికి కళ్యాణలక్ష్మి పథకం చేరాలని 700 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో అదనంగా పెట్టి 2,240కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో కళ్యాణలక్ష్మి కోసం ప్రతిపాధించాము. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు పదింటి ఆడపిల్లల పెండ్లిల కోసం 700 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెంచితే ఒక్కమంచి మాట కూడా మాట్లాడలేదు.

రెసిడెన్షియల్ పాఠశాలలో గత సంవత్సరం విద్యార్థుల సదుపాయాలకు 1,963 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదిస్తే, ఈ సంవత్సరం 553 కోట్ల రూపాయలు అదనంగా పెంచి 2,515 కోట్ల రూపాయలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షీయల్ పాఠశాలల కోసం బడ్జెట్‌లో నిధులు పెంచాము.

2.20 మ. గత సంవత్సరం ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా 3,88,525 మంది విద్యార్థులు లబ్ధి పొందితే, ఈ సంవత్సరం 4,41,497 మంది లబ్ధి పొందుతున్నారు. నేను చేస్తున్న ప్రయత్నం ఏమంటే, ఈ కొత్త బడ్జెటుఉలో ఆసరా పెన్షన్ల లబ్ధిదారుల సంఖ్య పెరుగుతోంది. కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల సంఖ్య పెరుగుతోంది, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివే విదార్థుల సంఖ్య పెరుగుతోంది. రెండు పడక గదుల ఇళ్ల పథకం క్రింద మరొక లక్ష మందికి తమ సొంత ఇళ్లస్థలాల్లో ఇళ్లు కట్టే విధంగా లబ్ధిదారుల సంఖ్య పెరుగుతోంది. ఇండస్ట్రియల్ ఇన్‌సెంటివ్స్‌కి ఈసారి బడ్జెట్లో నిధులు కేటాయించడంతో లబ్ధిదారుల సంఖ్య పెరుగుతోంది. అంటే సంక్షేమంపై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టింది. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటు ద్వారా మరింత సంక్షేమం, మరిన్ని లక్షల మందికి లబ్ధి జరిగే మంచి పథకాలను ఈ బడ్జెట్లో మనం ప్రతిపాదించాం. కానీ దాని గురించి వీళ్లు ఒక్కమాట కూడా చెప్పలేదు.

ఈ బడ్జెట్లో కొత్త విషయాలు కూడా చెప్పాం. ఏదైనా ఒక దాన్ని వీళ్లు స్వాగతిస్తారేమోనని మేము ఆశపడ్డాం. ఎప్పుడైనా ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయైనా ఇచ్చిన చరిత్ర ఉందా? మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలోని వివిధ దేవాలయాల అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఈ బడ్జెట్లో రూ.500 కోట్లు ప్రతిపాదించాం. కనీసం దాని గురించైనా ప్రస్తావన చేశారా వీళ్లు?

హైదరాబాదు అర్బన్ అగ్లోమరేషన్ గురించి మిత్రులు రాజాసింగ్ గారు మాట్లాడుతూ కేంద్రం వద్దకు పోదామన్నారు. ఒకసారి కాదు, చాలాసార్లు స్వయంగా ముఖ్యమంత్రి గారే కేంద్రానికి దరఖాస్తు చేశారు. హైదరాబాదుతోబాటు ఈ దేశంలో ఉండే ఆరు మెట్రో నగరాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఈ ఆరు మెట్రో నగరాలు దేశం యొక్క ఫేస్. ఈ నగరాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించండని కోరితే కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. అందుకే ఈరోజు మన హైదరాబాదును మనమే అభివృద్ధి చేసుకుందామని గతంలో ఎప్పుడూ లేని విధంగా హైదరాబాదు, హైదరాబాదు చుట్టూ ఉన్న పరిసరాల అభివృద్ధి కోసం ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా రూ.10 వేల కోట్లు మనం ప్రతిపాదించుకున్నాం.

అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ పెట్టాం. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒక రైతు . వారు ఏ స్థాయిలో ఉన్నా, ఏ పదివిలో ఉన్నా, వ్యవసాయం చేస్తున్న ఒక రైతు బిడ్డ. అందుకే ఈ ప్రభుత్వం ఏర్పడి నాటినుంచే రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తి చేయడం, రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తు మొదలైనవి చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి, రైతు కోసం వీటన్నింటినీ అమలు చేశాం. ఈసారి రైతుకు మద్దతు ధర ఇవ్వాలనే ఉద్దేశ్యంతో బడ్జెటులో రూ.1000 కోట్ల మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ప్రతిపాదించాం.

ఇకపోతే రైతు వేదికలు . రైతు ఎందుకు బలహీనంగా ఉన్నాడు? రైతు ఒక సంఘటిత శక్తిగా లేడు కనుక బలహీనంగా

ఉన్నాడు. దేశంలోనే ఏ ప్రభుత్వం ఆలోచన చేయని విధంగా ఈరోజు రైతుబంధు సమితులను ఏర్పాటు చేసి, వాటి ద్వారా రైతులందరినీ ఒక వేదిక మీదకు తీసుకురావాలని, ఒక సంఘటిత శక్తిగా మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్లో ప్రతి ఐదు వేల మంది రైతులకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, ఆ రైతు వేదికల నిర్మాణం కోసం రూ.350కోట్లు ఈ బడ్జెట్లో ప్రతిపాదించారు. మీరు కనీసం ఏనాడైనా ఈ దిశలో ఆలోచించారా?

గౌరవ ముఖ్యమంత్రి కఠోర పరిశ్రమ ద్వారా, ఒక నిరంతర కృషి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు ఈరోజు సాకారమైంది. గోదావరి నది ఈరోజు జీవనదిగా మారింది. 150 కిలోమీటర్ల వరకు అద్భుతంగా 365 రోజులు రెండున్నర కిలోమీటర్ల వెడల్పుతో ఒక జీవనదిగా మారిన గోదావరి ఈరోజు మొత్తం దేశాన్నే ఆకర్షిస్తోంది. మన రాష్ట్రమే కాదు, దేశవ్యాప్తంగా ఎంతో మంది వచ్చి చూసి పోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాంతాన్ని ఒక అద్భుతమైన పర్యాటక క్షేత్రంగా మార్చడం కోసం గోదావరి రివర్ ఫ్రంట్ టూరిజం క్రింద రూ.250కోట్లు బడ్జెట్లో ప్రతిపాదించడం జరిగింది.

అందరి కంటె ఎక్కువకాలం మీరు, తర్వాత తెలుగుదేశం పార్టీనే కదా పాలనలో ఉన్నది. అక్షరాస్యతలో ఈ రాష్ట్రం వెనుకబడి పోవడానికి కారణం గతంలో మీరు దీని మీద దృష్టి పెట్టకపోవడం వల్లే. అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించి దేశానికే మార్గదర్శకంగా ఉంది. ఈ రాష్ట్రం యొక్క గౌరవం నిలబడాలని, ఒక్క అక్షరాస్యత విషయంలోనే మనం వెనుకబడి ఉన్నామనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించి, మొదటిసారిగా బడ్జెటులో అందరికీ విద్య క్రింద రూ.100 కోట్ల నిధిని ఏర్పాటు చేసి, అక్షరాస్యతలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అంటే సంక్షేమంలో లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. ఈ రాష్ట్రం భవిష్యత్తులో మరింత ముందుకు పోవాలని అనేక కొత్త కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. కానీ దురదృష్టమేమంటే, కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు ఈరోజు ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టి విక్రమార్క గారు, శ్రీధర్‌బాబు గారు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు తప్ప ఒక కొత్త విషయం కూడా చెప్పలేదు. ఏదైనా ఒక మంచి సూచన, సలహా వారి నుంచి వస్తుందని మేము ఆశించాం, కానీ రాలేదు. ఈరాష్ట్రం అప్పులు, మద్యం విక్రయాలలో మాత్రమే వృద్ధి సాధించిందని గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. పాపం వాళ్లకి ఆ రెండు తప్ప ఇంకేమీ కనబడడం లేదు. ఓపిక ఉంటే ఒకసారి పెన్నుబెట్టి రాసుకోమని చెబుతున్నాను.

అధ్యక్షా, 2004 నుంచి 2014 వరకు భట్టి విక్రమార్క గారు ఈ సభలో ఉన్నారు, నేను కూడా ఈ సభలో ఉన్నాను. ఇప్పుడు మీరు కూర్చున్న స్థానంలో వారు డెప్యూటీ స్పీకర్‌గా ఐదు సంవత్సరాలు ఉన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ ఆరేళ్ల నుంచి అధికారంలో ఉంది. ఎక్కడ ఎలా గ్రోత్ సాధించామో చెబుతున్నాను. ప్రతిపక్షాల వారికి ఆ రెండు తప్ప ఇంకేమి కనబడడం లేదు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి ఈరోజు ప్రపంచం మొత్తానికి కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను దేశంలోని అన్ని రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకొని వారి వారి రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయి, కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తోంది. ఒక్కొక్కటిగా చెబుతున్నాను.

సుస్థిర అభివృద్ధి విషయంలో నీతి ఆయోగ్ వాళ్లు ఒక సర్వే చేశారు. వారు చేసిన సర్వేలో 82 పాయింట్లతో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. కేపిటల్ ఎక్స్‌పెండిచర్(పెట్టుబడి వ్యయం)లో భారతదేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. పెట్టుబడి వ్యయం కేంద్ర బడ్జెట్లో 12శాతమైతే, తెలంగాణాలో మాత్రం ఇది 30శాతంగా ఉంది. మీ పదేళ్ల పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో, మొత్తం 23 జిల్లాల ఉమ్మడి రాష్ట్రంలో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద మీరు పెట్టింది రూ. 1,29,683 కోట్లయితే, తెలంగాణ పాత పది జిల్లాలలో ఈ ఐదేళ్ల తొమ్మిది నెలల్లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ.2,11,800 కోట్లు ఖర్చు పెట్టాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు మీ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న పది జిల్లాలకు మీరు పెట్టిన ఖర్చు

రూ.54,052కోట్లయితే, ఈ ఐదేళ్ల తొమ్మిది నెలల్లో మేము ఖర్చు పెట్టింది రూ.2,11,800 కోట్లు. అంటే మీ పదేళ్లలో పెట్టిన ఖర్చు కంటే ఈ ఐదేళ్ల తొమ్మిది నెలల్లో నాలుగు రెట్లకు పైగా ఎక్కువ ఖర్చు పెట్టాం. ఇదిగో, ఇది మేము సాధించిన ప్రగతి. నేనేదో సొంత కవితలు చెప్పడం లేదు. ఈ లెక్కలన్నీ కాగ్ వెబ్‌సైట్లో ఉన్నాయి. కాగ్ వాళ్లు తేల్చిన లెక్కలే చెబుతున్నాను తప్ప నేను సొంతంగా డిపార్టుమెంటు పరంగా చెబుతున్న లెక్కలు కాదు. మీరు కావాలంటే కాగ్ వెబ్‌సైట్లో చూసుకోవచ్చు. మీ పదేళ్ల సమైక్య రాష్ట్రపాలనలో సాధించిన రెవెన్యూ వృద్ధి రేటు 13.56 శాతమైతే, ఈ ఐదేళ్ల తొమ్మిది నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గ్రోత్ 21.47 శాతం. ఇది కూడా కాగ్ తేల్చిన లెక్కే. ఇది రెవెన్యూ వృద్ధి రేటులో తెలంగాణ సాధించిన గ్రోత్. పాపం భట్టి విక్రమార్క గారికి ఈ గ్రోత్ కనబడదు.

గనులు, ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయం చూస్తే, పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఆదాయం రూ.12,048 కోట్లయితే, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన ఐదేళ్ల కాలంలో రూ.16,060 కోట్లు వచ్చింది. జిఎస్‌డిపి విషయంలో - ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో, 23 జిల్లాల్లో జిఎస్‌డిపి రూ.8,57,364 కోట్లయితే, 2019-20 నాటికి మన తెలంగాణ జిఎస్‌డిపి రూ.9.69,604 కోట్లు.

వ్యవసాయం మీద పెట్టిన ఖర్చు చూస్తే - పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ఉమ్మడి రాష్ట్ర మొత్తానికి కలిపి వ్యవసాయం మీద పెట్టిన ఖర్చు రూ. 20,588 కోట్లు కాగా, మన తెలంగాణ రాష్ట్రం ఈరోజు మనం రూ.33,125 కోట్లు ఖర్చు పెట్టాం. అంటే ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం మీద మీరు పెట్టిన ఖర్చు బడ్జెట్లో 2.36 శాతమైతే, ఈరోజు తెలంగాణలో 6.17 శాతం మనం పెడుతున్నాం. ఇదిగో, ఇది మేము సాధించిన ప్రగతి.

నీటిపారుదల రంగం విషయానికి వస్తే, పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో నీటిపారుదల ప్రాజెక్టులకు పెద్ద పీట వేశామని చెప్పారు. వాస్తవానికి తెలంగాణాలో ఆరోజు ఖర్చు పెట్టింది చాలా తక్కువ. తెలంగాణాలో పలకలు, శిలాఫలకాలు, శంఖుస్థాపనలు జరగగా, ప్రారంభోత్సవాలు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయి. అప్పుడు మేమే కదా రోజూ పోట్లాడింది. ఆరోజు పులిచింతల మీద పోరాటం చేశాం, తెలంగాణ ప్రాజెక్టుల మీద పోరాటం చేశాం, మీరు మాత్రం అక్కడ కూర్చొని నవ్వుకుంటున్నారు. పోరాటాలు మేము చేశాం. ఆనాడు పది సంవత్సరాలలో ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో పెట్టిన ఖర్చు రూ.1,42,792 కోట్లు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ మీద పెట్టిన ఖర్చు రూ.1,20,000 కోట్లు దాటింది. ఇదిగో, ఇది మా కమిట్‌మెంటు. రైతు మీద, వ్యవసాయం మీద, సాగునీటి రంగం మీద గౌరవ ముఖ్యమంత్రి గారికున్న కమిట్‌మెంటుకు ఇదొక నిదర్శనం.

వరి సాగు విషయానికి వస్తే, 2014-15 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం. ఆ సంవత్సరంలో నిజానికి మంచి వర్షాలు పడ్డాయి. That was a very good year. 2014-15 సంవత్సరంలో 34,96,087 ఎకరాలలో వరి సాగైతే, ఈ ఆర్థిక సంవత్సరం 2019-20 లో తెలంగాణ రాష్ట్రంలో 78,46,619 ఎకరాలలో వరి సాగైంది. అంటే దాదాపు రెట్టింపు కంటె ఎక్కువ సాగైంది. ఇదెలా సాధ్యమైంది? ఈ గ్రోత్ భట్టి విక్రమార్క గారికి, కాంగ్రెస్ నాయకులకు కనబడడం లేదా? మిషన్ కాకతీయ కార్యక్రమం చేయడం వల్ల, పెండింగు ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి పూర్తి చేయడం వల్ల, కాళేశ్వరం మెగా ప్రాజెక్టును దేశానికే ఆదర్శంగా మూడున్నర సంవత్సరాలలో పూర్తి చేయడం వల్ల ఈరోజు ఇంత గ్రోత్ సాధించాం.

2.30 మ. పాపం భట్టి గారికి ఈ గ్రోత్ కనిపించడం లేదు. వరి ధాన్యం యొక్క ఉత్పత్తి 2014-15 ఆర్థిక సంవత్సరంలో 68 లక్షలా 15వేలా 662 టన్నులైతే ఇప్పుడు 2 కోట్లా 22 లక్షలా 18వేల 576 టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది. అంటే దాదాపు నాలుగు రెట్లు వరి ధాన్యం ఉత్పత్తిలో మనం ప్రగతిని సాధించాము. ధాన్యం విలువ చూస్తే 2014-15 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడిననాడు ఉత్పత్తి అయిన వరి ధాన్యం విలువ 9వేలా 270 కోట్ల రూపాయలైతే ఇప్పుడు 40వేల కోట్ల రూపాయల విలువ కలిగిన ధాన్యాన్ని

మనం ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి చేస్తున్నాము. ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి.

ఆసరా పెన్షన్‌లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో పేదలకు పంపిణీ చేసిన డబ్బు రూ.5,558 కోట్లు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు పది సంవత్సరాల మీద వారు పెట్టిన ఖర్చు రూ.5,558 కోట్లు. కానీ కేవలం అప్పటి పది జిల్లాల తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ఆసరా పెన్షన్‌ల కోసం రూ.42,470 కోట్లు, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో పెట్టిన ఖర్చు. అంటే నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉన్నది.

పశు సంవర్ధక శాఖకు సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో పశు సంవర్ధక శాఖ మీద ఖర్చు చేసింది రూ.5,324 కోట్లు. ఈ అయిదున్నర సంవత్సరాల కాలంలో గొర్రెల పంపిణీ, ఉచితంగా చేప పిల్లల పంపిణీ, బర్రెల పంపిణీ, పాల సబ్సిడీ తదితర రంగాల మీద ఈ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.5వేలా 35 కోట్లు. అందువల్లనే ఇప్పుడు మత్స్యకారుల సగటు ఆదాయం రూ.71వేలకు పెరిగింది. పాలకు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల పాల ఉత్పత్తిదారులు లాభాలు గడిస్తున్నారు. ఆనాటి సమైక్య పాలకులు మన విజయా డైరీని మూసివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ఇప్పుడు మా ప్రభుత్వం సదరు డైరీని లాభాల బాటలోకి తెచ్చి విజయ డైరీని మరియు పాడి రైతులను సంతోషంతో ఉండే విధంగా చేసిన నాయకుడు కేసీఆర్ గారు. ఇది గ్రోత్ కాదా అని అడుగుతున్నాను. పేదలు అభివృద్ధి చెందడమనేది గ్రోత్ ఫ్యాక్టర్ కాదా? ఈ విషయం కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ఎందుకు కనబడటం లేదో నాకైతే అర్థం కావడం లేదు.

భట్టి గారు మాట్లాడుతూ కేవలం రెండు రంగాలలోనే గ్రోత్ కనబడిందని చెప్పారు కాబట్టి ఏయే రంగంలో గ్రోత్ ఉందో లెక్కలతో సహా, ఆధారాలతో సహా చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. పరిశ్రమలు, ఐ.టి రంగానికి సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలోం కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల పరిపాలనలో ఐ.టి రంగం మీద పెట్టిన ఖర్చు రూ.5,644 కోట్లు అయితే మా ప్రభుత్వం గడచిన అయిదున్నర సంవత్సరాల కాలంలో అది కూడా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే రూ.4,389 కోట్లు మన ప్రభుత్వం ఖర్చు చేసింది.

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి పది సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో చేసిన ఉత్పత్తి 4వేలా 519 లక్షల టన్నులైతే మా ప్రభుత్వ హయాంలో సాధించింది 3వేలా 6 లక్షల టన్నులు. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన రాయల్టీ కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో రూ.9,573 కోట్లు వస్తే మా ప్రభుత్వ పరిపాలనా సమయంమైన అయిదున్నర సంవత్సరాలలో రూ.13,105 కోట్లు రాయల్టీ రూపంలో వచ్చింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి కార్మికులకు 20 శాతం బోనస్ ఇస్తే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 28 శాతం బోనస్‌ను సింగరేణి కార్మికులకిచ్చారు. అంటే మా ప్రభుత్వం అవలంబించిన విధానాల వల్ల ఇటు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెరగడంతోబాటు కార్మికులకు కూడా లాభం జరిగింది.

విద్యుత్తు రంగంలో మేము సాధించిన గ్రోత్ గురించి చెబితే కాంగ్రెస్ పార్టీ నాయకులు పశ్చాత్తాపపడక తప్పదు. ఎందుకంటే ప్రజలను హరిగోస పెట్టినారు. వారి హయాంలో ఇదే శాసనసభలో కందిళ్లు లేకుండా బడ్జెట్ సమావేశాలు జరిగేవి కావు. ఎండిపోయిన వరి కంకులు, కందిళ్లు, నీళ్ల బిందెలు సభలో కనిపించేవి. అటువంటి పరిస్థితుల నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక్కసారైనా కంకులో, కందిళ్లో, నీళ్ల బిందెలో తెలంగాణ శాసన సభలో కనబడుతున్నాయా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాడు మన రాష్ట్రంలోని స్థాపిత విద్యుత్తు 7,778 మెగావాట్లు. కానీ ఇప్పుడు అది 12,246 మెగావాట్లకు మన స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంపచుకున్నాము. ఇంకా యాదాద్రి, భద్రాద్రి పవర్‌ప్లాంట్లలో యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ఒకసారి అది పూర్తయితే మనం ఎక్కడికో పోతాం. ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాలలో వచ్చిన పీక్ డిమాండ్ 13,168 మెగావాట్లు కాగా ఈ మధ్యకాలంలో మన తెలంగాణలో 13,162 మెగావాట్లు వచ్చింది. ఇంత పీక్ డిమాండ్ వచ్చినప్పటికీ

కనురెప్ప కొట్టినంతసేపు కూడా కరెంటు పోకుండా కరెంటును సరఫరా చేసిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. ఆనాటి కరెంటు కోతలు ఈ ప్రతిపక్షాలకు తెలుసు, ఈనాడు కనురెప్ప కొట్టకుండా కరెంటు సరఫరా చేస్తున్న విషయం కూడా నిత్య జీవితంలో వారికి అనుభవంలో ఉంది. ఈ గ్రోత్ వారికి కనబడదా అని అడుగుతున్నాను. తెలంగాణ ఏర్పడిననాడు తలసరి విద్యుత్తు వినియోగం 1,356 యూనిట్లు. ప్రస్తుతం 1,896 యూనిట్లకు పెరిగింది. ఈ గ్రోత్ వారికి కనబడటం లేదా అని అడుగుతున్నాను.

అదే విధంగా విద్యుత్తు సబ్సిడీలకు సంబంధించి రాష్ట్రం ఏర్పడిననాడు 2013-14లో రైతులు, వివిధ వర్గాలకు విద్యుత్తు సబ్సిడీల కోసం ఇచ్చినటువంటిది అంటే రాష్ట్రం ఏర్పడేనాటికంటే ఒకసంవత్సరం ముందు రూ.3,888 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో అంటే 2020-21లో రూ.10వేల కోట్లు విద్యుత్తు సబ్సిడీ కోసం బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. ఇది మనం సాధిస్తున్న గ్రోత్. విద్యుత్తు రంగం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే విషయం గురించి నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వేలో ఈ భారతదేశంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించే విషయంలో 93 పాయింట్లతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా ఉన్న విషయం భట్టి గారికి కనబడలేదనుకుంటాను.

అదే విధంగా రైతులకు పెట్టుబడి సహాయం. పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రైతులకు పెట్టుబడి సహాయం కింద చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. పెట్టుబడి సహాయం ఇవ్వకపోగా అప్పట్లో నీలం తుఫాను వస్తే సమైక్య రాష్ట్రంలోని నాయకులు ఆంధ్ర ప్రాంతానికి డబ్బులిచ్చి మన ప్రాంతంలో నష్టపోయిన వరంగల్, ఖమ్మం జిల్లా రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దీని గురించి మేము ఈ సభలోనే గట్టిగా ప్రశ్నించడంతోబాటు అప్పటి ముఖ్యమంత్రి గారి చాంబర్ ముందు ధర్నా చేశాము. అయినా వారు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. పెట్టుబడి సహాయం కాదు కదా తుఫాను వచ్చి, వడగండ్ల వాన వచ్చి నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని కూడా నిరాకరించారు. కానీ ఈరోజు రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా, వడ్డీ వ్యాపారుల చూట్టూ తిరగకుండా, రైతులు అప్పులపాలు కాకుండా రైతు చేతిలో పెట్టుబడి ఉండి ధైర్యంగా రైతు పంట పండించాలని ఈ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. 2018-19 సంవత్సరంలో రూ.9,969 కోట్లు రైతుబంధు పథకం కింద సహాయం చేయడం జరిగింది.

2019-20లో రూ.12,000కోట్లు రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్నాం. కొత్తగా పాస్‌బుక్‌లు వచ్చిన వారికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మరో రెండువేల కోట్ల రూపాయలను పెంచుకొని బడ్జెట్‌లో రూ.14,000కోట్లు ప్రతిపాదించడం జరిగింది. రూ.9,969కోట్ల నుండి రెండువేల కోట్లు పెంచుకున్నాం. రూ.12,000 కోట్ల నుండి రూ.14,000కోట్లకు పెరిగింది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం రైతులకు అందించే రైతుబంధు అందించే విషయంలో బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతూ, రైతులకు మరింత మేలు చేస్తూ పోతున్నాం. కానీ, ఈ గ్రోత్ మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనబడటం లేదు.

రైతులు ఏ కారణం చేతనైనా చనిపోతే వారికి రూ5,00,000లక్షలు ఇచ్చే రైతు బీమా పథకం కేటాయింపులు కూడా బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం పెంచుతూ పోయాం. దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. 2018-19లో రైతు బీమా క్రింద 17,842 మంది రైతులకు వారం రోజుల్లోనే వారి, వారి కుటుంబాల అకౌంట్లలో ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది. 2018-19లో ఇప్పటికే 9,354 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కూడా రూ.1,141కోట్లు ప్రతిపాదించుకోవడం జరిగింది. ఇటువంటి ఆలోచన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా చేసిందా? అని అడుగుతున్నాను. గతంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శించే పరిస్థితి కూడా లేదు. గతంలో కొన్ని ప్రభుత్వాలైతే తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ, రైతు కుటుంబాల్లో ఎవరైనా రైతు దురదృష్టవశాత్తు చనిపోతే

ఆ రైతు కుటుంబాలను కూడా ఆదుకోవాలని చెప్పి మానవీయ కోణంలో ఆలోచించిన ముఖ్యమంత్రి గారు ఇవాళ్ల మన కెసిఆర్ గారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైనటువంటి వైద్యం అందిస్తున్నటువంటి మొదటి మూడు రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటని మేము చెప్పలేదు అధ్యక్షా, నీతి ఆయోగ్ చెప్పింది. పాపం ఇది కాంగ్రెస్ పార్టీ వారికి ఎక్కడ కనబడనట్లు ఉంది. తెలంగాణ ఏర్పడకముందు ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా డయాలసిస్ సెంటర్ ఉండేది కాదు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేసుకోవాలంటే పాపం వారు పడ్డ కష్టాలు ఇంతా, అంతా కాదు అధ్యక్షా. హైదరాబాద్‌కు రావాలంటే, వెంబడి ఒక అటెండెంట్ కారు కిరాయో, బస్ కిరాయిల ఖర్చులు చూసుకుంటే ఒక్కొక్కరికి సుమారుగా ఐదు వేలు ఖర్చు అయ్యేది. మొత్తం కుటుంబం వీధిన పడేటువంటి పరిస్థితి ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి ఒక్క రోజైనా ఆలోచన రాలేదు. కానీ, ఈరోజు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సింగిల్ ఫిల్టర్ ద్వారా ఎట్లయితే డయాలసిస్ చేస్తారో, అదేవిధంగా ఎక్కడో మారుమూల ప్రాంతాలైన నారాయణఖేడ్, జహీరాబాద్‌లలో కూడా ఆ సింగిల్ ఫిల్టర్ డయాలసిస్ యూనిట్స్ ద్వారా ఈరోజు వారికి సేవలందిస్తున్నాం. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 40 డయాలసిస్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

గతంలో హైదరాబాద్‌లోని గాంధీ మరియు వరంగల్‌లోని ఎంజిఎంలో తప్పితే రాష్ట్రంలో ఎక్కడా కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐసియు యూనిట్స్ ఉండేవి కావు. ఈరోజు చూసుకుంటే జిల్లాకు నాలుగైదు ఐసియు యూనిట్స్ వచ్చాయి. అదేవిధంగా గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తీసుకురావడానికి అమ్మఒడి వాహనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. Standardized Labour Rooms. ఎవరైనా గర్భిణీ స్త్రీ ఆసుపత్రికి రావాలంటే ఫోన్ చేస్తే చాలు వారిని ఆసుపత్రికి తీసుకువచ్చి కేసీఆర్ కిట్ అందజేసి కడుపునిండా అన్నం పెట్టి ఆ తల్లినీ, పిల్లను ఒక్క రూపాయి ఆటో కిరాయి లేకుండా మళ్లీ వారి ఇంటి దగ్గర దించే ప్రయత్నం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాల్లో మనం గ్రోత్ సాధించుకొంటూ పోతున్నాం. ఇలా అనేక రకాలుగా వైద్య రంగంలో మన రాష్ట్రం గ్రోత్‌ను సాధించింది. ఈ గ్రోత్ ఉంది గనుకనే, ఈ సేవలు అందుతున్నవి గనుకనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో in-patients 20 శాతం పెరిగారు. అంటే, ప్రభుత్వం అత్యుత్తమైన సేవలు అందించింది గనుకనే, సౌకర్యాలు పెంచారు గనుకనే in-patients 20 శాతం పెరిగారు. వ్యాధి నిరోధక మాత్రలు. గతంలో ఈ టీకాలు 68శాతం వేస్తే, ఈరోజు 96శాతం మంది ఈ టీకాలు వేసుకుంటున్నారంటే, ఈ ప్రభుత్వ పని తీరుకు ఇది నిలువుటద్దం లాంటిది. Immunizationలో చూసుకుంటే, 96శాతంతో దేశంలోనే మనం మొదటి స్థానంలో ఉన్నాం.

పేదింటి ఆడపిల్లల కొరకు ఒక్క రూపాయి కూడా సహాయం చేసే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి రాలేదు. మేము ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు, ఓట్ల ముందు చెప్పలేదు, ఓట్లకోసం చెప్పలేదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభంలో వారు ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో పేదవారు పెళ్లికొరకు వారి దగ్గర వద్దకు వచ్చిన విషయాలు వారి మదిలో పదిలంగా పెట్టుకొని, ఆ పేదవారు ఒక ఆడపిల్ల పెళ్లి చేయడానికి ఎంత కష్టపడతారో వారి మదిలోనే ఉంచుకొనే వారు. సిద్ధిపేట మండలంలోని ఇమాంబాద్ గ్రామం నుండి ఒక ఆడపిల్ల తండ్రి ఆ ఆడపిల్ల పెండ్లి సందర్భంలో కెసిఆర్ గారి ఇంటికి వచ్చి నా బిడ్డ పెళ్లి ఎత్తిపోయేటట్లు ఉంది, అల్లుడు సైకిల్ కొనివ్వమంటున్నాడు నువ్వు సైకిల్ కొనిస్తేనే నా పిల్ల పెళ్లి అవుతుంది లేకపోతే పిల్ల పెళ్లి ఎత్తిపోతుంది అంటే అప్పటికప్పుడు ఆ తండ్రికి సైకిల్ కొనిచ్చి ఆ పిల్ల పెళ్లి నిలబెట్టినటువంటి సందర్భం. వారికి పేదల విషయంలో ఒక కన్‌సర్న్ ఉంది. మేము ఎవరిమీ ఆలోచించనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన మొదటి సంవత్సరంలోనే ఈ ఆడపిల్లల వివాహం కొరకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చిన ఘనత మన కెసిఆర్ గారిది.

కొన్ని ప్రభుత్వాలైతే ఎన్నికలు వచ్చాయంటె కోటి వరాలు ప్రకటిస్తారు. ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని హామీలు గుప్పిస్తారు. కానీ, ఈరోజు ఈ ప్రభుత్వం ఎన్నికల్లో

చెప్పకపోయినా కూడా కళ్యాణ లక్ష్మి కావచ్చు, కేసీఆర్ కిట్ కావచ్చు, రైతుబంధు పథకం, మిషన్ భగీరథ పథకం కావచ్చు, డయాలసిస్ యూనిట్లు కావచ్చు. అధ్యక్షా, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మా ముఖ్యమంత్రి గారు ఎన్నికల కోసమో, ఓట్ల కోసమో, సీట్ల కోసమో పని చేసే ముఖ్యమంత్రి కాదు. ఇక్కడున్నటువంటి మా నాయకుడు, ఈ రాష్ట్రాన్ని పరిపాలించే మా ముఖ్యమంత్రి గారు పేదల మనిషి, మానవీయ కోణంలో ప్రజల కష్టాలను చూసేటువంటి నాయకుడిగా ఉన్నారు గనుకనే ప్రజలంతా బ్రహ్మాండంగా బ్రహ్మరథం పడుతున్నారు. పాపం కాంగ్రెస్ పార్టీ వారికి ఇదంతా కనపడకపోతే మేము చేసేదేమీ లేదు.

కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన తరువాత నుండి ఇప్పటి వరకు 4,50,488 మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. ప్రతి పేదింటి ఆడపిల్లకు సహాయం చేయాలని చెప్పి అదనంగా బడ్జెట్‌లో మరో రూ.700కోట్లు పెంచడం జరిగింది.

ప్రపంచంలో నివాసయోగ్యమైన నగరాల్లో హైదరాబాద్ నెం.1 స్థానంలో నిలిచింది. ఇది మనం చెప్పింది కాదు, అంతర్జాతీయ సర్వేలో తేలిన విషయం ఇది. కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు తెలియజేసినా వారు పట్టించుకోకపోయినా హైదరాబాద్ సిటిని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో మొట్ట మొదటి సారిగా ఈ నగరం అభివృద్ధి కొరకు రూ.10,000కోట్లు బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది.

ఐటి ఎగుమతికి సంబంధించి 2013-14లో రూ.57,000కోట్లు ఉంటే ఈరోజు రూ.1,09,000కోట్లకు గ్రోత్ సాధించడం జరిగింది. Overseas Scholarship, Fees reimbursement, హాస్టళ్లలో సన్న బియ్యం, రైతు రుణమాఫీ, గుడుంబా నిర్మూలన, అదేవిధంగా గుడుంబా తయారు చేసే వారికి పునరావాసం. ఇలా అనేక విషయల్లో మన ప్రభుత్వం ఎంతో గ్రోత్ సాధించింది.

ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మానవీయ కోణంలో ఆలోచించి, నిధులకు వెనుకాడకుండా, ప్రజలే కేంద్ర బిందువుగా, పేదలే మా ఎజెండాగా, పేద ప్రజల కష్టాలను తీర్చడమే ఆలోచనగా అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వారేమో ఇళ్ల నిర్మాణం పేరుమీద ప్రజలకు ఇల్లు కాదు కదా, అప్పులైతే మిగిల్చారు. వారు ఇచ్చినటువంటి డబ్బులు ఆనాటి గృహ నిర్మాణంలో బేస్‌మెంట్‌కి కూడా చాలకపోతుండేవి. ఒకవైపేమో వారు ఇచ్చిన పైసలు చాలక ప్రైవేటు అప్పులు చేయడం జరిగింది. ఇంకోవైపేమో వారు ఇచ్చిన పైసల అప్పు కూడా పెట్టిపోయారు. ఇదంతా కుదరదని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి రూ.4,000కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగింది. నీటి తీరువాను, రైతుల రుణాలను, చేనేత కార్మికుల రుణాలను రద్దు చేయడం జరిగింది. తాటిచెట్టు పన్నులను, పాత బకాయిలను రద్దు చేయడం జరిగింది. ఆటో, ట్రాక్టర్ల యొక్క రవాణా పన్నును రద్దు చేయడం జరిగింది. పాత బకాయిలను కూడా రద్దు చేయడం జరిగింది. ఎస్సీ/ఎస్టీలకు 101యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తును అందిస్తున్నాం. వారిమీద ఉన్న కేసులన్నీ కూడా మానవీయ కోణంలో ప్రభుత్వం ఎత్తివేసింది. సెలూన్‌లకు డొమెస్టిక్ కరెంట్ రేట్లను అమలు చేస్తున్నాం. పేదవారు తెలిసో, తెలియకనో గతంలో ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే జేసీబిలను పంపి, ప్రొక్లెయిన్లను పంపి, రెవెన్యూ అధికారులను పంపి కూలగొట్టే పనులు వారు చేస్తే, ఒక్క పైసా లేకుండా 1,25,000 మందికి జి.ఓ.58 క్రింద మేము పట్టాలివ్వడం జరిగింది. సాదాబైనామాను వారు డబ్బులు తీసుకొని చేస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్క రూపాయి కూడా వారి దగ్గరి నుండి తీసుకోకుండా సాదాబైనామా అమలు చేసి వారికి పాస్‌బుక్‌లు అందించి ఆ భూముల మీద వారికి హక్కులు కల్పించాము.

గౌరవనీయులు డి.శ్రీధర్ బాబు గారు, మల్లు భట్టి విక్రమార్క గారు అదేవిధంగా అక్బరుద్దిన్ ఓవైసీ గారు ఈ ముగ్గురు ఇంకొక విషయం చెప్పారు. అక్బరుద్దిన్ ఓవైసీ గారు మాత్రం సూచన రూపంలో చెప్పారు. పాపం భట్టి విక్రమార్క గారు మాట్లాడింది వారి అవగాహన రాహిత్యం అనుకోవాలా? ఏదో బురద జల్లాలని ఉద్దేశ్య పూర్వకంగా మాట్లాడారని అనుకోవాలా? నాకైతే అర్థం కాలేదు.

2.50 మ. | వారు రెండు విషయాల గురించి మాట్లాడారు. ఒకటి ఫిజికల్ డెఫిసిట్, రెండవది అప్పుల గురించి. ఇదేం

కొత్తది కాదు. ప్రతి అసెంబ్లీలో జరిగే లొల్లే. ప్రతి బడ్జెటు విషయంలో వారు అదే మాట్లాడుతూ వచ్చారు. అంతకుముందు మా ఆర్థికశాఖ మంత్రి రాజేందర్‌గారు, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెబుతూ వచ్చారు. అప్పులు తీసుకువచ్చి, ఈ రోజు దానిని క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కొరకు వినియోగిస్తున్నాము. పంచడం కొరకు మేము అప్పులు చేయడం లేదు. కాని వాళ్లు మాట్లాడేది ఎలా ఉందంటే, ఏదో ఈ ప్రభుత్వం మీద బురద చల్లాలని. కాని వాస్తవానికి అప్పులు చూడవలసింది అంకెల రూపంలో కాదు, అప్పులు చూడవలసింది ఆ రాష్ట్రం యొక్క ఎకానమీ సైజ్ ఎంత, ఆ సైజులో నువ్వు ఎంత అప్పు తీసుకున్నావు. ఎకానమీ సైజు చూడడానికి మనం జిడిపి మరియు జిఎస్‌డిపి కొలమానంగా తీసుకుంటాము. దేశం గురించి అయితే జిడిపి అంటాం, రాష్ట్రానికి వచ్చినట్లయితే జిఎస్‌డిపి అని చెబుతాము. అయితే మన ఎకానమీ సైజు ఎంత ఉంది, ఆ ఎకానమీ సైజులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకున్నటువంటి ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితులకు లోబడి మనం అప్పులు తీసుకుంటున్నామా, లేదా? ఒకవేళ ఆ పరిమితులు దాటి, అప్పులు చేస్తున్నామా అనేదాన్ని బట్టి మనం మాట్లాడాలి.

ఈ రోజు వాళ్లు అంటున్నారు, రెండు లక్షల కోట్లు అయింది, అప్పులు బాగా పెరిగాయి అని. అయితే మన అప్పుతో పాటు, మన జిఎస్‌డిపి కూడా పెరిగింది. మన గ్రోత్ చాలా బ్రహ్మాండంగా ఉంది. ఈ సందర్భంగా ఒక విషయాన్ని సభ దృష్టికి, సభ ద్వారా ప్రజలకు తీసుకురాదలచుకున్నాను. ఎందుకంటే వీళ్లు గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు ఈ దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యొక్క అప్పులు, వారి యొక్క పరిమితులు పరిశీలన చేయవలసి ఉంది. నిజానికి రాష్ట్రాలు వారివారి ఇష్టం వచ్చినట్లు తీసుకోవడానికి వీలుండదు. కేంద్రప్రభుత్వం కొన్ని పరిమితులు పెడుతుంది. వారి విధివిధానాలకు లోబడి మాత్రమే రాష్ట్రాలు అప్పులు తీసుకునే అవకాశం ఉంటుంది.

ఈ దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఒకసారి పరిశీలించి చూసినట్లయితే, 19 రాష్ట్రాలు వారి జిఎస్‌డిపి లిమిట్‌ను దాటి అప్పులు తీసుకున్నాయి. అంటే వాస్తవానికి ఎఫ్‌ఆర్‌బిఎం లిమిట్ 2.5 శాతం. ఆ పరిమితిని దాటి, 19 రాష్ట్రాలు ఇప్పటివరకు అప్పులు తీసుకున్నాయి. జమ్మూ కాశ్మీర్ 49 శాతం నుండి మొదలుపెడితే, వెస్ట్ బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ, త్రిపుర, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, గోవా, ఇలా దాదాపు 19 రాష్ట్రాలు తమ యొక్క 2.5 శాతం ఎఫ్‌ఆర్‌బిఎం లిమిట్‌ను దాటి ఈ రోజు అప్పులు తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తీసుకున్న అప్పుల జాబితా చూస్తే, మొత్తం 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉంటే, మనం అందులో చివరినుండి ఆరవ స్థానంలో ఉన్నాము. పైనుండి కాదు. 49 శాతంతో మొదలయింది ఆ జాబితా. ఈ రోజు తెలంగాణ మన జిఎస్‌డిపి 21.3 శాతానికి లోబడి మనం అప్పులు తీసుకున్నాము. అంతేతప్ప, మనం ఎక్కడా కూడా లిమిట్ దాటలేదు. తీసుకున్న అప్పు కూడా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ మీద కాకుండా, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీదనే మనం తీసుకున్న అప్పులను ఖర్చుపెడుతున్నాము. మరి అదే కేంద్ర ప్రభుత్వం చూస్తే, కేంద్ర జిడిపిలో కేంద్రం తీసుకున్న అప్పులు 49 శాతం అధ్యక్షా. కాని మనం 21.3 శాతంలో ఉన్నాము. అంటే మనం ఎంత ఆర్థిక క్రమశిక్షణతో ఉన్నామో, ఎంత లిమిట్స్‌కు లోబడి ఉన్నామో ఈ 21.3 శాతం ఒక నిదర్శనం. ఇది మనం చెప్పుకోవడం కాదు. ఇక్కడ రాజగోపాల్ రెడ్డిగారు ఉన్నారు. వారి అన్నగారు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు ఇక్కడ ఏదో జరిగిపోతున్నది అంటూ పార్లమెంటులో ఫిబ్రవరి 10, 2020 నాడు కొశ్చన్ వేశారు.

(అంతరాయం)

I am not making any comments. నేను పార్లమెంటులో చదివిన ప్రశ్న మరియు జవాబు మాత్రమే చెబుతున్నాను. ఆల్‌రెడి స్పీకర్‌గారికి లెటర్ ఇచ్చి, ఈ విషయం మాట్లాడేందుకు నేను పర్మిషన్ కూడా తీసుకున్నాను. పర్మిషన్ తీసుకునే మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఫిబ్రవరి 10,2020 నాడు పార్లమెంటులో ప్రశ్న అడగడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఎన్ని అప్పులు తీసుకుంది, ఏమన్నా పరిమితులు దాటిందా, లిమిట్‌లోనే

ఉందా అని అడిగారు. ఇందుకు గౌరవనీయులైన కేంద్ర ఆర్థిక మంత్రిగారు చెప్పిన సమాధానం– GSDP ratio from 2014 to 2019, though it is raising trend, but it is well within the limits అని చెప్పి కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిగారు చెప్పినటువంటి సమాధానం ఇది. అక్కడ చెప్పిన తరువాత కూడా మళ్లీ ఇక్కడ అదే పాట.

ఫిస్కల్ డెట్ గురించి శ్రీధర్‌బాబుగారు అదే చెప్పారు, భట్టిగారు కూడా అదే చెప్పారు. మీరు బడ్జెటులో 33 వేల కోట్ల రూపాయల డెట్ చూపిస్తున్నారు, అది ఎలా తీరుస్తారు, ఎట్లా సమకూరుస్తారు అని అడిగారు. మనం ఆ విషయాన్ని బడ్జెట్‌లో స్పష్టంగా చెప్పాము ఎలా తీసుకువస్తామో. ఏ రకంగా ఆ 33 వేల కోట్ల రూపాయలను సమకూర్చుకుంటామో స్పష్టంగా చెప్పాము. ఇందులో అది ఉంది. అయితే ఇక్కడ కూడా ఒక విషయం వారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఒక్కోసారి వాళ్ల అమాయకత్వాన్ని చూస్తే జాలి వేస్తుంది. చాలా సీనియర్ సభ్యులు. మంత్రులుగా పనిచేశారు. వివిధ స్థాయిల్లో పనిచేశారు. ఈ ఫిస్కల్ డెఫిసిట్ అనేది రాష్ట్రాలకు ఉన్నటువంటి హక్కు. ఆర్టికల్ 293(3) ప్రకారంగా రాష్ట్రప్రభుత్వాలు వారి యొక్క జిఎస్‌డిపిలో మూడు శాతం వరకు అప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది రాష్ట్రాలకు ఉండెటటువంటి హక్కు. ఇది ఎలా తీరుస్తారు? ఈ అప్పు అసలు వస్తుందా, మాకు అనుమానంగా ఉన్నది, ఇది రాదేమో, ఈ బడ్జెటు అంతా మాకు గారడిలాగా కనబడుతున్నది... అంటుంటే ఎట్లా అర్థం చేసుకోవాలో నాకు తెలియడం లేదు. ఈ ఫిస్కల్ డెఫిసిట్ అనేది ఎట్లా తెచ్చుకుంటామో స్పష్టంగా చెప్పాము. జిఎస్‌డిపిలో మూడుశాతం, it is our right. అది ప్రతి ఏటా తెచ్చుకుంటాము. ఈ దేశంలో ప్రతి రాష్ట్రము తెచ్చుకుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో చూస్తే దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలకు లోబడి మొత్తం రూ.4,82,314 కోట్ల రూపాయలను తీసుకున్నారు. ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం అని కాదు, అన్ని రాష్ట్రాలు తీసుకున్నాయి. చదవమంటే ఆ వివరాలు చదువుతాను, లేదంటే పేపర్ పంపమంటే పంపుతాను.

తమిళనాడు 56 వేల కోట్ల రూపాయలు, ఉత్తర్ ప్రదేశ్ 47 వేల కోట్ల రూపాయలు, బెంగాల్ 41 వేల కోట్ల రూపాయలు, కర్నాటక 38 వేల కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ 36 వేల కోట్ల రూపాయలు, ఈ విధంగా అన్ని రాష్ట్రాలు తీసుకున్నాయి. ఇది రాష్ట్రాలకు ఉండే హక్కు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు ఉన్నటువంటి హక్కు. ఏ రాష్ట్రం ఎంత తీసుకోవాలనేది ఆ రాష్ట్రాల యొక్క జిఎస్‌డిపి గ్రోత్ రేటు మీద మూడు శాతం వరకు తీసుకునే హక్కు ఉంటుంది. అందువలన ఇది వస్తుందా, రాదా అనే అనుమానం ఎవరికీ అవసరం లేదు. వందకు వంద శాతం, రాజ్యాంగపరంగా, రాష్ట్రాలకు కేంద్ర అనుమతితో సమకూర్చుకునే వనరు కనుక ఇది రాకపోవడం అనే అనుమానం అక్కర్లేదు. ఇది రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియానే మధ్యవర్తిగా ఉండి, రాష్ట్రాలకు ఈ డబ్బు వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అలాగే నాన్ ట్యాక్స్ రెవెన్యూ గురించి కూడా అడిగారు. ముప్పై వేల కోట్ల రూపాయలు మీరు సమకూర్చుకుంటామంటున్నారు, ఎట్లా తెస్తారన్నారు. ఒకటేమో ఫిస్కల్ డెఫిసిట్ 33 వేల కోట్లు ఎట్లా తెచ్చుకుంటారన్నారు. దాని గురించి వివరణ ఇచ్చాము. నాన్ ట్యాక్స్ 30 వేల కోట్లు ఎట్లా తెస్తారు, ఎన్నికలైపోయినాయి, పన్నులు పెంచుతారా అని మాట్లాడుతున్నారు. మొన్న మాట్లాడుతూ, మేము చెప్పింది ఏమిటంటే రాష్ట్రంలో అన్ని రకాల ఎన్నికలు పూర్తయిపోయినయి, పరిపాలన మీద పూర్తి స్థాయి దృష్టి పెట్టి, రాష్ట్రానికి రావలసిన ప్రతి రూపాయిని కూడా రాబట్టే ప్రయత్నం చేస్తామని చెప్పాను. కేంద్రం నుండి రావలసిన బకాయిలను కూడా రాబట్టే ప్రయత్నం చేస్తామన్నాము. అదే విధంగా దుబారా ఖర్చులను బాగా తగ్గించుకుంటాము. రాష్ట్రం యొక్క అంతర్గత వనరులను పెంచుకునే ప్రయత్నం చేస్తాము.

పరిపాలన మీద దృష్టి పెడతాము. వాణిజ్య పన్నుల శాఖలో చాలవరకు లిటిగేషన్లు, కేసులు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే కోర్టుల్లో కేసులు సంవత్సరాల తరబడి తేలకుండా నడుస్తుండడంతో, వాటిని

one-time settlement క్రింద తెచ్చుకునే ప్రయత్నం చేద్దామన్నారు. అదే విధంగా మైనింగు, ఇసుక. గత ప్రభుత్వాల కాలంలో ఇసుక మీద ఆదాయం సంవత్సరానికి పది కోట్లు, పన్నెండు కోట్లు వస్తే, ఈ రోజు 800, 900, 1000 కోట్ల రూపాయలు వస్తున్నాయి. ఆ విధంగా ఎక్కడెక్కడ అవకాశం ఉంటే అక్కడ ఆదాయం పెంచుకుంటున్నాము. మైనింగులో కూడా కొత్త పాలసీని తీసుకువచ్చి, పెద్ద ఎత్తున ఆదాయం పెంచుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది.

అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కోర్టు కేసులను పరిష్కరించడం కొరకు పేరున్న న్యాయవాదులను పెట్టి, సుప్రీం కోర్టులో కోకాపేట లాంటి విలువైన భూముల కేసులను కూడా రాష్ట్ర ప్రభుత్వం గెలిచే విధంగా చర్యలు తీసుకున్నారు. గతంలో ఎప్పుడూ ప్రభుత్వం కేసులు ఓడిపోవడం జరిగేది. కాని ఈ రోజు ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రయోజనాల కొరకు, వారే స్వయంగా కేసులను పర్యవేక్షించి, హైకోర్టులో, సుప్రీం కోర్టులో అనేక కేసుల్లో విలువైన భూములను గెలిచాము. దేవు వాటిని అమ్మడం ద్వారా మనం ఆదాయం పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ బడ్జెట్ ప్రసంగంలోనే చెప్పాము. నిరర్థకరమైన ఆస్తులు, రాజీవ్ స్వగృహ కావచ్చు, హౌజింగ్ బోర్డు కావచ్చు, డిల్ కావచ్చు, ఇలాంటి వాటిని అవసరమైతే తీసివేస్తాము. పేదల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం ఖర్చుపెడతామని చెప్పాము.

3.00 మ. అనవసరమైతే దుబారా ఖర్చును తగ్గించుకుని మైనింగ్, శాండ్ మైనింగ్ మరియు రెగ్యులర్ మైనింగ్‌లో మన ఆదాయాన్ని పెంచుకోవడం, ఇండస్ట్రియల్ లీజ్ ల్యాండ్స్‌ను రెగ్యులరైజ్ చేయడం ద్వారా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తాము. గతసారి గౌరవ ముఖ్యమంత్రిగారే బడ్జెట్ ప్రవేశ పెట్టారు. 1,36,000కోట్లు రాష్ట్ర సొంత ఆదాయం మరియు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేది మొత్తం కలిపి మన బడ్జెట్. పదివేల రూపాయలు మాత్రం భూముల అమ్మకం ద్వారా సాధిస్తాం. గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంటు, పంచాయతీ, మున్సిపల్, కో-ఆపరేటివ్ ఈ విధంగా వరుసగా ఎన్నికలు వచ్చాయి. అయినా కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు రాలేదు. రెవల్యూషన్ తగ్గింది. అయినప్పటికీ రమారమి 1,36,000కోట్ల రూపాయలు అంటే మన బడ్జెట్ చాలా దగ్గరగా ఉంది. మేము అనుకున్న విధంగా నాన్ ట్యాక్స్ రెవెన్యూ మీద ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించి దానిని కూడా మేము సాధిస్తాము. అందులో మీరేమీ అనుమాన పడాల్సిన అవసరం లేదు.

మీరు హైదరాబాదు నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏ విధంగా కడతారని గౌరవ శాసన సభ్యులు భట్టి విక్రమార్కగారు అన్నారు. హైదరాబాదు నగరంలో విలువైన భూములు అమ్ముతున్నారు. రేపు ఇళ్లు ఏ విధంగా కడతారని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నలువైపులా పేదలకు లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కడుతున్నారు. ఆ ఇళ్లు ఎక్కడ కడుతున్నామంటే, కోకాపేట, అమీన్‌పూర్, కొల్లూరులో కడుతున్నాము. కొల్లూరులో ఇళ్లు కడుతున్నామంటే, తెల్లాపూర్‌లో కట్టండని వారు అన్నారు. తెల్లాపూర్ పక్కనే ఉన్న కొల్లూరులో దాదాపు 25వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం కడుతోంది. హైదరాబాదు నలువైపులా చాలా విలువైన భూముల్లో కూడా అన్ని దిక్కులా పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు హైదరాబాదు నగరంలో కడుతున్నాము.

సొంత స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తామని అనారు. మరి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కొనసాగుతుందా అని గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు, రాజాసింగ్‌గారు అన్నారు. 2,72,763 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిని పూర్తి చేసే కార్యక్రమం కూడా కొనసాగుతోంది. లక్ష ఇళ్లు వారి సొంత స్థలాల్లో నిర్మించే కార్యక్రమం మరియు రెండూ కొనసాగుతాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం అంటేనే అవినీతి. పేద వాళ్ల ఇల్లు అంటేనే ఇరుకు గది. బాత్రూమ్, వంటగది, బెడ్‌రూమ్ ఈ విధంగా ఒకటి ఉంటే ఒకటి ఉండదు. చివరికి వారికి ఇచ్చేది అప్పులు, లంచాలు తప్ప ఒక సమగ్రమైన విధానమే లేదు. అందుకే

ఈరోజు ఒక్కరూపాయి కూడా పేదల మీద భారం లేకుండా ఆత్మ గౌరవంతో పేదలు బతికే విధంగా రూ.5,04,000లతో గ్రామీణ ప్రాంతంలో రూ.5,30,000లతో పట్టణ ప్రాంతంలోని పేదలు ఆత్మగౌరవంతో బతికే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. మీరు పేదల మీద మోపిన రూ.4వేల కోట్ల అప్పును ఈ ప్రభుత్వం మాఫీ చేసిందని తెలియజేస్తున్నాను. హైదరాబాదు నగరంలో నిర్మిస్తున్న లక్ష ఇళ్లను దృష్టిలో పెట్టుకుని, కొత్తగా సొంత స్థలాల్లో నిర్మిస్తున్న ఇళ్లను దృష్టిలో పెట్టుకుని రూ.10వేల కోట్లు హౌసింగ్ కోసం కేటాయించడం జరిగింది. కొంత ఆలస్యం జరిగినప్పటికీ, పేద వారి మీద భారం పడకుండా, అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనిర్మాణం ప్రభుత్వం చేస్తోంది. ఇప్పటికే సొంత స్థలాల్లో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే ఉద్దేశంతోనే 2020-21 బడ్జెట్‌లో రూ.10వేల కోట్లను కేటాయించుకోవడం జరిగింది.

మీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రానికి పరిశ్రమలే రాలేదు, పరిశ్రమల వృద్ధే లేదని వారు అన్నప్పుడు ఎంత బాధగా ఉంటుంది. భట్టి విక్రమార్కగారూ మీరు మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించి వెనక్కు తిరిగి చూస్తే, ఈ విధంగా మాట్లాడి ఉండేవారు కాదు. మేము కూడా ఇదే శాసనసభలో ఉన్నాము. ఇందిరాపార్కు వద్ద చేసిన ధర్నాల గురించి మర్చిపోయారా? ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వారానికి మూడు రోజులు పవర్ హాలీడేస్ ఉండేవి. మొత్తం పారిశ్రామిక రంగం కుదేలైపోయి, వెనుకబడి కార్మికులు రోడ్డు మీద పడే పరిస్థితి ఆరోజు వచ్చింది. ఆనాటి పవర్ హాలీడేస్‌తో పరిశ్రమలు మూత పడిన పరిస్థితి వచ్చింది. కానీ, ఈరోజు 24 గంటల విద్యుత్తు సరఫరాతో మూడు షిఫ్ట్‌ల్లో ఈ రాష్ట్రంలోని పరిశ్రమలు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని కార్మికులకు చేతి నిండా పని దొరికి ఓవర్ టైమ్ పేమెంట్ కూడా చేతికి అందుతుంది. ఆనాడు కార్మికులు రోడ్డు మీద పడి పిల్లల ఫీజులు, ఇంటి కిరాయి కట్టలేక రోడ్డు మీద పడేసే పరిస్థితి మీదైతే, ఈనాడు 2 నుండి 4 గంటల సమయం ఎక్కువ పని చేసి ఓవర్ టైమ్ పేమెంట్‌ను అందుకునే పరిస్థితిని పారిశ్రామిక రంగానికి కల్పించిందంటే, అది టిఆర్ఎస్ ప్రభుత్వమనే విషయాన్ని ఏ పారిశ్రామికవేత్తను అడిగినా, ఏ కార్మికుడిని అడిగినా చెప్తారు.

విద్యుత్తు బండ్ ప్రభుత్వం మీదైతే, రైతుబంధు ప్రభుత్వం మాది. మీరు ఆరోజు పరిశ్రమలకు గాని, రైతులకు గాని, గృహావసరాలకు గాని విద్యుత్తును అందించలేదు. ఈనాడు రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తును అందించి, 10వేల రూపాయల పెట్టుబడి సాయం చేసిన రైతుబంధు ప్రభుత్వం మాది.

ఐటి రంగంలో తెలంగాణ ప్రభుత్వం ఏం సాధించిందని సభ్యులు ప్రశ్నించారు. ఐటి రంగంలో ఏం సాధించిందో టి-హబ్ మనం ఇన్నోవేషన్‌ను భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచం హర్షించింది. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న టి-హబ్ కార్యక్రమాన్ని ఎన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. విదేశాల నుండి వచ్చిన వివిధ మంత్రులు కూడా మన రాష్ట్రానికి వచ్చి గౌరవ ఐటి మంత్రి కేటీఆర్‌గారిని అన్ని వేదికల మీద ప్రశంసించారు. ప్రపంచ వేదికల మీద మన హైదరాబాదు నగరం గురించి, హైదరాబాదు నగరంలోని పెట్టుబడుల గురించి వారు చేస్తున్న ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా హర్షించింది. కేంద్ర ఐటి మంత్రి స్వయంగా హర్షించిన విషయం పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో చూశాము. This is the concern of Telangana Government. కానీ, మీకది కనపడదు. ఐటి రంగంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో, ఎన్ని పెట్టుబడులు వచ్చాయో ఆయా లెక్కలు మొత్తం ఇవ్వగలుగుతాము.

హైదరాబాదు నగరం చుట్టూ, ఇండస్ట్రియల్ జోన్‌లే ఏర్పడలేదని మాట్లాడారు. హైదరాబాదు నగరం చుట్టూ ఈ ఐదేళ్ల కాలంలో కొత్తగా 43 ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి. రూ.1,25,578 కోట్ల ఇన్వెస్టిమెంట్స్ వచ్చాయి. 9,71,106 మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయి. హైదరాబాదు నగరం చుట్టూ ఏ ఐటి పార్కు ఎక్కడ వచ్చింది, ఏ ఉద్యోగికి ఎక్కడ ఉద్యోగం వచ్చింది, ఎంత భూమి ఇచ్చామనే విషయాలను కూడా చెప్పమంటే చెప్తాను. వారికి పంపిస్తున్నాను.

రెసిడెన్షియల్ పాఠశాలల విషయంలో కూడా సభ్యులు భట్టి విక్రమార్క గారు ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారు సత్యదూరమైన అవాస్తవాలను చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలలో కేవలం 3,02,000 మంది పిల్లలు మాత్రమే చదువుతున్నారని వారు చెప్పారు. ఆ విషయాన్ని వారిని కరెక్ట్ చేసుకోమని చెప్తున్నాను.

3.10 మ. కరెక్ట్ చేసుకోమని వారికి చెబుతున్నాను. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ స్కూళ్లలో 4,41,497 మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి 298 రెసిడెన్షియల్ స్కూళ్లు అరకొర వసతులతో ఉండేవి. దొడ్డు బియ్యం, పురుగుల అన్నం, నీళ్ల సాంబారును పిల్లలకు పెట్టేవారు. 298 రెసిడెన్షియల్ స్కూళ్లల్లో 1,45,254 మంది పిల్లలు చదివేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 671 గురుకులాలు ఏర్పాటు చేసి మొత్తం 969 రెసిడెన్షియల్ స్కూళ్లల్లో 4,41,497 మంది పిల్లలు చదువుతున్నారు. This is the growth. మీకు ఈ గ్రోత్ కనపడదు. గ్రోత్ అంటే ఇది కాదా? 298 రెసిడెన్షియల్ స్కూళ్లు 969 రెసిడెన్షియల్ స్కూళ్లుగా గ్రోత్‌ను సాధించాము. 1,45,254 ఉన్న పిల్లలు సంఖ్యను 4,41,497 పిల్లల సంఖ్య వరకు తీసుకుని పోయాము. ఈ గ్రోత్ మీకు కనపడడం లేదు, ప్రజలకు కనపడుతుంది కాబట్టే, వమ్మళ్నీ బ్రహ్మాండంగా గెలిపిస్తున్నారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించారని ప్రతిపక్షం వాళ్లు అన్నారు. నేను బడ్జెట్ స్పీచ్‌లో కూడా స్పెసిఫిక్‌గా చెప్పాను. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఆయా శాఖల ద్వారా కూడా విద్యారంగం మీద తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెడుతుందని బడ్జెట్‌లో చెప్పాను. వీళ్లు ఈ విధంగా మాట్లాడుతారనే బడ్జెట్ స్పీచ్‌లో స్పెసిఫిక్‌గా చెప్పాము. కానీ, వాళ్లు అది చూసుకోకుండా మళ్లీ అదే పాటను పాడుతున్నారు. ప్రతి బడ్జెట్‌లో మాట్లాడిన మాటలే వాళ్లు మాట్లాడారు.

పాఠశాల విద్యకు రూ.10421 కోట్లు, ఉన్నత విద్యకు రూ.1723కోట్లు కేటాయించాము. ఇది కాకుండా ఎస్‌సి, ఎస్‌సి, బిసి, మైనారిటీ అన్ని శాఖల ద్వారా రెసిడెన్షియల్ స్కూల్స్, ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్‌కోసం వివిధ కార్యక్రమాల ద్వారా విద్యారంగం అభివృద్ధి కోసం ఈ రాష్ట్రంలో మనం ప్రయత్నం చేస్తున్నాము. విద్యారంగం మీద మొత్తం కలిపి పెడుతున్న ఖర్చు 16450 కోట్ల రూపాయలు. కానీ, దురదృష్టవశాత్తు భట్టి గారు ఇవేవి చెప్పకుండా మీరు 1700 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెడుతున్నారని మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్ చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. మీరు ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. మలావత్ పూర్ణ అనే గిరిజన బిడ్డ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి తెలంగాణ యొక్క కీర్తి పతాకాన్ని ఎగరవేసింది. అంటే, అంత మంచి ఫెసిలిటీస్, ట్రైనింగ్‌లతో గొప్పగా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్వహిస్తున్నాము. చెప్పాలంటే ఇంకా చాలా వివరాలు ఉన్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి ఒకసారి వెళ్లి భోజనం తినండి. పిల్లలకు సెలవులు వస్తే సెలవుల్లో ఇంటికి వెళ్లము, రెసిడెన్షియల్ స్కూల్‌లోనే ఉంటాము అని చెప్పే దిశకు ఈ రోజు పిల్లలు చేరుకున్నారంటే వాళ్లకు ఎంత క్వాలిటీ ఫుడ్, ఎడ్యుకేషన్, అకామిడేషన్‌ను ఈప్రభుత్వం ఇస్తుందని అనడానికి ఇది ఒక ఉదాహరణ.

మూసీనది గురించి కూడా వారు ప్రస్తావించారు. ఏనాడైనా మూసీ నది గురించి మీరు ఒక్కసారైనా ఆలోచించి ఉంటే ఆ మూసీ నది పరిస్థితి ఆ విధంగా అయ్యేదా? మూసీనది ఆ రకంగా మారడానికి ఆ పాపం అంతా మీది కాదా? ఆ పుణ్యం అంతా మీది కాదా? మీరు చేసినటువంటి కంపును వదిలించడానికి, మీహాయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని పారద్రోలి మూసీనదిని మళ్లీ ఒక జీవ నదిగా స్వచ్ఛమైన నదిగా మార్చడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకుని ఈ బడ్జెట్‌లో నిధులు పెట్టి మీరు చేసిన తప్పులను సరిచేసేటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నాము. దాన్ని అభినందించాల్సింది పోయి అందులో కూడా మీరు కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. మూసీలో ఆక్రమణలు జరిగాయంటున్నారు. ఆక్రమణలు జరిగితే వాళ్లు ఎవరైనా సరే గౌరవ ముఖ్యమంత్రిగారు ఊరుకునేవారు కాదు. తప్పకుండా వాటన్నింటిని తొలగించి మూసీనదిని ప్రక్షాళన చేసి ప్రజలకు అద్భుతమైన కానుకగా ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఈ పాపం

అంతా మీదే అని అంటున్నాను. ఒకసారి మీరు ముందు చెంపలు వేసుకొని క్షమాపణ చెప్పండి, ఈ పాపం మేము చేశాము, మీరు మంచి పని చేశారు ధన్యవాదాలు అని క్షమాపణ చెప్పి ఏదైనా మాట్లాడితే చెల్లుతుంది. చేసిన పాపం చెప్పలేదు, చేసేదాంట్లో విమర్శలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

అధ్యక్షా, ఇరిగేషన్ మీద కూడా రెండు నాలుకలతో మాట్లాడారు. భట్టిగారు అదే మాట్లాడారు. శ్రీధర్‌బాబుగారు కూడా అదే మాట్లాడారు. ఒకమైపు ఏమంటారంటే, ప్రాజెక్టులు పెద్దఎత్తున ప్రారంభించారు, బడ్జెట్‌లో పదకొండు వేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టారు, ఈ ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి అవుతాయని అడిగింది వాళ్లే, మళ్లీ వాళ్లే అంటారు అప్పులు చేయవద్దు ప్రాజెక్టులకు నిధులు తేవద్దు, ప్రాజెక్టులు పూర్తి కావద్దు అని రెండూ వాళ్లే చెబుతున్నారు. అంటే అప్పులు చేయవద్దు, ప్రాజెక్టులు పూర్తి కావాలంటా మళ్లీ మరోవైపు ఏమంటారు బడ్జెట్‌లో పదకొండు వేల కోట్లు మాత్రమే పెట్టారు ఈ ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి అవుతాయి, ఈ నిధులు ఏ విధంగా సరిపోతాయని మాట్లాడుతారు. అంటే ఇది ద్వంద విధానం. వీళ్లు ఏమి మాట్లాడుతారో వాళ్లకు అన్నా ఐడియా ఉండాలి కదా ! ఇది మేమే అంటున్నాము, అది మేమే అంటున్నాము. మమళ్నీ చూస్తే టి.విలల్లో చూసే జనం నవ్వుకుంటున్నారు అని కనీసం వీళ్లు అనుకుంటారో లేదో?

ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కనుక రైతుకు నీరే ప్రాణాధారం. మనం ఎంత పెట్టుబడి సహాయం చేసినా, మనం ఎన్ని రకాల కార్యక్రమాలు చేసినా నీరు అనేది వ్యవసాయానికి ఒక జీవధారం లాంటిది. దీన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు గుర్తించారు. తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్‌లైన్ మీద జరిగింది. ఆ ట్యాగ్‌లైన్‌లో మొట్టమొదటిది అయినటువంటి నీళ్లు కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో తెలంగాణ యొక్క, న్యాయబద్ధమైన వాటాను ఈ రాష్ట్రానికి అందించాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి అయిన కేసీఆర్‌గారి పట్టుదల అని తెలియజేస్తున్నాను. దాని కోసం నిరంతరం శ్రమించారు. మెదడును కరగదీసి ఒక ఇంజనీరు లాగ రాత్రింబవళ్లు కష్టపడడం వల్లనే ఈ ప్రాజెక్టులు పూర్తి అయి, ఇందాక నేను చెప్పినట్లు వరి పంట ఎంత పండుతుంది, ఎండాకాలంలో ఎస్ఆర్ఎస్పి కాలువ ఎంత బ్రహ్మాండంగా పారి ఎంత బ్రహ్మాండాన్ని సృష్టిస్తుందో ప్రతిరోజు పత్రికల్లో మనం చూస్తున్నాము. అది చూసిన తర్వాత అయినా వీళ్లు ఆలోచించాలి.

2004-14వసంవత్సరం వరకు నీటిపారుదల రంగం మీద ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాలకు వారు పెట్టినటువంటి ఖర్చు లక్షా నలబై రెండు వేల ఏడు వందల తొంబై రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. తెలంగాణకు వాళ్లు ఖర్చు పెట్టకనే పోయేవారు. ఇందాక నేను చెప్పినట్లు కేవలం పలకలు, శంకుస్థాపనలే చేసేవారు. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత లక్షా ఇరవై కోట్లకు పైగా ఐదున్నర సంవత్సరాలలో ఖర్చుపెట్టాము. ఎటువంటి అనుమానాలు, భ్రమలు మీరు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. నీటిపారుదల ప్రాజెక్టులు - it is a capital expenditure ప్రభుత్వం దీని మీద అవసరమైతే కొత్తగా అప్పులు తెచ్చి ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా నీళ్లు అందిస్తాము. అందులో ఈ ప్రభుత్వం వెనుకకు పోదు. మీరు ఎటువంటి అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదు.

ఎన్నికలప్పుడే మీరు రైతుబంధు ఇస్తారని భట్టిగారు మరో మాట మాట్లాడారు. పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగానే అనిపిస్తుందనే ఒక సామెతను పెద్దలు చెప్పేవారు. హుజూర్‌నగర్ ఎన్నికలప్పుడే మీరు రైతుబంధును ఇచ్చారని వాళ్లు అన్నారు. అసలు అటువంటి ఆలోచన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉంటుందా? ఇందాక రాజాసింగ్‌గారు కూడా అదే మాటను మాట్లాడారు. మేము సభలో ఎప్పటి నుంచో ఉన్నాము. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉన్నాము, రోశయ్యగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉన్నాము ఇంత బ్రాడ్‌గా అధికార పక్షం ప్రతిపక్షం అనే తారతమ్యం లేకుండా అందరిని సమానంగా చూసిన మొదటి ప్రభుత్వం మొదటి

ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని చెబుతున్నాను. ఈ సభలో నేను చూశాను. డి.కె.అరుణగారు ఈ సభలో లేరు. ప్రతిపక్షం నుంచి లేచి ఏసిడిపిలో మూడు కోట్ల రూపాయలు మీ ఎంఎల్ఏలతోపాటు మాకు కూడా ఇవ్వాలని అడిగితే, మేము ఇక్కడ మంత్రులము వద్దు వద్దు అని అంటున్నాము, కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు లేచి హుందాగా yes, మీకు కూడా ఇస్తామని చెప్పడం జరిగింది.

మిషన్‌కాకతీయ కార్యక్రమం చేపడితే టిఆర్ఎస్‌పార్టీ ఎమ్ఎల్ఏల చెరువులు మాత్రమే పునరుద్ధరణ చేయలేదు. రాష్ట్రంలోని ప్రతి చెరువు, ప్రతిమండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి నియోజకవర్గంలో పునరుద్ధరణ జరగాలని, నలభై ఆరు వేల చెరువులను పునరుద్ధరణ చేయడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా టిఆర్ఎస్ ఎమ్ఎల్ఏ నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చామా? రాష్ట్రంలోని ప్రతి మారు మూల గూడెంకు, తండాకు, ప్రతి పల్లెకు త్రాగు నీరు ఇవ్వాలని బ్రాడ్‌గా రాష్ట్ర యూనిటీ గురించి ఆలోచించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. మీలాగ సంకుచిత ధోరణులు మాకు లేవు.

3.20 మ. | సభ్యులు రాజాసింగ్‌గారు మరియు భట్టి విక్రమార్క గారు ఈనాడు కళ్యాణలక్ష్మి చెక్కులు పంచుతున్నారు. రైతుబందు కార్యక్రమం గురించి కూడా మొన్న చెప్పడం జరిగింది. రూ.25,000 లోపు రుణాలు ఉన్న రైతులకు ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెలలోనే నేరుగా మా ఎంఎల్ఏల ద్వారా చెక్కులు ఇస్తామని చెప్పాం. మా శ్రీధర్‌బాబు గారు కూడా చెక్కులు పంచవచ్చు. కాని శ్రీధర్‌బాబు గారి నియోజకవర్గానికి మా రాజన్న వచ్చి చెక్కులు పంచడు. గౌరవ ఎంఎల్ఏలు వారి వారి నియోజకవర్గాల్లో చెక్కులు పంచాలని చెప్పాం. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంఎల్ఏలను సర్టిఫై చేయమని అన్నారు. వచ్చిన దరఖాస్తును వెరిఫై చేసే దాంట్లో ఎంఎల్ఏలను భాగస్వాములను చేశాం. మీ నియోజకవర్గాలలో సర్టిఫికేషన్ చేసే అధికారం ఇవ్వలేదా? మీ ఎంఆర్ఓలు, ఆర్‌డిఓలను పంపిస్తే, మీరు వెరిఫై చేసి, ప్రతిపక్ష ఎంఎల్ఏలు ఉన్నా, ఆ గౌరవాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

راجا سنگھ صاحب، آپ صحیح نہیں کر رہے ہیں کیا؟ ایسا کرنے کے بعد آپ سی ایم صاحب کو اس طرح کیسے کہہ سکتے ہیں؟ آپ کو یہاں پر معافی مانگنی چاہئے۔ ہر اسکیم کو دیکھئے، چاہے وہ رتی کی سرپرائی ہی کیوں نہ ہو۔ آن بر تی کی سرپرائی کیا صرف گجویل اور سدی پیٹ میں ہو رہی ہے؟ کیا آپ کے پاس بھی چوبیس گھنٹے بر تی سرپراہو نہیں کی جا رہی ہے؟ حکومت کی جانب سے تلنگانہ کے ہر علاقے میں کسانوں کے لئے آن چوبیس گھنٹے بر تی سرپراہو کی جا رہی ہے۔ ایسا نہیں ہے کہ ہم صرف گجویل کے کسانوں کو دے رہے ہیں اور مدھیرا کے کسانوں کو نہیں دے رہے ہیں۔ ہم سب ہی کسانوں کو دے رہے ہیں۔

గౌరవ ముఖ్యమంత్రిగారు మూడున్నర కోట్ల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్‌గా ఉంచే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. అలాంటి ముఖ్యమంత్రి గారి గురించి, ఈ ప్రభుత్వం గురించి ఎవరైన మాట్లాడితే, ప్రజలలో మీకు కొద్దో, గొప్పో గౌరవం ఉంటే అది డీలయిపోతుంది. కొద్దిగా ఆలోచించుకొని, చూసుకుని మాట్లాడితే మంచిదని ఈ సందర్భంగా వారికి సూచన ఇస్తున్నాను. భట్టిగారు ఎన్నికల సమయంలో రైతుబందు పథకాన్ని ఇచ్చామని అంటున్నారు. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా, అసలు మేము ఎన్నికల సమయంలో చెప్పామా అధ్యక్షా? ఎన్నికలలో చెప్పకపోయినా ఈ రాష్ట్రం యొక్క పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రైతు లక్షాధికారి కావాలి, అప్పుల ఊబిలోంచి బయటికి రావాలని స్వయంగా ముఖ్యమంత్రి గారి మదిలో నుంచి ఆలోచన చేసి ఇవ్వాళ రైతుబందు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

2019వ సంవత్సరం వానాకాలంలో ఈ పథకానికి రూ.5,235కోట్లు ఇచ్చాం. అదే సంవత్సరం యాసంగిలో రూ.5,244కోట్లు ఇచ్చాం. ఈ ఆర్థిక సంవత్సరానికి రైతుల కోసం ఈ పథకం క్రింద రూ.12,000కోట్లు బడ్జెట్‌లో పెట్టుకుని నిన్నటి వరకు రూ.10,805 కోట్లు విడుదల చేయడం జరిగింది. నాకు బాగా గుర్తు ఉంది. ఆర్థికమంత్రిగా మా రెవ్యూ మీటింగు జరుగుతూ ఉంటే, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా ఫైనాన్స్ సెక్రటరీ గారికి ఆదేశాలిచ్చారు. రైతులకు రూ.12,000కోట్లు ఇవ్వాలని చెప్పాం, నువ్వు ఎక్కడా తగ్గించుకున్నా గాని, రైతుబంధు కార్యక్రమం క్రింద రైతులకు ఇచ్చే రూ.12,000 కోట్లలో ఒక్క రూపాయి కూడా తగ్గించడానికి వీలు లేదని వారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. That is the concern of this Government. That is the concern of our

Chief Minister. ఇవ్వాళ ఆ పథకానికి రూ.12,000కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెడితే, రూ.10,805కోట్లు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు మిగతా రూ.1,1095కోట్లు ఒక్కపైసా కోత లేకుండా ఇచ్చిన హామీ ప్రకారంగా మొత్తం రూ.12,000కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో రైతుబందు కార్యక్రమం క్రింద అందజేస్తాం. శ్రీధర్‌బాబు గారు బడ్జెట్ చదివారని అనుకున్నాను. వారు మళ్లీ మాట్లాడుతూ, కొత్త పాసుబుక్కులు వచ్చాయి అవి అందరికి రావాలి, బడ్జెట్‌ను పెంచాలని చెప్పారు. అది ఆల్‌రెడీ ప్రభుత్వం గుర్తించింది. మీరు ఒకసారి బడ్జెట్ బుక్‌ను తీసి చూడండి. అందులో స్పష్టంగా చెప్పడం జరిగింది. కొత్త పాసుబుక్కులు వచ్చాయి కాబట్టి రైతుబందులో పెరిగిన లబ్ధిదారులను దృష్టిలో పెట్టుకుని గత సంవత్సరం రూ.12,000కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టుకుంటే ఈ సంవత్సరం అదనంగా రూ.2,000 కోట్లు పెంచి, మొత్తం రూ.14,000 కోట్లు ప్రతిపాదిస్తున్నామనే విషయాన్ని స్పష్టంగా బడ్జెట్‌లో చెప్పిన తరువాత కూడా రైతుబంధు పథకానికి నిధులు పెంచాలని శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతున్నారు, మాకైతే అర్థం కాలేదు. మీరు ఏమైనా మాట్లాడండి, మా కన్సర్న్ మాది. ప్రజలకు మేము జవాబుదారిగా ఉంటాం. ప్రజలు మాకు అవకాశమిచ్చారు. వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. మీరు కొన్ని అవాస్తవాలు, గోబెల్స్ ప్రచారం చేసినా, మీరు విన్నా, వినకపోయినా ప్రజానీకానికి మాత్రం క్లారిఫై చేయవలసిన బాధ్యత ఈరోజు మాకు ఉంది.

భట్టిగారు దయచేసి ఒక్క మాట గుర్తు పెట్టుకోండి. మేము మీలాగా ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, తరువాత మరచిపోయే వాళ్లం కాదు. ఎందుకంటే మీరు 2004, 2009 యొక్కమ్యానిఫెస్టోను తీసి చూడండి. ఆ మ్యానిఫెస్టోలో మీరు ఏం చెప్పారు. అందులో ఒక్కటైనా అమలు చేశారా? 2009 మ్యానిఫెస్టోలో చెప్పి గద్దెనెక్కి ఒక్కటి కూడా అమలు చేయని వారు మీరైతే ఎన్నికలలో చెప్పకపోయినా ప్రజా సంక్షేమమే మా ధ్యేయంగా ఒక మానవీయ కోణంలో ప్రజల అవసరాలను గుర్తించి అమలు చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. దయచేసి ఇలాంటి గోబెల్స్ ప్రచారాలను, అవాస్తవాలను శాసనసభను వేదికగా మా మీద బురద చల్లే ప్రయత్నం చేయకండి. ఆ బురదలో మీరే పడతారు. మీరు అలా మాట్లాడటం వల్ల నేను ఇవన్నీ చెప్పవలసి వస్తుంది. ఇవన్నీ మేము ప్రజలకు చెప్పుకోవలసి వస్తుంది. ఈరోజు మీరు డిఫెన్స్‌లో పడే పరిస్థితి వస్తోంది.

ఎన్నికల సమయంలో మేము కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్ ఇస్తామని చెప్పామా? ఇవన్నీ కూడా ఎన్నికలలో చెప్పకపోయినా రైతు, ప్రజా క్షేమం కోసం చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. దయచేసి ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేసే ముందు ఒకసారి ఆలోచించి మాట్లాడాలని కోరుతున్నాను. ఇక మిషన్ భగీరథ. ఇదీ అదే కథ. పాడిందే పాట పాచి పళ్ల దాసరిగా ప్రతిసారి ఇదే మాట్లాడతారు. ఇవ్వాళ మిషన్ భగీరథ క్రింద అద్భుతంగా ప్రభుత్వం పని చేసింది. రికార్డు సమయంలో పని చేశాం. ఇవ్వాళ మనం ప్రవేశపెట్టిన పథకం యావత్తు దేశం కొనియాడుతోంది.

ఈరోజు బడ్జెట్‌లో డబ్బులు పెట్టి దేశమంతా ఇలాంటి కార్యక్రమం చేస్తామని కేంద్ర ప్రభుత్వం, భారతదేశమంతా హర్షిస్తుంటే, ఒక తెలంగాణ బిడ్డగా, ఒక శాసన సభ్యుడిగా మనం గర్వపడాల్సింది పోయి విమర్శించడం సిగ్గు చేటు. ఇవ్వాళ తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలబడిందని తెలంగాణ ప్రజలందరూ ఆనందపడుతూ ఉంటే, అక్కా చెల్లెల్లు ఆ నీళ్లు తీసుకుని ఎంతో సంతోషంగా ఉన్నారు. మేము ఊర్లకు వెళితే, అక్కడ బోరింగులు కొట్టి చేతులు నొప్పులు పడుతున్నాయి బిడ్డ, ట్యాంకర్ల వెనక బిందెలు మోసి నేను ముందా, నువ్వు ముందా అని బిందెలతో కొట్లాడుకుంటే, వాటికి సొట్టలు పడుతుండేవి. ఇవ్వాళ ఆ బాధలు లేవు, ఇంటింటికి నీళ్లు వస్తున్నాయి. ఆ నీళ్ల బిందెలో కేసీఆర్ మొఖాన్ని చూస్తున్నాం, ప్రతి నీళ్లలో మాకు కేసీఆర్ కనపడుతున్నాడని ప్రజలు చెబుతూ ఉంటే, పాపం మా కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. మంచిని

మంచి అనగలిగే కనీస ఇది కూడా మీకు లేకపోవడం నిజంగా దురదృష్టకరం, బాధకరం. ఇక మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను. మీరు ఏమైనా చెప్పండి. మేము మాత్రం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజలకు ఇచ్చిన మాట కోసం పని చేసుకుంటూ వెళతాం.

అధ్యక్షా, ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్ గురించి కూడా వారు మాట్లాడారు. నేను నిజంగా ఏమనుకున్నానంటే, భట్టిగారు మమ్మల్ని తప్పకుండా హర్షిస్తారని అనుకున్నాం. ఒక దగ్గరైనా మమ్మల్ని మెచ్చుకుంటారేమోనని ఆశపడ్డాం. ఎందుకంటే, ఒక దళిత బిడ్డ, కొద్దిగా కన్సర్న్ ఉన్నటువంటి వారు. అనుభవం ఉన్నటువంటి వారు కాబట్టి తప్పకుండా ఈ విషయంలో మమ్మల్ని మెచ్చుకుంటారని అనుకున్నాం. ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్‌లో లాస్ట్ టైం ఆర్థిక మాంద్యం ఉన్నది. మనం బడ్జెట్‌ను తగ్గించుకున్నాం. నిజానికి ఇన్సెంటివ్స్‌లో ఒక్క రూపాయి కోత పెట్టలేదు. గౌరవ పారిశ్రామిక మంత్రి కేటీఆర్ గారు ఒకరోజు మీటింగులో కూర్చుని మాతో మాట్లాడుతూ, చిన్న చిన్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో ఇబ్బంది పడుతున్నారు. వారు తట్టుకోలేక పోతున్నారు. పెద్ద పారిశ్రామిక వేత్తలకు ఒక సంవత్సరం లేటు అయిన పరవాలేదు. బడ్జెట్‌లో ప్రవేశపెట్టక పోయినా కూడా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్ విడుదల చేయాలని కోరితే, మేము అత్యవసరంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని,ఆ నిధులను ఇతర శాఖల నుండి సమకూర్చుకుని, మొన్న ఆర్థిక సంవత్సరంలో రూ.339 కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరిగింది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

మా దళిత బిడ్డలు, గిరిజన బిడ్డలు మా కన్సర్న్. ఇవ్వాళ 4,197 ఎస్సీలకు, 2,741 ఎస్టీలకు మొత్తంగా 6,938 ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.339కోట్లు ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్ విడుదల చేశాం. This is our concern. పెద్ద పెద్ద బడా పారిశ్రామికవేత్తలకు కాదు, మా కన్సర్న్ ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న దళిత, గిరిజన పారిశ్రామివేత్తలు మా ప్రయారిటీ అని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. That is our priority. నిధులు తక్కువ ఉన్నా వారిని పైకి తీసుకురావాలని ఈ ప్రభుత్వానికి ఉన్న కన్సర్న్ అధ్యక్షా. దానిమీద కూడా ఆరోపణలు చేస్తామంటే ఎట్లా? ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.339కోట్లు ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్ ఇవ్వడం మీకు ఇష్టం లేదా? చెప్పండి.

ఉద్యోగ నియామకాల గురించి వారు మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న కూడా దీని గురించి సభలో స్పష్టంగా క్లారిఫై చేశారు. మళ్లీ చెబుతున్నాను ఈ గోబెల్స్ ప్రచారం మానేయండి. మీకు క్లారిఫికేషన్స్ కావాలంటే ఇక్కడే అడగండి, తప్పకుండా ఇస్తాం. కాని గోబెల్స్ ప్రచారం చేయడం వల్ల, మీ సంఖ్య ఎలా పడిపోయిందో మీకే తెలుసు. ఉన్న సంఖ్య కూడా పడి పోతుందేమో చూసుకోండి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 1,50,260 ఉద్యోగ నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

3.30 మ. ప్రభుత్వం 1,50,260 ఉద్యోగాల నియామకానికి అనుమతి ఇచ్చింది. అందులో 1,32,889 ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయడమైనది. దానిలో 1,23,075 ఉద్యోగాల నియామకాల ప్రక్రియ పూరైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 1,23,075 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇంకా 27,135 ఉద్యోగాల నియామకాల ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. త్వరలోనే వాటిని కూడా పూర్తి చేసి 27,135 మందికి ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుంది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత యూనివర్సిటీలలో నియామకాలకు అనుమతే ఇవ్వలేదు, నియామకాలు చేయలేదు. అని కూడా గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. సమయ తక్కువగా ఉంది కనుక బ్రాడ్‌గా చెప్పే ప్రయత్నం చేస్తాను. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 242 ఉద్యోగాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది. అందులో 181 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. అదేవిధంగా కొండాలక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయం 107 ఉద్యోగాలకు అనుమతి ఇచ్చాము. దానిలో 40 ఖాళీలను భర్తీ చేయడమైనది. ఉస్మానీయ యూనివర్సిటీలో 415 ఉద్యోగాలకు అనుమతి ఇచ్చాము. కాకతీయ యునివర్సిటీకి 136, జెఎన్‌టీయు

విశ్వవిద్యాలయానికి 186 నియామకాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే దీనిలో దేశవ్యాప్తంగా ఒక ఇబ్బంది వచ్చింది. విశ్వవిద్యాలయాల నియామకాలను డిపార్ట్‌మెంటు వారిగా చూడాల్నా, యూనివర్సిటీ వారిగా చూడాల్నా అని అలహాబాద్ హైకోర్టులో ఒక కేసు నమోదు అయింది. దాని వల్ల ఈ నియామకాల ప్రక్రియ అగిపోయింది. అలహాబాద్ హైకోర్టు తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని పార్లమెంటులో ఈ మధ్య కాలంలో తీసుకురావడం జరిగింది. ఆ విషయంలో క్లారిటీ వచ్చింది కనుకా త్వరలోనే నియామకాల ప్రక్రియ పూర్తి అవుతుంది. ఆల్‌రెడీ కొన్ని చేశాము. మిగతా వాటిని కూడా కేంద్ర చట్టం అనుగుణంగా నియామకాల ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ప్రభుత్వం నియామకాలకు అనుమతే ఇవ్వలేదనే విధంగా మాట్లాడారు. ప్రభుత్వం నియామకాలకు సబంధించి అనుమతులు ఇచ్చిన పూర్తి వివరాలు గౌరవ సభ్యులకు నేను పంపిస్తాను.

గౌరవ సభ్యులు పౌల్ట్రీ రంగం గురించి కూడా మాట్లాడారు. అసలు పౌల్ట్రీ రంగం గురించి మీరు గతంలో ఎన్నడైన ఆలోచన చేశారా? తెలంగాణలో పౌల్ట్రీ రంగం అనేది అతి పెద ఇండస్ట్రీ. తెలంగాణ అవసరాలతోబాటు దేశంలోని అనేక రాష్ట్రాల అవసరాలకు మన పౌల్ట్రీ తీర్చుచున్నది. దేశంలో తెలంగాణ రాష్ట్రం పౌల్ట్రీ రంగం నెం.1 స్థానంలో ఉంది. ఇది తెలంగాణ రాష్ట్రం యొక్క వృద్ధి రేటును, తలసరి ఆదాయాన్ని పెంచడంలో పౌల్ట్రీ కూడా కాంట్రిబ్యూట్ చేస్తుంది. కొన్ని వేల మందికి పౌల్ట్రీ రంగం కొన్ని వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. అలాంటి పౌల్ట్రీ రంగాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. పౌల్ట్రీ రంగానికి విద్యుత్తు టారీఫ్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు సబ్సిడి ఇచ్చారు. పౌల్ట్రీ రంగాన్ని కాపాడుకోవడానికి మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలు ఇచ్చాము. మనం ఒక నాలుగు లక్షల టన్నులు ఇస్తే అందులో రెండు లక్షల టన్నులు రైతాంగానికి, కొన్ని ఇంటిగ్రెషన్ యూనిట్లకు ఇచ్చారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ సబ్జెక్ట్ కాదు. రైతులందరి ఇచ్చిన తరువాత మిగిలిన మక్కలను ఇంటిగ్రెషన్ యూనిట్లకు ఇచ్చాము. ఇంటిగ్రేషన్ యూనట్ వారు ఫీడ్ తయారు చేసి తిరిగి రైతులకే ఇస్తారు. ఇంటిగ్రేషన్ యూనిట్లు బలంగా ఉంటేనే పౌల్ట్రీ యూనిట్లు స్ట్రాంగ్‌గా ఉంటుంది. రైతు బలంగా ఉంటేనే పౌల్ట్రీ రంగం బలంగా ఉంటుంది. దాని గురించి మాట్లాడుతూ మీరు కోడి గుడ్ల మీద ఈకలు పీకే ప్రయత్నం చేశారు. ఇంకా పూర్తి వివరాలు కావాలంటే గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు ఒక పౌల్ట్రీ రైతు వివరాలన్ని మీకు స్పష్టంగా చెబుతారు.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు అడిగిన ప్రశ్నలలో చాలా వాటికి సమాధానం వచ్చాయి. వారు గౌరవ శాసన సభ్యులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. మూసి ప్రాజెక్టు డిజైన్ గురించి మాట్లాలాడాలన్నారు. జీహెచ్‌యంసి సవరణ చట్టం గురించి గౌరవ శాసన సభ్యులతో వేరు వేరు సమయాల్లో మీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గౌరవ మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ గారు తప్పకుండా గౌరవ శాసన సభ్యులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. మున్సిపల్ పద్దు మీద చర్చ జరిగినప్పుడు పూర్తి వివరాలు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులు కొన్ని సూచనలు కూడా చేశారు. ఉర్దూ డియస్సీ జరపాలని. పాఠ్యపుస్తకాలను సకాలంలో ఇవ్వాలని. ఇలాంటివాటిని తప్పకుండా ఆయా శాఖలకు తగిన ఆదేశాలు ఇచ్చి మీరు ఇచ్చిన సూచనలు, మీ అలోచనలను ప్రభుత్వం వీలైనంత వరకు అమలు చేస్తుంది.

గౌరవ సభ్యులు రాజాసింగ్ గారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎంత నిధులు ఇచ్చిందనే విషయాలను అడిగారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇవ్వాల్సిన జీఎస్టీ బకాయిల్లో 933కోట్ల రూపాయల కేంద్రం నుంచి రావాలి. తమరు ఇప్పిస్తానని చెప్పారు కదా వెళ్లి తీసుకురా. ఐజీఎస్టీలో 2812కోట్ల రూపాయలు రావాలి. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కార్యక్రమాలకు మేము అడగడమే కాకుండా నీతిఆయోగ్ వారు కూడా 24 కోట్ల రూపాయలు ఇవ్వమని కేంద్రానికి సిఫారసు చేసింది. 24రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు. అదేవిధంగా వెనకబడిన జిల్లాలకు 450కోట్ల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర విభజన చట్టంలో

పొందుపరచబడింది. చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయలను కూడా ఇవ్వలేదు. 2019-20వ సంవత్సరం ట్యాక్స్ డెవల్యూషన్ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి 4595కోట్ల రూపాయలు తగ్గించారు. ట్యాక్స్ డెవల్యూషన్ తగ్గించడమే కాకుండా, అప్పు తెచ్చుకోమ్మని ఉచిత సలహా ఇచ్చారు. 1435 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి అనుమతి ఇస్తున్నాం. హక్కుగా రావాల్సిన వాటాను ఇవ్వకుండా అప్పు తెచ్చుకోమ్మని మీ కేంద్ర ప్రభుత్వం చెప్పింది. హైదరాబాదు సహా ఆరు మెట్రో నగరాలకు గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా లెటర్ రాశారు. అనేక సార్లు స్వయంగా కలిసి విజ్ఞప్తి చేస్తే ఆరు నగరాలకు ఇవ్వలేదు, హైదరాబాదు నగరానికి ఒక్క రూపాయి అదనంగా ఇవ్వలేదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా చాలా సంవత్సరాల తరువాత భారతీయ జనతా పార్టీ వారికి అధికారం వచ్చింది. దేశాన్ని నడిపే విషయంలో మేము చాలా స్పష్టంగా చెప్పాము. కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ వారి మీద ఉన్న కోపంతో భారతీయ జనతా పార్టీని గెలిపించారు. వీరు చాలా గొప్పవాళ్లని గెలిపించలేదు.

3.40 మ. బిజెపి వాళ్లు గొప్పవాళ్లని గెలిపించలేదు. యుపిఏ గవర్నమెంటు మీద వచ్చిన విసుగుతో, వీళ్లు దాంట్లో ఎంటరై మేమేదో చేస్తామని చెబితే నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారు. ఇదొక దేశం. కొన్ని విషయాలు చెబితే బాధ కలుగుతుంది.

کتنے آئے بولو۔ کتنے کس کے باپ کے آئے؟ یہ ملک ہر کسی کا ہے۔

మన రాజ్యాంగాన్ని రచించిన, దేశానికి ఒక మార్గాన్ని నిర్దేశించిన రాజ్యాంగ నిపుణులు ఒక పద్ధతిని పెట్టారు. ఆ సిస్టంలో దేశ పాలన జరుగుతోంది. బిజెపి వాళ్లు చిన్న నాయకుడి నుంచి ఈదేశ హోం మినిస్టర్ వరకు, రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా, లేదా ఢిల్లీలో కూర్చొని, దురదృష్టమేమంటే కొన్నిసార్లు పార్లమెంటు ద్వారా మాట్లాడుతూ మేము ఇచ్చాం, మేము ఇచ్చామని చెబుతున్నారు. మీరెవరు ఇవ్వడానికి? ఇప్పటికే ఇక్కడ అనేకసార్లు చెప్పాం. ఒక సందర్భంలో నాకు తిక్కరేగి హోంమినిస్టర్‌ను క్షమాపణ చెప్పమని డిమాండు చేయవలసివచ్చింది. నేను చెప్పే లెక్క తప్పయితే నేను రిజైన్ చేస్తానని కూడా చెప్పడం జరిగింది. దేశంలో ట్యాక్సులు ఎవరు వసూలు చేయాలి, వసూలైన పన్నుల విభజన ఎలా జరగాలన్నది రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పారు. మన సొంత పనరులు, సొంత రాబడులు పోను .. అదృష్టం బాగలేక దానికి సెంట్రల్ డెవల్యూషన్స్ అనే పేరు పెట్టారు. అది సెంట్రల్ డెవల్యూషన్స్ కాదు, మన్ను కాదు. కేంద్రం వసూలు చేసే కొన్ని రకాల పన్నులలో రాష్ట్రాల వాటా ఉంటుంది. ఆ వాటా భిక్షగా వచ్చింది కాదు. రాజ్యాంగపరంగా అన్ని రాష్ట్రాలకు, కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా ఇవ్వవలసిందే. Unfortunately, that is termed as "Central devolutions". It is not a Central devolution at all. It is a share of States in the taxes collected by the Government of India. Central Excise కావచ్చు, ఇన్‌కమ్ ట్యాక్స్ కావచ్చు, ఆ పన్నులు వసూలు చేసే బాధ్యత మాత్రం కేంద్రానికి ఇచ్చారు. యుపిఏ గవర్నమెంటులో చిదంబరం గారు ఆర్థిక మంత్రిగా ఉన్నపుడు, అలాగే అరుణ్‌జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్నపుడు ముందుకొచ్చి, జిఎస్‌టి వల్ల దేశానికి పెద్ద ప్రయోజనం వస్తుందని, ప్రపంచంలో ప్రోగ్రెస్ అయిన చాలా దేశాలు దీన్ని ప్రవేశపెట్టాయి, మనం కూడా ప్రవేశపెట్టాలని మాట్లాడి జిఎస్‌టి తెచ్చారు. గతంలో చిదంబరం గారు సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ తెచ్చి వేల కోట్ల రూపాయలు రాష్ట్రాలకు ఎగబెట్టారు. అది వాళ్లకు కూడా తెలుసు. ఈరోజు వీళ్లు జిఎస్‌టి తెచ్చి, అందులోంచి రాష్ట్రాలకు కూడా ఇస్తామని చట్టంలో పెట్టారు. చిదంబరం ఎగబెట్టిన విషయాన్ని చూపించి, మేము దీన్ని నమ్మమని మేము, ఈటల రాజేందర్ అందరమూ ఢిల్లీకి వెళ్లి బల్ల గుద్ది చెప్పాము. మేము మిమ్మల్ని, కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మం, చట్టంలో పొందుపరచినట్లయితే నమ్ముతామని చెప్పాం. ఐదు సంవత్సరాల వరకు 14 శాతం బెంచ్‌మార్కుగా నిర్ణయించి, దాని కంటె తక్కువ వస్తే ఆ లాస్‌ను రీయింబర్స్ చేస్తాం, భర్తీ చేసామని చట్ట రూపేణా అన్ని రాష్ట్రాలకు ఇచ్చిన హామీ అది. దానికే దిక్కులేదు, అది ఇవ్వడం లేదు. కేంద్రంలో యుపిఏ గవర్నమెంటున్నా, ఏ గవర్నమెంటున్నా కూడా డెవల్యూషన్స్‌ను ఎప్పుడూ తీసేయలేదు. ఇది ప్రజలకు తెలియాలి కాబట్టి

చెబుతున్నాను. కేంద్ర బడ్జెటులో సూచన చేస్తారు. ఇదిగో తెలంగాణకు ఇంత, కర్నాటకకు ఇంత, వెస్ట్ బెంగాల్‌కి ఇంత, ఢిల్లీకి ఇంత అని మెన్షన్ చేస్తారు. దాని మీద ఆధారపడి రాష్ట్రప్రభుత్వాలు నడుస్తాయి. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వాన్ని నమ్ముకుంటే శంకరగిరి మాన్యాలకు పోయే పరిస్థితి, భయంకరంగా ఉంది. డెవల్యూషన్స్ క్రింద వచ్చే నిధులతో ఉద్యోగుల జీతభత్యాలు ఇస్తాం, ఆల్‌మోస్ట్ ఫస్ట్‌కల్లా ఇస్తాం. అదేమీ కంపల్సరీ కాదు, ప్రిస్టేజ్ ఇష్యూ కాదు కానీ ఇస్తాం. పాపం వాళ్లకి బిల్స్ ఉంటాయి, పేమెంటు పోవాలని ఇస్తాం. అది అరేంజ్‌మెంటు చేసిన తర్వాత మిగతా ఖర్చులు చూస్తాం. ఇది మన రాష్ట్రంలో జరిగే రొటీన్ పద్ధతి. సెంట్రల్ డెవల్యూషన్స్ అన్నది ఖచ్చితంగా, ఠంచన్‌గా మన రాష్ట్ర ఖాతాలో ఆర్‌బిఐ ద్వారా జమ అవుతుంది. కానీ ఇప్పుడు అది కూడా దిక్కులేదు, రావడం లేదు. సుమారు రూ.3900 కోట్ల పైచిలుకు మనకి బడ్జెటులో ఇచ్చిన కమిట్‌మెంటు. కాగితాలు కూడా మీకు పంపిస్తాను, సభ్యులందరికీ సర్క్యులేట్ చేస్తాం. అది ఇవ్వలేదు. ఇవ్వకపోగా, ఇంతకు ముందు ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పినట్లు, ఇంకొక రూ.1400 కోట్లు అప్పు తెచ్చుకోవడానికి మీకు అనుమతి ఇస్తామని అంటున్నారు. అంటే మన చేతిని తీసి మన నెత్తిమీదే పెడుతున్నారు. క్యా ఆయా అంటే ఏ ఆయా. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చేది రెండే రెండు. కేంద్రం వసూలు చేసే పన్నులలో రాష్ట్రాలకు విధిగా, రాజ్యాంగవిహితంగా ఇవ్వవలసిన వాటా ఇచ్చి తీరవలసిందే. అందులో కేంద్ర మెహర్బానీ ఏమీ లేదు. రాష్ట్రంలో అనేక స్కీములు ఇంప్లిమెంటు చేయడానికి సెంట్రల్ గవర్నమెంటుకి ఇక్కడ డిపార్టుమెంట్లు ఉండవు. మనం పంచాయతీరాజ్ అంటాం, వాళ్లు రూరల్ డెవలప్‌మెంటు అంటారు. రాష్ట్రంలో వారికి extended activity ఉండదు. ఉదాహరణకు నరేగా, ఇది మన ద్వారా ఇంప్లిమెంటు కావలసిందే. వాళ్లు డబ్బులు బడ్జెట్లో పెట్టినా మన ద్వారా స్కీములు అమలు కావలసిందే. అర్బన్ డెవలప్‌మెంటు మనం చూస్తాం, వాళ్లు చూడరు. వాళ్ల అధికారులు ఇక్కడ ఉండరు. కాబట్టి సెంట్రల్ స్కీముల అమలుకు ఆయా రాష్ట్రాలకు వాళ్లు డబ్బులు ఇవ్వవలసిందే. వీటన్నింటికి కలిపి ఒక రకమైన పద్ధతి ఉంటుంది. నిధుల వాటా 60 : 40, లేదా 70 : 30 ఉంటుంది. రకరకాల పద్ధతుల్లో డబ్బులు వస్తాయి. ఉదాహరణకు ఎడ్యుకేషన్ ఉంది, దీంట్లో రకరకాల స్కీములున్నాయి, అలాగే హెల్త్‌కి సంబంధించి ఎన్‌ఆర్‌హెచ్‌ఎం ఉంది. వాటిల్లో వాటాలుంటాయి, మీరు ఇంత పెడితే మేము ఇంత ఇస్తామంటారు. ఇవి కాకుండా సెంట్రల్ గవర్నమెంటు తానుగా నడిపించే స్కీములు కొన్ని ఉంటాయి. ఉదాహరణకు రైల్వేస్, అది మన చేతుల్లో లేదు. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వమైతే రైల్వేస్ మీరే కట్టాలని అంటోంది, కడుతున్నాం కూడా. అటువంటివి మొత్తం కలిపి కేంద్ర ప్రభుత్వం తన ఖజానా నుంచి తానుగా మంజూరు చేసే డబ్బు రాష్ట్రానికి వచ్చేది ఏ ఒక్క సంవత్సరం కూడా గత ఐదు సంవత్సరాలలో రూ.10 వేల కోట్లకు టచ్ కాలేదు. It is just below Rs. 10,000/- crores. ఒక సంవత్సరానికి రూ.5వేల కోట్లు, రూ.6 వేల కోట్లు, రూ.7వేల కోట్లు. మన వాటా కలిపితే, అది కూడా మనం యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ఇస్తే, పైరవీలు చేస్తే వస్తాయి. మన వాళ్లు ఢిల్లీకి తిరగడానికి ఒక వంద, రెండు వందల విమాన టిక్కెట్లకు ఖర్చు పెడితే వచ్చే డబ్బు అది. దానికి పెద్ద భాఖా కొట్టుకొని మేమేదో ఇచ్చామని ఈ దేశాన్ని భ్రమింపజేసే పిచ్చి ప్రయత్నాలు కాంగ్రెస్‌కి ఉండేవి, ఇప్పుడు వీళ్లు కూడా వాళ్లకి తాత అయిపోయారు.

مرکز کی حکومت سے کیا آیا؟ کس کے لئے آیا؟ کیا مرکز اوپر آسمان پر بیٹھا ہوا ہے؟ دہلی میں تو بیٹھا ہوا ہے۔

ఇప్పటికే ఎన్నో సందర్భాలలో చెప్పాను, హౌస్‌లో కూడా చెప్పాను, మళ్లీ చెబుతాను. తమకు తాముగా బతుకుతూ, దేశ ఆర్థిక పురోభివృద్ధికి, దేశానికి అన్నం పెట్టే ఐదారు రాష్ట్రాలు ఇండియాలో ఉన్నాయి. మిగతావన్నీ కూడా అడుక్కుతినేవే. ఆర్థిక పురోభివృద్ధిలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటి, రెండు, లేదా మూడో స్థానంలో ఉంది. Telangana is one State which is building itself and which is participating very effectively in the nation building process by way of contributing huge taxes from the State of Telangana. This is a fact. రూ. 50వేల కోట్ల పైచిలుకు మనం ఇస్తే, అన్ని కలిపి

కేంద్రం నుంచి మనకు వచ్చేది రూ.24 వేల కోట్లు కూడా దాటదు.

مرکزی حکومت سے کیا آیا؟ میرے بھائی! مرکز سے کچھ نہیں آتا۔ آپ اس شک میں مت رہیے۔ اس چکر میں مت جایئے۔

అనవసరమైన ప్రాపగాండకు పోకండి. ఇది చదువురాని రాష్ట్రం కాదు, ఇది హైదరాబాదు, ఇది తెలంగాణ రాష్ట్రం. ఏమి జరుగుతోందో ఇక్కడ అందరికీ తెలుసు. కాబట్టి ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ ఈ నీచ బుద్ధిని మానుకుంటే మంచిదని నా సలహా.

శ్రీ ఈటల రాజేందర్(హుజూరాబాద్):- అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు నిన్న సభలో మాట్లాడుతూ, మొక్కజొన్నల విషయంలో పెద్ద స్కాము జరిగింది, దీని మీద ఎంక్వైరీ చేయించాలని డిమాండు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పౌల్ట్రీ రైతులందరూ కలిసి ముఖ్యమంత్రి గారిని కలుద్దామని నన్ను కోరితే, వెంటనే వారందరినీ తీసుకొని ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లాను. ముఖ్యమంత్రి గారికి బొకే ఇచ్చి ఒక ఐదు నిమిషాలపాటు మాట్లాడి వద్దామని ఆ పౌల్ట్రీ రైతులు అనుకున్నారు. కానీ ముఖ్యమంత్రి గారు ఒక రెండు గంటలపాటు కూర్చోబెట్టుకొని, వారు అనేక విషయాలు మాట్లాడారు. అప్పుడు పౌల్ట్రీ రైతులు నాకు సైగ చేసి, ముఖ్యమంత్రి గారు ఇంత గొప్పగా మాట్లాడారు కదా, మనకు లాభం చేసే ప్రయత్నం చేయకూడదా అని నన్ను కోరారు.

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రం. చికెన్ ఎక్కువ ప్రొడ్యూస్ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. మన జిఎస్‌డిపికి సంవత్సరానికి రూ.1200కోట్లు కంట్రిబ్యూట్ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. పౌల్ట్రీ రంగంలో రెండు లక్షల మంది ప్రత్యక్షంగా పని చేస్తున్న వాళ్లున్నారు, మరొక 15 లక్షల మంది పరోక్షంగా పని చేస్తున్నారు. 25 వేల మంది రైతులు జీవించే ఇండస్ట్రీ ఇది. ఈ పరిశ్రమ ఎంత ఎదిగితే అంత వ్యవసాయానికి సపోర్టు వస్తుందని వారితో అన్నాను. మీకు ఏమి కావాలని ముఖ్యమంత్రి గారు అడిగారు. మాకేమీ లేదు, కరెంటు సబ్సిడీ కావాలన్నాం . పర్ యూనిట్ రూ.2 చొప్పున సబ్సిడీ పౌల్ట్రీ ఇండస్ట్రీకి ఇస్తాం, కానీ ఒక కండిషన్. ఈ ఒరవడిని ఇలాగే కొనసాగించండి, పౌల్ట్రీ ఇండస్ట్రీకి సంబంధించి దేశంలోనే గొప్ప చరిత్ర మన తెలంగాణ రాష్ట్రానికి ఉంది, దాన్ని నిలబెట్టే ప్రయత్నం చేయండి, మీకు అన్ని రకాలుగా సపోర్టు చేస్తామనే మాట ఇచ్చారు, ఆ మేరకు జీ.ఓ.కూడా ఇచ్చారు. దాని వల్ల ప్రతి సంవత్సరమూ పౌల్ట్రీ రంగానికి లాభం జరుగుతోంది. ఇంకా ఏమి కావాలన్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న లక్ష మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను పౌల్ట్రీ రంగానికి ఇస్తే బాగుంటుందని అడిగాము. ఏమి ధర నడుస్తోందో కనుక్కుంటే కేజీ రూ.10.80 పైసలు ఉందని తెలిసింది. మార్క్‌ఫెడ్‌కి నష్టం రావద్దు కదా, మీకు రూ.10ల చొప్పున ఇస్తాం, మిగతా 80 పైసలు సబ్సిడీ క్రింద ఇస్తామని చెప్పి, రూ.8.5కోట్లు ప్రభుత్వమే భరించి ఆ లక్ష మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను ఇచ్చి మొట్టమొదటిసారిగా పౌల్ట్రీ రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ గారి ప్రభుత్వం. మొత్తం డీటెయిల్స్ ఉన్నాయి. ఎన్నిసార్లు అక్షన్‌కి పోయినా ఎవ్వరూ రాకపోతే ముఖ్యమంత్రిగారే చొరవ తీసుకొని చేసిన కార్యక్రమం ఇది, ఆ వివరాలు తమరికి పంపిస్తాను.

3.50 మ. 2015 సంవత్సరంలో మక్కజొన్నలు ఉన్నాయని గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరికి వెళ్లి కొంచెం మాకు సహకరిస్తే పౌల్ట్రీ పరిశ్రమ బ్రతుకుతుందని చెబితే లక్ష మెట్రిక్ టన్నుల మక్కజొన్నలను కమిటీలు నియమించి సర్వేలు చేయించి రిపోర్టు తెప్పించుకున్న తరువాత పౌల్ట్రీ రంగానికి రూ.10 కోట్లు సబ్సిడీ ఇచ్చి మార్క్‌ఫెడ్‌కు రూపాయి నష్టం జరగకుండా రూ.10 కోట్లు సబ్సిడీనిచ్చి ఆదుకున్న ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారని మనవి చేస్తున్నాను. సంబంధిత కాగితాలు కూడా నా దగ్గర ఉన్నాయి.

ఒక సందర్భంలో మక్కజొన్నలను ఎవరూ కొనుగోలు చేయలేకపోతే తక్షణమే అప్పుడు హరీష్‌రావు గారు మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నందున ఎన్ని వందల కోట్ల రూపాయలైనా పరవాలేదు మక్కజొన్నలను మాత్రం కొనుగోలు చేయాలని ఆదేశిస్తే వెంటనే 9 లక్షల మెట్రిక్ టన్నుల మక్కజొన్నలను కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అంత స్టాక్

పెట్టిన తరువాత మధ్యలో ఈ స్టాక్ ప్రభుత్వం దగ్గర అలాగే ఉందని టెండర్‌కి వెళ్లగా కేవలం రూ.15 లక్షలా 15వేల మెట్రిక్ టన్నులకే టెండర్ అయింది తప్ప మిగతా దానికి టెండర్ రాలేదు. అప్పుడు మా పౌల్ట్రీ రంగానికి చెందిన వారు చెప్పిందేమంటే మేం కష్టంలో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకున్నది కాబట్టి మేం ప్రభుత్వాన్ని ఆదుకునేందుకు ముందుకొస్తామని వచ్చి రూ.12వేలా 182 కోట్లు టన్నుకు టెండర్ అయినప్పటికీ కేవలం రూ.12వేలకే ఇచ్చాము. అంటే టన్నుకు రూ.182 తక్కువ ఇచ్చి రూ.12వేల చొప్పున 1 లక్షా 94వేల మెట్రిక్ టన్నుల మక్కజొన్నలిచ్చి రైతాంగాన్ని ఆదుకున్నారు. మాకు డబ్బుల పరంగా లాభం రాకపోయినా మాకు ఒక తృప్తి ఏమిటంటే ఎప్పటికైనా ప్రభుత్వం దగ్గర మక్కజొన్నలు ఉంటాయి, మేం కొనుగోలు చేసి పెట్టుకోవాల్సిన అవసరం లేదనే భరోసా కల్పించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ కాగితాలను కూడా గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారికి పంపిస్తాను.

నాలుగవసారి మళ్లీ 2 లక్షలకు టెండర్లకు వెళ్లగా రూ.12వేలా 450కి టన్ను చొప్పున టెండర్లు అయ్యాయి. ఈ మక్కజొన్న ఇలా పోయి మార్క్‌ఫెడ్ దివాలా తీసి వాళ్లు కొనుగోలు చేయకపోతే మక్కలు దొరకవు, ఒక రూపాయి ఎక్కువైనా పరవాలేదు కానీ ఈసారి మాకు సపోర్ట్ చేయాలని మేం అంటే అప్పుడు రూ.14 చొప్పున తీసుకోవాలి లేదంటే మార్క్‌ఫెడ్‌కు నష్టమొస్తుందని చెప్పిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదారంగా ఉన్నారు కాబట్టి ఇంత మందం ఎప్పుడైనా సపోర్ట్ చేస్తారనే నమ్మకమున్నందున రూ.12,450కి టెండర్లు అయిన మక్కజొన్నలను ఇందాక ప్రతిపక్ష సభ్యులు చెప్పిన రాంరెడ్డి, రంజిత్ రెడ్డి గార్లు కొన్న మక్కజొన్నలను రద్దు చేయించి రూ.14,000/- టన్నుకు చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నుల మక్కజొన్నను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈ కాగితాలను కూడా మీకు పంపిస్తాను.

2018-19లో మక్కజొన్న ధర బాగా పెరుగుతున్న తరుణంలో అప్పటివరకు స్టాక్ ఉన్న మక్కజొన్నలు పౌల్ట్రీ రైతులకే కావాలని ముఖ్యమంత్రి గారిని కోరుతూ గ్లోబల్ టెండర్లలో ఈ మక్కలను కర్నాటక ప్రభుత్వం గానీ తమిళనాడు ప్రభుత్వం గానీ తీసుకపోతే మన పౌల్ట్రీ రంగం కుప్పకూలే ప్రమాదమున్నదని చెప్పగానే వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సదరు కమిటీ మొత్తం తెలంగాణ ప్రాంతంలోని మార్కెట్లలో సర్వేచేసి ధరను నిర్ణయించింది. ప్రభుత్వం ఇచ్చే రేటు మీద పౌల్ట్రీ యాజమాన్యాలకు ఏం ఖర్చు వస్తుందంటే ట్రాన్స్‌పోర్టు ఖర్చు వస్తుంది. అంతే కాకుండా ప్రభుత్వం గ్రాస్ రేటు ఇస్తుంది తప్ప నెట్ రేటు ఇవ్వదు. పౌల్ట్రీ రైతులు ఏమన్నారంటే మాకు నెట్ రేటు రూ.18 పోతది అని చెబితే అన్నీ కలిపి లెక్కవేసి చూడగా క్వింటాలుకు రూ.200 మళ్లీ ఖర్చు వచ్చే ఆస్కారముంటుంది. కాబట్టి రూ.1850 ఇవ్వాలని కమిటీ రిపోర్టునిచ్చింది.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, రాజేందర్ గారికి బాధ కలిగి ఉండవచ్చు కాబట్టి చాలా వివరంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకునేందుకు పారిశ్రామిక రాయితీల కోసం రూ.1500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అసలు ఈ రాయితీలు ఎందుకివ్వాలంటే ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి విధానం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు సంవత్సరాల తరువాత ఆల్‌మోస్ట్ ఒక పరిశ్రమ మన రాష్ట్రానికి వస్తే అప్పుడున్న మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి రూ.3,500 కోట్ల నెట్ ఇన్‌సెంటివ్ ఇచ్చి వాళ్లు ఆ పరిశ్రమను తీసుకెళ్లారు. I was surprised. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పోటీ. ప్రపంచవ్యాప్తంగా రెడ్ కార్పెట్ పరిచి పారిశ్రామికవేత్తలను పిలుస్తున్నారు. ఈ విధానం కాను బ్రహ్మానందరెడ్డి, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి గార్ల హయాం నుంచి కూడా జరుగుతున్నది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం పరిశ్రమలకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం అనవాయితీ. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నాకే చాలాసార్లు ఉత్తరాలు రాశారు. రాష్ట్రంలో అకాల వర్షాలు వచ్చి పంటలు నష్టపోతే అప్పుడు ఇదే ప్రతిపక్ష సభ్యులు కనీస మద్దతు ధరకే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో

ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఆ ధాన్యాన్ని సేమ్ రేటుకు ఎవరూ కొనుగోలు చెయ్యరు. తడిచి, రంగు వెలసిన ధాన్యానికి మార్కెట్‌లో మంచి ధర రాదు కాబట్టి తక్కువకో, ఎక్కువకో ఆ ధాన్యాన్ని ప్రభుత్వం విక్రయించి మిగిలిన నష్టాన్ని ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇలా అనేక సందర్భాలలో ఎగుడు, దిగుడులు ఉంటాయి. ఈ మధ్య కాలంలో రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో అతి ఎక్కువగా అంటే ఇందాక హరీష్‌రావు గారు చెప్పినట్లుగా ప్రతిపక్ష సభ్యులు ఉన్నది, లేనిది ఊహించుకొని ఆరోపణలు చేస్తే వారే బురదలో పడతారు. నిన్న కూడా ప్రతిపక్ష సభ్యులు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో వాయిదా తీర్మానం ఇవ్వగా అవి తిరస్కరించబడ్డాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు ఒక క్వింటాలు ధాన్యం గురించి కూడా రైతులు ఇబ్బంది పడలేదు. రైతులు పండించిన వివిధ రకాల పంటలను వంద శాతం ప్రభుత్వమే కొనుగోలు చేసింది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రూ.18వేల కోట్లు ఇవ్వడం జరిగింది. మార్క్‌ఫెడ్‌కు రూ.4వేల కోట్లు ఇచ్చాము. రాజేందర్ గారు మనవి చేసినట్లుగా పౌల్ట్రీ రైతాంగం మనకంటే మన పొరుగు రాష్ట్రాలు ఎక్కువ ఇన్‌సెంటివ్స్‌ను ఇస్తాయి. మన రాష్ట్రానికి చెందిన వందలు, వేల మంది పౌల్ట్రీ రైతులు కూడా మహారాష్ట్రకు వెళ్లి అక్కడ పౌల్ట్రీఫామ్‌లు నడిపించుకోవడానికి కారణం అక్కడ ఇన్‌సెంటివ్స్ ఎక్కువగా ఇస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాయితీలు ఇవ్వడం ప్రారంభించినప్పటికీ కడుపునిండా ఇవ్వలేదు. మన ప్రభుత్వం వారి కరెంటు చార్జీల విషయంలో గానీ పౌల్ట్రీ ఫీడ్ విషయంలో గానీ తప్పనిసరిగా వాళ్లకు సహాయం చేయాల్సి వస్తుంది.

4.00 మ. **MR.SPEAKER:** Any clarifications?

SRI MOHD. MOAZAM KHAN: Speaker Sir, I would like to seek clarifications on few issues. I would request KCR Saab to ensure that domestic consumers are not subjected to any substantial hike in power tariff from the next financial year and the proposed increase in commensurate with the paying capacity of the commercial industries and consumers. The Finance Minister Saab has proposed Rs.10,000/- crores package for Hyderabad in the next year's Budget as part of the massive project with a massive outlay of Rs.50,000/- crores in Hyderabad Urban Agglomeration areas. Hence, I would request the Hon'ble Chief Minister Saab to convene a meeting of MP's and city Legislators from HMDA area to discuss the massive plans being envisaged for Hyderabad for next year and for the coming five years period.

Sir, I would also urge KCR Saab to consider earmarking of Rs.10,000/- crores, out of the total Rs.50,000/- crores, for the rejuvenation of the Old City areas coming under the boundaries of the Quli Qutub Shah Urban Development Authority over the next five years.

Sir, I would request that out of Rs.10,000/- crores which has been allotted for the next year, Rs.2,000/- crores should be provided for the Old City areas. I would request the Minister for Municipal Administration, Mr. K.T Rama Rao Saab to convene a meeting with the Officials of the civic bodies and public utilities in the GHMC and HMDA area to review the status of all the ongoing and proposed works in the Old City area.

The doubling of the track and other works under MMTS are nearing completion and I request the Chief Minister Saab to release the funds at one go to meet the State share of the MMTS to project the cost, Before finalization of second plan of Metro Rail, I would request the Chief Minister Saab to convene a meeting with the Legislators from GHMC area, so that new stretches from the Eastern and Western parts can be planned to provide better connectivity in the Southern parts of Hyderabad.

Speaker Sir, the Telangana State Commission for Backward Classes has been assigned the task of identifying the Most Backward Classes (MBC's) among the Backward Classes in the State, but so far, the report of the Commission on this issue has not been given to the State Government and it is causing concern to this section.

Lastly, I would request the Hon'ble Minister for Education to sanction literacy centres at the rate of the two centers for each GHMC division and also appoint literacy volunteers at the rate of 4%, so that cash payments can be taken up in Hyderabad Thank you Sir.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర):- నేను చాలా అంశాలు తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. ఆర్థిక మంత్రిగారు ఇక్కడే ఉన్నారుగాని, ముఖ్యమంత్రిగారు వచ్చారు, ఉపన్యాసం ఇచ్చారు, వెళ్లిపోయారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత, చర్చలు జరుగుతుంటే సభలో ఉండి, ప్రతిపక్ష పార్టీలు ఏం మాట్లాడుతున్నాయి, ఏమి సలహాలు చెబుతున్నారు, ఏమి సూచనలు చేస్తున్నారు అనేది విని, దానికి వారు సమాధానం చెప్పాలిగాని, వారు నిన్నా లేరు, ఈ రోజు కూడా లేరు. వారు మాట్లాడవలసింది మాట్లాడారు, చెప్పాల్సింది చెప్పారు, అనాల్సినవన్నీ అన్నారు, వెళ్లిపోయారు.

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి(బాల్కొండ):- అధ్యక్షా, దయచేసి భట్టిగారు ఆ మాటల్ని విత్‌డ్రా చేసుకోవాలి. విన్నారు, అన్నారు, వెళ్లిపోయారు అంటే ఏమిటిది అధ్యక్షా? ఏం మ్యానరిజమ్ ఇది? ఒకసభానాయకుడిని పట్టుకుని అలా మాట్లాడ్డం భావ్యమేనా? ఇంత సీనియర్ మీరు. మేము ప్రభుత్వం ఇక్కడ ఉన్నావు. Government is a collective responsibility. We are here to listen you very much. It is not mandatory that he should be here. ఆయన కంపల్సరీగా ఉండాల్సిన అవసరం లేదు. మేము ప్రభుత్వం కాదా? ఇక్కడ మూడు గంటలనుండి కూర్చున్నాము. మీ మ్యానరిజం కరెక్టు కాదు. సభానాయకుడిని పట్టుకుని అలా మాట్లాడ్డం మంచిది కాదు. I am very sorry Sir.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నా మ్యానరిజం బాగుందో, లేదో వారి దగ్గరనుండి నేర్చుకోవలసిన పరిస్థితి ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు చాలా అంశాలు మాట్లాడారు ఇప్పుడు. మా పార్టీ గురించి, మా గురించి కూడా చాలా మాట్లాడారు. వారు ఇక్కడ ఉండి ఉంటే, చక్కగా వారి దృష్టికి అనేక విషయాలు తీసుకువద్దామనుకున్నాను. దయచేసి రప్పించండి. వారు ఉంటే శోభ ఉంటుంది. బాగుంటుంది. మేము మాట్లాడిన దానికి వారు కూడా సమాధానం చెబుతారు. రాష్ట్ర ప్రజలు కూడా తెలుసుకుంటారు. నేను కోరుతున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను. వారిని పిలిపించండి.

ఆర్థిక మంత్రిగారు మేము లేవనెత్తిన అంశాల గురించి సమాధానం చెప్పమంటే ప్రజలు మీకు కర్రు కాల్చి వాత పెట్టారు, అన్ని ఎన్నికల్లో ఓడిపోయారు, ఇంకా బుద్ధి రాలేదా అన్నారు. ప్రజలు మీతో పాటు, మమ్మల్ని కూడా గెలిపించి, ఇక్కడికి పంపించారు. మమ్మల్ని ఎందుకు పంపించారు? మీరు ఏమన్నా తప్పులు చేస్తే వాటిని సరిచేయడానికి ఇక్కడికి పంపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం తప్పకుండా ఉండాలి. ప్రజలకు మేలు జరగడానికి మమ్మల్ని గెలిపించి, ఇక్కడికి పంపించారు. మాకేం కర్రు కాల్చి, వాతలు పెట్టలే.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సభాపతిగారూ, వారు మాట్లాడిన అంశాలు తప్ప, నేను ఇంకొక అంశం కూడా పక్కకు పోను.

మిస్టర్ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్స్ అడగండి. మీకు ఇచ్చిన సమయం మించిపోతున్నది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, అది కరెక్టు కాదు. మీరు మమ్మల్నే కట్టడి చేస్తూ, వారు ఇష్టం వచ్చినట్లు మమ్మల్ని తిట్టడానికి అవకాశం ఇవ్వడం కరెక్టు కాదు సార్. You have to come to our rescue.

మిస్టర్ స్పీకర్:- దయచేసి వినండి. గౌరవ మంత్రిగారు బడ్జెటు మీద మాట్లాడినప్పుడు మీరు కొన్ని వివరణలు అడిగారు. మీరు మళ్లీ ఉపన్యాసం చేసుకుంటూ పోతే, సమయం ఎక్కడుంటుంది?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, నేను ఉపన్యాసం ఎక్కడ ఇచ్చాను? చైర్‌ని గౌరవిస్తూ నేను ఏమి చెబుతున్నానంటే వారు మాట్లాడినదానికి నేను బదులు చెబుతున్నాను. ఒక్క మంచి మాట ఏమైనా చెప్పారా అన్నారు. ఏమైనా ఉంటే కదా, చెప్పడానికి. పదిసార్లు అన్నారు, ఒక్కమంచిమాట చెప్పారా అని. సంక్షేమం గురించి పదేపదే చెబుతున్నారు.

ఎస్సీ వెల్ఫేర్ విషయానికి వస్తే, 2019-20 సంవత్సరానికి Professional Educational Support

Scheme క్రింద రూ.60 కోట్లు పెట్టారు, ఈ సంవత్సరం రూ. 23 కోట్లు కేటాయించారు. రూ.37 కోట్లు ఇక్కడే కట్ చేశారు.

స్కాలర్‌షిప్స్ కొరకు 2019-20లో రూ.200 కోట్లు కేటాయించారు, కాని ఈ సంవత్సరం రూ. 66 కోట్లు కేటాయించారు. ఇక్కడ కూడా రూ.134 కోట్లు తగ్గించారు. అలాగే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ క్రింద గత సంవత్సరం రూ.72.61 కోట్లు కేటాయించారు. కాని ఈ సంవత్సరం రూ.44 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే రూ.28.61 కోట్లు తగ్గించారు.

అలాగే సెంట్రల్ స్కీమ్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవి అన్నీ కలిపితే, 2019-20లో ఎస్సీ వెల్ఫేర్‌కి రూ. 890 కోట్లు పెట్టి, ఈ సంవత్సరం అద్భుతమైన బడ్జెటు పెట్టామని చెప్పి, రూ. 400 కోట్ల కోత కోశారు. ఈ విధంగా ఈ సంవత్సరం మొత్తం రూ.490.61 కోట్ల కోత పెట్టారు.

ఇక గిరిజన సంక్షేమం విషయానికి వస్తే, ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మరియు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి, గురుకులాల్లో వసతులు, ఇవన్నీ కలిపితే, గత సంవత్సరం కేటాయింపులకి, ప్రస్తుత కేటాయింపులని చూస్తే, వంద కోట్ల రూపాయలను కట్ చేశారు.

జనాభాలో యాభై శాతం ఉన్న వెనుకబడిన తరగతుల విషయానికి వస్తే, మేము వారికి అద్భుతాలు చేస్తున్నాము అని చెప్పుకుంటూ, గత సంవత్సరం రూ.1462 కోట్లు కేటాయింపులు చేసి, ఈ సంవత్సరం రూ.1102 కోట్లకి కుదించేశారు. అంటే వీరికి కూడా రూ.360 కోట్లు కట్ చేశారు.

మైనారిటీ వెల్ఫేర్ విషయంలో కూడా ఇదే జరిగింది. ఈ విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మొత్తం కలిపితే రూ.1,269 కోట్లు కేవలం స్కాలర్‌షిప్స్‌లోనే కోత చూపిస్తున్నారు. మేము వెల్ఫేర్ అద్భుతంగా చేస్తున్నాము, అదిచ్చాం, ఇదిచ్చాం అంటున్నారు. ఎక్కడ్నుంచి ఇచ్చారు? మీ జేబు నుండి ఇచ్చారా? రాష్ట్ర ప్రజల ఖజానాని ప్రజలకు ఇస్తున్నారు. కిస్‌కా జాగీర్ నహీహై.

4.20 మ. ఇరిగేషన్‌కి సంబంధించి మీరేమైనా ప్రాజెక్టులు నిర్మించారా అని వారు అడిగారు. అసలు మీరు ఏ ప్రాజెక్టులు నిర్మించారు? కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చాలా గొప్పగా చెప్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పారించే నీళ్లు గాని, శ్రీపాద ఎల్లంపల్లి, ఆపైన ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు, మిడ్ మానేరు, లోయర్ మానేరు, కాకతీయ కెనాల్స్ కూడా మేమే తవ్వించాము. మీరు ఇప్పుడు చెప్పే ఎస్సారెస్పీ నుండి మిడ్‌మానేరుకు వచ్చే ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కూడా మేము తవ్వించిందే. మరి మీరు చేసింది ఏమిటి? మేము చేసిన ప్రాజెక్టుల నుండి నీళ్లు పారుతుంటే, ఆ ప్రాజెక్టులన్నీ మీరే తవ్వించినట్టు మాట్లాడుతున్నారు. మీరేమీ కాళేశ్వరం నుండి గాని, మేడిగడ్డ నుండి గాని పంప్ చేయలేదు.

(ట్రెజరీ సభ్యుల నుండి అంతరాయం)

Sir, I cannot argue with the Chair. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. You have to come to my rescue.

మిస్టర్ స్పీకర్ :- భట్టి విక్రమార్కగారూ, మీరు బడ్జెట్ మీద ఇంతకు ముందు అన్ని విషయాలను చెప్పారు. తమరు కూడా డిప్యూటి స్పీకర్‌గా పని చేశారు. క్లారిఫికేషన్లకి ఎక్కువ సమయం ఇవ్వడం జరగదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, వారు చెప్పిన విషయాలన్నీ రైట్ అని అనుకుంటున్నారు. విద్యుత్తుకు సంబంధించి 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మేమే పవర్ ప్రొడక్షన్ తీసుకువచ్చాము. మీరేమీ చేయలేదని వారు అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యాదాద్రి, భద్రాద్రి, ఛత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంటు ఈ మూడు పనులు మాత్రం మీరు చేశారు. ఈ మూడు ప్రాజెక్టులు కాకుండా కొత్తగా ఏమైనా ప్రాజెక్టులు మొదలు పెట్టి పూర్తి చేసి రాష్ట్రానికి విద్యుత్తును ఇచ్చారా? గత కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఈనాడు పవర్ వచ్చింది. తప్ప మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ఈ మూడు ప్రాజెక్టులు మాత్రమే మొదలు పెట్టారు. ఈ మూడింటిలో భద్రాద్రి,

యాదాద్రి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి పవర్ కూడా రాలేదు. గత ప్రభుత్వాలు తయారు చేసిన దానిని బట్టి ప్రస్తుతం పవర్ వస్తే అంతా మేమే చేశాము. మీరేమీ చేయలేదని ఎగతాళిగా మాట్లాడితే సబబు కాదు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో మూడు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని నేను అన్నానని వారు చెప్పారు. కానీ, నాలుగు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వారు అన్నారు. మూడు లక్షల మంది విద్యార్థులు కాకపోతే నాలుగు లక్షల మంది విద్యార్థులు చదువుతుండవచ్చు. సబ్జెక్ట్ టు కరెక్షన్ అని నేను ఆరోజే చెప్పాను. ఈ రాష్ట్రంలో 58,71,081 మంది విద్యార్థులు చదువుతున్నారు. (పుస్తకం చూపిస్తూ) నేను చెప్తున్నది రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎకనమిక్ సర్వే పుస్తకం ప్రకారమే చెప్తున్నాను. నేనేమీ కొత్తగా లెక్కలు తీసుకుని వచ్చి చెప్పడంలేదు. ఈ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలలోనే చదివిస్తామని చెప్పారు. అంటే 4లక్షల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివితే అయిపోయినట్లేనా? రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. వారికి నాణ్యమైన విద్య అందడంలేదు. వారికి అందించాల్సిన విద్యను మీరు అందించడంలేదు. ప్రభుత్వ పాఠశాలల్లోని నీళ్లు, తలుపులు, కిటికీలు సక్రమంగా లేవు. కనుక నిధులు కేటాయించమని మేము చెప్పాము. కానీ, మీరు నిధులు కేటాయిండంలేదు. సమాధానం కూడా లేదు.

మిస్టర్ స్పీకర్:– భట్టి విక్రమార్కగారూ, దయచేసి ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :– మీరు ఎప్పుడైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా అని అడిగారు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పని చేశాను. తుఫానులు సంభవించే సమయంలో ఆనాటి ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడీలు ఇచ్చాయెమో కానీ, ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎప్పుడూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఒకవేళ వారు ఇస్తే చెప్పమనండి. నేను సరిదిద్దుకుంటాను.

రైతుబంధు పథకానికి డబ్బులు మేమే ఇస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తుంటే, బరువేమీ కాదది

کس کا بھی نہیں ہے، کسی کے باپ کا نہیں ہے۔

ఆ నిధులు రావాల్సిందే అని ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు అన్నారు. రైతుబంధు పథకానికి ఇచ్చే నిధులేమైనా టిఆర్ఎస్ పార్టీ జేబులోనుంచి ఇస్తున్నామా? అది ఈ రాష్ట్ర ప్రజల సొమ్మే. మేము కూడా అందులో వాటాదారులమే. స్టేక్‌హోల్డర్సే. రైతుబంధు పథకానికి డబ్బులు ఇవ్వాల్సిందే.

(ట్రెజరీ సభ్యుల నుండి అంతరాయం)

అదే విధంగా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నాము. భట్టి విక్రమార్కగారు, శ్రీధర్‌బాబుగారు కూడా పంచండని అంటున్నారు. అవును పంచుతాము. ఇది మా హక్కు. మిమ్మల్ని ఏ విధంగా ఎన్నుకుని ప్రజలు ఇక్కడికి పంపించారో, మమ్మల్ని కూడా అదే విధంగా పంపించారు. మీ పార్టీ డబ్బులు ఇచ్చి పంచండని అంటే అది వేరే విషయం. ఇది పార్టీ డబ్బు కాదు. ప్రజల సొమ్ము. అందరు శాసనసభ్యులు ఏ విధంగా చేస్తున్నారో, మేము కూడా అదే విధంగా చేస్తాము.

సాదాబైనామా విషయంలో మీ హయాంలో డబ్బులు తీసుకుని పనులు చేశారు. మేము అంతా ఉచితంగా చేస్తున్నాము, అద్భుతాలు చేస్తున్నామని అంటున్నారు. నాకు తెలిసి ఈ స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ, ఎక్కడా, ఏ తహశిల్దారు ఆఫీసుకీ ఒక సాధారణ మానవుడు వెళ్లి తహశిల్దారు మీద పెట్రోలు పోసి, తనను తాను కూడా తగులపెట్టుకున్న ఉదంతాలు ఈ దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. అది ఈ రాష్ట్రంలోనే జరిగింది. అది ఎమ్మార్వో మీద జరిగిన దాడి కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక సామాన్యుడు చేసిన దాడి. అంటే, సామాన్యుడి ఆవేదన, రైతుల బాధ ఈ రాష్ట్రంలో ఎంత భయంకరంగా ఉన్నదనే విషయాలను అర్థం చేసుకోవాలి. అది వదిలేసి మీ హయాంలో

ఆ విధంగా చేశారని అనడం సబబు కాదు. ప్రజలు మమ్మల్ని అడిగితే సాధ్యమైనంతవరకు పనులు చేయడానికే ప్రయత్నం చేశాము.

రైతుబంధు కార్యక్రమాన్ని ఎన్నికల సమయంలోనే చేస్తామని అంటే, నేను ఇప్పటికీ నా మాట మీద నిలబడతాను. హుజూర్‌నగర్ ఎన్నికల సమయంలో మీరు రాష్ట్రం మొత్తం నామినేషన్ వేశారా లేక ఒక్క హుజూర్‌నగర్‌లోనే నామినేషన్ వేశారా? మీరు రెగ్యులర్‌గా వేసినట్లైతే, రాష్ట్రం మొత్తం మీద ఒకసారే వేసి ఉండాల్సింది. ఇప్పటికీ ఆ స్టేట్‌మెంట్ తీసి ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టి విక్రమార్కగారూ, ఇది క్లారిఫికేషన్ల సమయం. మీరు మరల అవే విషయాలను రిపీట్ చేస్తున్నారు.

(స్పీకర్ సార్ అంటూ నిలబడి సభ్యులు శ్రీ బాల్క సుమన్ అంతరాయాన్ని తెలిపారు.)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడవద్దా? వారు అడ్డగోలుగా మాట్లాడినా మేము సమాధానం చెప్పాద్దా సార్. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు చెప్పారు. నేను తమరి దృష్టికి, మంత్రిగారి దృష్టికి, ఈ రాష్ట్ర దృష్టికి కూడా ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. 2004 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్రం లేదు. అప్పుడు ఉమ్మడి రాష్ట్రం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో చేస్తున్న కార్యకలాపాలు బాగాలేదనే, ప్రత్యేక రాష్ట్రం కావాలనే, అందరూ కోరుకున్నట్టుగానే ప్రత్యేక రాష్ట్రాన్ని మనం సాధించుకున్నాము. ఎప్పుడైనా రాష్ట్రం ఏర్పడిన తరువాత నుండి మాత్రమే కంపేర్ చేసుకుంటాము. 2014 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడిన తరువాత మనకు ఉన్న విధులు, నిధులు అభివృద్ధి ఉంటుందనే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాము. మనం తెచ్చుకున్న రాష్ట్రంలో విధులు, నిధులు మీరు దుర్వినియోగం చేస్తున్నారని మేము చెప్తున్నాము.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

(శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు మాట్లాడేందుకు మైక్ ఇవ్వాల్సిందిగా కోరారు.)

మిస్టర్ స్పీకర్ :- భట్టి విక్రమార్కగారూ, మీరు మాట్లాడడానికి చాలా ఎక్కువ సమయం ఇచ్చాను. కానీ, మీకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగపరచుకోవడంలేదు. దయచేసి పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ప్రభుత్వం మరియు ప్రతిపక్షం రెండూ చర్చించడానికే అని సభను ఏర్పాటు చేసుకున్నాము. కేవలం ప్రభుత్వం చెప్పాలనుకున్నదంతా చెప్పేసి, ప్రతిపక్షం మాత్రం చెవులు, కళ్లు మూసుకుని సభ నుండి వెళ్లిపోవడానికి కాదు. వాస్తవ విషయాలను తమరి ద్వారా సభ దృష్టికి తీసుకుని రావలసిందే. 2004 సంవత్సరంలో హరీష్‌రావుగారు మంత్రిగా పని చేశారు. అప్పుడు అమలు కాలేదంటే అది వారి తప్పే. అది మా తప్పు కాదు. అప్పుడు నేను మంత్రిగా పని చేయలేదు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, వారు డెప్యూటి స్పీకర్‌గా పని చేశారు. వారు సీనియర్ శాసనసభ్యులు. క్లారిఫికేషన్ల సమయంలో ఈ విధంగానే ఉంటుందా? వారు అడిగేది క్లారిఫికేషన్లు కాదు. ఆ విషయాన్ని వారు ఒక్కసారి ఆలోచించాలి. అధ్యక్షా, క్లారిఫికేషన్లు తప్ప వేరే అంశాలను ప్రస్థావించడానికి సమయం కేటాయించవద్దు.

4.30 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క :-** అధ్యక్షా, మక్కల గురించి వారు ఒక విషయం మీ దృష్టికి, సభ దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖ మంత్రిగారు, ఆరోగ్య శాఖ మంత్రిగారు కూడా మాట్లాడారు. మాకున్న బేసిక్ డౌట్ ఏమంటే, ప్రభుత్వం పౌల్ట్రీ ఫార్మర్స్‌కు న్యాయం చేయాలన్న ఆలోచనతో .....

మిస్టర్ స్పీకర్ :- ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- నా ప్రశ్నకు క్లారిఫికేషన్ రాలేదు. అందుకే నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ముఖ్యమంత్రిగారు, ఆరోగ్య శాఖ మంత్రిగారు సమాధానం ఇచ్చారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- మేము అడిగిన ప్రశ్నకు వారు వేరే సమాధానం చెప్పారు. ప్రభుత్వం తప్పు చేసిందని

నేను చెప్పడం లేదు. ప్రభుత్వం మక్కలను ఫౌల్ట్రీ ఫెడరేషన్‌కు ఇస్తే, కొన్ని లక్షల మంది ఉన్న ఫౌల్ట్రీ ఫార్మర్స్‌కు ఉపయోగపడడం కోసం మీరు జీ.ఓ. ఇష్యూ చేసి మక్కలను అలాట్ చేస్తే ఆ ఫెడరేషన్‌లో ఉన్న పెద్దలు దీన్ని కాజేశారు. ఆ రైతులకు ఇవ్వలేదు. వాళ్లకు కదా చెందాల్సింది అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. రాజేందర్‌గారు మాట్లాడుతూ, చౌకబారు విమర్శలు చేస్తున్నారు, చిల్లర విమర్శలు చేస్తున్నారని అంటున్నారు. మేము చిల్లర విమర్శలు చేయడం లేదు. మీ పార్టీలో ఉన్న పెద్దలు చిల్లర పనులు చేస్తున్నారు.

శ్రీ ఈటల రాజేందర్ :- ఎంత అవగాహనతో వస్తున్నారో, ఎంత స్టడీ చేసి వస్తున్నారో, ఏ లెక్కలు ఉన్నాయో, ఎంత బాధ్యతాయుతంగా ఉన్నారో మీరు నిన్న మాట్లాడిన స్పీచ్‌ను చెబుతాను. ఈయన ఒక ఫౌల్ట్రీ పెద్దమనిషి ఆయన పేరు రామిరెడ్డిగారు, ఆయన తీసుకున్న మక్కలు ఒక లక్ష ఇరవై నాలుగు వేల మెట్రిక్ టన్నులని మీరు చెప్పారు. ఇది మీ స్పీచ్. కానీ, ఆయన తీసుకున్న మక్కలు అరవై రెండు వేల మూడు వందల మెట్రిక్ టన్నులు మాత్రమే. మొదట అర్థం చేసుకుని నేర్చుకోవడానికి ప్రయత్నం చేయండి. ఎవరు పడితే వాళ్లు, ఏది పడితే అది చెప్పగానే నమ్మి మాట్లాడితే ఈ విధంగానే మీరు అబాసుపాలు అవుతారు. వంద శాతం నేను ఉన్న విషయం చెబుతాను. మరొక పెద్దమనిషి ఆయన ఎస్.ఆర్. అర్చరీస్ తొంభై ఎనిమిది వేల ఐదు వందల మెట్రిక్ టన్నులు తీసుకున్నట్లుగా మీరు చెప్పారు. కానీ, ఆయన తీసుకున్న మక్క జొన్నలు ముప్పై అయిదు వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. మరొక పెద్దమనిషి ప్రైవేటు కంపెనీ బీ.వి. రావు గారి కంపెనీ అని చెప్పారు. అది కూడా తప్పే. మీరు చెప్పిదంతా శుద్ధ తప్పు. మీరు గుర్తుపెట్టుకోండి. మీకు ఈ విషయం పట్ల అవగాహన లేదు. మీకు మానవత్వం కూడా లేదు. ఫౌల్ట్రీ విషయం మీద మీకు కన్సర్న్ కూడా లేదు.

నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్నలలో రెండు లక్షల మెట్రిక్ టన్నులు ఫౌల్ట్రీ ఫార్మర్స్‌కు, మరో రెండు లక్షల మెట్రిక్ టన్నులు ఫౌల్ట్రీ ఫెడరేషన్‌కు బ్రీడర్స్‌కు ఇచ్చాము. మీకు అవగాహన లేదు. ఈ రాష్ట్రంలో ప్రతి నెలా తొంభై వేల నుంచి లక్ష మెట్రిక్ టన్నుల మక్క జొన్నలు కన్జ్యూమ్ అవుతాయి. ఆ మక్కలల్లో మేజర్ కంజమ్షన్ ముప్పై వేల మెట్రిక్ టన్నులు కేవలం స్నేహ ఆర్చరీస్‌కు మాత్రమే కన్జ్యూమ్ అవుతాయి. దాదాపు పదిహేను వేల మెట్రిక్ టన్నుల మక్కజొన్నలు ఫర్ మంథ్ ఎస్ ఆర్ ఆర్చరీస్‌కే కన్జ్యూమ్ అవుతాయి. అంటే 75శాతం మొక్క జొన్నలు కంజమ్షన్ నాలుగు కంపెనీలకు మాత్రమే అవుతాయి. మొక్కజొన్నలు ద్వారా తయారైన ఫీడ్ బాయిలర్ ఫార్మర్స్‌కు వెళుతాయి. మళ్లీ ఫార్మర్స్‌కే వెళతాయి తప్ప వాళ్ల సొంతం అంటూ ఏమి ఉండదు. మీరు చెబుతున్నదేమంటే, ఇవన్నీ పెద్దపెద్ద కంపెనీలు ఈ కంపెనీలకు మీరు మొక్కజొన్నలను ఇవ్వడం వల్ల అవి మిస్‌యూజ్ అయ్యాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ మొక్కజొన్నలను సబ్సిడీ బేసిస్‌లో ఇవ్వలేదు. ప్రభుత్వం అప్పుడున్న రేటు ప్రకారంగా భాజాప్తా మెక్షిలెస్‌గా ఒకసింగిల్ పైసా కూడా తక్కువ లేకుండా ఒక టన్ను రూ.18000లకు ఇచ్చాము. ఫిబ్రవరి, మార్చి, ఎప్రిల్, మే 2019లో మాకు 120 రోజులు ఫార్మర్స్‌కు మక్కలను ఇచ్చాము. ఆగస్టు నెలలో మక్కజొన్నలు వస్తాయనగా అప్పుడు మాత్రం మూడు రూపాయలు పెరిగిన మాట వాస్తవం. మూడు రూపాయలు పెరిగినప్పుడు ఇచ్చిన మొక్క జొన్నలు నలభై వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఆ విధంగా అయితే పన్నెండు కోట్ల రూపాయలు మాత్రమే వ్యత్యాసం వస్తుంది. కానీ, వారు వందల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని, దీని మీద ఎంక్వైరీ చేయాలని, ఒక రంజిత్ రెడ్డిగారి ఫౌల్ట్రీ ఫామ్‌లోనే అరవై కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని చెప్పారు. ఇదా మీ విజ్ఞత? ఇదా మీ సమాధానం? ఇదేనా మీరు ప్రోత్సహిస్తున్న తీరు?

అధ్యక్షా, నేను మళ్లీ చెబుతున్నాను, ఈ మక్కజొన్నలు సబ్సిడీ మీద ఇవ్వలేదు. ఫ్రీగా ఇవ్వలేదు. కేవలం రైతులకు మాత్రమే అని ఇవ్వలేదు. ఫౌల్ట్రీ బ్రీడర్స్, ఫౌల్ట్రీ ఫార్మర్స్, ఫీడ్ ప్లాంట్స్ అందరికి కలిపి ఇచ్చిన మక్కజొన్నలు. ఫౌల్ట్రీ ఫెడరేషన్ క్రింద ఇవన్నీ ఉంటాయి. వాళ్లు వాళ్ల పాపులేషన్ ప్రకారంగా వాళ్ల అవసరాల మేరకు అలకేట్ చేసుకున్నవి తప్ప ఆ మక్క జొన్నలు కూడా మూడు నెలలు కోసం మాత్రమే ఇచ్చినవి మాత్రమే ఈ విషయం గుర్తు పెట్టుకోండి. నాలుగు లక్షల

మెట్రిక్ టన్నులు మూడు నెలలు కోసం మాత్రమే ఇచ్చినవి తప్ప ఏదో సంవత్సరం కోసం ఇచ్చినట్లుగా అవన్నీ అమ్ముకున్నట్లుగా మాట్లాడుతున్నారు. అరవై వేల మెట్రిక్ టన్నులు తీసుకున్న స్నేహ ఆర్చీస్ వాళ్లకు మూడు నెలలకు మాత్రమే పనికి వస్తాయి. వాళ్లకు మూడు నెలలకు పనికి వచ్చే వాటిని రైతు అమ్ముకుంటాడా? ఏమి ఆర్గుమెంట్స్, ఇవి ఏమి లాజిక్స్ చెప్పండి. ఇదేనా మీ విజ్ఞత. ఈ విధంగా బట్ట కాల్చి మీద వేసే పద్ధతి, మలాయించేసే పద్ధతి, క్యారక్టర్‌ను అశాశించే పద్ధతి మీకు తగదని విన్నవించుకుంటున్నాను. మీరు బాధ్యతలతో ఉండండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవనీయులు మోజంఖాన్ గారు మాట్లాడుతూ, అర్బన్ డెవలప్‌మెంట్‌కు పదివేల కోట్ల రూపాయలు పెట్టారు దాని గురించి గౌరవ ఎంఎల్ఏలతో మీటింగు పెట్టాలని అన్నారు. నేను ఇందాకే రిప్లై ఇచ్చాను. గౌరవ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు తప్పకుండా నగర శాసనసభ్యులతో మీటింగు పెట్టి ఏఏ రకమైన కార్యక్రమాలు చేయాలన్న విషయంలో వారితో చర్చించడం జరుగుతుంది. వారు ఎడ్యుకేషన్ గురించి, ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ గురించి కోరారు. ఆ పద్దు మీద చర్చ వచ్చినప్పుడు దాని మీద సంబంధిత మంత్రివర్యులు తప్పకుండా మీకు పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడం జరుగుతుంది.

آپ نے ایک اہم بات کہی کہ حکومت کس انداز سے کام کرنا چاہ رہی ہے۔ دس ہزار کروڑ روپئے کے پیاکیج کے سلسلہ میں آپ نے کہا کہ ایم ایل ایز اور ایم پیز سے مشورہ کیا جائے ہم اس بات کو مانتے ہیں۔ وزیر بلدی نظم و نسق جلد سے جلد آپ کے ساتھ ایک میٹنگ منعقد کریں گے۔ آپ سب سے بات کرنے کے بعد ہی ہم آگے بڑھیں گے۔

గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు ఒక మాట మాట్లాడుతూ, ఈ సభలో ప్రతిపక్షాలకు మాట్లాడే హక్కు లేదా అన్నారు. బాధకలిగేదేమంటే, మీరు ఎంత హుందాగా ఎంత గొప్పగా సభ నడుపుతున్నారంటే, వారున్నది ఐదుగురు సభ్యులు, ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం లేదు. ఎమ్ఐఎమ్ పార్టీ నెం.1 స్థానంలో కాంగ్రెస్ పార్టీ .....

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

సరే, subject to correction, there are six Members not five. వాళ్లు ఆరుగురు ఉన్నారు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

అధ్యక్షా, వాళ్లకు నినే ఓపిక లేదు, వాళ్లు అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ మంత్రిగా సమాధానం చెబుతుంటే వాళ్లకు వినే సంస్కారం లేదు. వినండి. విన్న తర్వాత ఫర్‌దర్‌గా ఏమన్నా ఉంటే అడగమనండి. సమాధానం చెబుతాను. I am here to answer. Please sit down. You have raised some issues. I am clarifying.

అధ్యక్షా, మీరు ఎంత హుందాగా ఉన్నారంటే, ఆరుగురు సభ్యులున్న కాంగ్రెస్ పక్షానికి మాట్లాడటానికి మీరు ఎంత సమయం ఇచ్చారు? నిజానికి మేము చాలా మంది సభ్యులము ఉన్నా మా అందరి కంటే ఎక్కువ సమయం ఈ రోజు వారికి మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. వాస్తవానికి ఒక సభ్యునికి మాత్రమే మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. ప్రిన్స్‌పుల్ ఏమంటే, మొయిన్ అపోజిషన్‌కు మాత్రమే రెండవ సభ్యుడు మాట్లాడటానికి ఈ సభలో అవకాశం ఇస్తాము. ఎందుకంటే నేను కూడా గతంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశాను. శ్రీధర్‌బాబుగారు కూడా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. భట్టి గారు కూడా డెప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. సభలో ప్రిన్సిపుల్ ఏమంటే అపోజిషన్‌కు బడ్జెట్ మీద మాట్లాడేటప్పుడు రెండవ సభ్యుడు మాట్లాడటానికి అవకాశం ఇస్తారు.

4.40 మ. అధ్యక్షా, మీరు పెద్ద మనుసుతో వారు ఆరుగురు సభ్యులున్నా ఇద్దరు మాట్లాడటానికి అవకాశమిచ్చారు. భట్టి విక్రమార్క గారు దాదాపు 54 నిమిషాలు, శ్రీధర్‌బాబు గారు 42 నిమిషాలు మాట్లాడారు. ప్రతిపక్షంలో ఆరుగురు సభ్యులున్న వారికి దాదాపు గంటా 45 నిమిషాల సమయం ఇచ్చిన తరువాత కూడా మీ మీద ఆ రకమైన కామెంట్ చేయవచ్చా అధ్యక్షా? ఇంత దుర్మార్గమా? కళ్ల ముందు, సభ సాక్షిగా మీరు ఇంతసమయం ఇస్తే, అసలు సమయమే ఇవ్వలేదు, సభ అంటే అధికార పక్షమేనా, మాకు

విలువ లేదా అని వారు అంటే, ఛైర్ పట్ల వారు ఎంత దుర్మార్గంగా ఈ సభను పక్కదోవ పట్టిస్తున్నారనడానికి ఇంతకంటే ఉదాహరణ ఏమి కావాలి? దయచేసి ఛైర్‌పట్ల వారు చేసిన కామెంట్స్‌ను ఉపసంహరించుకుని బేషరతుగా మీకు క్షమాపణ చెప్పాలని నేను డిమాండు చేస్తున్నాను.

రెండు - భట్టి గారు ఎంత నిరాధారంగా మాట్లాడుతున్నారు, అధ్యక్షా మీరే సాక్ష్యం. ఆరోజు కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా రాజేంద్రన్న ఉన్నాడు, మీరు ఉన్నారు. ఆనాడు ఒకటే రాష్ట్రం, ఒక్కరే ముఖ్యమంత్రి. ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో నీలం తుఫాను వచ్చినప్పుడు ఆంధ్ర జిల్లాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ జిల్లాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. భట్టిగారి జిల్లా ఖమ్మం. ఆనాడు వారు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు. ఆరోజు మేము కిరణ్‌కుమార్ రెడ్డి గారి ఛాంబర్ ముందు కూర్చొని స్లోగన్లు ఇస్తే, ఆయన మా తొడల మీద కాళ్లు పెట్టి, మమ్మల్ని తొక్కుకుంటూ పోయారు తప్ప, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వీళ్లు ఆరోజు పదవుల్లో కూర్చొని పెదవులు మూసుకున్నారు.

I am challenging Mr. Bhatti Vikramara. భట్టివిక్రమార్కగారు ఏమన్నారంటే, తెలంగాణ వచ్చినప్పుడు ఒక్కరూపాయి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ఎగ్గొడితే, మీరు పెదవులు మూసుకుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రూ.480 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఇప్పటికైనా మీరు క్షమాపణ చెప్పాలి. అయ్యా! మీరు పెదవులు మూసుకుని పట్టించుకోకపోతే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత తమరే వ్యవసాయ శాఖ మంత్రిగా రూ.480 కోట్లను విడుదల చేసి రైతాంగానికి ఇచ్చారు. ఈనాడు రైతుల పక్షాన నిలిచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ సభ సాక్షిగా ఇంత ఘోరంగా ఈ సభను పక్కదోవ పట్టిస్తే, ఇంతకంటే దుర్మార్గం ఉండదు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు భట్టిగారు సభను పక్కదోవ పట్టిస్తున్నారనే ఒక్క ఉదాహరణ చాలదా?

ఇఎన్‌సి గారు ఇక్కడే ఉన్నారు. మేడిగడ్డ నుంచి ఒక్క చుక్కనీరు ఇవ్వలేదని వారంటున్నారు. రికార్డులు తీయండి అధ్యక్షా. నాకు తెలుసు, నేను మళ్లీ వెళ్లి చెక్ చేసుకున్నాను. 52 టిఎంసిలు మేడిగడ్డనుంచి ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీని ఎవరు రక్షిస్తారో నాకైతే అర్థం కావడం లేదు. మొత్తం ప్రాజెక్టులు మేమే కట్టామని వారు అంటున్నారు. పదేళ్లలో మీరు ఎల్లంపల్లిలో చుక్క నీళ్లు విడుదల చేశారా? గతంలో నేనేగా నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసింది. మీరు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు, ఎల్లంపల్లిలో 2004 సంవత్సరంలో కొబ్బరికాయ కొట్టారు. 2014వ సంవత్సరం వరకు అధికారంలో ఉన్నారు. ఆ విషయం శ్రీధర్‌బాబు గారికి బాగా తెలుసు. గుండె మీద చేయి వేసుకుని చెప్పండి మీరు ఒక్క చుక్క నీరు నిలిపారా? అవును, నేను నీటిపారుదల శాఖ మంత్రి అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పెండింగ్ ఉన్న ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా ఎల్లంపల్లిలో నీరు నిలిపాం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

సార్, మిడ్‌మానేరు పూర్తి చేశానని అంటున్నాడు. అయ్యా! తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి మిడ్‌మానేరులో 33 శాతం ఉన్న పనులను పూర్తి చేయలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత యుద్ధ ప్రాతిపదికన మూడు సంవత్సరాల్లో మిడ్‌మానేరును పూర్తి చేసి నీరు నిలిపిన ఘనత ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది. మీరు మాట్లాడుతున్నప్పుడు ప్రజలు చూస్తున్నారని కొంచెమైనా అనుకోవాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా సార్? ఎస్ఆర్ఎస్పి మేము కట్టామని వారంటున్నారు. ఎస్ఆర్ఎస్పి కాలువలో ఏనాడైనా నీళ్లు పారాయా? ఈరోజు తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, మంతెన, పెద్దపల్లి ఎక్కడికైనా వెళ్లి చూద్దాం. ఈరోజు చిట్టచివరి ఆయకట్టు వరకు కూడా నీళ్లు ఇస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం.

ఈరోజు మేము ప్రాజెక్టులను కట్టామని మీరు అంటున్నారు. మీ ప్రాజెక్టులలో సర్కారు తుమ్మలు మొలిచాయి. ఆనాడు తుమ్మలు మొలిచిన కాలువల్లో నేడు నిండుగా నీరు ప్రవహిస్తోంది. ఎస్ఆర్ఎస్పి కాలువలో ఏనాడైనా 3000 క్యూసెక్కుల నీరు పోయినాయా? ఇవ్వాళ పోదాం పదండి. 6000 క్యూసెక్కులతో ఎస్ఆర్ఎస్పి కాలువ కలకల లాడుతోంది. నిండు గర్భిణీ లాగా ఉంది. ఇవ్వాళ బ్రహ్మాండంగా ప్రవహిస్తోంది. ఆ నీళ్లు ఉట్టిగా పోతున్నాయి? ఆ నీళ్లు అలా పోవడానికి కారణం, రూ.1000 కోట్లతో ఎస్ఆర్ఎస్పి కాలువను ఆధునీకరణ చేయడం వల్ల ఇవ్వాళ 6000 క్యూసెక్కుల నీళ్లు ఆ కాలువలో పోతున్నాయి. వారు ఏది పడితే అదే మాట్లాడుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ స్కాలర్‌షిప్ గురించి వారు మాట్లాడారు. Yes, you are right. ఈ విషయంలో మీరు వాస్తవం మాట్లాడారు. దరఖాస్తు వచ్చిన ప్రతి ఒక్కరికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దాంట్లో మేము ఎప్పుడూ కూడా వెనుకకు పోము. ఒక్క దరఖాస్తును కూడా మేము రిజెక్ట్ చేసే పరిస్థితి లేదు. వాస్తవం ఏమిటంటే, ఈరోజు పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలను ప్రారంభించిన తరువాత మన స్కూల్స్, కాలేజీలలో పిల్లలు చదువుతున్నారు కాబట్టి ఫీజు రీఇంబర్స్‌మెంట్ అవసరం ఉండదు. If they are studying in the private institutions, then they will claim the fee reimbursement. When they are studying in the Government Residential School and the Government Residential Degree College, then they will not claim the fee reimbursement.

రెండు - ఇంజనీరింగ్ కాలేజీలలో ఉద్యోగాలు దొరకడం లేదు. ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి మారింది. ఇవ్వాళ ఒక మేస్త్రీకి రూ.45,000 సంపాదిస్తుంటే, సివిల్ ఇంజనీర్ రూ.25,000 సంపాదిస్తున్నాడు. ఒక ఎలక్ట్రీషియన్ రూ.35,000 సంపాదిస్తే, ఎలక్ట్రికల్ ఇంజనీర్ రూ.25,000 సంపాదిస్తున్నాడు. దానివల్ల విద్యార్థుల ఆలోచనలో మార్పు వచ్చి, ఇంజనీరింగ్ కాకుండా ఇతర కోర్సుల వైపు విద్యార్థులు అట్రాక్ట్ అయ్యారు. అందువల్ల ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం వల్ల ఫీజు రీఇంబర్స్‌మెంటు అవసరం తగ్గింది. అంతే తప్పా, మేము ఒక్క విద్యార్థికి ఫీజు రీఇంబర్స్‌మెంటు ఇవ్వకూడదనో, ఒకరికి తగ్గించాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు.

I once again assure. ఈ సభ ద్వారా విద్యార్థులకు, ముఖ్యంగా అందరికి నేను చెప్పేది ఏమిటంటే, ఫీజు రీఇంబర్స్‌మెంటులో అర్హులైన ప్రతి విద్యార్థికి కూడా ఈ ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇస్తుంది. ఒక్క రూపాయి కూడా తగ్గించము. Apart from that - భట్టి గారు గుర్తించాల్సింది ఏమిటంటే, పోయిన సంవత్సరం కంటే స్కాలర్‌షిప్‌లు తగ్గాయని మీరు అన్నారు. ఎందుకు తగ్గాయో, నేను చెప్పాను. I also assure the students that we will give fee reimbursement to each and every student. మీరు గమనించవలసిన మరొక విషయం ఏమిటంటే, Scheduled Castes Special Development fund (SCSDF) క్రింద పోయిన ఆర్థిక సంవత్సరంలో రూ.12,400 కోట్లు ప్రవేశపెడితే, ఈ సంవత్సరం రూ.16,535 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అంటే రూ.4,000కోట్లకు పైగా ఎస్‌సిఎస్‌డిఎఫ్ పెరిగింది.

అదే విధంగా గత సంవత్సరంలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ క్రింద రూ.7,185 కోట్లు ప్రవేశపెడితే, ఈ సంవత్సరం రూ.9,771 కోట్లు ప్రతిపాదించడం జరిగిందని గౌరవ సభ్యులు గమనించాలి. వారు ఒక మాట మాట్లాడారు. మీ జేబులో నుంచి తీసి ఇచ్చారా, ఇది ప్రజల సొమ్ము అని అన్నారు. అయ్యా! మీరు కూడా ఆరోజు అధికారంలో ఉన్నారు, రైతుబందు ఇవ్వాలనే సోయి మీకు ఎందుకు రాలేదు?

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఆరోజు కళ్యాణలక్ష్మి ఇవ్వాలనే ఆలోచన మీకు ఎందుకు రాలేదని నేను అడుగుతున్నాను. ఆనాడు మీరు పరిపాలించిన నాడు జేబులో నుంచి తీసి ఇచ్చారా? కాంగ్రెస్ పార్టీ ఇంటికి వెళ్లి, తెచ్చి ఇచ్చారా? అవును, ప్రజలు మీకు అవకాశమిచ్చినా మీరు ఫెయిల్ అయ్యారు. మీకు అటువంటి ఆలోచన రాలేదు. ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే కేంద్రంగా పని చేస్తోంది. మేము ఇవ్వాళ అమలు చేశాం కాబట్టే

ప్రజలు హర్షిస్తున్నారు, ఏ ఎన్నికలు వచ్చినా మమ్మల్ని గెలిపిస్తున్నారు.

ఆనాడు కిరణ్‌కుమార్ రెడ్డి గారు నీళ్లకోసం ఒక చిత్తూరు జిల్లాకు రూ.8,000కోట్లు ప్రవేశపెడితే, నేను అడిగాను. నువ్వు చిత్తూరుకు రూ.8,000 కోట్లు ఎట్లా పెడతావు? మా తెలంగాణ లేదా? మాకు ఎందుకు ఇవ్వవు అని నేను అసెంబ్లీలో అడిగితే, ఏమని చెప్పాడంటే, మిస్టర్ హరీష్‌రావు మీకు గాని, మీ తెలంగాణకు గాని ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏమి చేసుకుంటావో చేసుకో అని అంటే, మీరు అక్కడ కూర్చొని బల్లలు కొట్టారు తప్ప, ఏమి మాట్లాడలేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఆరోజు ప్రశ్నించాం, ఇవ్వాళ ప్రశ్నిస్తున్నాం. భట్టి గారు 2004వ సంవత్సరంలో మీరు మంత్రిగా ఉన్నారు. మీలాగ మేము చేతులు ముడుచుకుని లేము. 2004వ సంవత్సరంలో మా కేసీఆర్ గారి వల్ల మేము మంత్రులైన మాట వాస్తవం. కాని మీలాగ మేము పెదవులు మూసుకోలేదు, మంత్రులుగా కొనసాగలేదు. తెలంగాణకు వ్యతిరేకంగా పులి చింతల ప్రాజెక్టు కడుతుంటే, తెలంగాణలో రక్త హోమం జరుగుతుంటే, తెలంగాణ నిధులు మళ్లించబడుతుంటే, తెలంగాణకు అన్యాయం జరుగుతూ ఉంటే, మాకు పదవులు గడ్డిపోచలతో సమానమని, సంవత్సరానికే పదవులకు రాజీనామా చేసి, తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డాం తప్ప, మీలాగ మేము పదవుల కోసం ఉండలేదు.

4.50 మ. మీలాగా వ్యక్తిగతంగా మాట్లాడదలచుకోలేదు. తెలంగాణ వద్దు అభివృద్ధి చెందిన తెలంగాణ కావాలని ఒకాయన, సమైఖ్య తెలంగాణ కావాలని ఒకాయన. ఇలా రకరకాలుగా మాట్లాడారు. మేము తెలంగాణ కోసం మా నాయకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో మంత్రి పదవులు వదులుకున్నాం. 2008వ సంవత్సరంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. 2012వ సంవత్సరంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. మేము ప్రజల పక్షాన త్యాగాలు చేసి సమైఖ్య పాలకుల దోపిడికి అడ్డంగా నిలబడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం తప్ప, మీ లాగా పదవులు పట్టుకున్న నాయకులు కాదు, పార్టీ కాదనే విషయాన్ని గౌరవనీయులు భట్టిగారు గుర్తు పెట్టుకోవాలి. భట్టిగారు నీలం తుఫాను విషయంలో సభను తప్పుదోవ పట్టించి, మేమే ఇచ్చామని చెప్పారు. మీరు ఇవ్వలేదు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 480 కోట్ల రూపాయలు ఇచ్చిందని గట్టిగా చెబుతున్నాను. మీరు మాట్లాడిన మాటలు వాపస్ తీసుకుని సభను తప్పుదోవ పట్టించినందుకు క్షమాపణలు చెబితే మీకే హుందాగ ఉంటుంది. మీ గౌరవమే పెరుగుతుందని గౌరవనీయులు భట్టిగారికి నేను చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకటే ఆలోచిస్తుంటారు. సంపద పెంచాలి పేదలకు పంచాలి ఇది మా నినాదం కాదు ఇది మా విధానం. భట్టిగారు ఇప్పుడు మీకు ఒక విషయం గుర్తు చేస్తాను. మీరు అధికారంలో ఉన్నప్పుడు హైదరబాదు ఉంది. పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించారు. పెద్ద ఎత్తున హౌజింగ్ ఇండస్ట్రీ నడిచింది. హైదరబాదులో కుడా పెద్ద ఎత్తున కనస్ట్రక్షన్ యాక్టివిటీ నడవింది. కాంగ్రెస్ పది సంవత్సరాలు అధికారంలో ఉంటే ఇసుక మీద వచ్చిన ఆదాయం 40 కోట్ల రూపాయలు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ఇసుక మీద వచ్చిన ఆదాయం 2384 కోట్ల రూపాయలు. ఆ డబ్బు మొత్తం ఎవరి జేబుల్లో పోయిందో సమాధానం చెప్పాలి. అందుకే "సంపద పెంచాలి పేదలకు పంచాలి" అనేది మా నినాదం. సంపద రాజకీయ నాయకుల జేబుల్లో కాదు పేద ప్రజల ఇళ్లలో చేరాలన్నది మా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నినాదం. మీలాగా ప్రాజెక్టు పనులు ప్రారంభించముందే మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వలేదు. సర్వేలు, డిజైన్‌ల పేరు మీద అడ్వాన్స్ ఇవ్వలేదు. మేము పని చేసి చూపించాము. మేము ఈపీసీ పనిని రద్దు చేసి తెలంగాణ ప్రభుత్వం పనులు చేయించిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మీలాగా బిల్లులు ఇచ్చిన ప్రభుత్వం కాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. సంపద పెంచాలి పేదలకు పంచాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధానం. తెలంగాణలో సంపద పెరుగుతోంది. అది పేద ప్రజల ఇళ్లలోకి చేరుతోంది. ప్రతి ఇంటిలో సౌభాగ్యం. ప్రతి కంటిలో సంతోషం కనబడుతావుంది. ప్రపంచం అంతా ఆగమైనా, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా, ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంత నష్టం వచ్చినా, గౌరవ ముఖ్యమంత్రిగారి విధానం ఒక్కటే, తెలంగాణ రాష్ట్రంలో

సంక్షేమం అగదు. మా ప్రభుత్వం పేద ప్రజల పక్షం, రైతుల పక్షం, ఎస్సీ, ఎస్టీ పక్షం, మాది ప్రజా పక్షం అంతే తప్ప, మీలాగా ఎవరి పక్షమో వహించదు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం. ప్రతి పైసా పేదల సంక్షేమం కోసమే, ప్రతి పని పేదల అభివృద్ధి కోసమే చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. నేను బడ్జెట్ చెప్పిన ప్రతీ విషయం కూడా పేదల సంక్షేమం కోసమే, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసమే మేము ప్రతిపాధించాము తప్ప, మరోకటి కాదు. ఇప్పటికైనా గౌరవ సభ్యులు మాయొక్క బడ్జెట్‌ను సహృదయంతో ఏకగ్రీవంగా అమోదించాలని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 4.54p.m. to meet again at 10.00 a.m. on Friday, the 13th March, 2020)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."